శ్రీరస్తు.

శ్రీభాగవత[illegible]

ఆంధ్రకలి[illegible]రా[illegible]ము.

ఇది

చిలుకపాటి వేంకటరామానుజశర్మచే

విరచితమై

వెంకటగిరి [illegible] రంగాచార్యులవారిచే

పరిష్కరింపబడి

తిరువూరు మహా జమీందారులగు

శ్రీరాజా - [illegible]

వేంకటగోపాలరావు బహదర్గారిచే

హిందూయూనియన్ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపబడియె.

౧౮౯౮ సంవత్సరం.

మద్రాసు.

దీనివెల రూ ౧ - ౦ -

విషయసూచిక

పుటసంఖ్య.

పంచమాశ్వాసము.

పీఠిక.

భగవత్స్వరూపులా రాశ్రియఃపతియగునారాయణుండు ధర్మసంస్థాపనమునకై భూలోకముననవతరించి దుష్టనిగ్రహమును శిష్టపరిపాలనము నొనరించిన మహాపుణ్యచరిత్రములు విన్నవారికిని చదివినవారికినిసకల పాపవినాశంబొనరించునని శ్రుతిస్మృతీతిహాసపురాణము లేకకంఠము గాఁ జెప్పుచున్నవి.

శ్లో॥ మత్స్యఃకూర్మోవరాహశ్చనరసింహశ్చవామనః। రామోరామశ్చరామశ్చబౌద్ధశ్శ్రీకల్కిరేవచ॥ అనిచెప్పఁబడిన ముఖ్యములగు శ్రీవిష్ణుదశావతారముల చరిత్రములు సకలజనులును దెలిసికొనందగినవియే యనుటనిస్సందేహము. అట్లగుటంజేసి శ్రీకల్క్యవతారవృత్తాంతముమాత్రముసర్వసాధారణముగాఁ దెలియఁబడకయుండుట యొకకొంతయ యియుండెను. ఆంధ్రంబునరసావహంబగుతచ్చరిత్రప్రతిపాదకగ్రంథమొకటియైనలేమింజేసియు నానాటికిని జనులకునేకపురాణపరిశీలనసామర్థ్యంబును సంస్కృతభాషాపరిజ్ఞానంబును క్షీణించి వచ్చుచుండుటంజేసియు నీకొంత వృద్ధిఁజెందుచువచ్చినయది. కాననే కల్కిగుఱ్ఱపుమొగముతోనవతరించు నిత్యాదిదుష్ప్రథలుప్రబలియున్నవి. ఈన్యూనతను వారింపంబూని శ్రీవ్యాసభగవానులుసంస్కృతమున విరచించియుండు కల్కిపురాణంబును నేనాంధ్రంబున గద్యపద్యాత్మకముగా రచియించి రాజానుమతముగానిగ్రంథమునకుఁ బ్రామాణికత్వము చాలదనియు సర్వజనసమాదరణీయత్వము రాదనియుఁదలంచి యనవద్యవిద్యావిశారదుఁడును భగవద్భక్తియుక్తుండును గ్రతుమహావంశ సంభవుండునగు మేదినీనాయకుని పేరనంకితంబు సేయనిశ్చయించి పూర్వోక్తగుణము లమరిన వారునుతిరువళ్లూరికిసమీపముననుండు ఓరువూరుసంస్థానాధిపతులునగు మహారాజరాజశ్రీ, శ్రీరాజా చెలికాని వేంకటగోపాలరావుబహద్దర్ వా॥ పేరనంకితంబుఁజేసిప్రకటించితిని.

శ్రీమహాభారతమునకు శేషముగా శ్రీహరివంశమును రచియించి నట్లు వ్యాసుల వారు శ్రీభాగవతమునకు శేషముగా గల్కిపురాణమును రచియించిరి. కావుననే దీనికుపభాగవతంబని పేరుగలిగె. భాగవతమునందలి కథాశేషమగు కల్క్యవతారచరిత్రము దీనియందు విస్తారముగఁ జెప్ప బడియుండుటచేత భాగవతమును జూచువారికిని వినువారికి నెల్లరకు నిది యత్యంత ముఖ్యమైయున్నది. భాగవతమును మాత్రము పఠియించి యీయుపభాగవతమును బఠించనివారును విననివారును భాగవతమును బూర్ణముగాఁ బఠించినందునను, విన్నందునను గలిగిన ఫలంబునందరు. కనుక భాగవతమువలెనిదియుందఱకునత్యావశ్యకము. మఱియు॥ శ్లో॥ కల్కిః కలేః కాలమలాత్ప్రమాదాద్ధర్మావనాయోరుకృతావతారః॥ అని చెప్పఁబడి యుండునట్టులీకల్కిమూర్తిచరిత్రపఠనము కలియుగపాపములను బారఁ దోలుంగానవునను ఈకలియుగ జనుల కత్యంతాదరణీయము.

ఈకల్కిమూర్త్యవతారమునుగుఱించి యితర సమస్తపురాణములు నేకకంఠముగా నుద్ఘోషించుచున్నవి. విస్తరమగునని యవియన్నియు నిచ్చట నుదహరింపంబడనివయ్యె.

దీని వెల రూ ౧—౮—౦ పోస్టేజి ౦—౨—౦

వి-పి-పోస్టుమూలముగాఁ గూడ పంపబడును.

వలయువారు నా పేర వ్రాసి తెప్పించుకొనవచ్చును.

చిలకపాటి॥ వేంకటరామానుజశర్మ,

నెం 3లా రు, వెంకట్రాయప్పయ్యవీధి.

బ్లాక్ టౌన్ - మద్రాసు.

ఈగ్రంథకర్తయొద్దదొరకు గ్రంథములు.

౧ చమత్కారకథాకల్లోలిని. ఇందురోచనుఁడను రాజకుమారుఁడుమందారమాలాదికాంతలను వివాహము చేసికొన్న కథలు సరసములగుపద్యములంగలసినవచనశైలిగాఁ వ్రాయంబడియాయానాయకీనాయకులుచెప్పిన చాటుశ్లోకములర్థములతో నడుమనడుమ నుదహరింపఁబడియుండును.రోచనుఁడుభోజునివలె గొప్పపండితుఁడగురాజు. ఇతనిభార్యలును దానదాసీజనమును పాండిత్యముగలవారు. కానదీచరిత్రము రసికులకత్యాదరణీయము. ఇట్టిచమత్కారావహకథాసందర్భము కాదంబరి, దశకుమారచరిత్రము, హర్షచరిత్రము మొదలగు వానియందును అరేబియన్‌నైట్స్, రైనాల్స్‌నావల్స్ మొదలగు నితరభాషీయగ్రంథములయందును లేదు.

దీని మొదటిభాగము వెల రు ౦—౬—౬
రెండవభాగము రు ౦—౮—౬
అంచెకూలి ౦—౧—౬

౨ శ్రీకృష్ణకథామంజరియనువచనభాగవతము వెల రు ౨—౦—౦
అంచెకూలి ౦—౪—౦

3 ఆంధ్రతనిశ్లోకియను శ్రీరామాయణశ్లోకరత్నావళి
దీని వెల రు ౦—౧౨—౦ అంచెకూలి రు ౦—౨—౦

౪ మహాకవికాళిదాసచరిత్రము దీని మొదటిభాగము
వెల రు ౦-౬-౦ రెండవభాగము ౦-౬-౦ అంచెకూలి రు ౦—౧—౬

మాపుస్తకములజాబితాలో వీనివివరము చక్కగాతెలియంగనగును.

చి॥ వెం॥ రా॥

శుద్ధాశుద్ధపత్రిక.

పుట.	పఙ్క్తి.	తప్పులు.	ఒప్పులు.
౩	౧౯	నృపవరులు	దీపకులు
౬	౨౫	రావు	రాజు
౯	౧	శ్వానము	శ్వానము
౧౨	౧౯	నీచాత్ములంగొల్చెడిన్	నీచాత్ములౌదుర్బుద్ధిన్
౧౫	౧౧	సేనింప	సేవింప
౧౬	౩	ంబవర్తింపంగదే	నుసేయింపంగదే
	౨౨	జగదత్రక్షణ	జగద్రక్షణ
౧౭	౧౭	ణమునఁ	తతోఁ
౨౦	౨౨	లేత	లేక
౨౫	౧౪	దేవిఁదిరమగు	దేవిస్థిరమగు
౨౬	౧౬	శంభళ	శంబళ
౨౯	౨౦	నాల్గుజాతులుప్రవర్తింపంగ వైకుంఠ	జాతులెల్ల నడువన్వైరాళి మైచక్రి
౩౫	౧౦	మీలితినేత్ర	మీలితనేత్ర
౪౮	౨౬	శ్రీరమ	శ్రీమణి
౫౩	౨౫	నెఱెఁగినయంతన్	నీధరలోనన్
౫౪	౧౬	శంభళంబు	శంబళంబు
౫౫	౨౬	దిరిఱగిన	దిరిగిన
౫౬	౧౨	అనియిటు	హరియిటు
	౨౬	దూర్ణమగా శిఖఁజొచ్చఁ జొప్పుడన్	దూర్ణమయగ్నిఁ జొరంగఁ జొప్పుడున్
౫౭	౪	జాఱుచున్న	జారుచున్న

శుద్ధాశుద్ధపత్రిక.

పుట.	పఙ్క్తి.	తప్పులు.	ఒప్పులు.
౫౭	౧౧	సంగనతానవిళంబు	సంగజతాపభరోరు
౬౨	౪	కలికిం	బరమున్
	౧౫	శాబనేత్ర	చటులనేత్ర
౬౪	౧౮	సన్నధుల్	సన్నిధుల్
౬౫	౧౩	శంభళా	శంబళా
౬౬	౨౬	కలికికంత	కల్కికంత
౭౨	౨౩	సృక్కఁజేయు	స్రుక్కఁజేయు
౭౭	౧౧	తఁడవ్రామతికావు	తఁడవేమతికావు
౮౦	౧౩	ధారాంబువృష్ణులుహరి	ధారాంబుకృతవృష్టిహరి
౮౩	౧౮	అనర్ఘ్యంబులు	అనర్ఘ్యంబులు
౮౫	౭	చం॥	మ॥
	౧౦	చం॥	మ॥
	౧౬	నెలమితో	సొంపుగా
౮౬	౩	సంగనలెల్ల	నాదరమార
	౧౮	కలికికిని	కల్కికిని
౮౮	౧౩	మొండెంబులై యుద్ధధరణివెలసె	మొండెంబులును యుద్ధధరణినెఱసె
౯౧	౮	లేచివేగఁగ	వేగలేచిక
౧౦౩	౨౨	నితనిద్రైనవీక్షణముచే	నితనియనుకూలదృష్టిచే
౧౦౬	౧౦	చే॥	ఉ॥
౧౧౨	౧౨	విశ్వస్తసమస్తసురారిసౌఖ్యసం।క్రమగతతృష్ణుఁడా	ప్రశస్తసమస్తసురారిసౌఖ్యసం। క్రమహృతితృష్ణుఁ[డా
	౨౪	దాసులైన	దారులైన
౧౧౭	౭	లక్షవత్సర	వేయివత్సర
౧౨౧	౨౩	లక్షలును-లక్షలును- లక్షలును-	వేలును-వేలును-వేలును-

పుట.	పఙ్క్తి.	తప్పులు.	ఒప్పులు.
౧౨౧	౨౪	లక్షియు	పేరియు
౧౨౨	౨౧	గాచుచుసుం	నారయుచుం
౧౩౨	౫	లేమ। వీరి	లేమవీరి
౧౪౪	౧౩	మన్మోంజాబుతము	మనోంబుజాతము
౧౪౭	౧౭	బహుసుందర	రుచిపూరిత
౧౪౮	౨౧	హెూత్సవవానంతర	హెూత్సవానంతర
౧౬౧	౧౫	ఆనినం	అనినం
౧౬౩	౭	భిభిమానా	బభిమానా [క్రి
౧౬౪	౪	సాదరులైద్విజావళికిసల్పిరి	సాదరులైరచించిరిద్విజాళి
	౧౬	సులిత	సులలిత
౧౬౭	౧	చతుర్థాశ్వాసము	పంచమాశ్వాసము
౧౬౮	౨౫	ఉ॥	శా॥
౧౬౯	౩	చం॥	॥మ॥
	౧౯	శ్లాఖించి	శ్లాఘించి
౧౭౩	౧౫	నాత్మఁజెలంగుచు [చుఁ	ఁదగ్దయు వేడుక
౧౭౫	౧౨	రాజుహృదయముఁ గొను	మనసుభేదించుచొగి
	౧౩	తుల్యనన్నుఁజ [గ॥	తుల్య తేజచ
	౨౪	మునీంద్ర ధృతమతిగాఁ	మహాజటిప్రవరతగ [దా
౧౭౭	౨౫	తోడనారగింపుముకృష్ణా	తోభుజింపుమిభరాడ్వర
౧౯౧	౮	త్సమృద్ధి [దు	ద్వివృద్ధి [న
	౧౮	జుండయినపుణ్య చరిత్రుఁ	జాతుఁడయిపేరిమిఁ గాంచి

ఈ ప్రామాదికములగు తప్పులనుదిద్ది యీ పత్రిక
1899 వ - సం॥ మార్చినెల 15 - వ తేదిన ముద్రింపఁబడినది.

PRINTED AT THE MEENATCHIVILASUM PRESS, 360, MINT STREET, MADRAS. 1899.

శ్రీరస్తు.

శ్రీరాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

ఉపభాగవతము.

అను

ఆంధ్రకల్కిపురాణము.

ప్రథమాశ్వాసము.

జ్ఞానానందమయందేవం। నిర్మలస్ఫటికాకృతిం।
ఆధారంసర్వవిద్యానాం। హయగ్రీవముపాస్మహే॥

శ్రీరాధారమణీఘనస్తనభరాశ్లేషానురక్తమా దివ్యకాశ్మీరశ్రీఁ దనరారుపేరురముతోఁ జెల్వొందుచున్ రాసలీలారంగాగతగోపభూమిపతిబాలాజాలభోగక్రియా। పారీణత్వమునం జెలంగుహరి గోపాలాధిపుఁ బ్రోచుతన్ ॥౧॥ మ॥ గిరిజాభాషలు నేస్తకత్తియలుగా గీర్వాణకాంతామణు। ల్వరదాసీనికరంబుగాఁ ద్రిభువనవ్రాతంబు భృత్యంబుగా। హరివక్షస్స్థలి కేళిహర్మ్యముగ భక్తాభీష్టమిష్టంబుగాఁ। బరమామోదమునం జెలంగు రమ గోపాలాధిపుఁ బ్రోచుతన్ ॥ ౨ ॥ ఉ॥ వాణికలస్వనక్రమ వివర్ధితపల్లవపుష్పకచ్ఛవీ। పాణి పదాంబుజాతయుగభక్తినతామరవర్యయుక్తగీ। ర్వాణి జితేంద్రనీలమణివారవినీల పయోధరోల్ల,

స్య ద్వేషిభజింతుఁ బద్మభవుదేవినివాగ్విభవంబు సేకుఱన్॥ ౩॥ వ॥ అని యివ్విధంబున నిష్టదేవతలం గొనియాడి యేను నాంధ్రంబున నభినవమధుమథనకథాసంకథనంబు నొనరించి యాత్మీయవాగ్లాభంబు విప్రలోభంబు నొందకయయుండఁ జేసికొనఁ దలంచుకొనుచున్న సమయంబున ॥ ౪ ॥

సీ॥ తనదానమహిమంబు ధాత్రీసురవ్రాతదీనతాభంజనదీక్షఁ దనరఁ। దన వాక్పటిమ పండితగ్రామమానసాతనుతరాశ్చర్యసందాయకముగఁ । దన దోర్విలాసంబు దారుణారినృపాలగర్వాపహంబయి ఘనత కెక్కఁ। దనయశోవిభవంబు ఘనత బ్రహ్మాండకరండకర్పూరమై రాజిలంగఁ ॥ గీ ॥ దనమనోహరరూపంబు తరుణులకును । దర్పకవిలాసలక్ష్మీప్రదంబు గాఁగ। దనదుసంపద సాధుజీవనముగాఁగ । దనరు వేంకటగోపాలధరణిభర్త ॥ ౫ ॥ చం ॥ కవివరులున్ బ్రధానులును గార్యనియుక్తులు పండితోత్తముల్ । ధవళవిశాలనేత్రలును దన్ను భజింపఁగ క్షీరసాగరో। ద్భవనవఫేనపఙ్క్తిరుచిభాసురనూతనరమ్యసౌధస । ద్భవనమునందుఁ గన్నులకుఁ బండువుగాఁ గొలువుండి వేడ్కతోన్ ॥ ౬ ॥ గీ ॥ నన్ను శ్రీరాధికాప్రాణనాథచరణ । కమలసంసక్తమానసు గారవంబు। మీఱ బిలిపించి యిట్లనె మృదుమనోజ్ఞ । ధీరపావనవాక్యగంభీరఫణితి ॥ ౭ ॥ ఉ ॥ కమలాకాముకుఁ డాత్మభక్తజనరక్షాదీక్షితుండై భువిన్ । సుమనస్సంతతితో జనించినకథాస్తోమంబు లాయాకవుల్ । క్రమ మొప్పం దెనిఁగించి రైనను దురుమ్లేచ్ఛవ్రాతముంగూల్చి యీక్షమరక్షించిన కల్కికీర్తిఁ దెలుపంగాఁ బూనరై రెవ్వరున్ ॥ ౮ ॥ గీ॥ కావ వ్యాసమానికథితోపభాగవ । తమున వెలయుతత్కథలను దెల్గు । బాసఁ జేసి తెల్పుమా సతోనాపేర । సరసమధురవాక్యసరణిమెఱయ ॥ ౯ ॥ వ ॥ అని చెప్పి జాంబూనదాంబరాభరణాదులను గర్పూరతాంబూలంబుల నొసంగి వం గైకొని ప్రమోదమేదురహృదయుండనై నేను కృతిపతివంశావతారంబు వివరించెద నది యెట్లనిన ॥ ౧౦ ॥ సీ ॥ శ్రుతిసుందరీరత్నశోభనసీమంతసరణి

ప్రథమాశ్వాసము.

కృతిపతివంశక్రమము.

శోభావహాభరణమగుచు। సంసారసంతాపసంతతిసంత్రస్తసాధుజనప్రాంత
శరణమగుచుఁ । గమలాలయాకరకమలసంవాహనాచరణలక్ష్మీనుసంవ
రణమగుచు। సనకాదియోగీంద్రసంఘమానసవృత్తిబంభరసంచారపద్మ
మగుచు॥ గీ॥ జలజభవశివశేషాహిజంభభేది । సురుచిరానుపమైశ్వర్య
కరణమగుచు । కరముపొలుపొందుశ్రీహరిచరణయుగము । నందుజని
యించి యేకులం బందె ఘనత ॥ ౧౧ ॥ ఉ ॥ గంగ స్వనామసంస్మర
ణకల్పితసర్వవిధాఽఘనాశనో । త్తుంగ తరంగవాతకృత దుర్లభమోక్ష
రమానుషంగని।స్సంగమునీంద్రమానసుసంగ మహోనటశీర్షసన్నహా।రం
గ జనించె నేకులమురాజిల నోజను దోడఁబుట్టువై ॥ ౧౨ ॥ వ ॥ అట్టి
సాటిలేనిపరిపాటినీటుగుల్కు మేటికులంబున నంజాటికెక్కి ॥౧౩॥ సీ॥ శర
ణాగతుండన్న సంతోషముప్పొంగ బ్రోచుదీక్షారతిఁ బొలుచువార । లరి
రాజవరులన్న నలఘుపరాక్రమకలనచేఁ దలఁద్రొక్కి మెలఁగువార। లర్థి
జనంబన్న నలఘుహాటకరత్నదానక్రియారతిఁ దనరువారు । సురభూమి
సురులన్న సురుచిరభక్తితోమించి సపర్యసేయించువారు॥ గీ॥ రాజరా
జులు జలనిధిరాజివేష్టి।తప్రభూతమహామహీధరణనిపుణ। సారవీర్యప్ర
శస్తదోస్సాలపరిఘు । లిలఁ బ్రసిద్ధి వహించిరి వెలమవారు ॥౧౪॥ కం॥
వారలలో హిమవన్నగ । ధీరులు చెలికానివంశనృపవరులు మహో ।
దారయశు ల్బొగడొందిరి । స్వారాజ్యశ్రీసుభోగచాతుర్యమునన్ ॥౧౫॥
గీ॥ అట్టిపావనవంశమహాంబురాశి । వెంకభూపతివిధుఁడకలంకమూర్తి।
యుదయమందిసుకీర్తికౌముది సమస్త। జనచకోరాళి నలరించె ఘనత
మీఱ ॥౧౬॥ ఉ॥ కంభముమెట్టుకోట కధికారమతండు వహించిశౌ
ర్యమున్। జృంభితమై వెలుంగ యవనేశులఁ బల్వురఁ ద్రుంచుచున్ జయ।
స్తంభచయంబులై తనర ధారుణి గోరులు గట్టిపెట్టిసం । స్తంభితవై
రిసైన్యుఁడయి సల్పెనిజాముని కిన్సహాయముల్ ॥ ౧౭ ॥ కం॥ కొడు

మూరు రావినూతల । మొదలగునవి తనకునగరములుగా వెలుఁగన్ ।
విదితయశోనిధి యేలెను । గదనంబున రిపులఁ ద్రుంచి కాశ్యపినెల్లన్ ॥
౧౮ ॥ క్రూరపరాక్రమస్ఫురణకుంఠితశౌర్యులఁ జేసి వైరిభూ । దారుల
వారిసంపదలితం డురుశూరతఁ దెచ్చికూర్చి యిం । పారఁగ నింప బొ
క్కసములన్నియు బూర్ణములై తనర్చుటన్ । బేరిమి నానిజాముఁడు కుబే
రసమానతఁ దోఁచుఁగాఁజుమీ ॥౧౯॥ ఉ॥ సారసపత్రనేత్రుఁడు నిశాచ
రులం జెఱఁబెట్టి యాశచీ । దారునికి స్సహాయుఁడయి తాఁ ద్రిదివంబు
ను నేలినట్లు దో । స్సారము మీఱ వెంకయరసాపతి చోరులఁ బట్టి బం
ధనా । గారముఁ జేర్చియేలె నిలఁ గాంచు నిజామునికి స్సహాయుఁడై ॥
౨౦॥ గీ॥ అధరానేత పరిణయంబయ్యెఁ బేర్మి । భామ జుజ్జూరిసంస్థాన
పతితనూజఁ । గాంతమాంబను శ్రీహరి కమలనిలయ । జలధిసుతఁ బెండ్లి
యాడినచంద మొప్ప ॥ ౨౧ ॥ కం॥ ఆకాంతమ్మాంబ యోర్పున । భూ
కాంతయె ప్రాణనాథపూజావిధి గా । రీకాంతయె సిరిచేతశ । చీకాం
తయె కాంతిగరిమ శ్రీకాంతయగున్ ॥ ౨౨ ॥ కం ॥ ఆమగువయందు
వేంకట । రామజగన్నాథరాయరాహుతుఁడు మహా । భీమబలుండుద
యించెను । శ్రీమహితుఁడు వెంకరాజశేఖరుని కిలన్ ॥ ౨౩ ॥ సీ॥ ప
సుందరాకారు నీక్షించి జవ్వను లభినవమన్మథుం డనితలంతు । రేపరా
క్రమశాలి కెదురైన వైరులు కాలాంతకుండని కళవళింతు । రేదానధా
రేయు నెలసినయాచకులు కల్పశాఖియటంచుఁ గారవింతు । రేపండి
తేంద్రుతో నెలమి మాటాడినకవులు సర్వజ్ఞునిఁగాఁ దలంతు ॥గీ॥ రా
మహీపాలమౌళిమాలానతాంఘ్రి । కమలుఁ డురుకీర్తిసాంద్ర దిక్తటము
హోండ । కాండుఁ దుద్దామదోర్బలాఖండలుండు । పొలుచు వేంకటరాయ
భూభుగ్విభుండు ॥ ౨౪ ॥ ఉ॥ సోమసమానమై యశము సొంపుగ దిక్కు
ల నెల్ల నిండ ను । ద్దామపరాక్రమస్ఫురణదర్పభరంబునఁ జేసి లీలమై ।
సోముని మూలఁ ద్రోఁచి పురుహూతసమానుఁ డతండు వేడ్కతో ।

సోమవరంబునాపురము సూరులుమెచ్చఁగ నేలె ధీరతన్ ॥౨౫॥ గీ॥ కో
టగిరిసూర్యరాయనికూఁతురైన । లక్ష్మివెంకమయనఁనొప్పుపత్నిలాటి ।
నామహీజాని పరిణయంబయ్యెఁ దమిన । గిరితనూజనుగైకొన్నగిరిశు
పగిది ॥౨౬॥ సీ॥ కరుణ నారామజగన్నాథరాయఁడు కవులకుఁ బండి
తగణమ్మునకును । మెచ్చి యొసంగె లక్ష్మీకాంతపురమాదిగానగ్రహార
ముల్ ఘనతమీఱ । నరసి లక్ష్మీవేంకమాంబతో సుఖములఁ గామించి
కాంచుచు రామచంద్ర । భాస్కరరాయనిఁ బటుశక్తి వేంకటనరసింహ
రాయని సురుచిరాభు॥ గీ॥ రాజువేంకటగోపాలరాయతిలకు । ఘనుని
సూర్యప్రకాశరాయునిని గనెను । కోసలేశుండు దశరథకుతలభర్త । రా
మచంద్రాదులనుగన్నరహి దలిర్ప ॥౨౭॥ వ॥ అందు వేంకటగోపాల
మహీపాలతిలకుండు ॥౨౮॥ సీ॥ శ్రీవేంకటాద్రికిఁ జేరువఁదూర్పువ
లలితతుండీరమండలమునందు । నక్షయశ్రీదానదక్షిణంబయిన వీక్షా
ననంబునా ఘనతకెక్కు । పావనక్షేత్రంబు భాసిల్లఁ జేసెడికింపురవరము
న నింపుమీఱ । కనకవల్లీకుచకలశపాటీరపంకప్రభాలలితవక్షఃకవాటుఁ॥
గీ॥ డగుచు భక్తజనావళి నాదరించు । వీరరాఘవదేవుని సారభక్తిఁ । జే
రి సేవించుచుండఁగాఁగోరి తత్సమీపమునఁ బేర్మిఁ బాలించు శ్రీపురంబు॥
౨౯॥ సీ॥ వక్రత కామినీవల్గుకుచాభోగ పత్రభంగంబులపత్త్రియంద ।
వర్ణసాంకర్యంబు వర్ణనీయవిచిత్ర చిత్రరేఖాపరిష్క్రియలయంద। యవన
తి సంగరానల్పశౌర్యోద్రేక రాజిత భటచాపరాజియంద । బంధనస్థితి
నవపాటలీపున్నాగ జాత్యాదికుసుమసంచయమునంద ॥ గీ॥ దండవిధృతి
జరాభారదశలయంద । ముఖరతావాప్తి మంజీరముఖములంద । కాని
మఱియొందుచోటను గానరావు । రావువేంకటగోపాలురాజ్యమందు ॥
౩౦॥ మ॥ మును ధారాపతి సేయుసత్కృతుల సమ్మోదంబు పెంపొందఁగా ।
ఘనులౌ బాణమయూరముఖ్యసుకవుల్ కావ్యంబులం జేసి రట్లనఘుల్వ
ర్కావు లీధరాపతి సముద్యత్సత్కృతిప్రీతులై । వనజాతాక్షకథాప్రబంధ

యుల శేవ నైసిరత్యాదృతిక్ ॥ ౩౧ ॥ సీ ॥ లలితమహీరాజ్యలక్ష్మికి లీలో
పధానమౌదోర్దండ మూనువాఁడు । రమణీయసౌందర్యరమచే స్వయం
వరవృతమైన సర్వాంగవితతివాఁడు । సత్కీర్తికామినీచారుభూషణము
లౌ సాధుచర్యలఁ గోర్కిసల్పువాఁడు । విద్యాసునర్తకీవివిధలాస్యముల
కు రంగమౌశుభవాక్యరాజివాఁడు ॥ గీ ॥ కవిసువాక్కామినీమణికగణవి
భుండు । ధ్రువమహాదానసత్క్రియాధూర్వహుండు । నతజనార్తిసమూ
హవినాశకరుఁడు । రావువేంకటగోపాలరాజవరుఁడు ॥ ౩౨ ॥ సీ ॥ సర్వ
జ్ఞసింగభూజానివంశజుఁడయి విద్యఁ దత్సదృశత వెలసెనెవఁడు । సప్మతిఁ
బంచహజారుమున్సపుదారుబిరుదాంక మెవ్వాఁడు పేర్మిఁ దాల్చె । నెవని
సింహాసన మిలలోన వెలమభూబలభిన్మహాపీఠములకు మొదటి । యాంధ్రరా
మాయణాద్యనఘ కావ్యవధూటు లెవ్వానిఁ బతిఁగాఁగ నెలమిఁ గాంచి ॥ గీ ॥
కవనిదానాంబువృష్టియహీనవిద్వదతులదారిద్ర్యతాపభరార్తిఁ బాపె । న
ట్టివేంకటగిరిపురీపట్టభద్రుఁ । డిందుచందనమందారకుందకీర్తి ॥ ౩౩ ॥ సీ ॥ క్షీర
సాగరరాజు శ్రీరమాదేవిని విష్ణునకర్పించువిధముదోఁపఁ । బర్వతకుల
రాజు పార్వతీదేవిని కైలాసపతికిచ్చుక్రమముగాఁగ । భీమభూమివిభుం
డు కామను దమయంతి నలునికొసంగినపొలుపు వెలుఁగ । వైదేహభూ
భర్త వామలోచన సీత రామచంద్రునికిచ్చురహి సెలంగఁ ॥ గీ ॥ గోర్కె
లిగురొత్తఁగా వెలుగోటిశ్రీకుమారయాచమహీపాలమౌళి రాజ । రాజ
ధనుఁడాత్మజాతను రాజముఖిని । లక్ష్మివెంకమ నితనికిలలి నొసంగె ॥
౩౪ ॥ సీ ॥ వింధ్యభూభృద్భర్త విపులసానునిరూఢవనరాజిచేఁ గన్నవ
న్నెదోఁప । కైటభారాతివక్షఃకవాటము రమాసతిచేత వెలుఁగొందు
చాయ మెఱయ । శారదపూర్ణిమాచంద్రుండు పరిపూర్ణచంద్రికచే వెల్గు
చంద మొప్ప । శేషభోగీంద్రుండు శృంగారసత్ఫణామణికాంతిచే నొం
దుమహిమ వెలుఁగ ॥ గీ ॥ రావువేంకటగోపాలరాజమౌళి । లలితసద్గుణ
నికురుంబలక్ష్మివెంక । మాంబచే సత్కళాశారదాంబచేత । ధరణిఁ బొలు

పొందె శిలశదంబచేత ॥ ౩౫ ॥ గీ ॥ రాజువేంకటగోపాలరాయఁడుదిత రాజపాండురతరయశోరాజితుండు।రాజరాజధనుండు గోరాజవిభవ। రాజిఁ బొలుపొందు సత్కవిరాజినుతుఁడు ॥౩౬॥ ఆమహితకీర్తిశాలికి। భీమ

షష్ఠ్యంతములు.

ప। రాక్రమనిరస్త పృథుతరశౌర్యో। ద్దామరిపుభూమిపతికిన్ । సోమశచీ ఫ।త్ర ధనదసుతరూపునకున్ ॥ ౩౭ ॥ కం ॥ చారుతరరూపశాలికి । సారతరాచారరతికి సకలారిధరా । దారమహీరాజ్యరమా । సారంగా క్షీసుభోగ శాలికి వరుసన్ ॥ ౩౮ ॥ కం ॥ మారసమాకా రవిభా। సారపరాభూతధనద జాతునికిశచీ । దారసమాపారమహా । దాతెలు వైభవుని కఖిలధర్మజ్ఞునికిన్ ॥ ౩౯ ॥ కం ॥ పండితరక్షణదీక్షా। ఖండితరతికి న్సుబాహుగర్వోత్థతికిన్ । చండతరచాపదండో। ద్దండగుణారావచలితధాత్రీపతికిన్ ॥ ౪౦ ॥ కం ॥ చెలికానివంశసాగర । సులలిత చంద్రాయమానశుభతరజనికిన్ । విలసితధైర్యసుశౌర్యా । ద్యలఘుగుణమణిరోహణాచలఖనికిన్ ॥ ౪౧॥ కం ॥ అంకరహితేందుచంద్ర పంకమరాళేంద్రదంతి భాషాస్త్రీతా । లాంకయశోధుర్యునకున్ । వేంకటగోపాలరాయ విభువర్యునకున్ ॥ ౪౨ ॥ వ ॥ అభ్యుదయపరంపరాభివృద్ధిగానాయొనర్పంబూనిన యుపభాగవతంబను కల్కిపురాణంబునకుం గథాక్రమంబెట్టిదనిన॥౪౩॥కం॥ మునివరగణ్యాము సంచిత। ఘన

కథాప్రారంభము.

పుణ్యాము వివిధవృక్షగణకలితమహా । వనసార్ధుణ్యాము నైమిశ। మనుపేరంబరఁగునొకమహారణ్యామిలన్॥౪౪॥వ॥మఱియునప్పుణ్యారణ్యాంబుపవిత్రమునికన్యకానికర నీరంధ్రపీనపయోధరతటీ కాశ్మీరపంక సంకలిత హారిద్రా వాసనా ఘుమఘుమిత.మధురసనీరతరంగపరంపరాశీకరసంవాహన మందగమనసుందర గంధవాహ సంచలితతటప్రరూఢవిటపివిటప పీఠున్నినహ నిరస్త భానుప్రభా భాసమాన నిరంతరనిపతితనిర్ఝరిణీ

గణ్యంబును నిఖిలమృగశరణ్యంబును అనవరతతతంతన్యమాన సప్తతంతు దీక్షాదక్షిణయజమాననికర వితీర్యమాణహవిఃకబళనవ్యగ్ర సప్తజిహ్వా కీలాకలాప ప్రవర్ధమానపావన ధూమపటల పరివ్యాప్త పాదపప్రకర ప్రాన్తవర్తిమునీంద్ర చరణసేవాసమయప్రతీక్షమాణ పురుహూతాది దేవతానికరనిరంతరంబును పవిత్రతీర్థాభ్యంతరంబును ఇతస్తతస్సము త్ప్లవనపరాయణ బాలకురంగశాబకానుగమనకాంక్షాక్రమమాణ నవ సూతికామృగీగణ సమాక్రాంతద్వారదేశమండిత మనోహరపర్ణశాలా రుచిరంబును పావనతర బదరీతరువారంబును అనవరత వేదాధ్యయన తత్పర తపోధనమాణవక సమానీతసమిత్పల్లవ కుసుమఫలంబ్గల పత్ర పుటీసంచయ సంయుత శాఖిశాఖాపటలసంకటంబునుకులగసుధగ్ోటం బునునై యొప్పుమిగులుచుండు. శ్రీవిష్ణుక్షేత్రంబగునందు సహస్ర వర్ష కాలానుష్ఠేయంబగుసత్రయాగంబుసేయుచు, శౌనకాదిమహామును లొ కనాఁడు నిత్యనైమిత్తికకృత్యంబులాచరించి ॥ ౭౫॥ కం॥ సూతుంగని యనిరి గుణ । వ్రాతు న్పావనపురాణవర్ణనకృతసం । కేతున్బరివృత మునిసం । ఘాతుఁ దూరీకృతవిఘాతుఁగరుణోపేతున్॥౭౬॥కం॥ విన్నా రము భాగవతముఁ । గన్నారము మేము ముక్తిఘంటాపథమున్ । మ న్నారము హరికృపచే । నున్నారము కల్కికథ ల నోలిం దెలియన్ ॥ ౭౭॥ సీ॥ ఎవ్వాఁడుకల్కినా నెచ్చోట జనియించు నెచ్చోటఁ బెరుఁగుఁ దానేమిసేయు । నెట్లు ప్రవర్తించు నెట్లు కలిం గెల్చు నెవ్విధి రాజ్యంబు నేలమి నేలు। శ్రీపతి చక్రి యాశ్రితరక్షకుఁడు హరి యేల మానవతను వి లధరించు। కలి పాపరూపుండు గడఁగి సనాతనధర్మనాశంబెట్లుదానొన ర్చు॥గీ॥ ననఘ యివియెల్లవినఁగోర్కియతిశయించె। వ్యాసమానిదయా లబ్ధవర్ణనీయ।సత్పురాణకథాశతసకలతత్వ।నిర్మలజ్ఞానఘన దెల్పు నెమ్మి తోడ॥ ౭౮॥గీ॥ కలికృతంబులడఁచి ఘనతరకృతయుగ।ధర్మమవనిమీఁదఁ దనరఁజేసి । పుణ్యకీర్తి వడసి పొలుపొందుశ్రీకల్కి । కథలు నిహతదురిత

కథలుగదవే ॥౪౯॥ కం॥ చెవులందనియింపవెప్పుడుఁ। జవులుప్పతిలంగఁజే
యుఁజయ్యానఁబై పై। నవనవములువినవినమఱి। భువి దైత్యవిరోధికథలు
పుణ్యములరయన్ ॥౫౦॥ కం॥ అన నుగ్రశ్రవసుఁడు ముని। విని శౌనక
ముఖ్యమౌనివిసరముతోడన్। ఘనహర్షభ్రలకనిబిడిత। తనుడై హరికె
ఱఁగి భక్తి తనరం బలికెన్॥౫౧॥ కం॥ నారాయణునకు నరునకు। సాత
మఁ స్త్రీకి దేవి శారదను మహాహ్వా। దారప్రజ్ఞుని వ్యాసుని జేరి
భజించెదను జయముసెప్పఁగ నెమ్మిన్॥ ౫౨॥ సీ॥ ఏతపోధను హస్తహే
తి ప్రభారూఢభుజగదంష్ట్రావిషభూరికీలి। ధర్మవిక్షోభకధాత్రీధరవ్రాత
తనుగహనంబులఁ దవిలి కాల్చు। నెవ్వనిహయహేష లెసఁగిపాషండుల
గుండెలు వగిలించి గండడంచు। నెవ్వనికృపచేత నీలోకమునఁగృతధర్మ
మార్గమురూఢితనరఁబరఁగు॥గీ॥నట్టియఖిలైకవంద్యు వేదాంతవేద్యు। హ
రిని భగవంతుఁబరుని నవార్యబలునిఁ। గలుషహరుని లసత్కృపాకలిత
మతిని। భూసురాకారుఁ గల్కినిఁ బొగడవశమే ॥౫౩॥ వ॥ అని యిట్లు
భవిష్యదవతారకారణుండైనకల్కికినమస్కరించి సూతుండు శౌనకా
దులంజూచి మీరలుసావధానమతులరై వినుండనిసెప్పందొడంగె॥౫౪॥
సీ॥తొల్లి నారదముని తోయజగర్భునిపాదములకుమ్రొక్కి భక్తితోడఁ।
కల్కికథల్ నాకుఁగరుణింపవేయననతఁడానతిచ్చినయావిధంబు । దేవ
మౌనీంద్రుండుదివ్యావతారుఁడౌవ్యాసమౌనికిఁదెల్పె వ్యాసుఁడంత।బ్ర
హ్మారాతుండనఁబరఁగెడునాత్మజునకునుపదేశించెనయమునిమీఱ॥గీ॥నతఁ
డునభిమన్యుపుత్రుని న[illegible]మతిని।విష్ణురాతునిఁగనుగొని కృష్ణకథలు।బ్ర
హ్మసభయందువినిపింపభాగవతము । విని నృపుండంతలోనన విలయ
మొందె ॥౫౫॥ వ॥ఇట్లుమహర్షికథితాష్టాదశ సహస్రసంఖ్యాపరిమితభా
గవతగ్రంథ సంశ్రవణావసానంబె యవధిగా నయ్యధిపతి సప్తసప్తిమం
డలభేదనంబొనరించి పరమపురుషసాలోక్య మంగళంబంగీకరింప నిచ్చ
టంజేరియున్నమార్కండేయాదిమహర్షులు పరమభాగవతుండగు పరీక్షి

జ్జనపతివిరహంబునఁ గోర్వంజాలక విషణ్ణమానసులై ద్వైపాయనపుత్రు
నిం గని యిట్లనిరి॥ ౫౬॥ క॥ భాగవతవిరహదుఃఖము। భోగిశయానప్ర
భావపూతచరిత్రల్। రాగముతో విన నేరక। యోగికి నైనం దరింపయో
గ్యంబగునే॥ ౫౭॥ వ॥ కాన నీపరీక్షిజ్జనపాలవిశ్లేషవిక్షుభితమానసులమగు
మమ్ము హరికథాసంకథనంబున నధిగతకౌతుకాయత్తచిత్తులం జేయుమది
యునుంగాక॥ ౫౮॥ క॥ భవదీయవదనవారిజ। పవనవనిర్గతమనోజ్ఞనళి
నాక్షకథా। లవసుధఁ గ్రోలి మహీభుజుఁ। డవలీల న్విష్ణులోకమటు చూఱ
కొనెన్॥ ౫౯॥ వ॥ భవదీయమహిమాతిశయంబును భాగవతకథాశ్రవణ
ప్రభావంబు నుగ్గడింపనే మెంతవారము। ప్రశ్నశేషంబున కుత్తరంబొసం
గవే యని యడిగిన నాశుకుండును హరికథాసంప్రశ్నసంజాతహర్షోత్క
ర్షపులకితదేహుండును నయనకమల యుగళావిర్భవదానందాశ్రుసందో
హుండును నై యామునివరులం గని భవిష్యత్కాలికంబులగు కొన్నిపుణ్య
కథలు వక్కాణించె. ఏనునమ్మహామహులయనుమతివడసి తత్సభాంతరం
బున నొక్కమూల నొదిఁగియున్నవాఁడఁ గాన నవియన్నియు వింటి. ఇ
ప్పు డవి మీకుం దెల్పెద నాదరంబొప్ప వినుండని యిట్లు సెప్పందొడంగె.

కలిపురుషోత్పత్తికథనము.

౬౦॥ చ॥ తొలుత సరోజసూతి దనదోషనికాయముచే నధర్మునిన్। మలి
ను నఘోరరూపు బహుమానితపాపుని దుష్టవర్తను। న్విలయసమాప్తి
వేళ దనవీఁపున నుద్భవమొందఁ జేసెన। య్యలఘుఁడు పాపసంతతికి నా
దిమపూరుషుఁడయ్యె ననంతటన్॥ ౬౧॥ గీ॥ ఆయధర్ముఁడు మృషయను న
తివఁ బెండ్లి। యాడె నతులితరూపరేఖాదికలితఁ। జతురమార్జారలోచనఁ
జంచరీక। చికురఁ గులగిరికుచ బాల ముకురఫాల॥ ౬౨॥ క॥ దంభుఁడు బ
హుకోపసమా। రంభుఁ డుద్దాంతఘోరరాజత్తేజో। జృంభుండుదయం
బయ్యెను। గుంభినిన న్మిథునమునకుఁ గుమతులు మెచ్చన్॥ ౬౩॥ క॥ మా
యయనుతనసహోదరిఁ। గ్రాయజసంగరము సలుపఁగా కొనె దంభుం।

...ధుతలోచన వేణీ! ఛాయాజితచంచరీకఁ జంపకనాసన్॥ ౬౪॥ క॥ ఆ
మాయాదంభులకును ప్రేమము మీఱంగఁ బుట్టెఁ బ్రియపుత్రుండై! తా
మితకల్మషలోభుఁడు! తామసమతి లోభుఁడనఁగ ధారణిలోనన్॥ ౬౫॥
క॥ నికృతిం దనుదనసహోదరి! వికృతగతిం బట్టి కామవివశుండగుచున్!
సకలుషవృత్తిం గలిసినఁ బ్రకటముగా నదియు నొక్కపాపునిఁ గనియెన్॥
౬౬॥ వ॥ ఇట్లు జనియించిన బాలకుండు క్రోధుండనం బరఁగి తనతోఁ బుట్టు
వగుహింసయను హంసగమనం బెండ్లియాడి తదీయతారుణ్యవిలాసంబుఁ
గొల్లలాడుసమయంబున నమ్మిథునంబునకు॥ ౬౭॥ సీ॥ ఇంకినమడువుతో
నెనయైనకడుపును పాదపంబులఁ బోలుపాదములును! తైలసిక్తాంజనశైల
శరీరంబు లోలతరాభీలకాలజిహ్వా! పూతిగంధంబులు బొరయుఘోరపు
నోరు మిడిగుడ్లకన్నులు మిట్టపండ్లు! కలితపృథూపస్థఘనవామకరమును
గాకనాసాకృతిఁ గ్రాలుమీస ॥ గీ ॥ లతిజుగుప్సావహములుగా సుతను
మద్య! హాటకద్యుతములు తనచోటు లగుచు! వెలయఁ గలియుద్భవించె న
వ్వేలఁదియందుఁ! గ్రోధునకు సాధుమార్గనిరోధునకును॥ ౬౮॥ క॥ తనతోఁ
బుట్టు దురుక్తి! న్మనమునఁ గాంక్షించి దాని మానినిఁ గాఁగన్! వినివృ
త్తినయుఁడు సేకొని! ఘనతరకుసుమాస్త్రకేళిఁ గరఁగించె వెసన్॥ ౬౯॥
క॥ ఆమిథునమునకు భయుఁడను! భీమబలుఁడు మృత్యువనెడిపృథుకుచయు
గయున్! ప్రేమం బుట్టి తమంతన! కామునిసంగరమునకును గడఁగిరిరు
వురున్॥ ౭౦॥ వ॥ ఆదంపతులకు నిరయుండను కుమారుండును యాతన
యను కూఁతురును పుట్టి మిథునంబైరి. అయ్యాతనయందు నిరయునికి వేన
వేలుపుత్రులుఁ బుత్రికలు నుత్పత్తినొందిరి. ఆయధర్మసంతతిం బుట్టినవా
రికెల్ల నేలికయై కలి యిక్కలియుగంబున జగత్క్షోభకులగులోభాదిదా
యాదులతోఁ గూడి ధర్మవిక్షోభంబొనరించుటయ తనకుం గృత్యంబుగా
నెల్లజనంబుల నాక్రమింప॥ ౭౧॥ సీ॥ ఆయధర్మునివంశమందు జనించిన
క్రూరులు భువిమీఁదఁ గోట్లకొలఁది! వ్యాపించి యజ్ఞముల్ రూపడంచుచు

కలికృతధర్మనాశప్రకారము.

దానధర్మముల్ చెఱుచుచుఁ దవిలి వేద। బాహ్యమతంబులఁ బ్రబలింపఁ
గాఁ జేసి వేదనిందనచేత మోదమంది। యాధిజరాభరవ్యాధిదుఃఖభయా
ర్తి శోక మోహాముల చేఁ స్రుక్కఁ జేసి॥గీ॥ తండతండములై భువినిండి శేఁగి।
నీతిమార్గంబులడఁగించి నిరయపథముఁ। జూపి యేపునఁ బాధింప్ప ద్వాపర
తులఁ। జొచ్చి విప్రులు వేదముల్ మెచ్చ రపుడు ॥ ౭౨ ॥ గీ ॥ అతిదురా
చారవర్తను లగుచు నరులు। కాలగతి నష్టతేజులై కడఁగి దంభ। కామమో
హాదురాచారగరిమ మించి। విష్ణుచింతావిహీనులై వెలయుచుండ్రు ॥ ౭౩॥
సీ ॥ వేదముల్ గోల్పోయి విప్రులు హీనులై శూద్రుల సేవింపఁ జొత్తు రె
లమి। బహుకుతర్కప్రౌఢిఁ బరఁగుచు వాదముల్ సలుపుచుందురు రాజ
సభలయందుఁ। బరకళత్రంబులఁ బట్టి భోగించుట పరమధర్మంబని ప్రౌ
ఢి నంద్రు। వర్ణసాంకర్యంబు వరుస నొనర్తురు వేదశాస్త్రంబులు విక్రయిం
తు॥గీ॥ రమితపాపక్రియారతి యంతకంత। కెచ్చి క్రూరత మాంసముల్
విచ్చలవిడి। నమ్ముకొందురు తమతమయిమ్ములందు। వెలయ రసములు వి
లుతురు కలియుగమున॥ ౭౪ ॥వ॥ మఱియు నప్పటి జనులు॥౭౫॥శా॥ హింస్రా
కారులు పాపసారులు శఠుల్ హ్రస్వాయువు ల్దుర్భగుల్। ప్రస్వాపప్రవణు
ల్ వివాదకుశలుల్ ప్రారబ్ధనీచక్రియుల్। స్వాస్వస్యాలజనైక బాంధవులస
త్సంఘాశ్రయుల్ నిర్దయుల్। నిస్వుల్ షోడశవత్సరాయువులునై నీచాత్ములం
[illegible]॥ ౭౬ ॥గీ॥ వడ్డిఁగైకొని జీవింత్రు వసుధ ద్విజులు। మస్కరులు మం
దిరంబుల మరగి యుండ్రు। గృహులు మఠముల నెప్పుడు కృతనివాసు। లగుదు
రక్కలియుగమందు వెగటు లేక॥క॥ ౭౭ ॥ సాధువుల నువంచింతురు। బోధ తె
డలి శఠుల మైత్రి భూషింతురు స। ద్గాథా తతి దూషింతురు। మాధవపాదాబ్జ
భక్తి మానెదరు వెస॥ ౭౮ ॥కం॥ గురుమతముల దూషింపం। బరధనహారణం
బు సేయఁ బరదారలతోఁ। గరము సుఖింపం గోరుదు। రురుదోషములంచు వా
ని నూహింప రెద॥ ౭౯ ॥కం॥ సతిపురుషుల సమ్మతియే। శ్రుతి మైన వివాహ

మంత్రుసూరులుసభలోఁ | బ్రతిసెప్పఁజెపాండిత్యము | సతతమువాగ్జల్పనం
బె సామర్థ్యమగుఁ గా ॥ ౫౦॥ గీ ॥ తీసికొన్నరుణముఁ దీర్చినవాఁడిల | దా
తననుచుఁదనకుఁదానె తలఁచు | వినుఁడు శక్తిలేమిజనులకుత్తమయగుఁ | జను
విరక్తికరణసంశ్రయమున॥ ౫౧॥ కం॥ ధనముగలవానినభిజన | ఘనవిద్యా
సుగుణగరిమగలవానిఁగ నా | జనులు వచింపంగలరీ | హను శూద్రకృత
ప్రతిగ్రహము సమ్మతమ్మౌ ॥ ౫౨॥ గీ॥ కీర్తిఁగోరి జనులు కృతధర్ముల
గుదురు | దూరదేశపర్తితో యమంద | తీర్థబుద్ధి గల్గుఁ దృణమైన నారు
లకు | నివ్వ బుద్ధి పుట్ట దెవ్వరికిని ॥ ౫౩॥ కం॥ దండము కాషాయంబును |
కుండికయును గాని యాత్మగుణ మొక్కటియుం | ఖండితముగాఁగ మ
స్కరి | మండలమున కుండ దపుడు మాన్యత దొలఁగుఁ గా ॥ ౫౪॥ గీ ॥
సూత్రపుంజకలితగాత్రమాత్రముచేత | విప్రుఁ డన్నచ్యు దోఁచు వేదవేత్త |
లేఁడు వెదకిచూడ లీల విప్రుఁడు దాన | పాత్రుఁడే యటంచుఁ బరిహసిం
త్రు ॥ ౫౫ ॥గీ॥ వెలపడంతులట్ల విహరింపఁ గోరుము | కొల్లకాంతలప్పు
డుల్లములను | మగలయెడల వారిమానసంబులలోన | రోఁత గలుగఁగల
దు భూతలమున ॥౫౬॥ కం ॥ తనుమగలు మరణమొందినఁ | గ్రమము
గ వైధవ్యదీక్షఁగాంచక భువిలో | రమణులు విశృంఖలంబుగ | సుమనో
హరు నితరుఁ గూడి సుఖియింతురొగిన్ ॥ ౫౭॥కం ॥ పరధనపరాన్నభో
జన | పరులై చండాలగేహపటుయాజకులై | ధరణీసురులతినీచా |
తురమతులై చెడుదు రుర్విదూలఁగ నెంచన్ ॥౫౮॥సీ॥ మేఘములప్పు
డు మెఱుఁగులక్రియఁదోఁచి చేరి వర్షించును జిత్రవృష్టి | సింధ్వాదిన
దులకుఁ జేరువననయుందు మేదినిఫలియించు మితముగాఁగఁ | గలితనదీమా
తృకములుగానిస్థలంబుల జలం బుండదు పుడమిలోన | నృపులు లోభా
శాదినీరంధ్రబుద్ధులై కరములుగొని బహుకష్టఫలితు ॥ గీ॥ గంత నిల్వలే
క యఖిలజనంబులు | పురము వెడలి గిరులదరులఁ జేరి | మాంసము
లును పండ్లు మధువు మూలంబులు | తించుఁ బ్రాణములు ధరించుకొంద్రు

.మంత్రముషూరులుసభలోఁ। బ్రతిసెప్పఁబెసపాండిత్యము। సతతమహాజల్పనాం జె సామర్థ్యమగుఁ॥ ౨౦॥ గీ ॥ తీసికొన్నరుణముఁ దీర్చినవాఁడిల। దాతనముచుఁదనకుఁదా నెతలఁచు। వినుఁడుశక్తి లేమిజనులకుత్సమయగుఁ। జను విరక్తికరణసంతృయమున॥ ౨౧॥ కం॥ ధనముగలవానినభిజన। ఘనవిద్యాసుగుణ్యశ్రీముగలవానిఁగ నా। జనులు వచింపంగలరీ। హీను శూద్రకృత ప్రతిగ్రహము సమ్మతమౌఁ ॥ ౨౨॥ గీ॥ కీర్తిఁగోరి జనులు కృతధర్ము ల గుదురు। దూరదేశవర్తితోయమంద। తీర్థబుద్ధి గల్గుఁ దృణమైన నొరు లకు। దివ్య బుద్ధి పుట్ట దెవ్వరికిని॥ ౨౩॥ కం॥ దండముకాషాయంబును। కుండికయును గాని యాత్మగుణ మొకఁటియుం। ఖండితముగాఁగ మ న్మండలమున్న కుండ దపుడు మాన్యత దొలఁగుఁ ॥ ౨౪॥ గీ ॥

దేవతలు [illegible] బరకళ [illegible] బ్రహ్మలోకంబునకుం బోవుట. [illegible] హ్మణులు యజ్ఞంబులువిసర్జించియుండ నీలోకంబున వేదాధ్యయనంబు మూలవిచ్ఛేదంబునొందు. స్వధాకారంబువినంబడదు. స్వాహాకారంబుమాయు. ఓం కారంబడంగు. అంత దేవత లాహారంబులు లేక క్షుత్పిపాసాపరిక్షీణశరీరధారులై లేఁగలేని మొదవుచందంబున దుఃఖభరాకలితయై శోకించుభూదేవతను మున్నిడుకొని శచీపతిపురస్సరంబుగఁ గదలి చనిచని ॥౯౪॥ సీ ॥ మహనీయమునిగణమండితంబును హేమమయయజ్ఞవేదికామానితంబు। నక్షీణమహనీయదక్షిణావర్తాగ్ని పావనయజనభూపరివృతంబు । ఫలపుష్పసముదయభరితపాదపపఙ్క్తి శీతళోపవనాళివిభ్రాజితంబు। వికచసారససుమనికరహల్లకబృంద కాసారసందోహభాసురంబు ॥ గీ ॥ మందమంద సమీరణస్పందమాన । కుందమాకంద పున్నాగకుజవితాన। గళితమధుకుల్యకాచయలలితమైన । సత్యలోకంబుఁజేరి యచ్చటనుమఱియు॥౯౫॥ మ ॥ కలకూజత్కలహంససారసశుకక్రౌంచాదిపక్షిస్వనం। బులచేఁబిల్చి మహీరుహాచ్ఛయచలత్పుష్పాసవశ్రీసమా । కలనం బాద్యమొసంగి నమ్రలతికాకారంబులన్మ్రొక్కి య । బ్బలభిన్ముఖ్యులఁ బౌరలక్ష్మి.

నియతిన్బార్థించె నానెప్పుడగ్ ॥ ౯౬ ॥ వ ॥ అప్పద్మభవపురంబుం బ్రవేశించి
యల్లనల్లన నరిగి ముందర ॥ ౯౭ ॥ సీ ॥ కాంచనప్రాకారకమనీయమణి
మయ మందిరమాలికాసుందరంబు। ఘటితమహాస్తంభగారుత్మతప్రభా
భాసురమండపపరివృతంబు । కంబుకంఠీవారకలకంఠసంగీత సంభావనా
సక్తసభ్యయుతము। పుష్పితవనలతాపుంజసంజనితాతి సుకుమారపరిమళ
సురభిళంబు ॥ గీ ॥ గరుడగంధర్వకిన్నరగణవిరాజ । మానవీణానినాద
సమ్మానితంబవు। దివ్యదేహప్రభాజాలదీపితంబు । నైనపద్మజువాసగే
హంబుఁ జేరి ॥ ౯౮ ॥ వ ॥ తమరాక యెఱింగింపుడని వేడికొన నచ్చటి
ద్వారపాలకులు వల్లెయని కమలజుసన్నిధానంబునకరిగి కేలు మొగిడ్చి
యిట్లనిరి ॥ ౯౯ ॥ గీ ॥ నళినభవ నిన్ను సేవింపఁ గలితభక్తిఁ। బాకశాసనము
ఖ్యులు పంటవలఁతి । తోడ నేతెంచి మొగసాల గూడియున్న । వారు
భవదీయదర్శనవాంఛతోడ ॥ ౧౦౦ ॥ వ ॥ అని విన్నవింప ॥ ౧౦౧ ॥ గీ ॥ అం
తఁ బ్రతిహారివిజ్ఞప్తి నవధరించి। నీరజాసనుఁ డాదేవనివహములను। దో
డ్కొనుచు వేగరండనఁ దూర్ణముగను। తన్నియోగంబు సలిపిరి తత్క్షణము
న ॥ ౧౦౨ ॥ వ ॥ ఇట్లు బలభిత్ప్రముఖులు ద్వారపాలకసమానీతులై యభ్యం
తరసభామండపంబునం బ్రవేశించి యచ్చట ॥ ౧౦౩ ॥ మ ॥ వికచాంభోజ
మనోహరాసనముపై వేంచేసి మోదంబునన్ । బ్రకటానేకవిధప్రపంచ
రచనాప్రాగల్భ్యమింపొందఁగా। నకలంకోజ్జ్వలశారదేందునిభదేహోభన్
బ్రియన్ భారతిన్ । సుకుమారాంగిని గూడి వెల్గువిధికిం జోహారుగావిం
చినన్ ॥ ౧౦౪ ॥ గీ ॥ కుశలమడిగి వారిఁ గూర్చుండ నియమించి। నలువ
యాదరమునఁ బలికె నిట్లు। త్రిదశులార యిట్టిదీనభావముతోడ । మీ
రలుండ నేమి కారణంబు ॥ ౧౦౫ ॥ గీ ॥ అనిన నతనివాక్య మమరవర్యులు
విని । మోద మెదలలోనఁ బాఁచుకొనఁగ। గతియొనర్చు ధర్మగతివినాశం
బెల్ల । విశదపఱచి యతని వేడిరిట్లు ॥ ౧౦౬ ॥ మ ॥ కలిగర్వంబెడఁబా
పి భూమికిని కం గల్యాణసాంతత్యముం । గలుగం జేయఁ గడంగు మ

శ్రీభావ నీకంటె న్విభుం డెవ్వఁడీ । బలభిన్ముఖ్యులకు న్దయారసము దోఁప
న్మమ్ముఁ గావంగదే । యిలపై సత్యతపోధ్వరంబులఁ బవర్తింపంగఁ దేచె
చ్చెఁ గా॥ ౧౦౭॥ వ॥ అని మఱియు ననేకవిధంబులం బ్రార్థింప భారతీకాం
తుండు వారింగాంచి దుఃఖాపనోదనచణంబులైన వచనంబుల నూరడించి
యిట్లనియె ॥ ౧౦౮ ॥ సీ॥ ఎవ్వనియాజ్ఞచే నీసచరాచరసృష్టి సేయుదు
నేను చెలువుమీఱ। నెవ్వనియాజ్ఞచే నీశుండు జగముల సంహరించును లయ
సమయమందు । నెవ్వనియాజ్ఞచే నీచంద్రసూర్యులు పగలు రాత్రియు
సేయఁ బటువులైరి। యెవ్వనియాజ్ఞచే నీయముండును పాపకర్ముల శిక్షిం
చుచునతఁ గాంచె॥ గీ ॥ నట్టియఖిలైకవంద్యుని నజుననంతు । భక్తదుః
ఖాపనోదనబద్ధదీక్షుఁ। బుండరీకాక్షుఁ గొల్చినఁ బోవు వెతలు। గాన నా
తని గొలువంగఁ గదలవలయు ॥ ౧౦౯॥ గీ॥ అతఁడుదక్క శక్తుఁ డితరుం
డు లేఁడెందు। మనకుఁ గల్గునిడుమ మానునట్లు । సేయ ననుచుఁ జెప్పి
సృష్టికర్త మహేంద్ర । ముఖులు గొలువ వెడలె మోదమెసఁగ॥ ౧౧౦॥
శా॥ గోలోకంబునకేగి యచ్చట మహాగోవర్ధనగ్రావస । న్మాళీంద్రస్థిత
రాసమండపమునన్ మాన్యుల్దనుం గొల్వఁగాఁ । బ్రాలేయద్యుతికోటి
కాంతివిలసత్పంకేజపీఠంబుపైఁ । గేళీలోలత రాధతోఁ జెలఁగునాకృ
ష్ణున్ సురోద్విష్ణునిన్ ॥ ౧౧౧ ॥ క ॥ కని యాతనిపాదములకు । విన
యంబున మ్రొక్కి భక్తివివశుండగుచున్ । దనవారిఁగూడి చేరువ ।
సునియమమునఁ జేరి పురుషసూక్తంబులతోన్ ॥ ౧౧౨ ॥ వ ॥ మాళి
తలఘటితకరకమలపుటుండగుచు నుతియింప నావిరించింగని కనికరించి
యాజగదధ్రక్షణశీలుం డగుగోపాలదేవుండిట్లనియె ॥ ౧౧౩ ॥ ఉ ॥
భద్రమె నీకు గోవులకు బ్రాహ్మణముఖ్యులకు న్మహీస్థలిన్। మద్విదితా
వతారకథ మాయక యున్నదె ధర్మమార్గము। ఛిద్రమె పూజ్యరాజ్యభర
శీలతనుండురె రాజవర్యులు । న్నిద్రమహాక్రతుప్రతతినీతబుభుక్షులెయా
సురోత్తముల్ ॥ ౧౧౪ ॥ క ॥ అమరావతికిని దైత్యా । క్రమణంబులు

లేక యుండుఁగా సంతతముఁ। సుమనోనికరంబులకును। విమతోపద్రవము
లేదె విబుధస్తుత్యా॥ ౧౧౫॥ క॥ ఇచ్చోటికి మీరందఱు । వచ్చినపని యే
మి సెపుడు వరుస ననఁగఁ దాఁ। బచ్చవిలుకానితండ్రికిఁ। జెచ్చెఱ నిట్లనుచు
బ్రహ్మ సెప్పఁ దొడంగెన్ ॥ ౧౧౬ ॥ వ॥ దేవా భవదీయకరుణాకటాక్ష
వీక్షణంబులు కలిమిం జేసి మాకుం గుశలప్రశమనం జెప్పటికిని లేదు. ఇప్పుడు
భూలోకంబునం గలి ప్రవర్తించి ధర్మగతి నించుకేనియు నిల్వనీయక య
చంచలుండై సముపచిత పాషండధర్మసంతతుల నెక్కొనం జేయుచు ॥
౧౧౭॥ ఉ॥ పావనవైష్ణవాగ్ర్యపదపంకజరేణువు సోక కిమ్మహీ। దేవి దురం
తదుఃఖితతఁ దీప్తిఁ దొఱంగెను దేవతల్ భవ । త్సేవకసాధువిప్రతతి చేతి
హావిర్నికరంబు లెవ్వియుఁ। లేవని గోడుఁ జెందెదరు లీలహరింపు కలి
న్మహాబలిన్॥ ౧౧౮ ॥ శా॥ క్రూరాచారుఁడు ధర్మదూరతరుఁ డాక్రోధాత్మ
జాతుండుద। త్పారావారపరీతభూమితలము న్దానాక్రమింపంగని । స్సార
ప్రజ్ఞలుగల్గి లోభమతులై సన్మార్గసన్న్యాసులై । చోరప్రాయులు మ్లేచ్ఛ
పుల్కసకులుల్ శూద్రుల్ జగంబేలెడిన్॥ ౧౧౯ ॥ క॥ భక్షింతురు గోసం
ఘము। శిక్షింతురు సాధుమార్గసేవకుల మహా। పక్షీంద్రగమన నీవిఁకఁ। దక్షి
ణమునఁ బట్టి కలిని దండింపఁగదే॥ ౧౨౦॥ క॥ భూసురగోదేవమహీ। వాసవు
లకు మేలుసేయు వ్రతముగదే నీ। కా సమయ మబ్బె నిప్పుడు। భాసురగతిఁ
గల్కివగుచుఁ బాలింపు మిలన్॥ ౧౨౧॥ క॥ అని ప్రార్థించి విరించియు। ఘన
హర్షోత్కర్షపులకకంటకితతనుఁ। డై నిటలఘటితకరయుగుఁ। డై నిలిచినఁ
జూచి కృష్ణుఁ డల్లననగుచున్॥ వ॥ ఇట్లనియె ॥ ౧౨౨॥ గీ॥ కమలగర్భ వినుము
ఘనము గు శంబళ। గ్రామమందుఁ గలఁడు ఘనుఁడు విష్ణు। యశుఁ డనంగ వే
తనియతి వయఃసుమతియం। దుద్భవించి కలిని నుక్కడంతు॥ ౧౨౩॥ ఉ॥ అ
వ్వనజాతలోచనకు నంతకుమున్న మదంశసంభవుల్। మువ్వురు పుట్టి లోక
ములు మోదము నొందఁగ మత్సహాయులై । క్రొవ్విన దుష్టభూపతులఁ గూల
భినికిన్బలివెట్టి గక్కునన్। మవ్వపువైభవోన్నతుల మానక దాల్తురు సు

నిన్నియు క్షత్రై ॥౧౨౫॥క॥ ఈనిర్జరవరు లెల్లను। భూనిర్జరగృహములందుఁ బుట్టఁగలరునా॥కో॥ నిర్జరగణముఖ్యుఁడ । భూనిర్జరుఁడై ననాఁడుభువి బాంధవుఁడై ॥ఉ॥ నీరజగర్భయీరమయునిర్భరవైభవసింహాళత్వమూ । దారబృహద్రథక్షితిపధర్మకళత్రిలలామకౌముదీ। సారసలోచనామణికిసమ్మతితోజనియించిపద్మయన్। బేరఁ జెలంగియత్తజనిప్రీతిమెయిన్వరియించునన్రహిన్ ॥౧౨౬॥క॥ మరుదేవాపులనిలపై। నరపాలురఁ జేసియంతనవ్యకృతయుగా। చరణంబుఁ బాదుకొల్పియు । వరధర్మము నిల్పి మరల వచ్చెద నిటకున్ ॥ ౧౨౭ ॥కం॥ అన వనజోదరుపల్కులు। విని నలువయు మ్రొక్కి యతనివీడ్కొనిభక్తిన్। మనమునహర్షంబెసఁగఁగ। దననెలవున కేగె దేవతలుదివికరుగన్ ॥౧౨౮॥వ॥ ఇట్లు పురాణపురుషుండు దేవతలవీడ్కొలిపిజగత్రద్రక్షణదీక్షాపరత్వంబునం జెలంగుచుఁ బరమతపోనిధియగునవ్విష్ణుయశునిమ

శ్రీకల్కిమూర్త్యావిర్భావఘట్టము.

నోధిష్ఠానంబొనరించె॥౧౨౯॥ఉ॥ అంతననంతమై వెలుగునయ్యఖిలేశునితేజమొయ్యనన్। సంతతధర్మమార్గరతి సల్పెడు విష్ణుయశుండుపత్నియం । దెంతయుఁబ్రీతిఁజేర్ప నది యెల్లజగంబులు మోదమంద నాక్రాంతదిగంతమై పెరిగెఁగామినిగర్భమునందుఁ జయ్యనన్ ॥౧౩౦॥ సీ॥ కంబుకంఠికి మేనఁ గార్శ్యంబు నిండారె బాలకు సొమ్ములు బరువులయ్యె।నళినాయతాక్షికినడలమాంద్యంబెచ్చెఁగాంతకునూఁగారుగాఁజుకొనియెఁ । గలికికిమంటిపైఁగాంక్షలుజనియించె వెలఁదికివాతెఱ వెల్లనయ్యెఁ । బడఁతికిమోమునఁ బాండిమం బుదయించె నాతిచూచుకములు నల్లనయ్యె ॥గీ॥ నలఁతిని స్ఫురకన్నులనాముకొనియెఁ।జిట్టుములు మిగులెనూర్పులుబిట్టుగల్గె।వళులనృతుకొలుదీతెను వాంఛమీఱెఁ।బొలఁతి కంతకునిల్లాడఁబ్రొద్దులయ్యె ॥౧౩౧॥ వ॥ అప్పుడవ్విశ్వగర్భగర్భంగాంచి విష్ణుయశుండుతనమనంబున ॥౧౩౨॥ఉ॥ కన్నదిగాదెపూర్వమునఁగామినిగర్భముఁదాల్చు వేళలం।గన్నియయంగకంబులనుగాంత మొగంబుననొప్పునొప్పిదం। బెన్నడుగానమీలి

కనదీద్యశఃకాంతివిలాసవైఖరుల్ । వెన్నుఁడు దీనిగర్భమున వేడ్క వసించె
డినంచుఁ దోఁచెడిన్ ॥ ౧౩౩ ॥ మత్త॥ ఫుల్లపంకజనేత్ర యీసతి పూర్ణ
గర్భముఁ దాల్పఁగాఁ । బల్లవాధరిఁ గాంచినప్పుడు ప్రహ్వాభావమెనాకగున్ ।
గల్లగాకయ నామనంబునఁ గల్గినట్టిది సత్యమా । బల్లిదుండలవిష్ణుదేవుఁ
డు భామయందు జనించెడిన్ ॥ ౧౩౪ ॥ వ॥ అనితనలోనుప్పొంగుచుం
డ నొక్కశుభదినంబునందు సుమతి నీళ్లాడ సంకటపడునప్పుడు ॥ ౧౩౫ ॥
సీ॥ పుష్పితతరులతాపుంజరంజితమహావనశైలరాజియై వసుధయొప్పెఁ ।
గూజన్మనోహరరాజహంసకులాభిరామమై నదనదీరాజి వెలసె । ను
ల్లోలవాఃపూరకల్లోలమాలికాకలితమై జలరాశికులము పొంగె । ఘ
నతరగంభీరకలమృదుఘోషణ సాంద్రమై జలధరసమితి యుఱిమె ॥ గీ ॥
నిర్భరానందభరులైరి నిఖిలజనులు । విమలతారాగ్రహంబయి వెలిఁగెగ
గన । మల్లనల్లన వీఁచెను జల్లగాలి । విశదకాంతుల వెలుఁగొందె దశదిశలు
ను ॥ ౧౩౬ ॥ వ॥ అప్పుడు ॥ ౧౩౭ ॥ క॥ సుమతికుదయించె విష్ణుం । డమితమహా
భక్తియుక్తి హర్షితపతికిన్ । సుమనోనివహానిరంతర । సముచితపూజా
విధాన చర్యారతికిన్ ॥ ౧౩౮ ॥ ఉ॥ పావనచైత్రమాససితపక్షమునందు
నవగ్రహంబులున్ । శ్రీవిశుభంబులైన తమటెంకులనుండఁగ ద్వాదశీతి
థిన్ । దేవవిభుండు విష్ణుయశుదేవికి నుద్భవమొందె దేవతల్ । గావఁగలం
డు లోకములఁ గల్కి యటంచును సంస్తుతింపఁగన్ ॥ ౧౩౯ ॥ సీ॥ మహిత
వీణావేణుమండితపాణులై పాడిరి గంధర్వపతులు వేడ్క । రమణీయభూ
షణకమనీయవేషులై యాడిరి రంభాదులద్భుతముగఁ । పారిజాతానీత
బంధురసుమవృష్టిఁ గురియించి రెల్లచోఁ గోర్కిసురలు । సర్వలోకాతీత
సంతోషభరమునఁ బ్రీతిమైనర్తించెఁ బితృగణంబు ॥ గీ॥ దేవదుందుభివా
ద్యములు దివిని మ్రోసె । మోదభరమునఁ జెలరేఁగె మునిగణంబు । తె
ల్లప్రాణులహృదయములు చల్లనయ్యె । వేదవేద్యునియవతారవేళయందు ॥
౧౪౦ ॥ సీ॥ పీనవృత్తాయతపృథులచతుర్బాహునవ్యనీరదనిభభవ్యదేహు ।

శంఖగదాచక్రశార్ఙనందకహస్త శుభతరగుణగణసుప్రశస్త ! భాసురనవ
పీతపరిధానసంవీతుఁ గరుణాకలితనేత్రసరసిజాతుఁ। గాంచనగ్రైవేయ
కటకాంగదకిరీటు గౌస్తుభోజ్వలితవక్షఃకవాటుఁ॥ గీ॥ జారువనమాలికా
భూషు ధీరభాషు । మణివిభూషణగాత్రురమాకళత్రు। వైజయంతీకృతా
భు నావనజనాభుఁ । జూచి తలిదండ్రు లప్పుడు చోద్యపడిరి ॥౧౮౧॥
చ॥ నలువ రొుటింగి యవ్వనజనాభుఁడు నైజపురూపుసూపుటల్ । వెల
యఁగ వాయువుల్ఁబిలిచి వేగమె నీవటువోయిభక్తితోఁ। గలికికివిన్నవిం
పు మిఁకఁ గంజవిలోచనదివ్యరూపముల్ । కలియుగవేళ భూజనులుగాం
చఁగరా దుపసంహరింపుమీ॥ ౧౮౨॥ గీ॥ అమరులకుఁజూడదుర్లభమై
నదివ్యరూప మిలమోహవిభ్రాంతిరూఢమైన । కలిజనంబుల కెట్లుగుఁ
గాంచననుచు । విన్నవింపుము హరితోడ వేగనటిగి॥ ౧౮౩॥ వ॥ అనియి
ట్లునియోగించిపుత్తెంచిననతిత్వరితగతింజని జగత్ప్రాణుండునమరతరం
గిణీతరంగపరంపరాసమానీత శీతలజలబిందు బృందసంవాహన మంధర
గమనుండైకమనీయతరంబగుకల్కిమూర్తిసూతికాగారంబుంబ్రవేశించి
నందనవనపారిజాతపాదపప్రకర కమనీయకుసుమమంజరీనిరర్గళ నిర్గళద్ర
జోవిశేషఘుమఘుమితదిశాంతరుండై వీఁచుచుందనకుఁచామరసోదరుం
డానతిచ్చినవిధంబు విన్నవింపనాహరి యుపసంహృతదివ్యరూపుండును
సంప్రాప్తసామాన్యమానుషబాలకభావుండునై యొప్పుమిగుల నదిగని
విష్ణుయశుండును సుమతియు విస్మయావిష్టహృదయులై వైష్ణవమాయ
చేనదంతయువిస్మృతినొందిరి॥౧౮౪॥క॥ కావురనియేడ్చెబాలుఁడు। గావఁ
గఁదమకోరులులేతకడుపడియవన। స్త్రీవారమేడ్వఁదొడఁగెఁ। స్థావరజం
గమములకునుసౌఖ్యముగలిగెఁ॥౧౮౫॥గీ॥సుమతికప్పుడు దేవతాసుదతు
లెల్ల । పురుడువోసిరిమఖమునఁబొదల్చువేడ్క। నంబికాదేవితావచ్చియు
ఖిలలోక।గర్భునికిబొడ్డుగోసెను గడఁగి మ్రుటియు॥౧౮౬॥ఉ॥మంగళవా
క్యములుపలికె మాతృక యాహరికిఁజేరి ప్రీతియు।ప్పొంగఁగ నబ్జగర్భునతి

పుణ్యావియచ్చరవాహినీలస। త్తుంగతరంగనీరములఁ దోయజనేత్రుని మజ్జ
నక్రియల్। రంగుగఁదీర్చెఁ జన్నడి పెర_ క్తిమెయింధరకల్కి-మూ ర్తికిన్ ॥
౧౪౭॥ గీ॥ శంబళగ్రామవాస్తవ్యసకలజనులు। మంగళాచారపరులై రిమఱి
యునెల్ల। జంతుజాలంబులుత్సవసంతతులను। గొంగిచెలరేఁగెక్రీహారిపొ
డమినప్పుడు॥ గీ॥ పాపతాపభరగ్లానిభయము లెల్లఁ। బాసె జనులకు శంబళ
పాంతమందు। సుమతిశననోము లెల్ల నుసొంపుమీఱఁబండెనని మోదమం
దెను బ్రాభవమున॥ ౧౪౮॥ వ॥ మఱియునప్పుడువిష్ణుయశుండుకృష్ణజన్మం
బునంగలుగుమహానందంబునం బ్రాజ్ఞులగు బ్రాహ్మణులరావించి జలంబు
లాడిశుచియైధౌతాంబరాభరణంబులుఁదాల్చి స్వస్తిపుణ్యాహవాచనంబు
లుచదివించి శిశువునకు జాతకర్మంబుసేయించి పితృదేవతలనర్చించి
లేఁగలతోడనలంకృతంబులగు పాఁడిమొదవుల నూటిని భూదేవతలకు
దారవోసె. నక్కాలంబునందు ॥౧౪౯॥ కం॥ ఈ బాలుఁడు కలి ధర్మ
ప్రాబల్యమడంచు ఖలులఁబట్టి వధించున్। శ్రీబలయుతుఁ డగునని మఱి।
ధీబలురగువిప్రవరులు దీవించి రొగిన్ ॥౧౫౦॥ గీ॥ కుసుమకిసలయతోర
ణావిసరరుచిర। మండితధ్వజమాలికామహితధూప। వాసనావాసితంబులౌ
వాకిళులును । గలిగి యప్పురి మందిరగణము వొల్చె॥౧౫౧॥ అప్పుడు॥
౧౫౨॥ కం॥ మందరపీవరకుచయుగ। సుందరముక్తాకలాపశోభితలై యా।
కందర్పవిజయలక్ష్ములు। యందంబునఁ జెలఁగుభూసురాబ్జదళాక్షుల్ ॥౧౫౩॥
కం॥ పిడికిళులనడఁగునడుములు। జడగతులును వలుఁదగుబ్బచన్నులుతళు
కుల్। గడళ్ళుకొను చూపు లమరఁగఁ। గడుముదమునవచ్చిరంతఁ గల్కి-0
జూడన్ ॥౧౫౪॥ వ॥ ఇట్లు వచ్చి పాపసింగని కరంబుముదంబందుచుం
దెచ్చినకానుకలిచ్చి యచ్చిఱుతనిం దొట్లలో నునిచి పున్నియంపుం
గరితలందఱును మహోత్సాహంబున ॥ ౧౫౫ ॥ కం॥ లాలీబాలశిఖా
మణి । లాలీరవికోటితేజ లాలిమురారీ । లాలీలలితపదాంబుజ। లాలీ
బాలేందుఫాల లాలీ యనుచున్ ॥ ౧౫౬ ॥ కం॥ పాటలువాడిమోదం

భున । బోఁటులుదమనిలయములకుఁబోయిరి కృష్ణుం । డేఁటేటఁ బెరుఁ-
గుచుండెను। జోడై వినయాదిసకలసుగుణంబులకున్ ॥౧౫౮॥ వ॥ అప్పు

వ్యాసాదిమహర్షులు కల్కిమూర్తికి నామకరణంబు సేయుట.

డొక్కశుభదినంబునం గుమారునికినామకరణమహోత్సవంబు నిర్వర్తిం
పనెంచి విష్ణుయశుండు చతుర్వేదవిదులగువిప్రుల రావించిసముచితకర
ణీయంబులు సలుపనుపక్రమించి చేయుచుండ ॥౧౫౯॥ చం॥ శిరము
నఁ గెంజెడల్ నొసటఁబ్రశ్రీలలితంబగుగంగమట్టియున్। కరముల నక్షమాలి
కలు కంఠమునం బ్రణవస్వనంబులున్। గరము వెలుంగ మూర్తులనగై
కొనివచ్చిన బ్రహ్మతేజమిా । వరుసగఁదోఁచె నంచు జనవర్గము మోద
ముతోడఁ జూడఁగన్ ॥౧౬౦॥ కం॥ తనయింటికి వేంచేసిన। ఘనులను
నల్వురను గాంచి కడుమోదముతో।వినయమున మ్రొక్కి విప్రుం । డన
ఘుం డర్ఘ్యాదివిధుల నందఱఁ దనిపెన్ ॥౧౬౧॥ వ॥ ఇట్లుసత్కృతులై
యాతనిచేనిర్దిష్టంబులగు నాసనంబుల సుఖాసీనులై యుండ విష్ణుయశుం
డును భక్తివినమ్రుండై నిటలతటఘటితకరకమలయుగళుండగుచుం జేరు
గడనిలిచి యిట్లనియె ॥౧౬౨॥ఉ॥ పావనయుష్మదంఘ్రినవపంకజరేణువు
సోఁకిమద్గృహం । బీవసుధాస్థలి న్సురల కెప్పుడు సేవ్యముగాఁ దనర్చె
నా।కావసథు ల్గణించుసుకృతావళి యబ్బెను నాకు నిమ్మెయిన్। ధీవిశు
ద్ధాత్ములారభవదీయకృపామృతవృష్టి బొల్పుటన్॥౧౬౩॥ మ॥ కలిఁబాప
ప్రవహాత్ములౌనరుల ము ద్ధావంగ మిావంటిస । త్కులజాతుల్ భువి
సంచరింతురనఁగాఁ గోర్కెందగ న్విందుస।య్యలఘుప్రాతములోనమిా
రలెవరోయక్షీణతేజఃప్రభా । తులితోద్యద్దిననాధులార దయతోఁదోరం
బుగాఁదెల్పుఁడీ ॥౧౬౪॥ కం॥ ఇక్కడకేతెంచినయా। యకరణి యెట్టి
దియొయెఱుఁగనల్లన నాతోఁ। గ్రక్కునఁదెలిపిన మదిలో।నుక్కివములు
లేక చేయుదొయ్యనఁ దానిన్ ॥౧౬౫॥ కం॥ అని వినతి దోపఁబల్కిన ।
మునివర్యులు మనములందు మోదముతోడన్। ఘనహర్షపులకనిబిడితు।

తనులై యుండంగ నొక్కతాపసుఁ డనియెన్ ॥౧౬౬॥ సీ॥ అనఘాత్మ
యీతఁ డాయఖిలమస్త్రశస్త్రపర్వతాశనియగుభార్గవుండు। పాండవాచా
ర్యుఁడై పరఁగిన శారద్వతుం డంమరితనినఖండతేజుఁ।గుంతీసుతులసేనఁగూ
లనేసిన యట్టిద్రౌణి యీతండు మద్రాంతబలుఁడు। వేదము ల్నాల్గుగా
విభజించి చెప్పినద్వైపాయనుఁడ నేను ధర్మనిరత ॥గీ॥ విబుధవంద్యుం
డుకృష్ణుండు వేడ్కనీకుఁ।గొమరుఁడై పుట్టుటయెఱింగివిమలగతిని।నామ
కరణంబు సేయంగఁ బ్రేమ వచ్చి। తిమి యనఁగ విష్ణుయశుఁడు నుదీర్ణగ
తిని ॥౧౬౭॥ కం॥ చని తనక్రోడంబున బాపని నిడుకొని తెచ్చి భక్తి
భావము దోఁపన్।మునులకు ముందరనిడ నా। సనకాదిస్తుతునిఁ గాంచి
చెయ్యనవారల్ ॥౧౬౮॥ గీ॥ చేరి యాతనిపాదముల్ శిరముసోక।
మ్రొక్కి నుతియించి మోదంబుపిక్కటిలఁగఁ।గలిని గలఁవినాశంబుకై
జనించెఁ।గాన నీతండు కల్కినాగణనకెక్క ॥౧౬౯॥ వ॥ ఇతనిఁ గల్కి
యని మున్నె మహామునులువక్కాణించియున్నవారు. అనిచెప్పి నామ
కరణంబుచేసి వేదచోదిత కర్మంబులునిర్వర్తించి యావిప్రు వీడ్కొని
సంతసంబున వారలఱుగుటయు నవ్విష్ణుయశుం డదిమొద లాబాలకుని
యందు బ్రహ్మభావంబుఁ జేసి భక్తినెయింబోషించుచుండె॥౧౭౦॥ చం॥
సుమతియునంతకంతకును సొంపులుగుల్కఁగనింటిముంగిటన్।భ్రమణము
సేయుచున్నగుచు బాడుచు వేడుచు మోదమంమచున్।శ్రమములుదీర్చ్చు
కొంచుఁబలుజాడలఁ గ్రీడలొనర్చుపట్టిపైఁ।గ్రమముగనుబ్బుప్రేమకునుగాం
చమమేర నొయెకప్పుడాత్మలోన్ ॥౧౭౧॥ గీ॥ ఇట్లు సంతసమున నెల్లప్రొ
ద్దును తల్లి।గారవమునఁ బెనుపఁ గల్కిమూర్తి। క్రమముగాఁగ నెసఁగు
ఘనతేజమున శుక్ల। పక్షచంద్రమమాడ్కిఁ బ్రబలుచుండె ॥౧౭౨॥ వ॥
మఱియు నాకల్కియవతరించుటకు మున్నుసుమతికి ॥౧౭౩॥ గీ॥ కల్కి
యంశమునం బుట్టి కవియుఁ బ్రాజ్ఞుఁడును సుమంత్రుఁడునా మువ్వురును
దదగ్రజాతులై మాతృపితృలకుఁ బ్రీతి యొసఁగ।గూరులును సాధుమా

ర్గవిచారులగుచు ॥౧౭౪॥ కం॥ గురువిప్రతతికిభక్తిం। బరిచర్యలొనర్చు చె
లమిఁ బ్రాజ్ఞులపలుకు। ల్కరణీయములని సేయుచు। ధరఁ బెరుఁగుచు నుండి
రధిక ధర్మప్రీతిన్ ॥౧౭౫॥ గీ॥ గార్గ్యభార్గ్యవిశాలాదిఘనులు దేవ। తాంశము
లచేత జన్మించి హరికి జ్ఞాతు।లగుచు నతనికి నేస్తగాండ్రై తనర్చి। శైశ
వక్రీడలను బ్రొద్దుజరపి రపుడు॥౧౭౬॥ ఉ॥ తాపభయాంమ లెవ్వియును దా
రోకనసీఁకవిశాఖయూపుఁడన్। భూపతి యేలురాజ్యమునఁ బుణ్యాతమం
బగుశంబళంబునన్। శ్రీపతిభక్తిఁగాఁపురము సేయుచునుండిరివిప్రవర్యులే।
లోపము లేక తన్నృపతిలోకవరాదృతులై మహాన్నతిన్ ॥౧౭౭॥ వ॥
అచ్చట॥౧౭౮॥ ఉ॥ బాలుఁడెవీఁడు దుష్టనరపాలకలోకమహామహీధరో।
త్తాలకఠోరవజ్రముగఁ దాఁజనియించినయట్టియిందిరా।లోలుఁడె యంచు
విప్రులునులోకులుప్రస్తుతి సేయలీలలం। గ్రాలుచుబాల్యముంగడపెఁగంజ
దళాక్షుఁడు కల్కిరూపునన్॥౧౭౯॥ గీ॥ కమలపత్రనేత్రుఁగమనీయమృదు
భాషుఁగల్కిఁ బరనలోలుఁగాంచివిష్ణు। యశుఁడు మోదమంది యఖిలసద్గు
ణసాంద్రు। తోడ నిట్లుసెప్పఁదొడఁగెమఱియు॥౧౮౦॥ గీ॥ బ్రహ్మసంస్కార

కల్కివిష్ణుయశులసంవాదము.

మొనరింతు భద్రమైన। యజ్ఞసూత్రంబు ధరియించి యంత నీవు। మించి సా
విత్రి భక్తితోఁ గాంచి బ్రహ్మ। తేజమున నొప్పి వేదముల్ దీప్తిఁజదువు ॥
౧౮౧॥ గీ॥ అనిన నెట్టివి వేదములనఁగ నెట్టి। దగును సావిత్రి బ్రాహ్మణుల
నఘ యెట్టి। సూత్రమున సుప్రతిష్ఠితాసుభగులైరి। యది యెఱింగింపుమ
నఁ గల్కి కతఁడు వల్కె॥ ౧౮౨॥ సీ॥ అఖిలలోకారాధ్యుఁ డచ్యుతుం
డు వచించినట్టివి వేదములండ్రు బుధులు। వేదమాత యనంగ వెలయు
ను సావిత్రి త్రిగుణమై మఱియును త్రివృతమగుచు। యజ్ఞసూత్రంబదియు
మరునద్దానం బ్రతిష్ఠితులై ధరాదేవులుండ్రు। బ్రహ్మవాదులు నాఁగఁ
బరఁగుచు దశయజ్ఞసంస్కారములు గన్నసాధువరులు॥ తే॥ బ్రాహ్మణు
లు నాఁగఁ బొల్తురు భద్రయశులు। వారలందుఁ బ్రతిష్ఠ నిండారి వేదగణ

ము లోకత్రయంబును గడఁకఁ బ్రోచు। ననుచుఁ జెప్పంగ విందు నేనలఘు చరిత॥౧౭౩॥క॥దానతపస్స్వాధ్యాయ। ధ్యానాధ్యయనముల యజ్ఞతంత్రంబుల సు। జ్ఞానబలసంయమంబుల। మానక హరిఁ బ్రీతుఁ జేసి మనుదురు విప్రుల్॥౧౭౪॥చ॥ హరిఁ బరమాత్ముఁ బాపహరు నర్చన సేయఁగ రాదొకప్పుడున్। వరనిగమోక్తతంత్రగణవర్ణితసంస్కృతి లేక యిమ్మహీ। సురు లటుగాన నీవిప్రుడు శోభిత వేదవిధిప్రకారసం। స్కరణము నొంది భక్తిమెయిఁ జయ్యన నర్చితుఁ జేయుమా హరిన్॥౧౭౫॥గీ॥అఖిల వేదవేత్తలగు మహీసురుల చే। నిన్ను సముపనీతునిగ నొనర్పఁ। దలఁచియున్న వాఁడ వెలయఁగా బంధుగు। లందఱును ముదంబునంది చెలఁగ॥౧౭౬॥వ॥ అనినవిని

విష్ణుయశుండు బ్రాహ్మణనిరూపణంబు సేయుట

కుమారుండు దండ్రిం గాంచి యో యయ్య బ్రాహ్మణులన నెవ్వారలు. వారలు శ్రీహరి నర్చించు విధానం బెట్టిది. ఇది వివరింపుమన విష్ణుయశుండు తన కుమారునిం గాంచి యిట్లనియె ॥౧౭౭॥ఉ॥ సారవిచారవిప్రునికి సమ్మతి బ్రాహ్మణియందుఁ బుట్టి యా। చారపరంపరాగత సుశాస్త్ర సమీరితకర్మములు భా। కారత యోగ్యకాలమునఁ గాంచిన యాతఁడు బ్రాహ్మణోత్తముం। డా రయ నాతఁ డా హరికి నర్చన సేయు విధంబుఁ దెల్పెదన్॥౧౭౮॥క॥అహరహము మూఁడు వేళల। స్పృహతో సావిత్రి దేవిఁ దిరమగు భక్తిన్। విహితముగఁ బూజ లొనరిచి। రహి జపియించుచును హృదయరాజీవమునన్ ॥౧౭౯॥ క॥శమమును సత్యముఁ దపముం। దమమును శౌచంబు ప్రాణిదయయును ధైర్యం। బమ్మలతయుఁ గల్గియుండుట। క్రమమగు విష్ణ్వర్చనంబు ఘనమతి వినుమీ॥౧౮౦॥గీ॥ఇదియె విష్ణ్వర్చనంబని యెఱిఁగి చేసి। వేదచోదితధర్మాదివిధులఁ దీర్చు। నట్టివిప్రుండు సంసారమను మహాబ్ధి। దాటఁగలఁడని శాస్త్రసంతతులు సెప్పు॥౧౮౧॥వ॥అనియిట్లుపన్యసించెడి తన జనకునిఁ గాంచి బాలభావంబు నొందియుండు పద్మాకళత్రుండు మఱియు నిట్లనియె॥౧౮౨॥చ॥నిగమవిచారగమ్యుఁడగు నీరజనేత్రునిఁ బ్రీతుఁ జేసి ముజ్జగముల బ్రోవ శక్తుఁడ

గుసద్విజసత్తముఁ డిప్పుడెచ్చటం। దగవసియించుఁ దెల్పుమనఁ దండ్రి
యునిట్లనె మోదమొప్పనా। న్నృగగయరంతిదేవనలనిర్మలకీర్తికిఁ గల్కిమూ
ర్తికిన్॥౧౩॥ చ॥ కలిబలమెచ్చి ధర్మమును గాఁటియ పెట్టనధర్మపక్షతుల్।
వెలయుచునుండఁగా నిగమవిశ్రుత ధర్మరతుల్ ద్విజాతులీ। యిలనుబరిత్య
జించి యటు లేగిరి ధర్మవినాశ మెప్పుడున్। గలుగని యన్యవర్షములఁ గాఁపు
రముండఁ గ్రమక్రమంబుగన్॥౧౪॥ ఉ॥ కొందఱు విప్రులిప్పుడును గుంభి
నిలోవసియించియున్న వా। రందఱు వేదచోదితశుభాఖిల కర్మవినాశనక్రి
యా। మందితబ్రహ్మతేజులతిమత్సరులల్పులు శూద్రసేవకుల్। క్రందుగనా
త్మరక్షణముఁ గాంచఁగ నేరనివారు బాలకా॥౧౫॥ క॥ వారలు శిశ్నోద
రపరు। లారయ స్త్రీవిజితు లందఱతినీచమతుల్। సారాచారవిదూరులు।
ధారుణిసద్ధర్మనాశతత్పరబుద్ధుల్॥౧౬॥ క॥ అనవిని కల్కియుఁ గలినా। శన
మతియై బంధుగులును జనకుఁడు విప్రుల్। దను నుపనీతునిఁ జేయఁగ। ఘనగు
రుకులవాసమతఁడు కాంక్షించెనుడిన్॥౧౭॥ వ॥ ఇట్లు సద్గురువలన సకల

శ్రీకల్కిమూర్తి పరశురామునొద్ద విద్యాభ్యాసంబుఁ జేయుట

వేదవేదాంగంబులభ్యసింపం గోరి శంభళగ్రామంబుం దరలి దక్షిణాపథంబు
ను వర్తించిపోవుచున్న కల్కికి మార్గమధ్యంబున నెదురేగుదెంచి భార్గవరా
ముండిట్లనియె॥౧౮॥ గీ॥ ఏను భార్గవరాముఁడ నినసమాన। వేదవేదాంగము
లు ధనుర్వేదమెల్ల। నీకునుపదేశ మొనరింప నెమ్మనమునఁ। గోరివచ్చితి నా
కీర్తిపీర వినుము॥౧౯॥ ఉ॥ పుట్టితి భార్గవాన్వయము పుణ్యముగా వెలుగొం
ద రాజులం। బట్టి కుఠారధారలకుఁ బల్మఱు నేబలివెట్టితిన్ మహీ। పట్టముఁగ
ట్టితి న్వేసను బ్రాహ్మణముఖ్యులకు న్నిజంబుగా। బెట్టిద మేర్పడం గుహాని
భీమముగా ఖురళింజయించితిన్॥౨౦॥ ఉ॥ ఇచ్చితి యజ్ఞదక్షిణగ నెల్లమ
హీస్థలి దేవతావళుల్। మెచ్చినుతింప నర్జునుని మేదినికిన్ బలివెట్టితిన్ మదం।
బెచ్చిన రాచమూకపుడు గేటితి నార్జునిదుర్నయంబునం। జచ్చిన భార్గవప్రవ
రుఁ జయ్యన జీవితయుక్తుఁ జేసితిన్॥౨౧॥ ఉ॥ ఏను మహేంద్రశైలమునన నె

ప్పుడువాసముగాఁగనుండఁ దా। త్సానుతటీకుటీరరచితస్థితి నైదపమూని
మానుగన్। బూనిక నెల్లవిద్యలను బూర్ణముగాఁ దెలుపంగనీకు నే।మానస
మందుఁ గోరి కడుమాన్యతఁ దోడ్కొనిపోవవచ్చితిన్ ॥౨౦౨॥ చ॥ అనిన
న్భార్గవరాముపాదములకత్యంతాదరంబొప్పభ।క్తినితాంతానతుఁడై కు
మారుఁడు నియ్యెం గేల్మోడ్చి మునీంద్ర నీ।ఘనమాహాత్మ్యము వింటిఁదొ
ల్లి యిపుడేఁ గంటిన్భవత్సన్నిధిం। గొనుమీ శిష్యునిఁగాఁగ నన్నుఁ దయ
తోఁ గోదండవిద్యానిధీ॥ ౨౦౩॥ వ॥ అనియిట్లతిభక్తిప్రశ్రయంబులతో వి
న్నవించు చిన్నికుమారునిం దోడ్కొని యాభార్గవరాముండు తనయాశ్ర
మంబునకఱిగి మిక్కుటంపుటక్కఱతో నక్కల్కి సేయుశుశ్రూషావిశే
షంబులకు మది మెచ్చుకొనుచు నెల్లవిద్యలనుపదేశింప నావిప్రకుమారుండు
సాంగంబులగు వేదంబులను ధనుర్వేదంబు నధికరించి తక్కినకలలనె
ఱింగి సమధిగతసర్వతంత్రుండై యొక్కనాఁడు గురువుంగనుంగొని కృ
తాంజలియై యోయయ్యా మీకభిమతంబగు గురుదక్షిణ యివ్వం దలంచి
తినట్లొనర్చినంగాని యుపదిష్టంబులగు విద్యలు ఫలియింపవని శాస్త్రంబు
లు పల్కుచున్నయవి. యనినం బరశురాముండు గల్కిం గాంచి ॥ ౨౦౪ ॥
చ॥ మును కలి నిగ్రహింపనలు మోములవేలుపు భక్తి వేఁడఁగా। జననము
నొందినట్టియలచక్రధరుండవుగా వెసీవు నో।ఘనమతి మత్సకాశమునఁ
గాంచితి వెల్లవిశేషవిద్యలిం। కనుగను మస్త్రముం గరళకంఠుని చేశుకము
స్థాయంబునన్ ॥౨౦౫॥ క॥ చేపట్టెదవిఁక సింహళ।భూపతిపుత్త్రికను. దుష్ట
భూపతివర్గం।బేపాఱఁదునిమి దిగ్విజయాపాదనఁ జేసి కలినినడఁగింతువిలన్॥
వ॥ మఱియు నప్పుడు నీతోఁ బోరు సేయం గోరి॥ ౨౦౬॥ గీ॥ ఎత్తివచ్చినయవ
నుల మొత్తి యంత।మరువు దేవాపియను వారి మహిపతులుగ।నిల్పి ధర్మం
బు భూమిపై నెఱపఁగలవు।విఘ్నములు లేక తపములు వెలయు మాకు॥ ౨౦౭॥
వ॥ ఇట్టిసాధుకృత్యంబులొనరించుటయ నాకభిమతంబగు దక్షిణగాని యొం
డొద్దియుంగాదని చెప్పినఁ గల్కియు మహాప్రసాదంబని యాతనియనుమతి

వడసితత్పాదంబులకుభక్తివినయంబులతోమ్రొక్కి యచ్చోటువదలి కద.
లి బిల్వోదకంబనుశివక్షేత్రంబునకుం జనియచ్చట॥౨౦౮॥గీ॥ కాంచె బి

శ్రీకల్కిమూర్తిశివునిస్తుతియించుట

ల్వోదకాధ్యక్షుఁగాలశిక్షుఁ। బాటితమహావిపక్షుసద్భక్తపక్షు । నగ్నిచం
ద్రార్కచక్షుఫాలాక్షుఁగలిత। దీనజనరక్షునురువిషమానమోక్షు॥౨౦౯॥
గీ॥ మ్రొక్కి యక్కల్కియాతనిమ్రోలనిలిచి। విరచితాంజలిబంధంబుశిర
మునందుఁ। గీలుకొల్పియుమాపతి ఫాలనేత్రు। నిట్లుబొగడఁదొడంగెమహే
శుభక్తి॥౨౧౦॥ఉ॥ వాసుకికంఠభూషుసురవర్ణితకీర్తివిశేషు సద్గుణా। వా
సుఁ బ్రధానపూరుషునివారితదైత్యమదప్రరోహు। లక్ష్మీనువిలాసు గాంగ
జలమృష్టశిరస్థలభూషుఁ గొల్చెదన్। భూసురయోగిభక్తజనపుంజహృదం
తరవాసు నీశునిన్॥౨౧౧॥ఉ॥ఎవ్వనికంటిమంటలకునింధనమయ్యెను కా
యజుండు ము। న్నెవ్వఁడు భూతసంతతులనేర్చు లయంబున నుగ్రమూ
ర్తియై। యెవ్వనిమూర్తులెన్మిదియు నెల్లజగంబులునిండియుండునే। నవ్వలి
గట్టుపట్టిమగఁడైనగిరీశుని భక్తిఁగొల్చెదన్ ॥౨౧౨॥గీ॥ భూతములకాది
యైపంచభూతసృష్టిఁ। జేసితన్మాత్రరూపియైచెలఁగి కాల। కర్మములఁగూడి
జీవుఁడై గానిపించు। బ్రహ్మమయునాదిదేవునిఁ బ్రస్తుతింతు॥౨౧౩॥ఉ॥వా
యువువీఁచువెల్గునుదివాకరుఁ డిందువుతారకావళిం। బాయకసగ్రహాండ
ముచుభాసిలుధాత్రిస్థిరత్వమొందెడిన్ । రోయఁగమేరుభూధరమురుస్థితి
లోకములన్ధరించునో। కాయజవైరినీవలనఁగాదె ప్రమాతృతఁ జెందుఁగాల
మున్॥౨౧౪॥గీ॥విశ్వరూపునజుని వేదవేద్యుగిరీశుఁ। బార్వతీశులోకభర్తఁ
గృత్తివాసుగరళకంఠు వాసుకిభూషణు। భక్తిమ్రొక్కి నిన్నుఁ బ్రస్తు
తింతు॥౨౧౫॥చ॥అనివినుతించునాహరికి నంబరకేశుఁడపర్ణతోడఁ దా।ఘ

శివుండుకల్కికింగరవాలశుకతురంగంబులిచ్చుట

నతరదివ్యతేజములు గ్రమ్ముకొనంగదిశాంతరంబులన్। గనఁబడి హస్తపద్మ
మునఁ గల్కిశరీరమునప్పళించుచి। ట్లనియెఁగుమార నీయభిమతార్థములి

వ్వఁగఁ బ్రీతివచ్చితిక్ ॥౨౧౬॥ ఉ॥ ఈవుపరాత్పరుండయినయీశుఁడవీకలిని
గ్రహింపఁగా। నీవసుధం జనింపఁగని యెప్పుడునిన్నువహించుతార్క్ష్యుఁడే ।
పావనసైంధవాకృతిని భాసిలె వేదములీశుకోత్తమం। బై వెలుఁగొందెఁ జక్ర
మసురార్చిత ఖడ్గముగా వెలింగెడిక్ ॥౨౧౭॥ చ॥ హయమిది కామగంబు
బహుభవ్యవిలాసరసజ్ఞతామనః । ప్రియకరమీశుకం బిదియుఁ బృథ్విఁ
జరించుచు నెల్లవృత్తముల్ । రయమున నీకుఁ దెల్పుచను రక్తిఁ జరించుమహా
ప్రభావళీ। మయమణిదీప్తిభృత్సరసుమండితమీకరవాలమారయక్ ॥౨౧౮॥
క॥ ఇవినీకిచ్చెదఁ గైకొను। మవికలగతి భూమిభారమణఁపుము వేగక్ । భు
విసర్వవీరవర్య । స్తవనీయత యవనబలము సమయింపుతగక్ ॥౨౧౯॥
కం॥ ఈరీతి శివుఁడు సెప్పం। గారవమునఁ దురగకీరఖడ్గములను గొం। చా
చంద్రమౌళి వీడ్కొని। ధీరత వారువము నెక్కి దీప్తాకృతియై ॥౨౨౦॥ గీ॥
శంభళంబున కేతెంచి సరభిఁ దల్లి। దండ్రులకు నన్నలకును వందనమొనర్చి।
జామదగ్న్యుండు సెప్పినసంగతులును। శివుఁడు వరములునిచ్చుటఁ జెప్ప
మటియు ॥౨౨౧॥ ఉ॥ అన్నలు బందుగుల్ముదమునందుచుఁ దత్కథ లెల్లఁ
జెప్పఁగా। విన్నజనుల్తమంతటను వేడ్కఁ గథోపకథానులాపులై। క్రన్నన
నాతనిఁ బొగడి కంజవిలోచనపాదభక్తుఁడై । యున్నవిశాఖయూపునికి
నోలి ననేకులు దెల్పిరంతయుక్ ॥౨౨౨॥ శా॥ మాహిష్మత్యధినాథుఁ డా
హారికథల్ మాన్యంబులై యొప్ప దు। ర్మోహాదుల్ దనరాజ్యమందుఁ
బ్రజల న్మన్నాసిపోవక్ స్వధ। ర్మైహాలోలత నాల్గుజాతులు ప్రవర్తింపం
గ వైకుంఠస। న్మాహాత్మ్యంబిల నెల్లెడ న్వెలయ నామాన్యుండు మోదంబు
నక్ ॥౨౨౩॥ వ॥ తనమనంబున నీయద్భుతచర్యుండు కలినిగ్రహింపనవ
తరించినకమలలోచనుండుగానుండనోపు. కాదేని యీమహాత్ముని యవ
తారంబాదిగ నఖిలజనులు నారాయణకథాకథనపరాయణులును విధి
చోదితస్వధర్మానుష్ఠాననిరతులును నిరస్తనీచక్రియాప్రశస్తులు నయివర్తిం
చుటకుం గతంబేమి? అనితలంచుచు నాదివ్యపురుషావతారుని గుణంబులు

వోగడుచు శంభళగ్రామసమీపవర్తియగుమాహిష్మతీపురరిబుననుండె మఱియును॥౨౨౪॥ కం॥ లోభానృతహింసామలు।ప్రాభవములుదొలఁగి కల్కి ప్రభవించుటచే।నాభూపాలుండేలెడి। భూభాగంబులను బాసిపోయిరి వరుసన్॥౨౨౫॥ఉ॥ అప్పుడధర్మవంశ్యులగునాజనులెల్లను ధర్మమార్గముల్।దప్పక సంచరింపఁగలి ధైర్యమువాసి వసింపఁజోట్టులే।కొప్పుతోఁలంగి బాధపడనోపక యాజననాథురాజ్యముం।దెప్పునఁ బాసిపోయి పెఱదేశములందును డాగెదీనుఁడై॥౨౨౬॥ఉ॥అంత విశాఖయూ

విశాఖయూపుఁడు కల్కిమూర్తింగాంచుట.

పుఁడు సహానుచరుండయివచ్చిశంభళా।భ్యంతరవాసియౌహరికినాప్తసుదూతఁగనంప నాతఁడున్। సంతసమంది బొందళముఁ జయ్యనఁదాల్చి తురంగమంటుపై। నెంతయుఁబ్రీతినేకి విబుధేంద్రునివైభవమొప్పవేడుకన్॥౨౨౭॥కం॥తనయిల్లువెడలితత్పుర। మునకుసమీపమున నొక్కముగ్ధోద్యానం।బున విడియ రాజు భక్తి।న్వినతాంగుండగుచు మ్రొక్కి వినుతించితగన్॥౨౨౮॥ గీ॥పూర్ణకాముఁడగుచు బొడమునానందాశ్రు।కణములొక్కరీతిఁ గన్నుదోయిఁ।గురియఁబులకలెసఁగ గురుభక్తినిలిచిననతనిఁగౌరవించె నప్పుడు కల్కి॥౨౨౯॥వ॥ఇట్లన్యోన్యాలోకనసంతుష్టులై భూపాలభూదేవకుమారులాపురోపవనమధ్యంబుననొక్కచోఁగూరుచుండియిష్టాలాపసంతుష్టులై వెలయ నందుఁగవిప్రాజ్ఞసుమంత్రప్రభృతులు సుగార్గ్యభర్గ్యవిశాలాదులును దన్నుఁబరివేష్టించియుండునప్పుడు తారకానికరపరివృతుండగు పూర్ణచంద్రునింబోలి వెలుంగుచు, నాకల్కిరాజుంగాంచియిట్లనియె॥౨౩౦॥చం॥మునుకలినిగ్రహింపఁగను మూలవినష్టములైనధర్మముల్। ఘనగతినిప్డు పెంపుఁగనెఁగాదె ధరాస్థలి నస్మదీయసం। జననముచేతనాయవియుఁజాలుజగంబులఁబ్రోవ నెప్పుడున్।వినుము మదంశజాతములు విశ్వజనాధిప ధర్మసంతతుల్॥౨౩౧॥గీ॥ఏఁబు రాతనధర్మమై యెసఁగుకతన।నిర్మలాచారభక్తితో నిఖిలజనులు। నశ్వ

మేధాదికములచే విశ్వమయుఁడ। నైననను బూజసేయంగననును మఱి యు॥౨౩౨॥వ॥ కాలస్వభావసంస్కారంబులనునవి మదవశగతంబులుగా నిస్వతంత్రంబులుగావు ధర్మసంస్థాపనార్థంబుగ సూర్యచంద్రవంశభవు లగు మరుదేవాపులను భూపతులం జేసి కృతయుగధర్మంబుఁబ్రవర్తింపం బనిచెద ననిపల్కిన విశాఖయూపుండును మ్రొక్కి దేవా నాకు వైష్ణవ ధర్మంబు లుపదేశించి యనుగ్రహింపవే యని వేడిన నిందిరారమణుం డి ట్లనియానతిచ్చె ॥౨౩౩॥గీ॥ బ్రహ్మవిలయంబు జరుగంగ బ్రహ్మమయుఁడ।

శ్రీకల్కిమూర్తి విశాఖయూపునికి ధర్మంబులుపదేశించుట.

నైననాయందు భూతంబు లడఁగియుండు। నందు నేనొక్కరుండనై యుం దు మొదటఁ। గార్యజాతంబు లెవ్వియుఁ గానఁబడవు॥౨౩౪॥గీ॥ ఆమహారా త్రిసుప్తలోకాదితంత్ర। యుక్తినద్వైతభావసంయోగమంది। యున్న నా కానిశాంతమందు ద్భవించు। నెలమిలీలలుసలుపఁగానిచ్చ యొకటి॥౨౩౫॥ సీ॥ వేయిశీర్షంబులు వేయిపాదంబులు వేయినేత్రంబులు వెలయునట్టి। వాఁడు విరాట్టునావర్ణింపఁబడునొక్కపురుషుండుపుట్టునప్పుడు మదీయ। తనువున నతనికి ధాత్రీతలాధీశ వేదవక్త్రుండయి వెలయునట్టి। నలువ పు ట్టునతండు వెలయజీవోపాధియుతుఁడు మదంశసంగతుఁడు ప్రకృతి ॥ గీ॥ యుక్తబ్రహ్మమయుఁడు యోగి సర్వజ్ఞుండు। వేదశాసనమునవిశ్వజీవ। జాతముల సృజించు ధాతయై కాలమా। యాంశయోగమున సుధాం శుకీర్తి॥౨౩౬॥వ॥మఱియునప్పద్మభవుండు॥౨౩౭॥ చం॥ అనఘ నవప్రజా పతుల నద్భుతశక్తుల యాగభోక్తలన్। మనువుల సృష్టిసేయు నభిమా నుల నంత గుణాత్మకంబుగా। ననయమువొల్చుమాయ నఖిలాత్మల వాడు సృజింతు రంతటన్। వినుము చరాచరాత్మమగువిశ్వము నాయెడనుండు లీనమై॥౨౩౮॥ కం॥ నానాజీవోపాధి న। నూనంబుగనుండుదును బహూ జ్వలభంగిన్। జ్ఞానమయుఁడనగునాకున్। మేనగుదురు విప్రులెల్ల మేదిని లోనన్॥౨౩౯॥ సీ॥ యజ్ఞతపోదానసుజ్ఞానముల నన్ను నుద్ధరింతురు విప్రు

లుర్వియందు।నన్ను సేవింతురు నన్నుభాషింతురు నన్నుభావింతురునన్నుఁ
దలంతు। రనుదినంబును వార లతిభక్తి నుతియింప నామోదభరితుండ
నగుదు నేను। దేవాదులట్లున న్నేటికొల్వఁగ లేరు నన్మూర్తులగుచును మహి
నివెలయు॥గీ॥ వేదములువారు పఠియింత్రువిపులకీర్తి। నామతనువైనజగ
మును బాదుకొల్పు। వారు విప్రులుగాన నావర్ణనీయ।చరితులకు వందనం
బులు పలుపు దెపుడు॥౨౮౦॥గీ॥శుద్ధసత్వగుణాశ్రయు శోభితాంగు। లోక
మయు నన్ను నానందలోలు బ్రహ్మ।మయుని నిర్గుణుఁ గల్యాణు మహి
తతేజు।సద్గుణావాసు గొల్చునుసద్ద్విజాళి॥౨౮౧॥చం॥అసిన విశాఖయూ

శ్రీకల్కిమూర్తివిశాఖయూపునికి బ్రాహ్మణమహిమంబుఁ దెల్పుట.

పుఁడపు డంబుజనాభునితోడ నిట్లనెన్।ఘనులగువిప్రు లేవిధముగావెలు
గొందుదు రమ్మహామతుల్। మనములఁ జేయుభక్తిననుమానము వీడఁగఁ దె
ల్పు మెట్టిదో। సునిశితవాఙ్మయాశుగులఁ జూపితివీవుధరామరేశులన్॥
౨౮౨॥కం॥ అనఁ గల్కిపల్కె వేదము। లనఘా నను ధర్మమూర్తి నవ్య
క్తుని బావనచరితు బ్రహ్మమయుఁ బల్కును వ్యక్తములగుచు బ్రహ్మకు
లజాలవలనన్॥౨౮౩॥గీ॥ విప్రవిహితధర్మ మప్రతిహతభక్తి।మూలమగు
నుదానమోదమందు।దేను వేదవిదుల కేయాపదలు లేక బ్రోవఁ బ్రతియు
గమునఁ బుట్టుచుందు॥౨౮౪॥కం॥ శ్రీయజ్ఞసూత్రధరణము।సాయంప్రాత
ర్మహార్తసావిత్రీజపం। బాయత వేదాధ్యయనము। ధీయుత పుండ్రంబు
ధర్మధృతి విప్రులకౌన్॥౨౮౫॥గీ॥ద్విజులు మృద్భస్మచందనతీర్థములను।
దిలకమిడఁదగునదియు భూవలయనాథ। కర్ణమునకంగమగు నాసికంబు
మీఁదఁ। గేశపర్యంత మిడ ఫాలదేశమందు॥౨౮౬॥ఉ॥ అంగుళిమాత్రమైత
నరునాతిలకంబు త్రిపుండ్రమౌ నదే। రంగుగమూడుగానిడిన రక్తిఁద్రి
మూర్తినివాస యోగ్యతౌ। సంగతిమీఱు దర్శనముసల్పిన సర్వవిధాఘ
నాశనం।బుం గలిగించు విప్రులకుఁ బూర్ణమనోరథసిద్ధినిచ్చెడిన్॥౨౮౭॥
గీ॥ సూత్రవిదులు యజ్ఞసూత్రంబు తంతుత్ర।యాత్మకంబు త్రివృత

నైనదండ | రెడమభుజముమీఁద నెప్పుడు ధృతమగు | చుండునాభిదనుక యుండునట్లు ‖౨౮౮‖ సీ‖ కంఠబిలంబునఁ గాయత్రి వాక్కున వేదముల్ మనమున విష్ణుమూర్తి । పావనతీర్థముల్ పాదాగ్రములయందుఁ బ్రకృతి యునాడులఁ బరఁగుచుండు | వత్సస్థలంబున వరలు సుధర్మంబు ధర్మంబు వీఁపునఁ దనరుచుండు | భూదేవతలు వారు పూజనీయులు వాక్యకుసుమగణంబులఁ గువలయేశ‖ తే‖ బాలురైనను సుజ్ఞానబహుళమతులు | సత్తపోనిష్ఠితులు నాకు సమ్మతులుగ | నగుదురవ్వారికీర్తన యగును బ్రియము | కలిమలాపహారంబు గాఁగలదు మఱియు ‖౨౮౯‖ గీ‖ ఇట్లు కల్కి వల్క నెంతయు భక్తితో | విని విశాఖయూపవిశ్వవిభుఁడు | భక్తితోడ నతని పాదంబులకు మ్రొక్కి | తనపురంబునకును దరలిచనియె ‖౨౯౦‖ క‖ అటుచన భూవి

చిలుక కల్కికి సింహళద్వీపవృత్తాంతంబు వర్ణించి చెప్పుట

భుండు హరి యాపనమధ్యపటికుటీరసం | కటరమణీయదేశమునఁ గప్పునిమాఁకుడిచెట్లనీడలం | జటులమదద్విరేఫములు సంగతి ఝుమ్మని పాటవాడున | చ్చటఁ జరియించుచుండెను విశాలయశోనిధి వేడ్కమీఱఁగన్ ‖౨౯౧‖ గీ‖ తొలుత నాతని పనుపునఁ దుంగశైల | కులసరిద్వనవనధిసంకులధరాతలంబుఁ గనుఁగొన నేగిన యంబుజాత | బాణువారువ మచటికి రాణవచ్చె‖ ౨౯౨‖ గీ‖ వచ్చి యెదురనిలిచి వరలెడు భక్తితోఁ | దన్నుఁ బొగడుచున్న దానిఁగాంచి | చిన్నినవ్వు వదనసీమఁ దోఁపఁగఁ గల్కి | చేతదువ్వుచని యొఁ బ్రీతితోడ ‖౨౯౩‖ ఉ‖ స్వాగతమే శుకప్రతతిసత్తమ యెక్కడ కేగి తెచ్చటన్ | బాగుగ సంచరించితివి బల్మరు చిత్రములెవ్వి చూచితో | వేగము మీఱఁ బోయి యెవి వేడ్కభుజించితొ తెల్పుమన్నియున్ | రాగముతోననంగ శుకరాజము పల్కెను గల్కితోడుతన్ ‖ ౨౯౪‖ వ‖ దేవా జగచ్చరిత్రంబులం గలవిశేషంబు లెఱింగి వేగరమ్మని దేవర సెప్పినయటు భవత్సన్నిధిం బాసి ‖ ౨౯౫‖ ఉ‖ ఏను భవన్నియోగమున నీభువనంబున సంచరింపఁగాఁ | బూని మహేంద్రభూమిధరపుణ్యవనావళిఁ దాఁటిపోవుచు | మానుగ దక్షిణాం

బునిధిమధ్యమునందు మహాజలావృత।స్థానముఁ గంటి నచ్చటను సర్వ
ముచిత్రమె యేమి సెప్పుదుఁ॥౨౫౬॥ క॥అది నాకసింహళంబని।విదితంబ
యినం దదీయవివిధవిశేషా। స్పదపురవననదపర్వత।నదులం జూచుచును
దానినడుమ నొకయెడఁ ॥౨౫౭॥ వ॥ కమనీయంబగు కారుమతియను
నగరంబుం గాంచితి.దానివైభవంబుఁ దెల్పెదనువినుము॥౨౫౮॥ఉ॥కాం
చననీలవజ్రమణిగారుడరత్నవినిర్మితంబులై । యంచితకల్పభూరుహము
ఖాఽఖిలపాదపజాతపాళికా।వంచితరమ్యచైత్రరథ వర్ణితపుష్పవనావృ
తంబులై।మించెడిహర్మ్యసౌధములుమింటికినంటివెలుంగునచ్చటన్॥౨౫౯॥
ఉ॥సారసమల్లికాక్షకులచక్రవిహంగమరాజికూజితో । దారమరుచ్ఛలద్వి
తతధౌతతరంగ పరంపరాపనీ । తోరుసరోవరాంతరవిధూపల నిర్మితర
మ్యసానుశృం । గారవిలాసశైలకులకాంతిము లాయవనీవనాంతముల్॥
౨౬౦॥మ॥ కృశదేహా ల్తనుమధ్య లంచితరతిక్రీడాపరాత్మల్ శర।చ్ఛశి
బింబానన లబ్జపత్రనయనల్ శంపాలతాభోజ్వలల్।భృశపీన స్తను లద్భు
తాకృతియుతల్ పృథ్వీనితంబస్థలుల్। వశకాంతల్ కదళీతరోరువులుత ద్వా
స్తవ్యకాంతామణుల్ ॥ ౨౬౧ ॥వ॥ అయ్యుత్తమంబై వెలయుపత్తనం
బును ॥౨౬౨॥ ఉ॥ శూరుఁడు సత్ప్రతాపజితసూర్య బృహద్రథనామక
క్ష్మా।దారుఁడు నిర్జితేంద్రసుతదర్పకచంద్రవసంతవాసవా।కారుఁడుని
త్యభక్తికృతకంజదళేక్షణపాదభక్తన। త్కారుఁడు దానవారిపరితర్పిత
మార్గణవారుఁ డేలెడిన్॥వ॥పనును॥౨౬౩॥చ॥కనుగొనితత్పురోత్తమముఁ
గన్నులపండువుగాఁగ నంతటన్ । ఘనతరగారుడాశ్మకృతకాంచనవప్ర
ము నెక్కి యందులో।నినగణతేజమై వెలుఁగునేలికయుండెడిసౌధరాజ
ముం।గనుగొని తత్సమీపమునఁ గాంచితి నొక్కవిచిత్రహర్మ్యమున్॥
౨౬౪॥ శా॥అదియారాజకుమారికామణినివాసాగారమై యుండుటన్నె
దమోప్పారఁగఁ గాంచుచుం జనుచుఁ దన్మార్గేందుకాంతస్థలీ।సదనోత్తం
సమునుండి కన్నెలు మహాసంఘంబులై పోవుచో। నెదఁదత్కారణమార

యంగ వృథమై యుచ్చల్ జనింపన్వేసన్॥౧౬౫॥ ఉ॥ పోవుచు మంజుగుం
జదళిపోతశుకార్భకనీలకంఠసం। రావమనోహరామ్రతరురాజివిరాజిత
మాధవీలతా।ప్రావృతమానికుంజమునుపాటలసద్ఘనసారపూగసం।భావి
తమైనదానిఁ గని పావనమైనతదంతరంబునన్॥౧౬౬॥ సీ॥ స్ఫటికచతుస్తం
భఘటితమండపికాంతరాళగారుత్మతరత్నపీఠి। ముక్తాశిలామయముద్ధ్గం
దుమౌళినిలింగమూర్తిని నిల్పి రంగుమీఱ।శరదిందుచంద్రికాస్ఫటికసం
కాశారవిందబృందార్చనల్ విధినెనర్చి। భవ్యరసాలోరుపనసమోచాము
ఖ్యఫలనివేదనములు వెలయఁజేసి॥ గీ॥ చంద్రమౌళికినభిముఖస్థలనివిష్ట।య
గుచుమీలితనేత్రయానందజాత। గమనబ్రహ్మాసనస్థితఁగంటినచట। నేమివ
ర్ణింతునాకాంతనిందిరేశ॥౧౬౭॥ సీ॥ సారసలక్ష్మీప్రశస్తముల్ హస్తముల్
శారదశశిబింబసఖముముఖము। ప్రకటితకాంచనలికుచముల్ కుచములు
శృంగారపుళినసుశ్రేణిశ్రోణి।బహుళశంఖప్రభాబంధురకంధరమణిపాటల
ద్యుతిమధుర మధర। మోచాంతకదళీప్రభాచారు లూరులు తప్తహేమ
ప్రభాతనువు తనువు॥ గీ॥ రచితముక్తాఫలభ్రాంతి రదనకాంతి।సుమశరా
సనకోదండరమలు బొమలు।చెలియనూఁగారు మృగమదశ్రీబిడారు। చూ
పు లతనునిక్రొవ్వాఁడితూపులరయ॥౧౬౮॥ గీ॥ మరలమదనునిబడయం
గమదిఁదలంచి।మదనహరుఁ బూజచేసెడిమకరకేతు।రాణియో యనఁద
గియుండె రామ లపన।కాంతిజితపూర్ణసోమశృంగారసీమ॥౧౬౯॥ సీ॥ మ
హనీయమంగళమాత్రభూషణభూషితాతనుతనుకాంతి యమరుదాని।బ
హుదివసారబ్ధపార్వతీశార్చన నియతదీక్షావిధి నెఱపుదానిఁ।బావనమా
ర్వాంకురావళీమండితకుటిలకుంతల ఫాలతటము దాని। శరదిందుపాండ
రతరవరకౌశేయకలితతనూలతగల్గుదాని॥ గీ॥ పరిసరస్థలములయందు బల
సి నవ్య।కుసుమఫలముల నందిచ్చుకువలయాక్షి।లోకకుమొగి నిల్వఁగా
నొప్పుచున్నదాని।రామణీయకనిధియైనరమణిఁ గంటి॥౧౭౦॥ వ॥ ఇట్లుకాం
చియాకోమలాంగిసేయు కఠోరవ్రతంబునకు ఫలంబెఱుంగంగోరి తత్స

మీనాపనిబద్ధమరకతవేదికామధ్యవర్తియగునొకగుజ్జులేమావికొమ్మపయిం గూరుచుండియాపుండరీకపత్త్రాయతాక్షి నేయుఖండపరశుపూజావిశేషంబులకు మదిమెచ్చుచు మనంబున నీమగువకుందగినమగండవు నీవగాని యితరుండు లేడని యనుకొనుచుం దదీయసుషమావిశేషంబు తెప్పపాటులేక కనుంగొనుచుంటి ॥౨౭౧॥ ఉ॥ అంత నొకించుకకాలమ్మున కిద్రిసుతాహృదయేశదివ్యలిం। గాంతరసంభవంబగుచు నద్భుతమౌనొకదివ్యతేజమా।క్రాంతదిగంతమై వెలిఁగెఁగాలగళుండుతదీయమధ్యసం।క్రాంతతఁజెంది సేవకనికాయముతోఁ బొడసూపెమందరన్ ।౨౭౨॥ సీ॥ హేలావిజితకాలు హేరంబవరబాలు బాలేందుఫాలు సద్భక్తపాలు। గజవరత్వగ్వాసుఁ గైలాసగిరివాసుఁ గలితమేరుశరాసులలితహాసుఁ। బార్వతీసుకళత్రుఁ బాండరశుభగాత్రు ధనపతిమిత్రుఁ బావనచరిత్రు।దితిసుతావళిరోషు దీప్తవాసుకిభూషు మృదుమధురాలాభాషు మృదితదోషు॥ గీ॥ ఘనజటాజూటు సురదీర్ఘికాకిరీటు। జలనిధినిషంగు శమితసంసారసంగుఁ।జూచిభక్తివినమ్రయై సుదతిమ్రొక్కె। నానచే నేమివలుకక చాన నిలిచె॥౨౭౩॥ చ॥ నిలిచిన శంకరుండు నవనీరజనేత్రను జూచి యిట్లనెన్।జలజదళాయతాక్షి వనజాతవిలోచనుఁడౌ మగండు నీ।కలసితివీకఘోరనియమాదినిరంతరమత్సపర్యనీ।లలితశిరీషపేశలవిలాసతనూలత వాడెఁ గామినీ॥౨౭౪॥ చ॥ హరిభోగ్యంబగునీసురూపవిభవం బన్యుల్ మదం గోరినన్।నరయక్షాసురసిద్ధసాధ్యసురులు న్నాగాదులైన న్మనో।హరకాంతాకృతిఁ బూని నీకుసఖులై యత్యంతమోదంబుతోఁ।గరణీయంబులు సేయుచుండుదురు తత్కాలోచితప్రక్రియన్ ॥౨౭౫॥ క॥ పతియగు శ్రీపతినీకుం।బ్రతిలేమ జగంబులందుఁ బ్రాభవమున సమ్మతియింటికేగు మవికల।గతిసుఖముల వడయుమింకఁ గంజదళాక్షీ॥౨౭౬॥ వ॥ ఇట్లువరంబులిచ్చి శ్రీహరిసమారాధనక్రమంబుఁ దెల్పి మూలమంత్రంబును సాంగకరన్యాసధ్యానాది సహితంబుగనుపదేశించి యోపద్మావతీ నీవు

ముపదిష్టవిధానంబునవై కుంతునారాధింపుచుండు మల్పకాలమ్మునన
రమాపతినీకుభర్తయయ్యెడు నని చెప్పి సేవకనికరంబులతో నుమాపతి
యంతర్ధానంబునొంద ననంతరం బారాజకన్యాలలామయు నాదివ్యలింగ
మూర్తికి మ్రొక్కి ప్రమోదమేదురహృదయయై నెచ్చెలులతోఁ దన
యంతఃపురంబునకుంజనియె ఏనును భావియగు నాకుమారీరత్న వృత్తాం
తం బెఱుంగంగోరి కారుమతీనగరోపవనములయందు సంచరించుచుం
టి నంతం గొంతగాలంబునకు ॥౨౭౭॥ సీ॥ సానవెట్టిన పుష్పచాపునిసును

పద్మావతీస్వయంవరము

వాఁడితూపులో యనఁ గల్కిచూపులమరె । నెక్కువెట్టినయట్టి యిం
దిరాసుతుచాపవిభ్రమంబుల మీఱె సుభ్రుబొమలు।పసమించఁ దుడిచిన
కుసుమబాణునిరత్నదర్పణంబనఁదగెఁ దరుణిమోము। పైకెత్తినట్టి దర్ప
కునిగొల్లైనహేమకలశంబు లననొప్పెఁ గల్కికుచము॥ గీ॥ లతనుఁ డఖి
లజగంబులనాక్రమింప। వెడలుచోఁజేతికెత్తినవిజయశంఖ।మనఁగ రేఖాత్ర
యంబుతో నమరె గళము।నళినసేత్రికి నవయౌవనంబుగదుర॥మఱియు॥
౨౭౮॥సీ॥ ఒరయుచొండొంటితో నెుఱపగునును పెక్కొనలుబ్బి గబ్బు
లై కుదిరెఁగుచము।లతిధవళంబులై శ్రుతులు దాఁకఁగసాగె నీలతారక
లతో వాలుగనులు। పైకుబ్బుకొనిశరత్రైనకతంబులబోలి ఘనతమీఱి చె
లంగెఁ గల్కిపిఱుఁదు।లొండొంటినొరయుచు నుబ్బి వృత్తతమీఱినును
పెక్కిమిసమిసగ్గొనియెఁ దొడలు ॥గీ॥ బాహులతలంసనతములై బాగు
మీఱెఁ। బార్శ్వయుగముప్రమృష్టంబు భాతిఁదనరె। బిడికిటనడంగెమధ్యం
బు పృధుళకుచకుఁ। గీలుజడబారెడయ్యె నానీలకచకు॥౨౭౯॥గీ॥అంతనా
రూఢయౌవనమైనకన్యఁ।గాంచి యిఁకనూరకుండుటక్రమముగాదు। వర
గుణోజ్వలుఁడగునట్టివరునికివ్వ।వలెనటంచుఁ దలంచె భూవలయపతియు॥
౨౮౦॥ వ॥అనియిట్లుకృతనిశ్చయుండై యొక్కనాఁడుబృహద్రథక్షితీశ్వ
రుండుతనమహిషియగుకౌముదీదేవితో నేకతంబాలోచించుచుం దన

మాఁతువివాహప్రస్తావంబుప్రసక్తంబైనయప్పుడాదేవితోనిట్లనియె॥౨౮౧॥ కం॥పభూవరవరుఁ డీనత। నాభికిఁ దగినట్టిమగఁడు నవ్యవయశ్శ్రీ। ప్రాభవయుతునకు దేవి మ। దేభగతి నొసంగనగు శ్రుతీరితరీతిన్ ॥౨౮౨॥ చం॥ అనినం గౌముది దేవి పల్కెఁ బతితో నంబాకళత్రుండు ము। న్మనపద్మావతి కబ్జనాభుఁడు మహామర్యాదతో భర్తయౌ। నని వేఁడొక్కనిఁ జూడనేలయని యాయబ్జాతపత్రాక్షి దె। ల్పిన నాసింహళభూపవర్యుఁడుమహా ప్రేమప్రకర్షంబునన్ ॥౨౮౩॥సీ॥ ఈమహామంగళం బెప్పుడుగల్గు నా। కెప్పుడౌ జామాత యిందిరేశు। డతిహర్షమునఁ గూఁతు హరికిచ్చియీజన్మసాఫల్యమొందెడుసాధుసేవ। లేవేళఁ జేసితి నేతపంబొనరించితిని యెట్టితీర్థముల్ దిరిగికంటి। సర్వభూతావాసుసద్గుణసంఘాతు సర్వలోకాతీతు సర్వమయునిఁ॥గీ॥గన్నులారంగమన్మథుఁగన్నతండ్రిఁ। గందువేదవతింగన్నఘనునిపగిది। ధవళనయననుహరికినేదారబోయఁ। గలనటంచెదఁజింతించి కాంతకనియె ॥ ౨౮౪ ॥ సీ ॥ పురహరుపల్కులుబూటకంబులుగావుపురుషోత్తముఁడునాదుపుత్రికకును। భర్తయౌఁదప్పదుభవ్యస్వయంవరోత్సవముకై రాజులసకలదేశ। విఖ్యాతకులయశోవిభవరూపౌదార్యధైర్యలక్ష్మీసారపీర్యఘనుల। రావింపనగునందురాజాస్యవెన్నుండు మునుక్షీరనిధిఁ దచ్చి మోహనాంగిఁ॥గీ॥గొన్నవిధమునఁగైకొనుఁగుంభినీశ। కులముదేవాసురులమాడ్కిఁగలసిచూడ। వేదవేద్యుండు భక్తానుమోదకుండు। పద్మసౌభాగ్యమాంగళ్యసద్మనపుడు॥౨౮౫॥వ॥అదియునుంగాక శ్రీహరింబడయునుపాయం బొండెద్దియులేదు తొల్లి భీష్మకపుత్రియగురుక్మిణిం బరిగ్రహించినవిధంబుగ నెల్లరాజులంజయించియాహరి మనకుమారికంబెండ్లియాడు నని చెప్పి మఱియునేర్పరులగుతీర్పరులతో నాలోచించి నగరంబుల నెల్లసొంపింపించితనపురంబలంకరింపముదలయిడిన నప్పుడుకార్యవిచక్షణులు ॥౨౮౬॥సీ॥ ధ్వజములెత్తిరి నవ్యతపనీయ మయదండమండలకాంతులునిండిపర్వ। ముగ్గులుదీర్చిరిముక్తాఫలవ్రాతకలితరత్నప్రభో

జ్వలితములుగఁ। గలువడంబులుగట్టి రలఘుమధువ్రతజాతవిరావముల్ ఘూర్ణిల్లఁగ। గవుసెనల్వైచిరి కమనీయమణిమయమండపికాస్తంభమండలమునఁ॥గీ॥తోరణంబులుగట్టిరి ద్వారములకుఁ। దీఁగెపందిళ్లు వేసిరి తెరువులందు। విడుదులేర్పాటుచేసిరి వివిధగతులఁ। బెండ్లికేతెంచునృపతులు పేర్మి నుండ॥౭౭॥చం॥మణిమయకింకిణీనికర మంజులనిస్వనహేమకాంచికా।రచితనితంబబింబములు రాజదుదారనవీనవజ్రకం। కణగణరమ్యహస్తములు గల్గి యశేషపురీపురంధ్రికా।మణులు వివాహకృత్యములమానుగఁదీర్చిరి మందిరంబులన్॥౭౮॥వ॥అప్పుడు॥చం॥పటుజవఘోటకాంఘ్రిఖురపఙ్క్తి విఘట్టనపాటితక్షమా। తటవికటోత్థధూళికృతదారుణకాలమహాంధకారసం।కటదశదిగ్విభాగకులకంపితభూధరభీమసైన్యసం।ఘటితరథాళి నెక్కి క్షితికాంతులు వచ్చిరిసింహళోర్వికిన్॥౭౯॥ఉ॥వారిబృహద్రథక్షితిపవర్యుఁ డెదుర్కొని తోడితెచ్చి సం।స్కారవిశుద్ధరత్నమయసౌధముల న్విడియించి వస్తుసం।భారములిచ్చిపంపి శుభభావముతోడ బహూకరించెస। త్కారపురస్సరంబుగను సమ్మతి సర్వరసాతలేంద్రులన్॥౮౦॥వ॥మఱియునయ్యవసరంబున॥౮౧॥సీ॥విద్రుమమయదండ భద్రసితచ్ఛత్ర మండలావృత వియన్మండలంబు। చామరాందోళన జనితవాతవిధూత చందనాగరుధూప సంకులంబు। వారకాంతాకర వల్లకీకలనాద సంగతసంగీత సంభృతంబు।పరిణయకార్య సంత్వరమాణవరతను చరణనూపుర ఝుళంఝుళరవంబు॥గీ॥కలితమణిఘంటికా ఘణంఘణనినాద।బధిరితాశామదేభేంద్రభద్రదంతి।దంతురితరథ్యమై సింహళాంతరంబు।కరము వెలుగొందె నాత్మమావరుల చేత॥౮౨॥వ॥ఇట్లు చేరి రుచిరాశ్వుండును సుకర్ముండును మదిరాక్షుండును దృఢాశుగుండును కృష్ణసారుండును పారదుండును జీమూతుండును క్రూరమర్దనుండును శాశుండును కుశాంబుండును వసుమంతుండును కంకుండును క్రథుండును సంజయుండును ప్రమాథియు గురుమిత్రుండును విజృంభుండును సృంజయుండును అక్షయుం

డును మొదలగు ననేకరాజకుమారులు సింహళేశ్వరప్రార్థితులై స్వయం
వరరంగంబుఁ బ్రవేశించి యందు వేత్రవతీనిర్దిష్టసముచితమణిమయాసనం
బుల సుఖాసీనులై యుండిరి॥ ౨౯౩ ॥ ఉ॥ వీరభటాళిహస్తధృతవిశ్వభయం
కరఖడ్గమాలికా। ధారలబల్కళత్తళులు తన్మహనీయమహాస్వయంవరో।
దారవిచిత్రవైభవవిధానవిలోకనకౌతుకాగతా। పౌరజనాళినేత్రముల
పజ్జులకు న్మిఱుమిట్లుగొల్పఁగన్॥ ౨౯౪ ॥ ఉ॥ మాగధవందికోటిబహుమా
నముగాఁ బొగడంగఁ బైపయిన్। వేగముతోడఁదూర్యరవవిభ్రమము ల్ది
శలెల్లఁబర్వఁగాఁ। బ్రాగుదితార్కబింబములపఙ్క్తిక్రియన్ నృపకోటిరంగ
భూ। భాగమునందుఁ దేజరిలఁ బౌరులు వచ్చిరి వేడ్కఁజూడఁగన్॥ ౨౯౫ ॥
ఉ॥ కాంచనవేత్రహస్తులయి కార్యనియుక్తులు ముందుముందుగా। నంచిత
రీతిఁ బౌరులననందఱ మంచములందునుండఁగాఁ। బంచిన నాబృహద్రత
నృపాలుఁడు రాజులఁగాంచి వేడ్కల్। మించఁ గుమారికాసఖుల మేలి
మితోఁ బిలిపించి యిట్లనెన్॥ ౨౯౬ ॥ ఉ॥ నావరపుత్రికామణిని నవ్యవిభూ
షణభూషితాంగిఁ బద్మావతి రంగమధ్యవసుధాస్థలికిం గొనిరండు వేడు
కన్। భూవరపుత్రుల న్ముదముఁబొందఁగఁ నందఱఁ జూపుడంబికా। దేవిఁ
గృపాంతరంగ నతదివ్యవధూనుత సంస్తుతింపుచున్॥ ౨౯౭ ॥ చ॥ అని యి
టులానతివ్వ నృపుఁ డాకలకంఠులు పద్మఁదోడితేఁ। జనిననృపాలురం
దఱును సాంకవగంధినిఁజూచువేడ్కలన్। పెనఁగుమనోగతుల్ నిలుపఁబె
ట్టిదమై యెపుడేగుదెంచునో। ఘనకచయంచు నాకనకగాత్రిసమాగమ
దిక్షురీక్షులై॥ ౨౯౮ ॥ గీ॥ చూచుచుండిరి యనిమిషలోచనులయి। మానవ
తియును జతురంతయానమెక్కి। వేనవేలుసఖుల్గొల్వ వేత్రకరులు। బల
సియిరువంకలను బరాబరులొనర్ప॥ ౩౦౦ ॥ చ॥ వందులుమాగధుల్చెలఁగివ
ర్ణనసేయఁగఁబార్శ్వవరకుకీ। బృందము సంచలత్కనకబిందువిరాజితదం
డపాణులై। గ్రందుగఁజుట్టిరాఁ గడనకత్తెలునృత్యముసేయఁగంకణ। స్వం
తనముల్చెలంగ సితచామరముల్విపులాత్ములేయఁగన్॥ ౩౦౧ ॥ గీ॥ అస్వ

సయంవరభూమికి నడుగుదెంచి । యమ్మగువఁ జెలికత్తెకై దండఁగొనుచు శిబి
కదిగి సఖీమణియందిచ్చు దివ్యకుసుమ । మాలికను జేతధరియించి మగు
వ నిలిచె ॥౩౦౨॥ వ॥ అపుడు ॥ క॥ మంగళపరిణయలక్ష్మీ । సంగతతనుకాంతిఁ
గనిరి సామజయానన్ పొంగారు వేడ్కన్ నచ్చట । సంగతులౌ పౌరజనులు
సకలనృపతులున్ ॥౩౦౩॥ వ॥ అంతనమ్మదిరాక్షీమణియు మణిమయదండ
ముక్తాతపత్రంబులనీడల్లం జరణసంచరణంబుల నఖిలలోకవిజిగీషామనీ
షావిశేష విషమబాణతపోవిద్యానైపుణీ వినిర్మితయయి తరుణజనహృ
దయ మోహననిర్వహణ ధూర్వహతనూవిలాసంబుఁగైకొన్న సమ్మోహ
నవిద్యయనువున కామసంహారణసంజాత త్రిపురమథనవంచనామనోర
థ మధుమథనసంసృష్టవిసృష్టయగు మాయామానినీవిలాసంబున చ
తుర్దశభువనసుప్రశస్తాగణ్యలావణ్యరూపరేఖావిలాసశరణ్యయగుటం జేసి
యఖిలభూతలసుందరీసందోహంబుల నధఃకరింపనిలకవతరించినయసమ
శరప్రసవకోమలిపగిదిందోఁచుచు సర్వసౌందర్యసందోహసంకేతనికేతనం
బునా నొప్పుమిగిలి రామణీయకనిధికధిదేవతయనందగి శింజానమంజుమం
జీరరవంబులు చెవులపండువులుసేయ నష్టమీచంద్రునికిసాటియగు నిట
లతటంబున వ్రాలుకుటిలకుంతలంబులఁ దనవామకరనఖరంబునం జక్కన్
నొత్తుకొనుచు నుత్తరీయంబు సవరించుకొని సముజ్జృంభితమదకుంభికుం
భ విజృంభణంబులగు కుచకుంభంబుల వ్రేఁగున కోర్వంజాలక సన్ననిచి
న్నిలేఁగౌను జవ్వాడ పృథుతరనితంబబింబసంక్రాంత కాంచనకాంచికా
కలితరత్నకింకిణీ నినాదంబులు రతిరమణరథచక్రయుగళనిబద్ధ మణిఘం
టికాఘణంఘణధ్వనుల ననుకరింప నభినవపాటితతరుణపరిణత గజదంత
కాంతిపాటచ్చరంబులగు మణిదర్పణప్రతిమానవిమలకపోలపాళికలం గర్ణ
యుగళకలిత వజ్రమయతాటంక ధగధగాయమానప్రభామంజరీపుంజం
బులు నర్తనంబులు సేయ నధరమణిప్రభా కలిత రదనకుట్మలకాంతులు
ముదంబు సంపాదింప మణిముద్రికాలంకృతంబగు కెంగేల నొకసఖిలా

మంబుకై దండఁగొని సరిసరవర్తిప్రియసఖిశిఖామణి యెఱింగించు స్వయంవరసంప్రాప్తరాజన్యవర్యుల కులరూపవయోవైభవవీర్యాదిగుణగణంబులు వినుచు రతిరమణదిగ్విజయవైజయంతి కావిధంబున రంగమండపమధ్యంబునకునుదెంచి యొఱవెఱికిచికిలి చేసినవాఁడిమిగులువిషమశరునితూపులంగేరు వాలారుచూపుల రాజసత్తములధైర్యంబు వ్రేత్తగానపహరింపుచు నలుగడలంబరికించునప్పుడు॥౩౦౮॥ చ॥ సమపీనస్తనిసంహతోరుయుగళన్సంపూర్ణచంద్రాననన్। విమలేందీవరపత్రనేత్రలలితావిర్భూతహాసాధరన్। సుమకోదండధనుర్విలాసవిలసత్సుభ్రూలతాలీలనా। రమణీలోకశిఖామణిం గని వెస న్రాజుల్ మనోజార్తులై॥౩౦౯॥ సీ॥ ఒడలెఱుంగక కొందఱుర్విపై వ్రాలిరి మోహమూర్ఛాక్రాంతినూహ లెడలి। గాంభీర్యములుదక్కి కడునడి వలపెక్కి కమలాక్షిఁజూడంగఁగదలి రొరులు। ధైర్యంబుఁదిగనాడి తన్విసౌందర్యంబు పొగడిరి వందులపోల్కిఁబరులు। విభ్రాంతిజనియించి యభ్రంబుఁగాంచుచు నెలవెలఁబోయిరి పలుపురందు॥ గీ॥ నాయుధంబులుదిగనాడియభినవముగ। నుదయమయ్యెడివిరహాగ్ని మదిఁ దహింప। నుండఁగాలేక వ్రాలిరి యుర్విమీఁదఁ। గన్నెనుమమేనిజిగిసొరుఁగాంచినంత॥౩౧౦॥ సీ॥ కాంచనమయవజ్రకవచముల్ పైతా

స్వయంవరమునకువచ్చినరాజులుస్త్రీలగుట

ణిజాళువారైకలై గ్రాలుచుండఁ। గరధృతకోదండఖడ్గాదిసంతతులాటపూచెండ్లయి సూటిమెరయ। మౌళితటోల్లసన్మణికిరీటంబులు పాపటబొట్టులై పరిణమింప। ధరియించుకొనియున్నధవళాంబరంబులు జిలుఁగుపావడలయి చెలువుమీఱ॥ గీ॥ గండపెండారములు రత్నఖచిత నూపురములయి పదద్వయంబునరాజిలంగ। పురుషవేషంబులనుబాసి భూమిపతులు। సుందరీవేషములుదాల్చిరందఱుఁగ॥౩౧౧॥ సీ॥ కనకకుంభవిజృంభికరికుంభములఁబోలి యురమున వక్షోజగిరులు వొడమె। ఖంజనదీర్ఘతాకలితములై మించి పోఁగలై కన్నులు సొంపుగులుక। నల్లచీమలచాలునుల్ల

సంబాడెఁ నూనూఁగునూఁగారు జానుమీఁదటెఁ। గాంచనరంభలమించు
చుఁబెందొడల్ నునుపొంది తద్దయు వినుతికెక్కె॥ గీ॥నధరమునరక్తిమ
ముహెచ్చె నసమవయ్యె।మధ్యదేశంబు నడలలో మాంద్యమబ్బె।మగత
నంబునువిడనాడి మగువతనముఁ।గాంచుచో రాజవరుల కాకాలమున
ను ॥౩౦౮॥ వ॥ ఇట్లారాజశిఖామణులు కమనీయరమణీమణిస్వరూపంబు
లుధరియించి ॥౩౦౯॥ చ॥చకచకఁబర్వు మేనుజిగి సొరునుగబ్బిపసాళిగుబ్బ
లుఁ।నకనకలాడుమధ్యములనవ్యవిలాసవయోవిశేషముల్।తకపికలాడు
క్రొమ్ముడులు తగ్గయుముద్దులుగుల్కఁ జయ్యనం।బకపకనవ్వుచుఁ నృపు
లుపద్మకు బానిసలైరి వేడ్కతోఁ॥౩౧౦॥చ॥పరమాశ్చర్యనిమగ్నచిత్త
ములతోఁ బౌరాళిసూడంగఁ దా।సరసీజాతవిలోచనామణి మనస్సంతో
షమేపారఁగా।ధరణీకాంతులు కాంతలై వెలయుటఁ దైన్యంబుదోపం
గనా।పురసంహారునిమాటనిక్కమని యంభోజాక్షుఁబ్రార్థించుచుఁ॥
౩౧౧॥ మత్తకోకిల॥ ఇంక నెవ్విధి నాహరిం బరమేశుఁ జూడఁగనౌ మ
హా।సంకటంబుదోలంగ నంచును సారసాక్షి పదాంగుళిఁ।శంకదోపఁగ
నేలవ్రాయుచుసంగతంబగునట్టియా।తంకముల్లమునందుఁ బైపయిఁ దగ్గ
యుంజనియింపఁగాఁ॥౩౧౨॥ వ॥తనసమీపంబుననిలుచుండిశంకాసంకుల

పద్మావతి దుఃఖించుట

హృదయపంకజాతయైయున్న విమలయనునెచ్చెలిం బిలిచి శోకపరిస్ఫు
రితాధరబింబయగుచు నాపద్మావతి యిట్లనియె॥౩౧౩॥ మ॥విమలా నాత
లవ్రాఁతయిట్లగునటేవిశ్వేశువాక్యంబులుఁ।క్రమముల్తప్పెను యోగవై
భవకళ్యాకాంతాత్ములౌ నాత్మభూ।ప్రముఖుల్గాంచఁగలేనిబ్రహ్మమయుఁ
డాపద్మాకళత్రుండు నా।గమవేద్యుండుమనుష్యమాత్రనగున న్గామించునే
నెచ్చెలీ॥౩౧౪॥మ॥ననువంచించెనొకేమి సేయుదు నుమానాథుండుసవ్యా
జతఁ।వినుమీనన్ననుగొన్నమాత్రముననీవిశ్వంభరాధీశ్వరుల్।తనుమధ్యా
కృతిఁదాల్చి రిందుకు విధాతం దిట్టఁగానేల నా।ఘనదౌర్భాగ్యబలంబు

భిల్లాంగనరిఁ జెంగాదే కురంగేక్షణా॥౩౧౫॥ ఉ॥ శంకరపూజనిష్ఫలము శైల
సుతాపదపంకజార్చనల్। పొంకముఁదప్పె సాధుజనపూజనముల్ వృథయ
య్యె నిష్ఫలా। పంకజలోచనుండు నను బాములఁ బెట్టఁదలంచెనేమొ నా।
వంకకు రాఁడు ప్రాణములు వాయుట మేలగు నమ్మ నెచ్చెలీ॥౩౧౬॥ ఉ॥ వం
చనలయ్యె శంకరుని వాక్యములన్నియు భూమిమీఁద నే। నంచితరీతిఁ బాసిమ
ఱియుండఁ జిక్కున్న రిహాసపాత్రనై। సంచితదుఃఖనొట్ల కిఁక సమ్మతినొందదు
మానసంబునా। కుంచితవైభవోన్నతులఁ గుంభినిలో మెలఁగంగఁ బాడి
యే॥ వ॥ అని చెప్పి మఱియు నిట్లనియె॥౩౧౭॥ సీ॥ పురుషోత్తముని పాదపూజ
సేయఁగలేని కరపల్లవంబుల కలిమి యేల। నళినపత్రాక్షుని నగుమోముఁ
గాంచని తెలుకువాల్గన్నుల కులుకులేల। వైకుంఠు సరసంపు వచనముల్ విన
లేని శ్రవణరంధ్రంబుల సత్తయేల। సురవంద్యు గళమున సుమమాల్యమిడ
లేని స్త్రీజన్మమెత్తిన చెలువమేల॥ గీ॥ ఇట్టివైభవమెట్లు నా కుట్టిపడును। భావి
జన్మంబునందైన పంకజాక్షు। పాదకైంకర్యలక్ష్మి నిబడయఁ గోరి। తనువు నా
హుతిగా నిత్తుఁ దరుణశిఖికి॥౩౧౮॥ ఉ॥ దీనికి మాఱొడంబడక ధీరత విఘ్న
ములాచరించినన్। చాన విషాగ్నిరజ్జుజలసంగతి మేనుదొఱంగు టే నిజం। బీ
నిరవద్యవైభవము లీసుకుమారవయోవిశేషముల్। కాననసీమఁ గాయున
వకౌముదికిం సరియయ్యెఁ గామినీ॥ చ॥ అని యిటులా నృపాత్మజ ధరాఽధి
పుఁడాకులపాటుఁ జెందఁగా। మనమున సంతపించి జనమండల మెల్లను గష్ట
మొందఁగాఁ। దనసఖితోడ దుఃఖపడఁ దత్సవిధోర్వివటస్థితుండనై। వినియిట
కేగుదెంచితిని వేగమె నీకెఱిఁగింప శ్రీహరీ॥౩౧౯॥ వ॥ అని యివ్విధంబున నా
పద్మావతీచరిత్రంబుఁ దెలిపిన చిలుకం గాంచి కల్కి యిట్లనియె॥౩౨౦॥ చ॥ చె
లియచరిత్రమద్భుతము చిల్కలఱేఁడ మహాజవంబుతో। నలవల మానమీ
నమిథునాకృతిలోచన యుండు దీవికిన్। గలయఁగఁ బోయి యా వనితఁ గాంచి
మదీయచరిత్రసూచనా। సులలితవాగ్విలాసగతి సుందరి నూఱడిలంగఁ జే
యుమీ॥౩౨౧॥ క॥ సతియగు నా కాసుదతియు। పతియగు మనుసింహళేశుప

ట్టికినిదిద్దై। పేతకృతముమమ్ముఁగూర్పఁ। సతమగునీకీ ర్తిలోకసంస్తుత్యంబై॥ మ॥సరసాలాపకథాసుధారసముల న్సంప్రీతిఁబుట్టింపుచున్। విరహాంభోని ధిమగ్నమానసులనావిర్భూతసౌఖ్యోదయా। దరణీయాత్ములఁ జేయుకీరము లసంతానంబునంగాదె నీ।వరజన్మంబు మతేమిసెప్పఁదగు నీవాక్యాతు రీవైఖరుల్ ॥౩౦౩॥ ఉ॥ పో ము మదీయరూపగుణపుంజములెల్ల నెఱుంగఁ బలుకఁ చున్। కాయముఖిల్పి యావికచకంజదళాక్షికి శోకవేగముల్ । మా యఁగఁజేసి తత్కథలు మానుగనాకెఱిఁగింపరమ్ము వే। కాయజవాహనంబ యని కల్కవచింపఁగఁ జిల్కయంతటన్॥౩౦౪॥కం॥ మనమునహర్షం బె

చిలుకసింహాళంబునకేగిపద్మతోసంభాషించుట.

సగఁగి। వనజాక్షునిరమ్యచరణవనజంబులకున్। ఘనభక్తి మ్రొక్కి వేగం। బనువుపడఁగనటిగిదక్షిణాంబుధియందున్॥౩౦౫॥గీ॥సింహళంబుసొచ్చి శి శిరసరోజినీ।నీరములను గ్రోలి నెమ్మినుపవ।నమ్మునందుఁ దులితనవసుధామ ధురఫ।లాళి మెక్కి చేరెనతివనగరు॥౩౦౬॥ వ॥ఇట్లు రాజగృహంబులోని రమణీయకన్యకాంతఃపురవనంబుసొచ్చి యచ్చటనుండు నొకచంపకవృ క్షంబుపైఁగూరుచుండితత్సమీపంబునవసియించుపద్మంజూచి మనుష్యవ చనంబులనిట్లనియె॥౩౦౭॥కం॥ మదకలభకుంభకుచయుగ।కదళీకరభోరుని న్నుఁగాంచినయంతన్।సుదతీయిందిరయేయని।మదిఁదలఁచితి నతులరూ పమునుండనవగుటన్ ॥౩౦౮॥గీ॥ సర్వలావణ్యసారముల్సంతరించి। నేర్పున విధాతజగములనిభృతమోహ। వార్ధిముంచంగఁగోరియే వన్నెలాడి। ని న్నుసృజియించెననితోఁచె నీరజాక్షి॥౩౦౯॥ చ॥అనవినిపద్మయిట్లనియెనా దరమొప్పశుకంబుతోడనో। మనసిజవాహనంబ నినుమానవనిర్జరదైత్యు లందుఁజే। రినఘునుఁగాఁదలంచెదఁబరిస్ఫుటమేయటుగాకయున్న నీ।సునిశి తబుద్ధిపక్షులకుఁజూడఁగఁజూడఁగనద్భుతంబుగన్॥౩౧౦॥కం॥ఇచ్చోటికినీ విప్పుడు।వచ్చుటకుంగారణంబువర్ణింపుమొగిన్।పచ్చవిలుకానితేజీ। చెచ్చె ఱనీవృత్తమెల్లఁజెప్పుచుఁబ్రీతిన్॥౩౧౧॥వ॥అనిచెప్పినశుకోత్తమంబమ్మత్త

కాశినీతిలకంబుతో నిట్లనియె సీ॥ సర్వజ్ఞుఁడను నేను సకలశాస్త్రార్థంబు తెలుఁ
గు మనఖిలలోకేశ సభలఁ। బూజలనందుదుమ భూగగనప్రదేశములనప్రతిహ
తగమనమందుఁ। గల్యుండ స్వేచ్ఛచే గగనభాగమునందు జనుచుండి నిను
గాంచి సరగ నిచటికే తెంచితి నీ సఖివ్రాతంబు విడనాడి భోగంబులను బుద్ధి
బోవనీఁక॥ తే॥ మదివిరాళిమె సంగఁగా మణివిభూష। ణములు గై సేయుటలు
మాని విమలచరిత। కన్నుఁగవ బాష్పములు కంగ ఘనతరార్తి। గుందు నీ కథ
వినమదిఁ గోర్కి తోడ॥ ౩౪౨॥ కం॥ సరసశిరీషలతాంత। స్ఫురదతిసుకుమార
భావశోభితమగు నీ। వరతనువిలాసగరిమము। కరిణీసమగమన యెవనికై వా
డెడినో?॥ ౩౪౩॥ కం॥ భవదీయదోర్లతాయుగ। నవగాఢాలింగనంబు నమ్మది
తుండై। కవగూడి మోవినొక్కెడు। నవమన్మథపుణ్యఫలమునకుఁ దుదిగ
లదే॥ ౩౪౪॥ కం॥ అంగజదర్పణలక్ష్మీశృంగారంబైన నీమ చిన్నిమొగంబున్।
రంగుగ ముద్దిడుకొనునర। పుంగవుపుణ్యములు మాకుఁ బొగడన్వశమే॥
౩౪౫॥ సీ॥ సంతప్తహాటకసదృశమానును మేనులావణ్యశేషమై యలరిఁ దొలఁ
గెఁ। బరిపాండుదుర్బలవరకపోలంబుల మణిదర్పణచ్ఛాయ మందగించెఁ।
గోదమతుమ్మెదలట్లు గొనబు మీఱిన ముంగురులకు సంస్కారంపుఁ బొలుపు
దక్కెఁ। గులుకుఁ జెన్నుబ్బలు మలయజకర్పూరపంకంబుఁ బూయమిఁ బలు
కబాఱె॥ గీ॥ లలితసింధూరరేఖికాలంకృతులకు। దూరమయ్యె రుటంపుఁ
బెన్నొడలు మఱియు। నేమనోభవరూపుని నెలమిఁ గోరి। యీవియోగా
గ్నిఁ దపియించెదిపుడు బాలా॥ ౩౪౬॥ కం॥ అభిజనవిద్యాసంప। ద్విభవంబు
లు నేత్రములకు విందగు రూప। ప్రభవనవతరుణిమయు నీ। కభిగతములె నీ
యభీప్సితాంతర మెదియో?॥ ౩౪౭॥ కం॥ అనిన బృహద్రథసుత యిట్లని
యెను ధనరూపకులమహైశ్వర్యంబుల్। గొనబుగనుండిన ఫలమే। మనఘా
విధికాత్మలోన నప్రియమెసఁగన్॥ ౩౪౮॥ కం॥ చిలుకా చెప్పెద వినుమీ। కు
లపాలికనైన నన్నుఁ గోరిన యీభూ। వలయాధినాథులెల్లను। లలనామణు
లైరి శుకకులస్తవనీయా॥ ౩౪౯॥ సీ॥ బాల్యము మొదలు నే బాలేందు

మౌళికిసేవ సేయుచునుండశీతభాను।మౌళిప్రత్యక్షమై మధుసూదనుఁడు నీకుమగఁడౌను తదితరమనుజనాథ।గంధర్వకిన్నరగరుడయక్షాదులు కాఙ్క్షించిరేని యాకాలమంద।కామినీరూపంబుఁగైకొందురని హరిపూజాప్రకారంబు బుద్ధిఁదెలియఁ॥ గీ॥ జెప్పి యంతర్హితుండయ్యెఁ జెలియతోడ। నంత నాయయ్య పరిణయోదంత మఖిల।రాజవరులకుఁ బుత్తెంచి రహిస్వయంవ।రంబురచియించె మోదభరంబుతోడ॥౩౫౦॥ గీ॥ అందుకఖిలరాజబృందంబు సనుదెంచెఁ। గీర వినుము భ్రమరకీటనీతి।నన్నుఁగాంచి హృదయనళినంబులఁదలంచి।మనువలైరియెల్లమనుజపతులు॥౩౫౧॥ కం॥ మోములువెల్వెలఁబాఱఁగ।భూమిపతులు దుఃఖభారపూర్ణహృదయులై।సామముతోననుఁగొల్చుచు।సోముని శివుఁబూజసేయుచుండెద రెలమిన్॥౩౫౨॥ చం॥ అనవిని కీరమిట్లనియె నమ్మధురాధరబింబతోడనో।ఘనకచ కాలకంఠునికిఁగాదిలిశిష్యతఁగాంచినట్టినీ। వొనరిచినంతపున్నియము లూర్జితభక్తిమతియెవ్వరైనఁజే।సినగతిఁగాన మీసకలజీవనికాయములోన నెవ్వడున్॥ ౩౫౩॥ చం॥ వనధిశయానపూజనలు వర్ణితరీతినినీవు సెప్పఁగా। వినవలెనంచు నాహృదయవీధిని గోరికలుప్పతిల్లెడిన్। మునుకొని తెల్పు మీహరుఁడు మోదముతో భవదీయభక్తికిన్। మనమునమెచ్చి తెల్పిన రమాధవపాదసరోరుహార్చనల్ ॥౩౫౪॥ వ॥ అనియిట్లడిగిన శుకం

పద్మావతిశుకంబునకువిష్ణ్వర్చనాక్రమంబుఁదెల్పుట.

బుంగాంచి యపరిమితప్రమోదంబుననుప్పొంగుచు నప్పద్మగంధి యిట్లని చెప్పందొడంగె. ఓవిహంగరాజమా వినుము తొల్లి తుహినగిరిసుతాప్రాణనాయకుం డెఱింగించినవిష్ణ్వర్చనావిధంబు నాదరంబుతో నాచరించినను విన్నను అప్పుడ యప్పురుషునిపాపంబులెల్ల రూపంబుసెడు మఱియు బ్రహ్మహత్యాదిపాతకంబులును బాసిపోవు. ఇట్టియగణ్యపుణ్యకారణంబైన యాచరణంబు వివరించెదను॥౩౫౫॥ సీ॥ వినుము ప్రాతఃకాలవిధులెల్లఁదీఱిచి తీర్థోదకంబునఁదీర్థమాడి।పాణిపాదద్వయప్రక్షాళనముఁజేసి

శుచియయి వార్చి యాశుగతినాచమన మొనరించి సన్నిహితాసనంబు నం బ్రాఙ్ముఖుండై యుండి ప్రాణములను నియమించి పురుషుండు నిర్మలహృదయుండై భూతశుద్ధి యొనర్చి పుణ్యాకేశ గీ వాదినామములం గృతాంగసున్యాసుండై విష్ణుమయతనొంది వేడ్కనతని దలంచి హరికి హృదయతామరసంబును బ్రీతినొసంగవలయుం బీఠముగను ॥౩౫౯॥ వ॥ మఱియు మూలమంత్రంబుచే నర్ఘ్యపాద్యాచనీయాదులర్పించి స్నానంబుంగల్పించి వాసోవిభూషణాదులనలంకరించి నైవేద్యంబొసంగి సకలోపచారంబులు సలిపి హృదయాంబుజమధ్యగతుండై నలక్ష్మీపతిని భక్తాభీష్టఫలప్రదుని గాం దలంచి యాదేవుని యనంత కల్యాణగుణకమనీయంబగు విగ్రహంబు ధారణావశంబున మనంబున నిల్పికొని పాదాది కేశపర్యంతంబుగ ధ్యానింపవలయు నది యెట్లనిన ॥౩౫౭॥ మ॥ అలయోగీంద్రమరుద్విభావ్యమయి ప

పద్మావతిశుకంబునకుం దెల్పిన శ్రీవిష్ణుధ్యానక్రమము.

ద్మావాసమై యుల్లసత్తులసీగంధవిలుబ్ధభక్తహృదయస్తోమాళిసంకీర్ణమై లలితారక్తనఖాంగుళీదళవిభాలగ్నంబునై స్వర్ణదీ జలమాధ్వీరససంగతంబగు పదాబ్జాతద్వయింగొల్చెదన్ ॥౩౫౮॥ మ॥ మణిమంజీరవిరావహంసకుతమా మానాథగుల్ఫద్వయిన్ గణనీయంబును పాదపద్మనళినీకాండంబుం బీతాంబర ప్రణుతాలంబినవాంచలద్యుతిఝరీభ్రాజిష్ణువుం గొల్చెదన్ ప్రణతేంద్రాదికిరీటకాంతిలహరీప్రత్యగ్రతిస్వీకృతిన్ ॥౩౫౯॥ ఉ॥ గారుడకంఠనీలమణికాంతులచేతం దనూలసీలతల్ సారసరాగరత్ననిభచంచుమరీచులరక్తదీధితుల్ ధీరభుజంగభుగ్వితతదేహరుచిన్ బరిపాండురద్యుతుల్ దేరెడు విష్ణుజంఘికలదీపితభక్తి సమాశ్రయించెదన్ ॥౩౬౦॥ మ॥ వినతాపుత్రసమున్నతాంసయుగళీవిద్యోతమానంబులై ఘనవిద్యుల్లతికాభహాటకమహాకాశేయరమ్యంబులై యనిశంబుం ఖగనాథసంస్తుతములౌ నబ్జాతపత్రాయతాక్షుని జానుద్వయరత్నదర్పణములన్ స్ఫాటిక్ ప్రశంసించెదన్ ॥౩౬౧॥ గరుడస్కంధనిషణ్ణమై మణిరుగాక్రాంతాఖిలాశాంతర స్ఫురితశ్రీరమ

కింకిణీనిచయసంస్యూతోల్లసత్కాంచికా। పరిణద్ధంబయి హాటకాంబర రుచిప్రఖ్యాతమై యొప్పునా।మురసంహారవినోదశీలునికటి న్మోదంబుతోఁ గొల్చెదన్॥౩౬౨॥ మ॥జలజాతాసనగర్భహాటకమయాబ్జాతాలయావ ర్తవ ర్తులనాభిహ్రదశైవలాకృతిలసద్రోమావళీకాంతిమం।జులవీచీత్రివ ళీవిరాజితర్మాశుద్ధాంతనారాయణో।జ్వలశాతోదరమాత్మలోఁదలఁచె దన్సంకీర్తనల్ సేయుచున్॥౩౬౩॥ చం॥జలధిసుతాకుచస్తబకచర్చితసాం కవపంకకుంకుమా।కలితము రత్నహారపరికల్పితకౌస్తుభకాంతిమంజరీ।ల లితముపల్లవప్రసవలగ్నము శ్రీవనమాలికాసము।జ్వలితము లాంఛితంబు నగుసారసనేత్రునివక్షమెన్నెదన్॥౩౬౪॥మ॥కరిశుండాప్రతిమానముల్ సుయుగసంకాశంబులు న్వృత్తముల్।వరపంచాయుధమండితంబులును జ్యావల్లీకిణాంకంబులున్ । స్ఫురితశ్రీనవకుండలాంక విలసచ్ఛోభాధురీ ణంబులౌ । మురసంహారునిబాహుసాలములు నేమోదంబునన్ గొల్చె దన్॥౩౬౫॥కం॥సుందరరేఖాత్రితయా।నందకరము వదనపద్మనాళాకా రం।బిందుసహోదరిహృదయా।నందకరంబైనగళమునకు మ్రొక్కెడు దున్॥౩౬౬॥చం॥అమలవిశాలనేత్రదళమై యరుణోష్ఠపుటాంతనిర్గమ। క్రమనవవాక్సుధారసమరందఝరీపరిపూరితంబునై।విమలమునీంద్రమా నసనివిష్టమునై చెలువొందు భక్తివి। భ్రమకరమైన కృష్ణముఖపంకజ మున్మదిలోఁదలంచెదన్॥౩౬౭॥గీ॥సర్వలోకసృష్టిసంహారరక్షణ । క్రమ ము సేయువిభ్రమములుగల్గి।యిందిరాప్రమోదసంధాయకంబులౌ వనజనే త్రుబొమలు వినుతిసేతు॥౩౬౮॥కం॥సురుచిరకల్పకవల్లీ। వరవంశవిలాస విభవవంచకమగుశ్రీ।ధరకోమలతరనాసను। గరముప్రశంసింతుభక్తిఘన తదలిర్పన్॥౩౬౯॥చం ॥ మణిమయదర్పణప్రతిమమంగళముగ్ధకపోలసంగ తా।రుణమణికాంతికుండలసురోచిర్ఝరీలలితంబులై దిశా।గణగగనాంత రాళములకల్పనచే నెలుగొందునాకరా।ణ్మణినిభదేహుకర్ణములుమక్కు వతోఁదలపోయుదున్మదిన్ ॥౩౭౦॥ శా॥ కస్తూరీకలితోర్ధ్వపుండ్రతిలకా

క్రాంతంబు కర్ణద్వయా ।భ్యస్తాలోలవినీలకుంతలచయాభాచుంబనప్రక్రి యా। శస్తశ్రీకమనీయ మజ్జనిలయా చంచత్కటాక్షావళీ।గ్రస్తంబై ము రవైరిఫాలము మనఃకంజంబునంగొల్చెదన్॥౩౭౧॥చం॥మదకళభంభరప్ర కరమంజుళనీలమణీంద్రసుప్రభా।సదనములై నవీనజలసంభృతవారిధరా వళీలస।న్మదభరవారణంబులయిమానితమాల్యవిశోభితంబులై।మదనుని తండ్రిముంగురులు మాటికిమాటికినేఁదలంచెదన్॥౩౭౨॥ సీ॥కమనీయనవ రత్నఘనకిరీటమువాని విమలవిశాలనేత్రములవాని।నిందిరామందిరసుం దరోరమువానిఁ గరధృతశంఖచక్రములవాని।నళినసాళంబొప్పునాభిప్రా దమువానిహాటకకౌశేయశాటివానిఁ। బల్లవంబులనగుపదములుగలవాని ధవళనఖప్రభల్దనరువాని॥ గీ॥మొలకనవ్వులుగలముద్దుమోమువాని।దివ్య భూషణమణిగణదీప్తివాని।భక్తకరుణామయాత్ముఁడై పరఁగువానిఁ।దలఁ చెదనుశ్రీకిభర్తయైతనరువాని॥౩౭౩॥వ॥అనియిట్లు భగవద్దివ్యమంగళవి గ్రహంబును బాదాదికేశపర్యంతంబుగధ్యానించి భక్తితోఁ గృతప్రణా ముఁడై కరకమలంబులుముకుళించి శిరంబునంగీలించి॥౩౭౪॥ఉ॥ దీనుఁ డపాపకర్ముఁడను దేవ భవత్పదసేవలెన్నడున్। జానుపడంగఁజేసి భవ సాగరపారముఁజేరనైతినా।జానువిలంబివృత్తభుజసాలమనోహరరూపనె మ్మదిన్।మానని ప్రేమమీఱ ననభిమానముతోడననుగ్రహింపుమా॥౩౭౫॥ గీ॥ఇట్టులాత్మజగద్విభు నిందిరేశు।నాగభోగసమాసీను నళిననేత్రు। నిత్య సౌఖ్యప్రదాయకు నెమ్మివేడు।కొనఁగవలయును భక్తితో మనమునందు॥ ౩౭౬॥కం॥అని పద్మకీరమునకు।న్వినిపించినవిష్ణుపూజ వేడ్కన్శుకుఁడా। ఘనులగుమార్కండేయా। ద్యనఘులకుం దెల్పె భక్తిహర్షంబులతోన్॥ ౩౭౭॥ వ॥ఇవ్విధంబున సూతుం డెఱింగింపం గౌతుకాకృష్టహృదయులై శౌనకాదిమహర్షు లవ్వలివృత్తాంతంబడుగుటయు॥౩౭౮॥

శా॥ క్రూరారాతిద్విపకుంభజాతదళనాకుంఠోరుకంఠీరవా।
పారావారపరీత భూమిభరణప్రావీణ్యబాహార్గళా ।

శ్రీరామానుజయోగిరాజకథితశ్రీసూక్తిపారాయణా।
సారాచారవిశారదాసుజనసంశ్లాఘ్యప్రభావోదయా॥౩౭౯॥

కం॥ హారహీరశరదిందునిర్మలో।దారకీర్తిరుచిధౌతదిక్తటా।
పూరితార్థిజనపుంజవాంఛితా।వైరిగర్వభరవారణోత్కటా॥౩౮౦॥

మాలిని॥ నిరుపమగుణభూషా నిత్యసంపద్విశేషా।
సురుచిరశుభకీర్తి శూరధర్మానువర్తీ।
మురరిపుపదభక్తా మోదభారానుషక్తా।
నరనుతసుచరిత్రా నాశితారాతిగోత్రా॥౩౮౧॥

ఇది శ్రీమదనగోపాలకృపాకటాక్షవీక్షాసమాసాదిత
కవితావైభవభారద్వాజసగోత్రపవిత్రతిరుమలా
చార్యపుత్త్ర పెరుందేవీగర్భజన్మ చిలకపాటి
వేంకటరామానుజశర్మ ప్రణీతంబైనయుప
భాగవతంబను నాంధ్రకల్కిపురా
ణంబునం బ్రథమాశ్వాసము

సంపూర్ణము.

శ్రీరస్తు.

ఆంధ్రకల్కిపురాణము.

ద్వితీయాశ్వాసము.

కం॥ శ్రీజానకీప్రియాంఘ్రిసరోజాతమిళిందహృదయ రుచిరతరయశో।రాజినిరాకృతతారా। రాజ మహారజతశైల రాజితధైర్యా ॥౧॥
వ॥ అవధరింపుము వనజాక్షుభక్తిప్రహర్షసముపేతుండగునాసూతుండు శౌనకాదిమహామునులంగాంచియిట్లనియె నట్లుమహర్షిగోష్ఠీపరితుష్టుండైన వైయాసింగాంచి మార్కండేయాది మహామునులు॥౨॥కం॥మునివరయవ్వలిచరితము। వినుపింపుముమాకువేగవిశ్వాసముతో। వనజాయతాక్షిపద్మా। ఘనకుచశ్రీకల్కిమూర్తిఁగాంచిన విధముల్॥౩॥వ॥అనియడిగిననాయోగీంద్రులంగాంచి శుకమానీంద్రుండిట్లనియె॥౪॥చం॥అనియిటులచ్యుతార్చనలనాహరుఁడానతియిచ్చినట్లు సెప్పిన ధవళాయతాక్షిఁగని ప్రీతివిహంగమరాజమిట్లనెఁ। మనమున మోదమెచ్చఁగ రమాధవుపూజలు వింటి నింక నా।ఘనవిధికంగముల్దెలుపఁగావలయు న్మదహంసగామినీ॥౫॥ వ॥ అనియిట్లడిగిన నాశుకంబుతో బృహద్రతసుతారత్నంబిట్లనియె ॥౬॥సీ॥పాదాదిగాఁగేశపర్యంత మాహరిదివ్యమంగళతరదేహ మధిక।భక్తితో ధ్యానించి పరిపూతహృదయుఁడై మంత్రజ్ఞుఁడై మఱి మానసనియతి।మూలమంత్రం బన్యలోలతలెడఁబాసిజపియించి దేశికసార్వభౌముఁ।డంతమందుఁ బ్రణామమాచరించి నివేదనంబొనర్చియుఁ జమ్మా

నాయకా దీ॥గీ॥నిత్యసూరులకును నెమ్మిఁ దచ్ఛేషంబు । లర్పణంబుచేసి
యంతలేచి।భక్తివశతమీఱఁబాడుచునాడుచుఁ।బొగడవలయు నతనిపుణ్య
కధలు॥౭॥వ॥మఱియు నాశేషంబుమస్తకంబునందాల్చి నివేదితంబులగు
పరమాన్నాదులభుజియించి శ్రీహరినిసర్వమయుండనియు సర్వంబుహరిమ
యంబనియు మనంబునందలఁచుచుండవలయునిదియ విష్ణుపూజాప్రకా
రంబు ఇవ్విధి సకామతనొనర్చువారి కైహికంబులు నకామతనొనర్చు
వారి కాముష్మికంబులు నొసంగుననియుపన్యసించినఁబద్మావతికిఁ గీరం
బిట్లనియె॥౮॥ఉ॥మానిని వింటి నీవుబహుమానముతోవినుపించుశ్రీహరి।
ధ్యానవిధానమంతయునుదారుణపాపముచేతనైనయీ।జ్ఞానవిహీనపక్షి
కులజన్మము నాకుఁదొలంగు నీకృపన్।చాన యటుండనిమ్మదివిచార్యము
గాదిపుడెంచిచూడఁగన్॥౯॥చం॥కులుకుంబంగరుకీలుబొమ్మవగునీకు న్సా
టియౌకామినుల్। గలరే యీభువి రూపయౌవనకళాగాంభీర్యధైర్యా
ఢ్యుఁడీ।యిలలోనీకుమగండుగాఁగలమహీశేంద్రుండులేఁ డబ్ధిక।వ్వలితీరం
బుననొక్కఁడుండు నతఁడే వామాక్షి నీకుందగున్॥౧౦॥గీ॥అతనిరూపగు
ణములతిమానుషంబులు।నీవు ధ్యానయోగనియమమందుఁ।జెప్పినట్టివ
న్నె సెల్లు నాతనియందు।నించుకైన భేదమెంచరాదు॥౧౧॥గీ॥నీవుదలఁచు
నట్టినీరజనేత్రుని।రూప మతనియందు రూఢమగుచుఁ।గానిపించు నతఁడు
కాయజజనకుఁడే।కాని కేవలుండుగాఁడు తరుణీ॥౧౨॥కం॥ఈరీతిఁ జిల్క
వల్కిన।నారీతిలకంబుముదమునను కన్గొనలన్। దేరెడునానందాశ్రుల।ధా
రలు నిర్మలకపోలతలములఁదొరఁగన్॥౧౩॥ వ॥శుకోత్తమంబుంగనుంగొ
నియిట్లనిచెప్పందొడంగె॥ గీ॥అమృతముఖ వేగవచ్చి మదంతికమునఁ।గూరు
చుండివచస్సుధాసారవృష్టి।హృదయతాపంబువాపిసంహృష్టఁజేసి। మత్స
పర్యలఁగైకొమ్ముమహితరీతి॥౧౪॥ కం॥ ఎక్కడజనియించెనతం।డెక్కడ
నేమేమిచేసె నెఱిఁగినయంతన్।జక్కఁగఁదెల్పుముశుకమా। యక్కొమ
రునిచరితమాత్మకామోదముగన్॥ గీ॥పద్మరాగారుణంబయిపరఁగునీదు।

పెంచుపునకును జేయింతుఁ జక్కనైన। రత్నకవచంబు మదిసీవు రంజిలంగ। న
తనికథ యెల్లఁ దెల్పుమా కుతుకమునను॥౧౬॥ కం॥ శుకమానీ గళసీమకు। రకమ
గుమగరాలు పద్మరాగంబులు వా। లికనీలమణులు చెక్కిన। ముకురతభూ
షణములను సమంబుగనిడుదున్॥౧౭॥ క॥ కీరమ నీపక్షతులకు। సారపుము
త్యాకలాపసంతతిచేతన్। గోరికఁ గై సేసెద నల। ధీరుని గుణగణము నాకుఁ
దెల్పుము వినఁగన్ ॥౧౮॥ క॥ రతనపుగజ్జెలువన్నిన। యతులితమంజీరయు
గమున మరుతుశోభా। వితతభవచ్చరణములకు। నతిమోదముతోడఁ దెల్పు
మాతనికథలన్॥౧౯॥ ఉ॥ కుంకుమపత్రభంగములఁ గోమలరత్నవిభూష
ణంబులన్। బొంకముగాఁగ నీయొడలు భూషితమై చెలువొందఁ జేసెదన్।
శంకలుమాని నాదెసకుఁ జయ్యనరమ్ము విహంగరాజ నా। సంకటముల్దొ
లంగ నలసారసనేత్రుని వార్తఁ దెల్పఁగన్ ॥౨౦॥ క॥ అనిబతిమాలిన విని
యా। ఘనవిహగకులావతంసకము వేగమునన్। వనజాయతాక్షి యొద్ద
కుఁ। జని చెప్పఁ దొడంగెఁ గల్కిచరితము వేడ్కన్॥౨౧॥ ఉ॥ నీరజగర్భప్రా
ర్థనకు నెమ్మది సంతసమంది విష్ణుఁడీ। ధారుణి దుష్టభూపతుల దండన సేయఁ
గ శంభళంబునన్। సూరిజనస్తుతుండగుచు శోభిలు విష్ణుయశోద్విజాతికిన్।
గోరికఁ బుట్టె కల్కియనఁ గుంభినిలో వెలుగొందెడిన్ సతీ॥౨౨॥ చం॥ అతని
కిముప్పురగ్రజను లర్హవయస్సున వేదశాస్త్రస। మ్మతముగ బంధుసంఘము
క్రమంబనఁగా జనకుండు బ్రహ్మసం। తతివిహితక్రియల్ సలిపెఁ దాళిమి
భార్గవరాముతోడ నా। తతనిగమాదివిద్యలను దాఁగఱచె న్మదహంసగామి
నీ॥౨౩॥ గీ॥ తదుపదిష్టసర్వతంత్రుఁడై పరమేశు। వలన శుకమ్మునశ్వవరము
నసియు। బొందశంబు వరములంది శంబళమున। నుండి నిల్పె ధర్మమూర్జి
తముగ॥౨౪॥ గీ॥ నర్మదాతీరమేలెడు నరవరుండు। సాధుసేవకుఁడై నవిశాఖ
యూపుఁ। డనుచరుండైన నతనిచే నఖిలధర్మ। రక్షణంబిల సేయించె రాజవ
దనా॥౨౫॥ చం॥ అన విని రాజపుత్రి విహితాదరయై ప్రమదాశ్రులోచనా।
ననవనజాతమందెసఁగు నవ్యవిశేషవికాసలక్ష్మితోఁ। దనువునఁ బుల్కలుప్ప

తిలఁ దద్దయుఁ గూరిమి హస్తపల్లవం। బునఁ జిలుకం దగంగొనుచుఁ బూర్వ
పురీతి నలంకరించుచున్ ॥౨౬॥ గీ॥ తరుణదాడిమఫలబీజతతులు వెట్టి। మంచి
జంబూఫలరసంబు నించినట్టి। వజ్రపుంగోర ముందిడి వనజనేత్ర। చేతులు
మొగిడ్చి యిట్లనెఁ జిలుకతోడ ॥౨౭॥ చ॥ జలజదళాక్షుఁ డుండు దెస చయ్య
న నాకెఱిఁగించి ప్రాణముల్। నిలిపితి వింతకంటెఁ బ్రియనిర్వృతిఁ జేసెడి
వారలుందురే। సులలితవాక్సుధామధురశోభితసంతతినిర్ఝరావళీ। మిళ
ననిరస్తపాంథజనమేదురతాపమ ముగ్ధరూపమా ॥౨౮॥ ఉ॥ మిత్రులు లేరు
నాకొరులు మేదిని నీవు వినాఁగ నెక్కడన్। శాత్రవధైర్యభంజను నిజయ్యనఁ
దోడ్కొని వచ్చి పేర్మి నా। గాత్రము నిల్పవే శుకమ కాదనరాదు పరోపకా
రసం। సూత్రితమానసాబ్జులకు సూటిగదే యిది యెంచిచూడఁగన్ ॥౨౯॥
చం॥ అతనికి నీవె తెల్పఁగలవన్నియు నీకు మతేమి సెప్పుదున్। సుతనుత నం
భవించునని సుందరుఁడాత్మఁ దలంచి రాఁడొకో। కతములతోడ నాహరికిఁ
గార్యము సెప్పి మదీయసన్నుతుల్। శ్రుతపడఁ జేయుమా వెసను శోభన
కీర్తికిఁ గల్గు మూర్తికిన్ ॥౩౦॥ చ॥ శివుఁడు వరంబు లిచ్చె నని చిల్కల జేఁడ
ప్రమోదమందెదన్। ధవుఁడిటు రాని చో నవి యెదారుణశాపములై ఫలింప
వే। భువనతలేశుఁ డింతకును బూనికనన్గరుణింపఁడేని యీ। భువనమునందు
నేత్రతఁ బోలునె యాడికకోర్చి యిమ్మెయిన్ ॥౩౧॥ క॥ అని నతులు సేయు
కాంతకు। వినతులు గావించి విహగవిభుఁ డతిభక్తిన్। ఘనవచ వీడ్కొని
యంతట। వననిధినిఁ దరించి హరినివాసముఁ జేరెన్ ॥౩౨॥ క॥ చేరిన విహగ
ముఁ గని యా। సారసనేత్రుండు మనము సంతోషమహా। వారినిధి నోలలా
డఁగ। గారాబము మీఱఁ దానిఁ గైకొని కేలన్ ॥౩౩॥ గీ॥ అంకమునఁ జేర్చి
కొని ముద్దులాడి యాడి। చెలఁగి పక్షిఁ దువ్వుచుఁ జేతిమీఁద। నిల్పికొని
యిట్టులనియె ననల్పబుద్ధి। చతురతా వైఖరీ చమత్కృతులు మెచ్చ ॥౩౪॥
గీ॥ పండ్లు మెసవి నీవు బంగరుగిన్నెలో। నున్న మధురసంబు నోడఁ ద్రావి।
పెక్కుజనపదంబు లక్కఱఁ దిరిగిన। శ్రమ మడంచికొనుము విమల

చరిత॥౩౫॥వ॥అనిపల్కి యమ్మధుసూదనుండు తానకొని తెచ్చి పెట్టిన బిం
బఫలంబులను యౌవనమదమత్తమత్తకాశినీపరిపాటలాధరప్రతి బింబం
బులగువానింగొన్నింటిని మధుమాసముదితకలకంఠకులనయనరక్తంబ
గుజంబూఫలరసంబును సారసలోచనాదశనముకుళముగ్ధంబులగుతరుణ
దాడిమీబీజంబులను మిక్కిలిమక్కువనారగించి తెక్కలల్లార్చుకొని త
టుక్కున నక్కల్కిహస్తంబుపై వ్రాలిననమ్మురమర్దనుండు పరమామో
దంబునం దాని మొగంబుఁదనముఖకమలమునం జేర్చి ముద్దిడుకొని నీపో
యివచ్చినకార్యంబేమయ్యె నాబృహద్రథతనూజాతాతిలకంబు వృత్తాం
తంబెట్టిది విన్నవింపుమని మఱియునిట్లనియె॥౩౬॥క॥ఎచ్చోఁదిరిగితివిము
దం। బెచ్చఁగ రతనంపుసొమ్ము లిడి రెవ్వారల్।సచ్చరిత తెల్పునాకు।ని
చ్చలు నినుఁగానంచకున్న నిమిషము యుగమౌ॥౩౭॥చ॥అని యిటులా
నతివ్వఁగ మహామతి కీరము రాజపుత్రి సా।దరగతివిన్నవించినవి దావ
చియించి తదీయభక్తిస।త్వరవినయప్రణామములుదాంతతయు న్వినిపించి
యిట్లనె। వరమతి నీకథల్ దెలుప వామవిలోచనవెట్టెనీనగల్॥ ౩౮॥
వ॥అనివిన్నవించి మఱియు నాకల్కిమూర్తింగాంచి యావిహంగరాజం
బు సెప్పందొడంగె దేవా భవదీయచరిత్రంబువిన్నయవ్వనీతిలకంబు
కిమ్[illegible]ం దెల్పుమనినవిధంబును తదీయం[illegible]లైన యవస్థావిశేషంబులును వ
నీ[illegible]మంబ[illegible]తు నవినీదివ్యచి త్త[illegible]కుం దెచ్చుకొనుము॥ ౩౯॥ఉ॥ శ్రీరమణీ
క[illegible]ముల[illegible]శీకృత[illegible]
మనఃప్రియ [illegible]దిష్ట[illegible]త్రవనీమనోహరో। దారపదాబ్జసంశ్రయణతత్ప
రనైతిని దేవభక్తమం।దార కులీనకన్యకుస్వతంత్రతయొప్పదుగ్గానఁ బ్రీతి
తోఁ। జేరఁగవచ్చియియ్యెడనుజేకొని నన్నుఁగృతార్థఁజేయుమీ॥ ౪౦॥
గీ॥ ఇట్లు పద్మ నీకు నిందిరాసుందరి। సెప్పిపంపె సదియుఁ జెప్పితింక।
జాగు సేయ నిల్వఁజాలవు ప్రాణముల్।ఆశ మేననున్నవబలకనఘా॥౪౧॥
ఉ॥ఆకమలాక్షి రాజవరులందఱు చందనగంధులైన న।స్తోకదురంతతా
పమునఁ దూర్ణముగా శిఖిఁజొచ్చఁబోవుడుఱ।భూకమనుండు దుఃఖమును

బొందుచు వేడికొనంగ మాని సు। భ్రూకటి పువ్వుఁదోఁటకును బోయిమ నోవ్యథతోడ నెక్కఁ జోన్॥౧౧॥ గీ॥ చిగురుటాకుల పాన్పుపైఁ జేరి యొ అగి। చేరెడంత సికన్నుల జాఱుచున్న। బాష్పధారలు కాల్వలై పాఱుచుం డ। మించు వేదననుస్సురు మంచుఁబొరలె॥౧౨॥ వ॥ ఇదియంతయు నేనిచ్చోటు వదలి యచ్చపలాక్షి యుండు నెలవున కతివేగంబు సంజనితత్సమీపంబున నున్న యొక చిన్ని పొన్నక్రొమ్మానిపయిం గూర్చుండి కన్నియ తీరఱయం గోరి మున్నుగ నాయున్న లతలమిన్న దర్శనపథంబునఁ బడక డాగియుండి కాంచితి. మ ఱియు వ్యాలనాగ చెయ్వులు గొన్ని వినుము॥౧౩॥ ఉ॥ చెంతలనన్య కాంతలను జేరఁగనీదు సఖీజనంబుతో। మంతనమాడ దేమియును మాటికి మాటికి వేఁడి యూర్పులం। తంతకుఁ బైపయిం బొడమ నంగనతాననిశంబు వేదనా। సంతత సంతతిం దగిలి సారసనేత్ర విషణ్ణచిత్తయై॥౧౪॥ కం॥ ముదువదు పువ్వులు గొ ప్పున। నడుగదు వాంఛితముఁ గలపములఁ దమ వేడ్కన్। వెడలదు తా నేకాంత ము। దడఁబడు లోకాపవాద తాత్పర్యమునన్॥ ౧౫॥ గీ॥ ఈసడించుకొనుట లిటునటు బొరలుట। వాసిదక్కియుంట వడఁకుటయును। తిట్టికొనుట చెలులఁ డిబిరిగాఁ జేయుట। గాక యొండులేదు కమలముఖికి॥౧౬॥ క॥ ఆనళినాక్షి యవస్థలు। నానావిధములు వచింప నాకున్వశమే। మానినిఁ గాలక్షేపము। గా నీకయనుగ్రహింపఁగ దలుము కల్కీ॥౧౭॥ ఉ॥ ఈగతిఁ జిల్కపల్కుడుమ

శ్రీకల్కిమూర్తి సింహళంబునకుం బోవుట.

హేశ్వరదత్తతురంగమంబుపై। వేగము మీఱ నెక్కి పృథివీసురనందనుఁడ బ్ధిదాఁటి స్ఫు। శ్రీగరిమం జెలంగు నలసింహళభూమికిఁ జేరి వేడ్కనా। నాగిరి కాననంబుఁగనె నర్మిలిఁ గారుమతీపురంబొగిన్॥౧౮॥ చ॥ వరమణిహర్మ్యవీ థములలవర్ణిత కాంచననాట్యశాలలన్। సురపతినీలరత్న పరిశోభితకృత్రిమ పర్వతంబులన్। సరసపయోవిహారరతసారసహంసజలాశయంబుల। న్నగర ము వెలుంగు కారుమతిఁ గాంచి మురారి ప్రమోదమందుచున్॥౧౯॥ చ॥ పన సకదంబనింబవట పాటలపూగమధూకసల్లకీ। కనకరసాలబిల్వతిలకక్రము

8

కార్జునసాల వేణు చందనఘనసారశిగ్రుముని తాళశిరీషతమాల కేసరాద్య
నుపమపాదపప్రకరమైనపురోపవనాంతరంబునన్॥౫౦॥చం॥మలయమరు
చ్చలద్వకుళమంజరి కానిగళన్మరందశీ। తలనవచంద్రకాంతసువితర్దికలన్వి
లుగొందుతీరముల్।గలయొకపద్మినీవరముఁగన్గొనిదానిసమీపభూమిలో।
నలతురగంబుడిగ్గి హరియామరు తేజినిఁగాంచి యిట్లనెన్॥౫౧॥గీ॥ఈసరో
వరజలములనిప్పుడేను। దానమాడుచునుండెదఁదరలిపోయి। నేనువచ్చిన
వార్తయానీలకచకుఁ। జెప్పివేగమరమ్మునన్జేరసనఁగ॥౫౨॥వ॥చిలుకయును
వల్లెయనికదలి కన్యకాంతఃపురోపవనంబుంబ్రవేశించి యచ్చటనాపద్మా
వతిం జంద్రకాంతశిలాతలంబునం బల్లవసంస్తరాంతరరచితబిసినీపత్రశ
యనంబునంబరుండి పయింబయిఁబొడము వేఁడి నిట్టూర్పుగాడ్పులుసోకి
వదనపంకజాతంబు వాడిపోఁడిమితఱుగ నిటునటుంబొరలుచు హస్త
విక్షేపంబుల శయ్యాతలకుసుమంబులకుం జయ్యన మర్మరధర్మంబుఁ
గల్పించుచు సఖీజనదుఃఖదాయినియైయున్న దానింజూచి సమీపంబున
నుండుచిన్నిమామిడిగున్నపైఁగూరుచుండి తదీయంబులగువిరహావేదనా
విశేషంబులంగాంచుచుండ నప్పుడాపద్మయుఁ జెలులతో నిట్లనియె॥
౫౩॥ఉ॥వెన్నెల వేఁడియయ్యె సలివేణిసరోవరవాతపోతముల్।గ్రన్ననము
ర్మరంబుగతిఁగాయము వేఁచె శుకాళిగీతముల్।మున్నె కఠోరమై చెవుల
ముచ్చిరఁజేసె మయూరనృత్యములు।కన్నులకింపుగావు సఖి కాలము
దీర్ఘముగాఁగఁ దోఁచెడిన్॥౫౪॥ఉ॥శ్రీపతి నామనఃప్రియము సేయునె
యేలనియూరకుండునో।యాపరమాత్ముఁజేరి శుక మంతయునాగతివిన్న
వించునొ।యీపనిఁబూనుకొన్నఁ దనకేమిఫలంబని యూరకుండునో।
యేపగిది న్గిరీశుసతి యీవిధి సేయఁదలంచియున్నదో॥౫౫॥ఉ॥పోదుశుకం
బపారజలపూరితమా జలధిందరింపలేకాదర మేమిలేదు జలజాయతనే
త్రుమనంబులోన నా।వేదన తీఱదింకవిధివృత్తము లెట్లగునో యెఱుంగ
శా।గ్యోదయమట్లు చిలుకయు సుఖోద్యతివచ్చె నెనన్ను మెచ్చనే॥౫౬॥

క॥ అనుచుండ నదితటాలున । వనజాయతనేత్రహస్తవనజమ్ముపై వ్రాలిన
శుకముఁ గాంచి పద్మ యు । మునుకొని యానందపూరమునఁ దేలె వెసన్ ॥
౫౭॥ వ॥ ఇట్లు సంతోషభరితస్వాంతయై యక్కాంతాతిలకంబు తనకర
సరోరుహంబున నావిహంగమరాజంబు నెత్తికొని మెత్తనైన హృదయం
బుతో నిట్లనియె ॥ ౫౮ ॥ క॥ హరిమాత కుశలమే నీ । కరణీయం బేమి యయ్యె
ఘనపద్ముఁడు న । న్గరుణించి రాఁ దలంచెనె । వరశుకమా దెల్పు కరుణ వై
శమ నాకున్ ॥ ౫౯ ॥ వ॥ అనియత్యాదరంబుతో నడుగు రాజకుమారి కామణికి
రాజకీరంబిట్లనియె ॥ ౬౦ ॥ ఉ॥ తరుణీ పద్మభవాదివంద్యపదపద్మద్వంద్వుఁ
డౌ శౌరి స । త్కరుణాదృష్టి భవన్మనోరథముల న్గావింపఁగా వచ్చి యీ ।
పురబాహ్యోపవనాంతరస్థితసరఃపుణ్యేందుకాంతస్థలీ । సరసోద్భాసిత
టంబునం దిగి భవత్సంప్రాప్తిఁ గాంక్షించెడిన్ ॥ ౬౧ ॥ చం॥ అన నమృతోప
మానవచనావళి కర్ణరసాయనంబుగా । ఘనకచ మోమునం దెలివి కన్ను
లం సవికాసలీలలుం । దనువున సన్న లేఁజెమట తద్దయుఁ బుల్కలు గుబ్బచ
న్నులన్ । మనసునఁ గోరికల్ జెలఁగ మాధుని తేజిని గారవించుచున్ ॥ ౬౨ ॥
చం॥ పలుమఱు ముద్దులాడుచును బాయక చెక్కట నొత్తుకొంచు సత్ఫల
ములు శర్కరల్ మధువు బాలును నామె తలిచ్చి వేడ్కతో । మలయ
గంధియిట్లనియె మాన్యచరిత్ర భవద్వివేక మీ । యిలఁ గనుపట్టదెరికిన్ జే
మని సెప్పుదు నీసమర్థతల్ ॥ ౬౩ ॥ చం॥ జలనిధిఁ దాఁటి వేగమున శంభళ
సీమకుఁ బోయి వచ్చుటల్ । జలజభవాదులైన సగసఁజాలని శ్రీపతిఁ దోడి
తెచ్చుటల్ । వలసినరీతి దీనజనవర్గముల న్సుఖవార్ధిఁ దేల్చుటల్ । చిలుకల
మిన్న యీవిధులు సేయ నలంతి వలంతియౌనటే ॥ ౬౪ ॥ చం॥ అలసరసీ
తటాంతమున నంబుధరావళిఁ బోలి చీఁకటుల్ । గలయఁగఁ బర్వఁ జేయు
నవకాలక దంబక దంబకుంజముల్ । గలవు తదీయమధ్యమునఁ గ్రాలెడి పూఁ
బొదరింటిలోన నా । జలజదళాక్షునుండమను చయ్యన నక్కడ కేగుదెంచె
నన్ ॥ ౬౫ ॥ సీ॥ అని చెప్పఁ గీరమా హరిమధ్య వీడ్కొని కదలి వేగమున కల్కి కడ

కుఁజనిని।విమల,మానిని, లోలఁ,గమల,విలాసినిఁ, గామకందళయునారా
మఁ, గుముదఁ।జారుమతీనామచంచరీకాళికఁ జూచియిట్లనియెను సుంద
రాంగి।చెలులార మీతోడఁ జెలఁగిజలక్రీడ సేయఁగోరిక నాకుఁబాయదె
పుడు॥గీ॥కాన మీరందఱిప్పుడు కదలిరండ।టంచుముసుఁగులు వెట్టి యాచంచ
లాక్షి।యందలం బెక్కి వెడలఁగా నిందుముఖులు।కొలఁదగాఁ గూడియే
గిరి బలసికొనుచు॥౬౬॥కం॥యదుపతిఁ జూడఁగ రుక్మిణి।కదలినక్రియఁ
గోర్కెలాత్మఁ గడలుకొనంగ౯।మదవతి యంతిపురంబును।వదలిచనియె
రాజవీథి వనితావృతయై॥౬౭॥వ॥ఇట్లతర్కితోపగతంబగు నారాజపుత్రీద
ర్శనంబునం జేసి రథ్యాపర్యటనపరాయణులగు పురజనులు తమకుం గామి
నీభావంబు సంప్రాప్తంబగునని భయంపడి ససంభ్రమంబుగ నిండ్లలో
దూరి కవాటంబులు మూయించుకొనిరి మఱియుం గొందఱు పటాంచల
పిహితవదనులై హరిస్మరణంబు సేయుచుండిరి తక్కుంగల కొందఱు దిగం
తంబులకుం బరువువాఱిరి విపణులలోననుండు బచ్చులు తమతమ మచ్చుకం
టుల నచ్చోటం బనివడి కూరుచుండ నియమించి రయంబున గృహాంతరంబు
లకుం జొరఁబాఱిరి ఇట్లు తన్నుంగని యీసడించువారును ఈపాపపుఁబడం
తిమోముం గంటిమి యిందువలన నేమియెగ్గగునో యనువారును ఏమియు
ననలేక మోములందు వైవర్ణ్యంబుదోఁప నీకామినీతిలకంబునకిట్టి చెట్టసంభ
వించునే యనువారును నై యెల్లజనంబులును రాజవీథి గుసగుసలువోవం
గని రాజకుమారి కామణి మనంబున నుడుకుచు ననేకవిధంబులం దనవిధివై
పరీత్యంబుం దలంచుకొని కలంగుచునుండ బలవతులగు చతురంతయానవా
హిను లతివేగంబున నాపురోపవనసరోవరాభ్యాశంబునకుం గొనిపోయిరి.
అప్పుడు॥౬౮॥ కం॥కామిని పల్లకిఁ డిగి యా।రామామణు లెల్లఁ గూడి రాగఁ
జనుచు నా।రామమున నెక్కె సైకత।భూమిలతామండపములఁ బొల్చ
గుచోట౯॥౬౯॥చం॥మదకళరాజహంసములు మానుగనువ్వొలలూఁగుపే

పద్మావతిజలక్రీడసేయుట.

చికల్|వికళితపంకజాతములు విచ్చి తొంటుంగుమరందపూరముల్|మృదుమధురస్వనార్భటులుమించుతటీక్షితిజాండజాతముల్|ముదమొనగూర్చి పద్మినినిముద్దియకాంచి డిగెన్జలంబునన్॥ ౭౦॥ అప్పుడు ॥మ॥ వనితావ్రాతముఖాబ్జగంధములకు న్వాంఛించి భృంగావళుల్|వనజాతంబులఁబాసి చాపలమున న్వారితంబులై నిస్వన|స్వనితాశాంతరసీమత న్ననరి యవ్వామల్ కరాబ్జంబులన్|వినివారించియు సారసౌరభరతి న్వేబాయవయ్యెందగన్॥ ౭౧॥ఉ॥తుమ్మెదకొమ్మ లిమ్ములనుదోయజపఙ్క్తులనుండి గీతము|ల్సమ్మతిఁబాడఁగా మలయసంభవమారుతడింభవారముల్|నెమ్మదినూపఁగాఁగదలునిర్మలనీరతరంగడోలలం|దొమ్మి మరాళబాలికలు దూఁగెడిలీలలువేడ్కసేయఁగాన్॥ ౭౨॥కం॥చిమ్మనక్రోవుల ననుఁగుం|గొమ్మలు చేఁబూని తమ్మికోలనం దిగి వే|గమ్మునను జల్లులాడిరి|సమ్ముఖముగ నిల్చి మిగులుసంతోషముతోన్॥ ౭౩॥ఉ॥బంధురనర్తనంబులును భాసురగీతకళావిశేషముల్|సంధిలఁ దోడిచేడియలు సాంసనేత్రుని బాడుచుండఁగా|సింధురరాజయాన సరసిన్విహరించె నొకింతసేపు ని|ర్బంధముతో మనంబు హరిభద్రయశుంగన వేగిరింపఁగాన్॥ ౭౪॥వ॥ఇట్లొకింతసేపు జలక్రీడసల్పి యాచందనగంధి తాను కందర్పుని తేజితోమంచరథరునికిం జెప్పి పంపినవార్తలందలంచి జలక్రీడసాలించి దివ్యవస్త్రభూషణాద్యలంకృతయై కదలి నిజపరిజనంబులుగొల్వం బాదసంచారిణియైచని తొల్లి నిర్దేశించినకదంబషండమండపంబునం బ్రవేశించి యచ్చట॥ ౭౫॥గీ॥ధవళతర

పద్మావతికలికిమూర్తింగాంచుట.

చంద్రకాంతవితర్దిమీఁద|మృదుళపల్లవనిర్మితహృదయహారి | కుసుమశయ్యాతలంబునఁ గూరుచుండి|చిలుకపలుకుల మదిసంతసిల్లువాని॥ ౭౬॥ మ॥కనియెం బద్మపయోజపత్రనయనుం గంఠీరవేంద్రావలగ్ను నవాం

భోదవినీలదేహువిలసత్కోదండహస్తుం హరిన్ | ఘనపీతాంబరుఁ గంబు-
కంఠు నబలాకాము న్మహాబాహు నిం | దునిభాస్యుం ఘనపీనవక్షుఁ
గలికిం దుగ్ధాబ్ధిగంభీరునిన్॥ ౭౭॥ వ॥ ఇట్లు నవమన్మథమన్మథాయమాన
కమనీయవిగ్రహుండును శ్రీవత్సలాంఛనలాంఛితవిపులవక్షుండును కౌస్తు
భాభరణుండునగు నాభూసురకులాభరణుంగని యాశ్రీహరి శౌర్యరూప
గాంభీర్యధైర్యాదికల్యాణగుణంబులకు మదిమెచ్చుకొనుచు వినయవినమి
తాంగియైయరిగి తన్నుంగాంచి హరికిఁదదీయరహస్యాగమనప్రకారంబె
ఱింగింపంబోవు చిల్కనుగనుసన్నలచే నివారింపుచు నీభువనసుందరుండున
న్నుంజూచి మద్విధివైపరీత్యంబునం జేసి కామినీరూపంబుఁ గాంచునేమొ
కో యని యులుకుచు హరుండు కృపచేసినవరంబులు తనకుఁబరమదుఃఖ
దాయకంబులై వెలయునేమొ యనితలంచి వెచ్చనూర్పుచుఁ బురుషోత్త
మదర్శనానూనగాఢతరోత్కంఠాకులత్వంబుతోఁ దత్సమీపభూమికింజని
నంగలిగియు॥ ౭౮॥ సీ॥ శారదపరిపూర్ణచంద్రబింబాననఁ జకితబాలకురంగ
శాబనేత్రఁ | గనకకుంభోపమఘనపీనకుచకుంభఁ గంబుసుందరతరకంధరా
భఁ | గుందకోరకపఙ్క్తికోమలరదనాళి బంధుజీవాధరపద్మరాగ | మదమ
త్తమాతంగమంజుళతరయానఁ గాంచనకదళికాకరికరోరు॥ గీ॥ బంభరాలక
బిసబాహఁ బద్మగంధి | హల్లకాంఘ్రిసరోరుహహస్తయుగళ | వస్తులావర్త
సమనాభి వామనయనఁ | జూచెనర్ధేందుసమఫాలశుభదలీల॥ ౭౯॥ వ॥ మ
ఱియు నాతలోదరింగాంచి కల్కితనమనంబున నిట్లని తలంచె॥ ౮౦॥ శా॥ ఔ
రా యీసుకుమారతావిభవ మయ్యారే తనూవిభ్రమం | బౌరౌరా నవ
యౌవనాగమవిలాసాలంకృతుల్ బాపురే | యీరామామణిహాసము మేలు
బళిరా యీసుందరీరత్నమా | మారుండంపినమోహినీరమణియో మా
కాంతయో యారయన్॥ ౮౧॥ గీ॥ దీనిసౌందర్యమించుక తెల్పినపుడు | వ
మ్మకుండితి నిప్పుడు నాతిమిన్నఁ | గన్నచో రామణీయకఘనత నొక్క | నోట
వర్ణింపలేనట్టిపాటి దోఁచె॥ ౮౨॥ కం॥ అని మెచ్చుకొనుచు మనమున | వనజో

దరుఁ జిట్టులనియె వనజాయతలో।చనఁగాంచి చిన్నినవ్వా।ననసీమఁ జె
లంగ మనమునన్మరులెసఁగన్॥ ౭౩॥ ఉ॥ భామిని సేమమే హరునిభద్రమయ
శున్వరిపూర్ణభక్తితో। వేమరుబూజచేసెదవె విశ్రుతకీర్తి బృహద్రథాధి
పుం। డీమహిఁ ధర్మమార్గరతి నేలుచుసౌఖ్యముఁగాంచుచుండునే। సామజ
యాన నిన్నఖులుచక్కని భక్తినిగొల్చుచుందురే॥ ౭౪॥ గీ॥ చిలుకతో నీవు
సెప్పినపలుకు లెల్ల। మనసుగరఁగింప ముదమున మంజువాణి। వనధినవలీల
దాఁటి యీవసుధఁగారు। మతికివచ్చితి నిప్పుడే మహిమమెఱయ॥ ౭౫॥
వ॥ అనినవిని యందులకేమియునుత్తరంబివ్వక యవ్వనజాతలోచన
వ్రీడావినమితముఖాబ్జాతయగుచు నిలువంబడిన నమ్మగువతో శ్రీహరి
యిట్లనియె॥ ౭౬॥ మ॥ చెలియా నేఁడుభవత్సమాగమమునం జేకూరె నిష్టా
ర్థముల్। బులినశ్రోణిసుఖంబులబ్బెఁ బెలుచన్పుష్పేషుకోదండని। స్తులనీరం
ధ్రిక ఠోరసద్గుణరవాస్త్రోత్కాళ్ళటుల్ బైపయిం। గలధైర్యంబుహరింపసాగె
నిటనో కంజాక్షినిన్గాంచఁగన్॥ ౭౭॥ సీ॥ కమలాక్షి నీమోము గనుగొన్నస
రసుండు పున్నమచందురుఁ బొగడఁబోఁడు। చక్కనినీమోవినొక్కఁగ
లిగినవాఁడు బింబఫలంబుపైఁ బ్రీతియిడఁడు। కలకంఠి నీయానగాంభీర్య
మునుగన్న గజగమనంబుపైఁ గాంక్షయుడుఁగు। నళివేణినీతొడలవలోకన
ము సేయఁగనకరంభలపైనమనసుచొరదు॥ గీ॥ సుదతినీవాలుగన్నులసొంపుఁ
గాంచి। బేడిసల నెన్నఁగోరఁడుపృథునితంబ। బిగువునీగబ్బిగుబ్బల సొగసుఁ
గన్నఁ। గనకకలశంబులను ప్రేమఁగనఁడు బాలం॥ ౭౮॥ కం॥ అసమశరచా
పనిర్గత। కుసుమాస్త్రము లలఘురీతిఁ గూడెనుపైపై। వెస నీకుచగిరిదుర్గం।
బసదృశగతిఁ జేర్పకున్న నగు వెతలింకన్॥ ౭౯॥ కం॥ మదిరాక్షి నీమనోహ
ర। వదనామృతకిరణుఁ గాంచి వగ్గులనాభి। హ్రీదసము పొంతముఁ జేరక। మ
దనాగ్ని శమింపఁజేయుమార్గము గలదే॥ ౮౦॥ కం॥ అనిపల్కఁ గల్కికప్పు
డు। వనితారూపంబురామి వర్థిలురాగం। బుననుప్పొంగుచు రాజా।ననమున
మునని ట్లుదలఁచె నర్మిలితోడన్॥ ౮౧॥ చం॥ ఇదిపఱదాఁక యొందఱాధరే

శులు నన్నని కాంతలైరి యీ। మదనమనోహరుం డటులు మానినిగాంచి విచి
త్రపయ్యెడిన్। సదమలకీర్తి యీపురుషసత్తముఁ డాహరిసుమ్ము పార్వతీ।
హృదయవినోదివాక్యము లహీనతఁ దథ్యములయ్యె నేటికిన్॥౧౨॥ గీ॥ బా
ల్యసులభచపలభావంబుచే శివ। వరములకును దోషవర్ణనంబుఁ జేసితిని క
డంగి వాసుకిభూషణు। వాక్యగణము నేఁడు వన్నెకెక్కె॥౧౩॥ చం॥ అనితల
పోసి రాజసుత యచ్యుతుఁ గాంచి నవస్మితాధరాననవనజాతయై సఖులు
నర్మిలిఁ బజ్జలఁ జేరిచూడఁగా। వనజదళాయతాక్షుపదవారిజయుగ్మముఁ ఫా
లమంటఁ దా। వినయముతోడ మ్రొక్కె యనె విశ్వమయుండు మదింజెలం
గఁగన్॥ ౧౪॥ ఉ॥ ఓకరుణాసముద్ర కలశోదధిఁ ద్రచ్చి రమారుణాధరన్।
జేకొని దేవకోటులను జెన్నలరారఁగఁ బ్రోచినలేదెము। న్ప్రకటశౌర్యలక్ష్మి
కిని పట్టయినట్టి నినుం స్తుతింపఁగా। నాకమలోద్భవాదిసురులందఱు శక్తు
లుగారు శ్రీహరీ॥ మఱియును॥౧౫॥ మ॥ జగతీవల్లభ శుద్ధసత్త్వమయుఁ డౌచ
క్రాయుధుం డుజ్జ్వలా। నుగవారంబులతోడ దుష్టతతులన్ ఖండించి శోభిల్లం
గఁబుట్టె గదాపాణి యటంచుఁ జెప్పె శివుఁ డాశీవుల్ భవద్గాత్రమం। దుగ
రిష్ఠాకృతిఁ దోఁచుచున్నవి జగద్ద్రోహిప్రహారాదరా॥౧౬॥ ఉ॥ దేవ భవత్ప
దాబ్జయుగదివ్యసమాశ్రయణంబుఁ గోరి యేఁ। దావకభక్తిసల్పితిని తత్ఫ
లమీ భవదీయసన్నిధుల్। కావుము నన్నుఁ గైకొనుము కామినిఁ దీన
ననువ్రతం దగన్। సేవకకామితార్థఫలసిద్ధికృతాదర యంబుజోదరా॥౧౭॥
సీ॥ నాథ భవత్పాదనళినంబులో త్తనికరములు శోచనాకరములగును। భవ
దీయసేవకై పరువు బాఱనియట్టిపదములు దూషణాస్పదములగును। నీపద
కైంకర్యనిరతిఁ గోరనియట్టిభవము పాపౌఘసంభవమె యగును। నీరూప
సంపద నెమ్మితో జూడనినయనము ల్దీనతానయనములగు॥ గీ॥ నీచరణరేణు
సంస్పర్శనియతిలేని। తనువు నఘసంఘసంశ్రయాతనువె యగును। పావన
భవత్కథాతతిఁ బాడలేని। ముఖము దోషవితానైకసఖము దేవ॥౧౮॥ చం॥
కమలభవాదులైన నినుఁ గానఁగ లేరనవిందునట్టి యా। గమవినుతప్రభావ

విభుఁ గంటిమి మాతపముల్ ఫలించెనీ। క్రమమున మాదృశాజ్ఞజనకాం
క్షితముల్ నెరవేర్పవచ్చుటల్। కమలదళాక్షుభక్తులనుగావఁదలంచియె
కాదె శ్రీపతీ॥౯౯॥ చం॥ అగణితకీర్తివైభవ భవాదులకున్సులభంబుగా
నినీ।సొగసగుపాదయుగ్మమును శోభనభక్తి సమాశ్రయించితిన్। నిగ
మవిచారగమ్య యిదినిక్కము నేఁజనివేగ తండ్రికిన్।దగనెఱిగింతునాతఁ
డును దక్షిణమేనినుఁగాంచవచ్చెడిన్॥౧౦౦॥ వ॥ చుఱియును మహాప్రభా
వసంపన్నుండగు నాయయ్య బృహద్రథుండు పరమవిష్ణుభక్తిపరాయణుం
డు మత్సఖీముఖంబున భవదీయస్వాగతంబెఱింగినయంతన యతిత్వరిత
గతింజనుదెంచు నన్నునుభవత్పాణిగృహీతినొనరించు నేఁబోయివత్తు నని
వీడ్కొని శ్రియఃపతిచరణంబులకుమ్రొక్కి మణిమయచతురంతయానని
విష్టయైచని కన్యకాంతఃపురంబుం బ్రవేశించి సఖులంజీఱి మీరలరిగి మ
జ్జనకుండగుజననాయకునితో శంభళాంతరంబునుండివచ్చి నారాయణావ
తారుండగు కల్కిపురోపవనంబునవిడిసియుండుటయు నేనచ్చోటికేఁజని
యాపురుషోత్తమునింగాంచుటయు మొదలుగానెల్లవృత్తాంతంబును దె
ల్పిరండనియాజ్ఞయిడిన నాకామినీమణులును నరపతిసభాభ్యంతరంబున
కుంజని వినతులై కార్యంబువిన్నవించినం గారుమతీనాథుండు హర్షపుల
కితగాత్రుండును ప్రమోదబాష్పాకులలోచనుండును నై కదలి కంసమర్దన
దర్శనాదరంబువేగిరింప॥ ౧౦౧॥సీ॥ కేతనావళిపాండురాతపత్రచయంబుల
ర్కబింబద్యుతినడ్డగింప। మంగళకాహళీమర్దళనిస్సాణవాద్యధ్వనులు నిం
గివగులద్రొయ్య।దివ్యభూషణమణిదీధితిమంజరీపుంజము ల్దిశలందుఁ బొ
లుపుమీఱ। వెలచేడియలకంఠకలనాదవైఖరుల్ వేమరుచెవులకువిందు
సేయ॥ గీ॥ వీరభటకరధృతఖడ్గవితతికాంతి।చాకచక్యంబునకు జనుల్ సం
భ్రమింప।మంత్రిముఖ్యులుగొలువంగ మహితరీతి। వెడలెఁ గారుమతీపతి
విష్ణుకడకు॥౧౦౨॥చం॥అటుచని కాంచె భూమివిభుఁ డంబుజపత్రవిశాల
నేత్రునిం।బటుతరచాపదండవరభాసురబాహుమనోహరు న్విశం।కటతర

శులు నన్గని కాంతలైరి యీ॥మదనమనోహరుండటులు మానినిగాంచి విచి
త్రపుదృష్టిక౯ నడమలకీర్తి యీపురుషసత్తముఁడాహరిసుమ్ము పార్వతీ
హృదయవినోదివాక్యము లహీనతఁ దథ్యములయ్యె నేటికి౯॥౯౨॥ గీ॥ బా
ల్యసులభచపలభావంబు చే శివ॥వరములకును దోషవర్ణనంబుఁ జేసితిని క
డంగి వాసుకిభూషణు॥వాక్యగణము నేఁడువన్నెకెక్కె॥౯౩॥ చం॥ అనితల
పోసి రాజసుత యచ్యుతుఁగాంచి నవస్మితాధరా॥ననవనజాతయై సఖులు
నర్మిలిఁ బజ్జలఁ జేరిచూడఁగా। వనజదళాయతాక్షుపదవారిజయుగ్మముఁ ఫా
లమంటఁ దా॥వినయముతోడ మ్రొక్కె యనె విశ్వమయుండుముదింజెలం
గఁగ౯॥ ౯౪॥ ఉ॥ ఓకరుణాసముద్ర కలశోదధిఁ ద్రచ్చి రమారుణాధర౯।
జేకొని దేవకోటులను జెన్నలరారఁగఁ బ్రోచితే దెసము॥న్బ్రాకటశౌర్యలక్ష్మి
కిని పట్టయినట్టినినుం స్తుతింపఁగా॥నాకమలోద్భవాదిసురులందఱు శక్తు
లుగారు శ్రీహరీ॥మఱియును॥౯౫॥ మ॥ జగతీవల్లభ శుద్ధసత్త్వమయుఁడౌచ
క్రాయుధుం డుజ్వలా॥నుగవారంబులతోడ దుష్టతతులన్మాప్పించికూల్పం
గఁబూ॥నెట్టె గదాపాణి యటంచుఁ జెప్పెశివుఁ డాశీవుల్ భవద్గాత్రమం॥మగ
రిష్ఠాకృతిఁ దోఁచుచున్నవి జగద్రోహిప్రహారాదరా॥౯౬॥ ఉ॥ దేవ భవత్ప
దాబ్జయుగదివ్యసమాశ్రయణంబుఁ గోరి యేఁ॥ దావకభక్తిసల్పితిని తత్ఫ
లమిాభవదీయసన్నిధుల్।కావుము నన్నుఁ జైకొనుము కామినిఁ దీన
నువ్రతం దగ౯। సేవకకామితార్థఫలసిద్ధికృతాదర యంబుజోదరా॥౯౭॥
సీ॥ నాథ భవత్పాదనళినంబులొత్తనికరములు శోచనాకరములగును॥భవ
దీయ సేవకై పరువు బాఱనియట్టిపదములు దూషణాస్పదములగును॥నీపద
కైంకర్యనిరతిఁ గోరనియట్టిభవము పాపౌఘసంభవమెయగును। నీరూప
సంపద నెమ్మితోఁ జూడనినయనము ల్దీనతానయనములగు॥ గీ॥ నీచరణరేణు
సంస్పర్శనియతిలేని॥తనువు నఘసంఘసంశ్రయాతనువెయగును। పావన
భవత్కథాతతిఁ బాడలేని॥ముఖము దోషవితానైకసఖము దేవ॥౯౮॥ చం॥
కమలభవాదులైన నిను గానఁగలేరనవిందునట్టి యా॥గమవినుతప్రభావు

విభుఁ గంటిమి మాతపముల్ ఫలించెనీ । క్రమమున మాదృశాజ్ఞజనకాం
క్షితముల్ నెరవేర్పవచ్చుటల్ । కమలదళాక్షుభక్తులనుగావఁదలంచియె
కాదె శ్రీపతీ॥౯౯॥ చం॥ అగణితకీర్తివైభవ భవాదులకున్సులభంబుగా
నినీ।సొగసగుపాదయుగ్మమును శోభనభక్తి సమాశ్రయించితిన్ । నిగ
మవిచారగమ్య యిదినిక్కము నేఁజనివేగ తండ్రికిన్।దగ నెఱిఁగింతునాతఁ
డును దక్షిణమేనినుఁగాంచవచ్చెడిన్॥౧౦౦॥ వ॥ చుఱియును మహాప్రభా
వసంపన్నుండగునాయయ్య బృహద్రథుండు పరమవిష్ణుభక్తిపరాయణుం
డు మత్సఖీముఖంబున భవదీయస్వాగతంబెఱింగినయంతన యతిత్వరిత
గతింజనుదెంచు నన్నునుభవత్పాణిగ్రహీతినొనరించు నేఁబోయివత్తు నని
వీడ్కొని శ్రీయఃపతిచరణంబులకుమ్రొక్కి మణిమయచతురంతయానని
విష్టయైచని కన్యకాంతఃపురంబుం బ్రవేశించి సఖులంజీరి మీరలరిగి మ
జ్జనకుండగుజననాయకునితో శంభళాంతరంబునుండివచ్చి నారాయణావ
తారుండగు కల్కిపురోపవనంబునవిడిసియుండుటయు నేనచ్చోటికేఁజని
యాపురుషోత్తమునింగాంచుటయు మొదలుగానెల్లవృత్తాంతంబునుదె
ల్పిరండనియాజ్ఞ యిడిన నాకామినీమణులును నరపతిసభాభ్యంతరంబున
కుంజని వినతలై కార్యంబువిన్నవించినం గారుమతీనాథుండు హర్షపుల
కితగాత్రుండును ప్రమోదబాష్పాకులలోచనుండునునై కదలి కంసమర్దన
దర్శనాదరంబువేగిరింప॥ ౧౦౧॥ సీ॥ కేతనావళిపాండురాతపత్రచయంబుల
రుక్బింబద్యుతినడ్డగింప। మంగళకాహళీమర్దళనిస్సాణవాద్యధ్వనులు నిం
గివగులమ్రోయ।దివ్యభూషణమణిదీధితిమంజరీపుంజము ల్దిశలందుఁ బొ
లుపుమీఱ।వెలచేడియలకంఠకలనాదమై ఖరుల్ వేమరుచెవులకువిందు
సేయ॥ గీ॥ వీరభటకరధృతఖడ్గవితతికాంతి।చాకచక్యంబునకు జనుల్ సం
భ్రమింప।మంత్రిముఖ్యులుగొలువంగ మహితరీతి। వెడలెఁ గారుమతీపతి
విష్ణుకడకు॥౧౦౨॥ చం॥ అటుచనికాంచె భూమివిభుఁ డంబుజపత్రవిశాల
నేత్రునిం।బటుతరచాపదండవరభాసురబాహుమనోహరు న్విశాం।కటతర

పాదపోపవనకాంతసరోవరచంద్రకాంతస । త్తటనవనీపకుంజనికతాతల. వర్తినిఁ గల్కిమూర్తిని॥౧౦౩॥ కం॥ కని భక్తివివశుఁడయి యా। ఘనవర్ణునిదివ్యపాదకమలంబులకున్। వినతుఁడయి హర్షపులకిత। తనువొప్పఁగ నిట్టులనియె దనుజాంతకుతోన్॥౧౦౪॥ ఉ॥ ఓకమలేశ యోవరద యోజగతీపతి యోమురాంతకా। శ్రీకమనీయరూప భవసింధునిమగ్నులమైనమాకు నీ। ప్రాకటసత్కృపాలవమె భద్రపునావ దయాపయోనిధీ। వీఁకననుగ్రహింపు మరవిందదళాక్ష సమాదరంబుతోన్॥౧౦౫॥ చం॥ అనుపమభాగ్యసంపదల కాకరమై సనకాదిదివ్యస। న్మునిగణమానసాంబురుహమోహనమై కమలాలయాఘన। స్తనభరచందనాక్తమగు చక్రినినీచరణాంబుజంబుసో। కినను మదీయమందిరము కీర్తితమై రమకాశ్రయంబగున్॥౧౦౬॥ మ॥ అళినీలాలకఁ బూర్ణచంద్రముఖి నబ్జాక్షిం బ్రవాళాధరిన్। గులశైలస్తనిఁ గుంభినీనిభకటిన్ గుంభీంద్రయానామణిన్। గలకంఠి న్భవదీయదాస్యకలనాకామ న్మదీయాత్మజన్। గలికిం జేకొని నాకొసంగుము మహాకల్యాణపారంపరిన్॥౧౦౭॥ కం॥ వేంచేయుము నాయింటికిఁ। బంచశరాకార నీకుభద్రముగలుగున్। బంచాననమధ్యను నీ। కంచితగతిఁ బెండ్లి సేసి యర్పింతు హరీ॥౧౦౮॥ సీ॥ అనివిన్నవించి యాయవనీశుఁడతిభక్తిఁ బూజలు సేసి యాభూసురాన్వ। యోత్తమపుత్రుని నుత్తమనాభద్రకరిమీఁద నెక్కించి ఘనతమీఱ। ధవళచామరములు దానునుమంత్రులు చేఁబూని వీచుచు చెలువమెసఁగ। ననుపమప్రాసాదహర్మ్యసంబాధమై పరిణయాలంకారభద్రమైన॥ గీ॥ పురములోనికిఁదోడ్తెచ్చి సిరులచేతఁ। గరము జెన్నారు మణిమయకాంతగృహము। నందువిడియించి మరునాఁడమందగతిని। బరిణ

పద్మావతీపరిణయము.

యముసేయఁదలఁచె నెప్పద్మకతఁడు॥౧౦౯॥ వ॥ ఇట్లు కారుమతీనాథుండు సకలజనంబులుసమ్మదంబందవివాహలగ్నంబునిశ్చితంబుసేయించి॥౧౧౦॥ తే॥ రాజు పురోహితవర్యుల। నోజ ననిచి కలికికంతనుచితాభ్యుదయ। భ్రా

జితమాంగళికములను । రాజద్గతిసలిపెఁ బౌరరాజి నుతింపన్॥ ౧౧౧॥
వ॥ అంత నాపీతాంబరుండు మంత్రిసామంతపురోహితపరిజనప్రార్థితుండై మణిగణఖచితకింకిణీనినాదమేదురంబును విచిత్రపతాకాలంకృతంబును ఉత్తమాశ్వచతుష్టయసంయోజితంబును సమర్థసారథిసముపానీతంబును నగు కాంచనస్యందనంబుపై నెక్కి వివిధమణిభూషణభూషితసుందరతరవిగ్రహంబు సూచువార్లకతులప్రమోదదాయకంబై వెలయ్య నిలు కేలం కలనపరిమితభూషావిశేషాలంకృతలును సురభికుసుమమాల్యానులేపనగాత్రలతికలు నగుపుణ్యాంగనలు నానావిధోపాయనవస్తుప్రశస్తఫలపుష్పగంధాక్షతేక్షుదండకలితహస్తలై బలసియేతేర సూతవందిమాగధబృందంబులు బహువారంబులు కైవారంబులుసేయఁ దూర్యవిరావంబులు భూనభోంతరాళంబులునిండ గాయకులువీణావేణుమృదంగనాదగంభీరంబుగ బాటలువాడ వారవిలాసినీమణులు నానావిధవస్తుప్రదర్శనసుప్రశస్తంబుగనాడ నేనుంగు మొగసాలకుందరిసి వేంచేయునప్పుడు జనపతియు నాభూసురకుమారు నెదుర్కొని కైదండయిచ్చి రథావతీర్ణునింగావించి తోడ్కొనిచనుచుండ॥ ౧౧౨॥ చం॥ అలరుచు నేగు దెంచినళినాక్షులు దోర్యుగమూలదీధితుల్ । వెలువడఁ బయ్యెదల్ వెడలిపీఁకఁగుచంబులుపైకి నిక్కఁగాఁ। గులుకుపటలంతి లేనడుము కొంచెముగానసియాడ దీపికా। కళికలచే నివాళులొసఁగంగ మురారియు మోదమందుచున్॥ ౧౧౩॥ కం॥ చని జననాథగృహాంతర। ఘనతరనవరత్నకలితకాంచనపీఠిన్। వనజాక్షుఁ డుకూర్చుండఁగ। మనుజేశ్వరుఁడొసఁగె హరికి మధుపర్కంబున్॥ ౧౧౪॥
ఉ॥ మంగళవాద్యముల్ మొరయ మాగధబృందము సన్నుతింపఁగా। సంగతులైన బ్రాహ్మణులు సందడిదీవెనలివ్వ తేఁడును। ప్పొంగెడు వేడ్కతో హరికిఁ బుత్రికఁ బద్మను ధారవోసె నయ్యంగనఁగై కొనె న్దితిసుతాంతకుఁ డాదరమొప్పఁ బేర్మితోన్॥ ౧౧౫॥ వ॥ ఇట్లు కల్కిదేవుండు కమలాంశసంభవయగు పద్మావతిఁ బరిగ్రహించి యగ్నిసన్నిధిని నిగమోక్తప్రకారంబునం

బాణిగ్రహణంబు చేసికొని యఖిలగురుజనంబులు సంతసింప బహువిధ
భూసురాశీర్వాదంబుల నుల్లసిల్లె నప్పుడు॥౧౧౬॥ కం॥ కురిసెను బువ్వుల వాన
లు। సురదుందుభులాకసమున సొంపుగ మ్రోసెన్। సురకాంతామణులా
డిరి। పరఁగఁ గంధర్వపతులు పాడిరి వేడ్కన్॥౧౧౭॥ కం॥ తనుజను నల్లుని
నిఖుపుర। మనుజేశ్వరుఁ డతని సతియు మానని ప్రేమన్। గనుఁగవక్కనిమికిఫ
లమని। కనుఁగొని రానగరపౌరగణములు వొగడన్॥౧౧౮॥ ఉ॥ ఇందిరతో
డఁగూడి యఖిలేశ్వరుఁ డాత్మ ముదంబునందఁగా। నందు వసించె సింహళ
మునందలి వేడ్కలు గాంచి మెచ్చుచున్। బొందగు కాననంబులును భూమి
ధరంబులు పుణ్యభూములా। నందము మీఱఁ జూచుచు జనంబులకుం గుతు
కంబొనర్చుచున్॥౧౧౯॥ అప్పుడు॥ చం॥ తొలుత స్వబద్ధను గాంచి మన్మథ
శరస్తోమాకులస్వాంతులై। యలివేణీమణిరూపముల్గొని తదీయాగారదాసీ
జనం। బులు గానుండెడి రాజులా హరిపదాంభోజాతముల్గొల్వఁగా। నలినే
తెంచిరి భక్తియుక్తిఁ గమలానాథుం బ్రశంసించుచున్॥౧౨౦॥ వ॥ ఇట్లుచ
నుదెంచి శ్రీహరిం గని యతని రూపరేఖావిలాసంబుల కచ్చెరువందుచుం
దదీయచరణారవిందంబులు నిటలతటంబులు సోకం బ్రణమిల్లి॥౧౨౧॥
చం॥ అతులమహాప్రభావమును నాదరమారఁగఁ జూచి స్త్రీత్వసం। గతిఁ దొ
లఁగించి కావుమిఁకఁ గంజదళాక్షయటంచు వేడ భూ। పతులను గాంచి కల్కి
యును పావనమైతగు రేవలోన నా। తతవరభక్తిఁ గ్రుంకినను దప్పక పుం
స్త్వముగల్గుఁ బొండనన్॥౧౨౨॥ కం॥ వారలు రేవానదికిం। జేరి మహాభక్తిఁ
గ్రుంకి శీఘ్రమ్ముగ సత్పౌరుషముగల్గఁ జెలఁగుచు। సారసదళనేత్రుఁ బొ
గడఁ జను దెంచిరొగిన్॥౧౨౩॥ కం॥ కరములు శిరమునఁ జేరిచి। సురసేవ్యు
నిమహిమమునకుఁ జోద్యపడుచు నా। దరమొప్పఁగ నిట్లు నుతించిరి బహు
భంగులను భక్తసేవధిఁ గల్కిన్॥౧౨౪॥ చం॥ తొలుత జగత్త్రయంబు బలు
తోయమునందు మునింగియుండఁగా। బలమున సోమకాసురుఁడు పాపర
తిం ద్రయిఁ దొంగిలింపన। య్యలఘుబలాఢ్యుఁ ద్రుంచి వెసనంబుజగర్భుని

కెల్ల వేదముల్ । మెలఁకువనిచ్చినట్టిఘనమీనమవై ధర నీవు బ్రోవవే॥
౧౨౫॥చం॥సురలును దైత్యులుం గడఁగ సొంపుగఁ బాల్కడలిన్ మథించుచో।
ధరణిధరంబు నిల్పికొనఁ ద్రాణలు సాలమిఁ జేటుతోడ్పడన్।సురలను బ్రో
వఁగాఁ దలఁచి సుందరకూర్మశరీరధారివై।యరుదుగ మందరాద్రివరమాని
సుధం గల్గించి మించవే॥౧౨౬॥చం॥దితిజహిరణ్యనేత్రసముదీర్ణపరాక్రమ
కుంఠితాత్మయై।వితతజలంబులన్ మునుఁగు విశ్వధరాస్థలి నుద్ధరింపఁగా।నతు
లితయజ్ఞపోత్రివయి యాకనకాక్షునిఁ ద్రుంచి వేడ్కతో।సుతనువుఁగాఁగఁ
జేకొని వసుంధర నేలవె తొల్లి శ్రీపతీ॥౧౨౭॥చం॥నరసురయక్షకింపురుష
నాగముఖాఖిలజంతుకోటిచే।మరణము లేకయుండ విధి మానిసిదిండికొ
సంగినట్టియా।వరములు కల్లసేయక యవైళమ శ్రీనరసింహరూపివై।సు
రరిపుఁ ద్రుంచి భక్తునికి శోభనముల్ కృపచేసి కావవే॥౧౨౮॥చం॥బలిము
ఖవేళ భూదివిజబాలుఁడవై చని దైత్యమోహనం।బలవడ మూడుపా
దములయంతధరాస్థలి వేడి వీఁకతో।సులలితవిశ్వమూర్తివయి సొంపుగలో
కములాక్రమించి నిశ్చలమతి దైత్యువాకిటను సాకత మెచ్చ వసించి కా
వవే॥౧౨౯॥చం॥తులువలు రాజవంశజులు తోరపుఁ గ్రొవ్వున ధర్మమార్గము
ల్ ।దొలఁగఁగ భూమి నేలఁ బటుదోర్బలవైభవమొప్పఁ గ్రొద్దటన్ । బలిత
పునేర్పుతో నటికి భార్గవవంశము పావనంబుగా।నిలనఖిలంబుఁ గాశ్యపున
కిచ్చితి వీవు మహాద్భుతంబుగన్॥౧౩౦॥చం॥జగములఁ గాసిపెట్టి సురసా
రసనేత్రల కేలువట్టి య।భ్రగపతిఁ గొట్టి మానవుల బాధల వెట్టి ధనేశు మె
ట్టి తా।మగఁటిమితోఁ జెలంగు సురమర్దను నాదశకంధరున్ మహా।శుగము
లఁ ద్రుంచి లోకులకు శోభనముల్ కృపచేసి బ్రోవవే॥౧౩౧॥చం॥యదు
కులమందుఁ గృష్ణునికి నగ్రజభావముఁ బూని గర్వసం।పదలఁ జెలంగు రుక్మి
ముఖపాపవిచారులఁ ద్రుంచి ప్రేల్మిడిన్ ।ముదమున రేవతిం దనకు ముద్దియ
గాఁ గొని గోపబాలికా।వదనపయోజభాస్కరత వర్ధిలి రాముఁడనంగఁ
జెల్లవే॥౧౩౨॥చం॥అసురుల మోసపుచ్చఁగ మహామహిమంబున బుద్ధరూ

షభూరూఢుఁడగుచు వసుధామరుముం।దరఁగన్పడి వరమిచ్చెద।ధరణీసుర
వేడుమనముదంబుననతఁడుఙ॥౧౫౧॥ కం॥నాపట్టికిపుడపుం స్త్వము।జూ
పట్టఁగవర మొసంగు సురవంద్య యనఙ। జేపట్టినపార్వతి మొగ।మూపట్టునఁ
జూచి శివుఁడు నల్లననగుచుఙ॥౧౫౨॥ కం॥వనజాననచేరుద్రుం।డనుమో
దితుఁడై వరంబునతనికొసఁగి తాఁ।జనెనంతర్హితుఁడై మన।మునసుతుఁ
గనువాంఛ విప్రముఖ్యుండంతఙ॥౧౫౩॥కం॥ వెసవచ్చి యాత్మగృహము
న।నిసువునునన్నుబుం స్త్వయుక్తునింగని యాత్మ।ప్రసవసమగాత్రితో ము
ద। మెసక మెసఁగ మెలఁగుచుండె నిష్టప్రాప్తిఙ॥౧౫౪॥గీ॥ తాముప్రవయ
స్కులగుటచేఁ దల్లిదండ్రు।లఖిలగుణగణమండితయైన యజ్ఞ।రాతసుతఁ
బెండ్లిసేసిరి రక్తినాకు।ద్వాదశాబ్దంబునంద యుత్సాహమొప్ప॥౧౫౫॥
గీ॥రూపయౌవనశాలినిరుచిరదేహఁ।దవిలియేనునుదత్పరతంత్రుఁడనయి।
సుఖములనుగాంచుచుంటి నతుల్రగతి గృ।హస్థధర్మంబునడుపుచు స్వస్థ
రీతి॥౧౫౬॥గీ॥అట్లుకొంత కాల మరిగిన నాతల్లి। దండ్రులపుడు కాలధర్మ
మొంద।బందుగులనుగూడి పారలౌకిక కార్య।సమితినల్పితినిససంభ్రమము
గ॥౧౫౭॥గీ॥అన్నభూషణవస్త్రాదులధిక భక్తి। నొసఁగిద్విజులకుఁబరితృప్తి
యొప్పునట్టు।లుపచరించి యనంతర మోజదక్కి। తల్లిదండ్రులవిరహంబుఁ
దాళలేక॥ ౧౫౮॥ కం॥హరిఁబరమాత్మునననంతుని।శరణముగావేడి భక్తి
నలుపుచునుంటిఙ।బరమాత్ముఁడొక్క దినమున।నరుదుగఁగలయందుఁదోఁ
చియనె నాతోడఙ॥౧౫౯॥ సీ॥నాతల్లినాతండ్రినాభార్యనాసుతుల్ నాగృ
హంబనుకొనినమ్మియున్న।వారిని మమతావివర్ధితహృదయుల మూఢుల
నామాయ గాఢమగుచు। మఃఖభయోద్వేగదుష్టజరామృత్యుశోక మో
హములస్వకరఁజేయు।ననిపల్కి శ్రీహరి నాత్మసంశయములనడుగంగఁగ
మకించునంతలోనఁ॥గీ॥గను మొఱంగిన నిద్రమేల్కాంచిమిగుల।విస్మయా
విష్టమానసవృత్తితోడఁ। బత్నిసహితుఁడనై యిలువాసియేను।దాసదాసీ
సుహృన్మిత్రతతతులు గొలువ॥ ౧౬౦॥ ఉ॥శ్రీపురుషోత్తమాఖ్యమగు క్షేత్ర

ముం జేరిహరిన్భజించియా। దాపుననొక్కయా్రశమముం దామరసేక్షణుం
డుండుచోటికిన్। దాపలంగానెనర్చికొని దాసులుభార్యయుమాత్యముఖ్యు
లున్।దీపితభక్తిఁదోడ్పడఁగ దేవు రమావిభుఁ గొల్చుచుండితిన్॥౧౬౧॥
వ॥అట్లా్రశీవిష్ణుక్షేత్రంబునవసియించుచునేను్రబతిదినంబును॥౧౬౨॥సీ॥వి
నుఁడుభ్యూపతులార వేకువమేల్కాంచి తీర్థోదకంబులఁదీర్థమాడి।సావి్రతిజ
పియించి సరగనా్రశీహరిమందిరంబునకేగి సహితభక్తి।్రబణతులుగావిం
చి పాడుచు నాడుచుహరిభక్తిపుంభావమగుచుఁదోఁప।నాతనిదివ్యనామా
వళినోరారఁబఠియించి గుణములభావమందుఁ॥గీ॥దలఁచిచింతించుచును
నేనుద్వాదశాబ్దములనుగడపితిఁ్రముటిమా్రతములుగలక్ష్మిపిభునిమాయఁ
బరీక్షించు వేడ్కహృదయసీమనిగు రెత్తుచుండ నిస్సీమమగుచు ॥౧౬౩॥
కం॥ఒకయేకాదశినాఁడే । నకలంక్రవతమునల్పి యచ్యుతిభక్తిన్।్రబకట
ముగద్వాదశితిథినకుటిలగతి జలధిఁ్రగుంకనటిఁగితినచటన్॥౧౬౪॥ చం॥చ
లదలఘూర్మికానికరసంతతమై వెలుగొందుచుందునా।జలనిధిబంధులంగ
లసిశౌరిఁదలంచుచుఁ దానమాడఁగా।నలఘుతరంగవేగమున నాజలమధ్య
మునందుఁగూలి నే।బలితపునీటమున్గుచువిభగ్నశరీరుఁడనై్రకమంబుగన్॥
౧౬౫॥కం॥జలచరములుదేహంబుం। బలసిపొడుచుకొనుచుఁదినఁగబహు
విధములుగా।నలయుచు లేవనశక్తత।వెలయఁగ మూర్ఛలు జెలంగ విక
లాత్ముఁడనై॥ ౧౬౬॥వ॥మృత్రపాయుండనై కాష్ఠంబుచందంబుననుండు
నన్ను నాజలధితరంగంబులు పవనేరితంబులై యాసం్రదంపుదక్షిణతటం
బుఁజేర్ప నచ్చటసంధ్యోపాసనంబొనరించుచున్నవృద్ధశర్మయను వి్రప్రవ
రుండు నాపడుపాట్లంగాంచి కనికరించి లేవనెత్తి స్వనందనపురంబున
కుంగొనిచని యాధర్మరతుండును పు్రతదారసహితుండై రుగ్నుండనగు
నాకువివిధోపచారంబులొనరించుచుఁ దనపు్రతునిచందంబునంబోషించు
చుండెనేమనచ్చటదిక్కుతెలియకదీనుండనై యాదంపతులందల్లిదండ్రు
లవిధంబుగభావించుకొనియచ్చోటననసియించియుంటి. వేదోక్తధర్మాను

స్థానపరుండనగు నన్నుం గాంచి యుత్తమబ్రాహ్మణునిగ నెఱింగి యావృద్ధ
శర్మ తనముద్దులపట్టియగు చారుమతియను కన్యకామణి నిచ్చి పెండ్లిచేసె॥
౧౬౭॥సీ॥బంగారుపూసలపస మించు మొలకచన్నులఁ గాంచి హృదయం
బుగలఁత నొంద। నూనూఁగునూఁగారు జానుమీఱెడు కృశోదరమును జూచు
చోఁ దాళలేక। బంధురహాసగర్భంబులౌ నును చెక్కుటద్దంబులనునుదిఁము
స్సుగొనుచు। దినదినమెక్కొక దీప్తి దేరెడునును మైదీఁగె వీడెడి ప్రమదిమఁ గాం
చి॥ గీ॥ యెప్పుడో కదదీనితో నింపుమెఱసి। కూడుదునటంచు మనమునఁ గో
ర్కెమెసఁగ। ఘడియ యొక్కయుగంబుగాఁ గడపుచుంటిఁ। జారుమతియౌ
వనారంభసమయమునను॥౧౬౮॥వ॥ఇట్లుండ నాతిచిరకాలంబున నయ్యాపు
ష్పకోమలియుఁ బుష్పిణియయిన నేనమందానందకందళితహృదయుండనై
గురుజనానుమతంబున॥౧౬౯॥సీ॥తప్తచామీకరద్రవనిభకాంతులు దిశల
నిండించు మైదీఁగె దాని। బలితంపుగుబ్బలభారమోర్వఁగలేక నకనకలాడు
లేనడుము దాని। మోహాంధకారంపుమొత్తముల్గలిగించు బెళుకువాల్చూ
పులకులుకు దానిఁ। బరిపూర్ణతారుణ్యాభవములై మదిఁగరఁగించు విలాసము
ల్మించు దాని॥గీ॥మురువులొల్కెడు లేనవ్వుమోము దానిఁ। దోరపురుటం
పుఁదళుకుఁబెందొడల దాని। జారుమతిఁ గూడి యన్యముల్ సకలములను। మ
రచి కనుచుంటి రతిసౌఖ్యమహిమ లెల్ల॥౧౭౦॥వ॥ఇట్లానందాంబుధి నోల
లాడుచు నేనాత్మీయశ్వశురదత్తామేయధనసంపాదితసకలవిధగౌరవుం
డనై బంధుజనపరిగణనీయతవడసి సకలసురనికరసేవితుండగు నింద్రుని
వైభవంబునం జెలంగుచు నాచారుమతితారుణ్యంబుఁ గొల్లలాడుచు నా
యింతియందు జయుండు విజయుండు కమలుఁడు విమలుఁడు బుధుఁడు
నను నేవురుపుత్రులం బడసితి మఱియు సంసారసౌఖ్యసంతానచింతాదం
తురితమానసుండనగునాకు॥౧౭౧॥గీ॥అతిథిపూజల నగ్నికార్యముల చేత।
బంధుజనరక్షణంబునఁ బశుకళత్ర। పుత్రమిత్రధనాగారపోషణమున। నెక్క
త్రుటియైన విశ్రాంతి యుండదయ్యె॥అప్పుడు॥౧౭౨॥ గీ॥బుధుఁడనఁగ నొ

ప్పు నాజ్యేష్ఠపుత్రునకును। బెండ్లి సేయఁ బ్రయత్నింపఁ బ్రీతితోడ। ధర్మసా
రుఁడు తనకూఁతుఁ దానె యివ్వ। నెంచి యభ్యుదయంబుల నెలమిఁ దీర్చె॥
౧౭౩॥ సీ॥ అట్టిమహాభ్యుదయంబున దేవర్షిపితృతర్పణంబులఁ బ్రీతి సేయ।
బంధుజనంబులు బలసిరా ముందర గడనకత్తెలు నాట్యకౌశలంబుఁ। జూపఁ
దూర్యఘోషములు సొంపుతో మ్రోయంగ వైణికుల్ బాడంగ వైభవమున।
నుప్పొంగుచును సాగరోత్తుంగ సైకతతటమున కేగి యంబుజలంబు॥ గీ॥ నం
దమునిఁగి లేచి యంపఁ దొల్లింటినా। సఖుల బ్రాహ్మణుల నుజక్రిసేవఁ। జేయఁ
బోవువారి శ్రీపురుషోత్తమ। క్షేత్రవాసరతులఁ జేరికంటి॥ వ॥ ఇట్లుగాంచి యే
నచ్చెరువొందుచు నేమియుందోఁచక సలుగిడలుం బరికించుచున్నప్పుడు॥ ౧౭౪॥
ఉ॥ ద్వాదశినాఁడు పారణము దంబునఁ జేయఁగ వచ్చియున్న యా। భూదివి
జోత్తముల్ మిగులఁ బూజ్యత నన్నని యిట్లు పల్కిరో। భూదివిజాగ్ర్య నిన్న
నపూర్వపు వేడుకఁ గాంచినట్టులా। వేదిత మయ్యె నీవు మది విస్మయ మొం
దుచుఁ దత్తరింపఁగన్॥ ౧౭౫॥ కం॥ జలజాక్షుభక్తపరుఁడవు। జలమున నేమైనఁ
జిత్రజాతము నీకున్। జలజాతనేత్రమాయా। కలితంబై కన్నులకును గను
పించెనొకో॥ ౧౭౬॥ వ॥ అట్టిది యేనుండినం దదీయచింతాసంతానంబులం
గాలవిళంబంబు సేయుచుండక కాల్యంబులు నిర్వర్తించి యింటికి రమ్ము ద్వా
దశీపారణంబొనర్పుము అతిథుల సర్చింపుము ఆమంత్రితులగు వారి కన్నంబి
డి తృప్తులం జేయుము అని చెప్ప వారలం గని యేమియు లేదని నుడువుచు
నిది యవిష్ణుమాయయని తలంచి విస్మయంబుం బాసి యస్మన్మందిరంబుం జే
రి సంసారపాశబద్ధమానసుండనై విషణ్ణచిత్తంబుతో॥ ౧౭౭॥ సీ॥ స్నేహ
మోహాదులఁ జిక్కి ధనాగారపుత్రమిత్రకళత్రపుంజములఁ। దలఁచి శోకిం
చుచుఁ దనయుని పెండిలి యేమయ్యెనోయని యెంచి పంచ। బాలుని ముల్కి
యాపడఁతియందనురక్తిభావంబు మాన్పుకోఁ ద్రోవలేక। దైన్యంబుతో
దానిఁ దలఁచుచు మూఢుండనై యున్న నన్నుఁ గాంచి యంతఁ బత్ని॥ గీ॥ దుః
ఖభరమున నేడ్చుచుఁ దొట్రుపడఁగ। నేను నాచాటు మతిఁ మదిలోనఁ దలఁచి।

మనుతపించుచు విలపింప నపుడు నాకుఁ దెలుప నొకయోగి వచ్చె నాదేశ
మునకు॥౧౭౮॥ ఉ॥ సూరసమానతేజుని విశుద్ధుని ధీరు నుదారసత్త్వనిన్।
సారసమస్తధర్మతతిసంవిదనల్పుని శాన్తుని న్సుధా।పూరసమానవిగ్రహు
నిఁబుణ్యముని స్తవనీయవైభవా।ధారుని హంసజాలకవతంసుని నాయ
తిఁ గాంచి భక్తితోన్॥౧౭౯॥ గీ॥ మ్రొక్కి యర్ఘ్యాదిపూజలమ్ముద్ధితుఁ జేసి।
భిక్షయిడి యాసనముపైనఁ బ్రీతిఁ గూరు।చుండఁ బ్రార్థించి భార్యాపియో
గమఃఖ।మునఁ గలంగుచు నిల్చితి మునికి నెదుర॥౧౮౦॥ గీ॥ అపుడు నా భార్య
నామంత్రుఁ డాదరమున।మౌనిపుంగవునకు మ్రొక్కి మహితభక్తి।మచ్ఛు
భధ్యానతత్పరమానసులయి। కొన్ని సంగతులను జెప్పి కొనఁగ నతఁడు॥
౧౮౧॥ గీ॥ వారిమతమెఱింగి వాంఛతో ననుగాంచి। యిట్లు సెప్పఁ దొడఁగె
నింపుమీఱ।భూసురేంద్ర తొల్లి బుధముఖ్యపుత్రిక।పంచకంబు నిన్నుఁ బల
సియుండు॥౧౮౨॥ కం॥ మారునిముల్కి యనందగు। చారుమతీదేవి నిన్ను
క్షణమైననుదాఁ।గోరిక నెడబాయక మఱిఁ। జేరువనయుండుఁ గాదె స్నేహ
మునిమీఱన్॥౧౮౩॥ గీ॥ సురుచిరములైన యాదేవివరవిలాస।శతము లా
త్మఁ గరంపఁగా సకలసౌఖ్య।ములఁ జెలంగుచునుందువు మోదమెసఁగఁ।
బూర్వమున నేను విన్నాఁచి పోవునపుడు॥ ౧౮౪॥ గీ॥ అపరిమితరత్నసంబాధ
మైన గృహము।నందు దాసీజనంబు లానందమొదవ।నూడిగంబులు సేయ
నీవు విడఁగూడి।మహితసౌఖ్యంబుఁ గాంచుట మఱపురాదు॥౧౮౫॥ కం॥
పలుమాఱు నీగృహంబున।విలసితభక్తిప్రకర్షవిహితసపర్యల్। వలసినరీతి
గఁ గంటిని।తలపునకవిరావె నీకు ధన్యచరిత్ర॥౧౮౬॥ కం॥ అరుదుగ బుధుఁ
డనుసుతునికిఁ।బరిణయముం జేయఁ దలఁచి బంధుయుతుఁడవై। సురుచిర
సాగరవేలా।పరిసరమున నుండి నీవు బహుభక్తి మెయిన్॥౧౮౭॥ క॥ నన్నుఁ
గని పూజలొనరిఁచి।యన్నము మాయింటఁ గుడువనగు దయతో నో। పున్నె
ముల ప్రోక యనిన।స్సన్ననమెయిఁ బిల్చి యంతమటుమాయముగన్॥౧౮౮॥
కం॥ కనఁబడక పోతివచ్చట।వినుమా ద్విజవర్య నేఁ బ్రవృద్ధశుధతో। తను

విలఁదూలఁగ నవ్వుచుఁ । నినుఁగాంచితి నిష్ఠచేత నెమ్మి[illegible]ర్భక ॥ ౧౮౯॥ ఉ॥ ఆరు దిరాంగితోఁ గలసి యాటలఁ బాటలఁ దేలుచుండుటల్ । సారతరాత్మజాతముఖచంద్రులఁ గాంచి ముదంబునందుటల్ । వారక [illegible] జాలముల వాంఛయె సంగఁగ గారవించుటల్ । కోరిక వీడఁ బాసి వెతఁ [illegible]దుచున్న దెదవేలయిచ్చటన్ ॥౧౯౦॥ క॥ మునునినుసత్తివర్ణి । యునిఁగా నచ్చోటఁ గాంచియుంటిని తొలుతన్ । విను త్రింశద్వర్షీయుఁడ । వనితోఁ జెడి నిపుడు చూడ నద్భుతరీతిన్ ॥౧౯౧॥ చం॥ పలుమఱు గాంతు నిన్న చట బ్రాహ్మణ చారుమతీసనాథు నీ । యలికులవేణి నచ్చట నొకప్పుడునైనను జూడలేదు ని । శ్చలగతి నెంచ నీవిధము సారెకు నచ్చెరువయ్యె నెప్పుడీ । యిలకరుదెంచితీవతఁడవో మఱి కావొ యెఱుంగఁ బల్కుమీ ॥౧౯౨॥ క॥ ఏనా భిక్షుకుఁడను గా । నో నీ వా గృహివి కావొ యుర్వీసుర నా । మానసమునఁ దలఁచఁగ నిది । జానుగఁ గప్పట్టె నింద్రజాలముకరణిన్ ॥౧౯౩॥ గీ॥ బాలుఁడువు నెత్తియును నొక్కపథమునందుఁ । జేరి భాషణములు బ్రీతిఁ జేయు భంగి । నీవు నేనును గలసి యీ నెలవునందు । మాటలాడెదమయ్యె సన్మానమెసఁగ ॥౧౯౪॥ గీ॥ ఇంటనుండు గృహస్థుండవీవు నేను । భిక్షుకుండను దేశముల్ బ్రీతిఁ దిరుగు । చుండువాఁడను నాకు నీకొప్పిదముగ । వనజనయనుండు గూర్చెనం వాదమనఘా ॥౧౯౫॥ ఉ॥ ఆరసి చూడ నీవిధమునంతయు శ్రీహరిమాయయంచు వే । మారు దలంతు నే నదియ మర్త్యముఖాఖిలజీవకోటికిం । జేరి విమోహముప్పతిలఁ జేయుచునుండు నజేయమాద్యమా । ధారము నీభవంబునకుఁ దథ్యమతథ్యము నై వెలింగెడిన్ ॥ ౧౯౬ ॥ వ॥ అనియివ్విధంబున నా పరమహంసుఁడు పన్యసించి యనంతరమమ్మహాత్ముండు శ్రీహరిమాయాప్రకారంబు విశదీకరించె అదియంతయు నేను మీకుం దెలిపెదననుచు నావీప్రయోగి యా రాజవర్యులం గాంచి యిట్లనియె ఓ భూమిపతులార యట్లా యోగీశ్వరుండు నన్నుం గాంచి చెప్పందొడంగిన విధం బెట్టిదనిన ॥ ౧౯౭॥ చం॥ పరమతి యా మృకండుమునివర్యతనూజుఁడు పద్మనాభుని । ద్ధు

యనుతపించుచువిలపింప నప్పుడునాకుఁదెలుపనొకయోగివచ్చి నాదేశ
మునకు॥ ౧౭౮ ॥ ఉ॥ సూరసమానతేజుని విశుద్ధుని ధీరు నుదారసత్త్వనిన్।
సారసము స్తధర్మతతిసంవిదనల్పుని శాన్తుని న్సుధా।పూరసమానవిగ్రహు
నిఁబుణ్యమునిస్తవనీయవైభవా।ధారుని హంసజాలకవతంసుని నాయ
తిఁ గాంచిభక్తితోన్॥ ౧౭౯ ॥ గీ॥ (మ్రొక్కి యర్ఘ్యాదిపూజలమ్ముద్ధితుఁజేసి।
భిక్షుయిడి యాసనముపైనఁ బ్రీతిఁగూరు।చుండఁబ్రార్థించి భార్యాపియో
గమఃఖ।మునఁగలంగుచునిల్చితి మునికినెదుర॥ ౧౮౦ ॥ గీ॥ అపుడునాభార్య
నామంత్రులాదరమున।మానిపుంగవునకుమ్రొక్కి మహితభక్తి।మచ్ఛ
భధ్యానతత్పరమానసులయి । కొన్నిసంగతులనుజెప్పికొనఁగ నతఁడు॥
౧౮౧ ॥ గీ॥ వారిమతమెఱింగి వాంఛతోననుగాంచి।యిట్లుసెప్పఁదొడఁగె
నింపుమీఱ।భూసురేంద్ర తొల్లి బుధముఖ్యపుత్రిక।పంచకంబునిన్నుఁబల
సియుండు॥ ౧౮౨ ॥ కం॥ మారునిముల్కియనందగు।చారుమతీదేవి నిన్ను
తుణమైననుదాఁ।గోరికనెడబాయకమతిఁ।జేరువననయుండుగాదె స్నేహ
ముమీఱన్॥ ౧౮౩ ॥ గీ॥ సురుచిరములైనయాదేవివరవిలాస।శతము లా
త్మఁగరంపఁగా సకలసౌఖ్య।ములఁజెలంగుచునుందువు మోదమెసఁగఁ।
బూర్వమున నేనునిన్గాంచిపోవునపుడు॥ ౧౮౪ ॥ గీ॥ అపరిమితరత్నసంబాధ
మైనగృహము।నందు దాసీజనంబులానందమొదవ।నూడిగంబులుసేయ
నీవువిదఁగూడి।మహితసౌఖ్యంబుఁగాంచుట మఱపురామ॥ ౧౮౫ ॥ కం॥
పలుమాఱునీగృహంబున।విలసితభక్తిప్రకర్షవిహితసపర్యల్ । వలసినరీతి
గఁగంటిని।తలపునకవిరావెనీకు ధన్యచరిత్ర॥ ౧౮౬ ॥ కం॥ అరుడుగ బుధుఁ
డనుసుతునికిఁ।బరిణయముంజేయఁదలఁచి బంధుయుతుఁడవై । సురుచిర
సాగరవేలా।పరిసరముననుండినీవుబహుభక్తిమెయిన్॥ ౧౮౭ ॥ క॥ నన్నుఁ
గనిపూజలొనరిఁచి।యన్నముమాయింటఁగుడువనగుదయతోనో। పున్నె
ములప్రోకయనిన।స్మన్ననమెయిఁబిల్చియంతమటుమాయముగన్॥ ౧౮౮ ॥
కం॥ కనఁబడకపోతివచ్చుట।వినుమా ద్విజవర్య నేఁబ్రవృద్ధక్షుధతో । తను

విలఁమాలఁగేఁనడుచుచు । నినుఁగాంచితినిప్పుడిచట నెమ్మి దలిర్పన్
౧౮౯॥ ఉ॥ఆరుదిరాంగితోఁగలసి యాటలఁబాటలఁ దేలుచుండుటల్ । సా
రతరాత్మజాతముఖచంద్రులఁగాంచి ముదంబునందుటల్ । వారక బంధు
జాలముల వాంఛయొసంగఁగ గౌరవించుటల్ । కోరిక వీడఁబాసి వెతఁగుం
దుచున్నుండెడ వేలయిచ్చటన్ ॥౧౯౦॥ క॥మునునినుసప్తతివర్షీ।యునిఁగా
నచ్చోటఁగాంచియుంటిని తొలుతన్ । వినుత్రింశద్వర్షీయుఁడ। వనితోఁ జూడ
నిపుడుచూడ నద్భుతరీతిన్ ॥౧౯౧॥ చం॥పలుమఱుగాంతునిన్నచట బ్రాహ్మ
ణ చారుమఠీసనాథు ని। యలికులవేణి నచ్చటనొకప్పుడునైననుజూ
డలేదు ని । శ్చలగతినెంచ నీవిధము సారెకునచ్చెరువయ్యె నెప్పుడీ ।
యిలకరుదెంచితీవతఁడవో వాఁటికావొ యెఱుంగఁబల్కుమీ ॥౧౯౨॥ క॥
ఏనాభిక్షుకుఁడనుకా।నో నీవాగృహివికావొ యుర్వీసురనా । మానసము
నందలఁచఁగ నిది। జానుగఁ గప్పట్టెనింద్రజాలముకరణిన్ ॥ ౧౯౩॥ గీ॥బా
లుఁడును వెఱ్ఱియును నొక్కపథమునందుఁ। జేరి భాషణములు బ్రీతిఁ జేయు
భంగి।నీవు నేనునుగలసి యీనెలవునందు।మాటలాడెదమయ్యె సన్మాన
మెసఁగ॥౧౯౪॥ గీ॥ఇంటనుండుగృహస్థుండవీవు నేను। భిక్షుకుండను దేశ
ముల్ బ్రీతిఁదిరుగు।చుండువాఁడను నాకునీకొప్పిదముగ।వనజనయనుండు
గూర్చెసంవాదమనఘా॥౧౯౫॥ ఉ॥అరసిచూడ నీవిధమునంతయు శ్రీహరి
మాయయంచు వే।మారుదలంతునే నదియమర్త్యముఖాఖిలజీవకోటికిం।
జేరిచి మోహముప్పతిలఁ జేయుచునుండు నజేయమాద్యమా।ధారము నీభ
వంబునకుం దథ్యమతథ్యమునై వెలింగెడిన్॥ ౧౯౬॥ వ॥అనియివ్విధంబున
నాపరమహంసుఁడుపన్యసించి యనంతరమమ్మహాత్ముండు శ్రీహరిమాయా
ప్రకారంబు విశదీకరించె అదియంతయు నేనుమీకుం దెలిపెదననుచు
నావిప్రయోగి యారాజవర్యులం గాంచి యిట్లనియె ఓభూమిపతులార
యట్లాయోగీశ్వరుండు నన్నుంగాంచి చెప్పందొడంగినవిధంబెట్టిదనిన॥
౧౯౭॥ చం॥వరమతియామృకండుమునివర్యతనూజుఁడుపద్మనాభునుద్ధు

ఝురీనివహోపమసుతాళికలజల్పితమనోజ్ఞగతులరతులు। పసమించుస
స్యసంపదలచే నానందకరములౌ పొలములఁ గలుగుప్రీతి। బహువిధవస్తు
సంభారసంపూరిత రమణీయమందిరరాజిరక్తి గీ॥ పుత్త్రపుత్త్రీసహోదరీ
పుంజమునకుఁ। బరిణయాదులు సేయించుప్రౌఢిమఁబు। మనసునెడబాయఁ
జాలవు మౌనివర్య। తలఁపసన్న్యాసికినిమరుల్గొలుపుచుండు॥ ౨౦౭॥ వ॥ అ
నియిట్లువచియించి మఱియునిట్లనిరి ఓమునిసత్తమా వినుము కర్మాయ
త్తుండగుజీవునికి బంధమోక్షంబులుగలిగించునది మనంబుగానియొండు
గాదు అది బుద్ధ్యుండగువాని గుణాత్మకంబగుహరిమాయయుంనుసంచరిం
పంజేయుకమానదు కానమనోనిగ్రహంబవశ్యకర్తవ్యంబు అట్లైనఁగాని
ధారణాయోగంబునిలువనేరదు ప్రాకృతకర్మంబులనుశుష్కతృణంబుల
కగ్నిశిఖావళియయివెలుంగు హరిభక్తివలనంగాని మనోనిగ్రహంబుసి
ద్ధింపదు మఱియును॥ ౨౦౮॥ సీ॥ పాపదావానలప్రశమనధారాంబువృష్టులు
హరినామకీర్తనములు। మోహమతంగజవ్యూహవిపాటనకేసరుల్ హరి
నామకీర్తనములు। ద్వంద్వపర్వతకులదారుణపవిపాతకేళులు హరినామ
కీర్తనములు। సంసారతామిస్రశమనదివాకరకిరణముల్ హరినామకీర్తన
ములు ॥ గీ ॥ సంశయవిపర్యయాదికాసారములకు । గ్రీష్మదినములుహ
రినామకీర్తనములు। నరకదుఃఖమహాగహనంబునకును । గీలికీలలుహరి
నామకీర్తనములు ॥ ౨౦౯॥ వ॥ కానహరినామకీర్తనజనితంబగుతదీయ
పాదారవిందభక్తియె సర్వాభీష్టదాయకంబనియెఱింగి యాభక్తియో
గంబుననిష్ఠితుండవై కర్మంబులనిర్మూలనంబుగావించి కొంతకాలంబునకు
నీదేహావసానంబుసన్నిహితంబైన నప్పుడు శ్రీమన్నారాయణావతారుం
డగుకల్కిమూర్తినిసర్శించి యాభక్తశరణ్యునియహేతుకజాయమాన
కృపాకటాక్షంబువలన శ్రీవైకుంఠంబునొందెదవు అని చెప్పి యాయిం
ద్రియాధిదేవతలంతర్ధానంబునొందిరి. అంత॥ ౨౧౦॥ చం॥ అదిమొదలేను
శ్రీహరినహర్నిశముంగొనియాడుచున్నదిం। బొదలుభయాది తాపములఁ

బోవఁగఁద్రోచి సరోజనేత్రుఁడు। పదపద్మజాతలగ్నమయి భాసిలు మానవ
మందు నిత్యసు।మ్మద మొసఁగంగఁ జేసితిరమాధవ భక్తిని హేతుకంబుగా॥
౧౧౧॥మ॥వినుఁడో భూపతులార తన్మహిమచే విష్ణుండు సర్వాత్మకుం
డనఘుం డచ్యుతుఁ డప్రమేయుఁ డగుణుం డాద్యుండు శ్రీశుండు ని।త్యనవా
నందమయుండు సర్వజగదాధారుండు నారాయణుం।డిన తేజుండు దయా
పరుండగుచు నన్నేలె న్మహాప్రీతితోన్॥౧౧౨॥సీ॥సనకాదియోగీంద్రసం
ఘమానసవీధి విహరించు నెవ్వాఁడు వేడ్క మీఱ।జలజాతభవముఖ్య సర్వ
సురావళి యేదేవుఁ గొల్చు ననుమోదమలరఁ।గమలాలయాదేవి కాంక్షిం
చి యెవ్వాని పాదకైంకర్యంబు భక్తిఁ జేయు।నెవ్వాని భ్రూసంజ్ఞ నీప్రపం
చంబులు పుట్టును పెరుఁగును గిట్టు మఱియు॥గీ॥నట్టి యాగమ వేద్యుఁడా య
ఖిలమయుఁడు।బౌద్ధపాషండయవనాదిపజ్ఞి నడఁచి। భూమి ధర్మంబు నిల్పఁ
గాఁ బూని యిపుడు।ఘనతఁ నీ కల్కి రూపియై గానిపించె॥ ౧౧౩॥ గీ॥అట్టి
పావనకీర్తి ననంతు నజునిఁ।జూడనే తెంచితిని నేను సుభగమైన। తత్పదాం
బుజయుగళంబుఁ దవిలి భక్తిఁ।గాంచి మ్రొక్కితి నీకనా కుఁగల్గు శుభము॥
౧౧౪॥వ॥మఱియును॥ సీ॥ ముక్తికాంతామనో మోహనంబులు శ్రుతిసీమం
తినీశిరశ్శేఖరములు। పద్మాపయోధర పాటీరలిప్తముల్ యోగిమనోధ్యాన
భోగరతము।లజ్ఞానరూపగాఢాంధత మోభానులతనుభవాంబునిధ్యౌర్వశి
ఖులు। తాపత్రయాభీలదావాగ్ని జలదముల్ గోపికాకుచదుర్గగుప్తములు
ను॥ గీ॥నైనయీ విష్ణుమూర్తిపాదాబ్జములను।గాంచ విధిశివసనకాదిగమ్య
మగు నె।తత్కృపాలబ్ధజన్మసత్తావిశేష। దళితసంసారవాసనాతతికిఁ గా
ని॥౧౧౫॥కం॥అనియిట్లు రాజవరులకు । వినిపించియనంతముని యు విష్ణుని
పదముల్।తనశిరము సోక మ్రొక్కుచు। ఘనహర్షోత్కర్షపులకకంటకితుం
డై॥౧౧౬॥కం॥చని యెను వైకుంఠంబున।కినశతసమదేహకాంతు లెల్లది
శలకుఁ।ఘనగతిఁ బర్వఁగ రాజుల।మనములు నాశ్చర్యపూరమగ్నత వెల
యన్॥౧౧౭॥ ఉ॥భూవలయాధినాథులును భూదివిజోత్తమ వాక్యసంత

|దావరమైనసంశయవితానముఁబాసి సురారిహంతకున్ | శ్రీవనితా
శిరోమణికిఁ జేరినమస్కృతులర్పించి సంభావితులై మునివ్రతవిభా
సితులైరి సుభక్తినిష్ఠతోన్॥౨౧౮॥ గీ॥మఱియు నారాజవర్యులు మాధ
వాజ్ఞ|శిరములధరించి ధర్మసుస్థిరతమించి | యాత్మనగరంబులకుఁబోయి
రచ్యుతాంఘ్రి|వనజములలోఁదలంచుచువాంఛమీఱ॥౨౧౯॥ కం॥ఈయా
ఖ్యానమువిన్న|న్యాయాబంధంబుదొలఁగు మాధవుకృప చే|సాయుజ్యమో
క్షలక్ష్మియు|పాయక సిద్ధించు పాపబంధముదొలఁగున్॥౨౨౦॥ చం॥అను
పమభక్తిదుర్గమహాదాశ్రయుఁడై ధరవైష్ణవుండు దా|మనమునసుండుశ
త్రులసమాజముఁగామముఖంబు జ్ఞానస|న్నుతతరఖడ్గముంగొనుచుఁ గ్రాలె
డుతత్త్వవిచారసంగరం|బున గెలువంగవచ్చు మునిపుంజసుపూజితులార
ర్వేల్మిడిన్॥౨౨౧॥ కం॥అంతహరిపద్మతోడ|న్సంతసమునసాత్మపురికిఁజనఁ

కల్కిమూర్తిపద్మావతీసహితుండై శంబళఁబునకువచ్చుట.

గోరి వెసన్|మంతనము సేయుచుండఁగ| నంతయునదియెఱిఁగియింద్రుఁడా
దరమొప్పన్॥౨౨౨॥గీ॥దేవశిల్పినిబిలిచి యుదీర్ణఫణితి|నిట్టులనె శిల్పనై
పుణియేర్పడంగ | శంబళము దేవనగరికిసాటిగాఁగ|జేయు మదినీకు నాకును
శ్రీకరంబు॥౨౨౩॥ చం॥కలికలుషంబడంచుటకుఁ గంజదళాక్షుఁడు గల్కి
రూపియై|యిలజనియించి శ్రీరమణినిప్పుడె బెండిలియై ముదంబునన్|వెల
యుచు శంబళంబునకు వేగ మెఱాఁగఁదలంచుచున్నవాఁ|డలఘుయశోనిధీ
యతనికందపుమందిరమునర్పింపుమీ॥ ౨౨౪॥ కం॥అలకయునమరావతి
యును|బలుసొంపుగఁగట్టినట్టిపాటవవిభవం |బలవడ శంబళపురవర|మిల
నిర్మితి సేయు హరికినింపుజనింపన్॥ ౨౨౫॥ వ॥అనిముదలయిడిన విశ్వక
ర్మయు మహాప్రసాదంబనియతనివీడ్కొని భూతలంబున కేతెంచి సంచిత
నమస్తప్రశస్తవస్తుజాతుండై శంబళగ్రామంబును సమంచితవిపణివీథీవిరా
జితంబును వజ్రమణిఖచితకాంచనభిత్తికానికరకమనీయహర్మ్యప్రాసా
దసంబాధంబును అంబరతలచుంబిచంద్రకాంతమణిగోపురప్రాకారబం

ఘరంబును మందమారుతసంచారసముచితగవాక్షమాలికాలంకృతచం
ద్రశాలారుచిరంబును వికచనవనీరజనికరనిర్గళన్మరంద బిందుసందోహ
సురభిశీతలజలపూరితాగాధపరిఘావలయితంబును నిరంతరకుసుమిత ఫలి
తనీరంధ్రరసాలసాలప్రియాళుబిల్వాదిపాదప పఙ్క్తిభాసురపురోపవన
గ్ణితంబును వికచవిచికిలలతాడోలికావిహరమాణశుకపికనికరనిరుపమా
నమందిరోద్యానసుందరంబునునై వెలయంజేసియందు॥ ౨౨౬॥ సీ॥ పసగ
డంపుఁగంబముల్ మగరాలతలుపులు పటికంపుగోడలు బాగుమీఱ।
మణిమయవేదికల్ మరకతగేహళుల్ నీలంపుసోపాననికర మొప్ప।
వైడూర్యవలభికల్ వజ్రాలకోణిగెలు పుష్యరాగపుసౌధపుంజమమర।
ముత్యాలచవికెలు ముగ్ధేందుకాంతనిర్మితచంద్రశాలలు మించి వెలుఁగ॥
గీ॥ శీతనీరసరోవరవ్రాతసుభగ। మైనయొకమందిరోత్తంసమమరఁజేసెనది
యు పురలక్ష్మిభూషణంబై చెలంగె। నిఖిలశిల్పచమత్క్రియానిలయమగు
చు॥ ౨౨౭॥ వ॥ అంతసింహళంబున నక్కారుమతీపురవిభుండునుకంసవైరి
శంబళప్రయాణోన్ముఖుండగుట యెఱింగియతనికిఁబదివేలమదగజంబులను
లక్షసంఖ్యాకంబులగునుత్తమాశ్వంబులను రెండువేలకాంచనరథంబులను
మణిభూషణభూషితలగుదాసికలనిన్నూర్గురఱ నరణంబుగానిచ్చి మఱియు
నల్లునికింగూఁతుకు ననర్ఘ్యంబులగుమణిభూషణంబులొసఁగి మథితా
మృతఫేనపటలబంధురంబులగు ధౌతాంబరంబులఁగట్టనిచ్చినం బ్రమో
దభరంబుననుప్పొంగుచు నాదంపతులు కారుమతీపురంబువిడిచి జలధి
తటంబుసేరి కౌముదీబృహద్రతులయథోచితంబుగవీడ్కొనినవారలాయ
నుంగుంగూఁతుంగౌఁగిలించికొని స్నేహపర్యాకులహృదయులగుచు డ
గ్గుత్తికవొడమ నశ్రుపటలపూరితలోచనులై యేమియుం జెప్పలేక
యొకింతసేపూరకుండి దుఃఖంబడంచుకొనుచుఁ బద్యంగాంచియిట్లనిరి॥
౨౨౮॥ సీ॥ అత్తమామలమీఁదనాదరంబొనరింపు బావలపైనతిభక్తియుం
చు। తోడికోడండ్రతో మోడియొనర్పకుసవతులతోఁ జేయుసఖ్య మెపుడు।

దాసీజనంబందు దయయుంచి మెలఁగుము చుట్టాలగౌరవస్ఫూర్తిఁగనుము। వదినెగారినిగన్న మదముతో నుండుము మఱందలిపైఁ బ్రేమమానవలదు॥ గీ॥ దేవతాతిథిపూజలఁ దీర్థపాద। సేవలందునుబరిణేతృభావమెఱిఁగి॥ మెలఁగుచుండుము నీకంటె మిత్రులూరులు। లేరనుచు నెంచి పతి మదిఁగోరి మెచ్చ॥ ౨౯॥ గీ॥ క్రొత్తకోడం ట్రికంబునఁ గోమలికిని। గష్టమెత్తోఁచుచుండును గానవవియె। మనమునను దోఁపనీయక మగువమిన్న। మెలఁగుచుండఁగనగు నమ్మ మేలుఁగోరి॥ ౩౦॥ గీ॥ మనసునిల్వక చెప్పినమాటగాని। నీకుఁ దెలియని వేయువి నీరజాక్షి। యాఁడుకూఁతురుగుణవతియయ్యె నేని। బుట్టినింటికి సత్కీర్తి బొసఁగుఁగాదె॥ ౩౧॥ ఉ॥ అత్తలుమామలు న్మఱందులందఱుబంధులు గారవింపఁగాఁ। జిత్తజరూపుఁడౌ మగని చెంతసుఖంబులఁ దేలుచుఁ మహా। సత్తములైన పుత్రులను జక్కనికూఁతులఁ గాంచి వేడ్కతో। వత్తువుగాదె యీపురికి వైళమ మమ్మునుజూడ భర్తతోఁ॥ ౩౨॥ వ॥ అని చెప్పి కల్కితో నిట్లనిరి॥ ౩౩॥ కం॥ ముగుదయిది యేమియెఱుఁగదు। తగువిధమున నేలుకొనుము దయదళుకొత్తఁ। నగధీరయీవధూటియు। నగణితగుణగణముగలిగి యడఁకువ మెలఁగుఁ॥ ౩౪॥ వ॥ అనిమఱియుంగొన్ని ప్రియవచనంబులు వల్కి యాదంపతుల విడిచి పుచ్చి పౌరనికరంబులతోడ నాసింహళేశ్వరుండు తననగరంబునకుం జనినఁ గల్కియు నాత్మీయసేనానిచయంబులతో నాజలధినీఁదుకొనుచుం దరిఁ జేరయత్నించియయ్యసంఖ్యాతంబులగు పృతనాగణంబుల నందుం జొరనాజ్ఞ సేయ నవియు నట్లొనర్పం బూనిన నాసముద్రంబు స్తబ్ధజలంబై కనుపట్టుటయు నద్దానిపయిం జతురంగబలంబులు బరఁగిరి ననతిచిరకాలంబునన యాసముద్రంబుఁ దాఁటి యుత్తరతీరంబు సేరి శ్రీహరి శుకంబుం జేరి॥ ౩౫॥ మ॥ శుకమా వేగమపోయి నాజనికుని౦జుట్టాలనుం గాంచి నే। నకలంకస్థితిఁ గన్నెబెండ్లియయి యయ్యబ్జాతపత్రాక్షితోఁ। బ్రకటాటోపమెలర్ప శంబళము జేరన్ వచ్చినమైనచ్చి ని। న్నొకనింబూర్వమె పంపుటల్ కలయఁగా నోలిన్వి

న నెల్పుమా॥ ౨౩౬ ॥గీ॥ దేవశిల్పియిపుడు దివ్యసౌధవ్రాత। విపులనవ్యరమ్య
విపణిమార్గ।కృతకగిరితటాకకీర్తనీయము సేయ। శంబళంబు వేఱు వందను
య్యె॥ ౨౩౭ ॥కం॥ ఇదిమత్ప్రియంబుఁ గోరుచుఁ । ద్రిదశేంద్రుఁడు వంపశి
ల్పిదీరిచెనగరం। బదియరయుచుఁ బొమ్ముతగ। గడలెద వెనువెంట సేన
ఘనసైన్యముతో॥ ౨౩౮ ॥వ॥ అనియిట్లు సెప్పిపంపిన శుకోత్తమంబు వల్లె
యనికదలి॥ ౨౩౯ ॥ చం॥ చని రత్నోజ్వలసౌధహర్మ్యచయము లాసాం
ద్రంబులై సప్తయో।జనవిస్తీర్ణతదోఁప వెల్గుపురమో జన్గాంచి తా శంబ
బళం। బనియూహించుచునందుఁ జొచ్చి విపులంబై యొప్పసాలంబులో। వన
ముల్ మేడలు దాఁటి విష్ణుయశునావాసంబుఁ జొచ్చెన్వడిన్॥ ౨౪౦ ॥ చం॥
కని యావిష్ణుయశుండు మోదమెసఁగం గల్కిన్విచారింపఁగా। వినయం
బొప్ప శుకంబు విష్ణుచరితల్ విన్పించె నాభూసురుం। డినతేజుండు విశాఖ
యూపునికిఁ దానెంతేనిహర్షంబునం। దనయోదంతము జెప్పిపంప నపు
డాధాత్రీతలాధీశుఁడున్॥ ౨౪౧ ॥వ॥ మహామోదంబును బొందుచు మంత్రి
సామంతభృత్యవర్గంబులం గాంచి॥ ౨౪౨ ॥గీ॥ పద్మతోడఁ గల్కి పట్టణంబు
నుజొచ్చు। నంతలోన సమీరలత నిపురము। నెలమితో నలంకరింపుఁడనుచుఁ జె
ప్ప। వారలధికకుతుకవైభవమున॥ ౨౪౩ ॥సీ॥ బంగారుపూర్ణకుంభంబులు ని
ల్పిరి సద్మరాజద్వారసమితియందుఁ। గమనీయకదళికాకాండముల్ గట్టిరి కా
యమాన స్తంభగణములకును। సారపల్లవసుమతోరణంబులు గట్టి రఖిలర
థ్యావళి నందమొప్పఁ। జందనపంకముల్ చల్లనిపన్నీరు చల్లిరి చత్వరసంఘమం
దు॥గీ॥ లాజలును మంగళాక్షతలో జనిడిరి। ధ్వజములెత్తిరి చూడనక్కజము
గాఁగ। గోమలాంగులు గై చేసికొనిరి వేడ్క । శంబళమునందు నుత్సవసం
భ్రమమున॥ ౨౪౪ ॥వ॥ అప్పుడు॥గీ॥ మెఱుఁగుదీఁగెతోడి మేఘంబుకై వడిఁ। బ
ద్మతోడఁ గూడి పంకజాక్షు। డఖిలపౌరనికరమానందమొందుచు। జూచు
చుండఁ బురముసొచ్చె నెలమి॥ ౨౪౫ ॥ఉ॥ శంబళపట్టణంబునను జంద్రముఖీ
మణులెల్ల వేడ్కతో। నంబరచుంబిసౌధములయందు వసించుచు మంగళా

తతల్ గంబురముల్ సుమంబులును గంధములాజలు చల్లి రప్పుడే । తాంబరు మీఁద మోహమున నంగన లెల్ల నమంద వైఖరిన్॥ ౭౮౬॥ మ॥ కలితోత్సాహయ నపాణులై పురజనుల్ ఘంటాపథంబందు నగ్గలికం గుంపులుగూడి వచ్చి తను నాకాంక్షించి చూడంగనా । బలభిత్తుల్యుఁడు సొచ్చె నాత్మ జనక ప్రాసాదము త్ఫున్నతో । జ్వలచిత్రధ్వజ హేమపూర్ణకలశీసందోహకల్యాణముల్॥ ౭౮౭॥ క॥ తలిదండ్రుల పాదములకుఁ । జెలువయి హరి మ్రొక్కి వారుచిన్ని కొమరునా । దలముద్దుగొని రిపద్మా । కలకంఠిని సుమతి నిండు కౌఁగిటఁ జేర్చెన్॥ ౭౮౮॥ గీ॥ సింహకేతుపట్టి చిన్ని కోడలు గాఁగ । సుమతి మోదమందెఁ గమలనయన । యాపులోమజాత యగు శచి కోడలై । వెలయ దేవమాత జెలఁగినట్లు॥ ౭౮౯॥ సీ॥ కలితసుప్రాసాదఘనకుచకలశయు విశదవప్రావళీవిపులకటియు । కాంచనసోపానకమనీయవళియు నంచితసరశ్శైవాలపతితకచయు । రాజహంసావళీరమణీయహారయు వాపికానతనాభివర్ణితయును । బరిఘాంబునూతనాంబరయు రంభాస్తంభవృత్తోరుకరికరవిశ్రుతయును॥ గీ॥ గోపురాననరమణీయ కువలయాక్షి । కోకిలాలాపగళరవ కేకిపృథుళ । చూచుకయునైన పురరమాశోభనాంగి । కల్కిఁ బతిగాఁగ వరియించె ఘనత మీఱ॥ ౭౯౦॥ గీ॥ వాసుదేవుని కాద్వారవతియుఁబోలె । నలకధనవని కాటపట్టైనరీతి । నమరపతి కమరావతి యైనభాతిఁ । గల్కికిని శంబళంబొప్పెఁ గటకి మగుచు॥ ౭౯౧॥ కం॥ వలసినయంత ధనమ్ములఁ । బొలుపారెడి శంబళమునఁ బూర్ణేందుముఖి । తిలకంబగు పద్మావతిఁ । గలసి సుఖంబులను గల్కి గాంచుచునుండెన్॥ ౭౯౨॥ గీ॥ కామకళ పత్ని యయ్యెను కవికిమున్నె । ప్రాజ్ఞునికి సన్నతీదేవి భార్య యయ్యె । మాలినియు నాసుమంత్రునిమగువ యయ్యె । నందఱును గామభోగంబులందుచుండ॥ ౭౯౩॥ వ॥ అందగ్రజుండగు కవికిఁ గామకళ యందు మహాబలపరాక్రమసంపన్నులగు బృహత్కీర్తి బృహద్బాహు లను నిరువురు పరమేష్ఠిసమానులగు కుమారులుద్భవించిరి. మఱియుం బ్రాజ్ఞునికి సన్నతి యను సన్నతాంగియందు యజ్ఞుండును, విజ్ఞుండు ననుసుతులు జనియించి నిర్జి

తేంద్రియులగుచు నఖిలలోకపూజనీయులైరి. సుమంత్రుండు మాలిని యందు శాసనుఁడు, వేగవంతుఁడనను తనూజులం బడసె. వారు సాధుజ నోపకారప్రవణులని సకలభూవలయంబునందును బేర్కొనంబడిరి. కల్కి కినిఁ బద్మావతియందు జయుండు విజయుండునను నిరువురు ప్రియపుత్రు లుద యించిరి, అమ్మహాబలులును॥ ౨౫౪॥ గీ॥ సటలు వట్టి సింహసంఘంబు నీడ్చి ౘ। రేనుఁగులను బట్టి యెక్కుచుండ్రు। శరభములను బట్టి చదియఁగొట్టుదు రి ల। బాల్యముననవారు బలము మెఱసి॥ ౨౫౫॥ వ॥ ఇట్లపరిమితబలులగు కుమా

కల్కి సకలసేనాసమన్వితుండై దిగ్విజయంబునకు వెడలుట.

రులం గని సంతసించుచు సర్వసుఖంబుల ననుభవించుచుండి యశ్వమేధంబు సేయనుద్యుక్తుండగు విష్ణుయశునిం గాంచి నమస్కరించి కల్కియు నో మహాత్మా యీయాగంబునకుం బ్రభూతంబులగు ధనంబులు గావలయుఁ గాన చతురంగబలసమేతుండనై విజయయాత్ర వెడలి దిక్పాలకులనైన సం గరంబున నోడించి వారలిచ్చిన యపరిమేయంబులగు ధనంబులు దెచ్చి నీ సే యంబూనిన యీ వాజిమేధంబు యథావిధి నెఱవేర్చెద. పోయివచ్చెదనని చెప్పి యతని వీడ్కొని యుద్ధసన్నాహంబుతోఁ గదలి బుద్ధాలయంబయిన కీ కటంబను నగరంబునకుం జని యెమ్మెయి॥ ౨౫౬॥ మ॥ పితృదేవార్చనసున్న ధర్మపథముల్ వీడగ్నికార్యంబు లే। దతిథిప్రార్థనవర్జనీయము రతివ్యాయా మమవ్వారియా। తతమాంసాదనమద్యపానరుచియుద్దామంబు చౌర్యంబు నం। దతులోత్సాహము వేదమార్గరతినింద్యం బెప్పుడప్పీటిలోన్॥ ౨౫౭॥ వ॥ ఇట్లు చేరి పట్టణంబును బరివేష్టింపం దన సేనలం బనిచి కల్కియుఁ బుర ద్వారంబు ముట్టడించి లగ్గలకెక్కించిన నప్పుడు పటుబలులగు యోధవరు లు పురంబులోనం బ్రవేశించి॥ ౨౫౮॥ సీ॥ జాతిభేదము లేదు సర్వంబునొ క్కటియనువారిమస్తంబులగలఁగొట్టి। పరభామినీరతి పాపంబుగాదనిబ ల్కువారలనిలఁబడఁగనీడ్చి ।• పరలోకములు లేవు బ్రతుకు లేస్వర్గంబులను వారిఁ బిగఁ బట్టియగ్నిఁ ద్రోచి। నిగమముల్ వంచకనిర్మితంబులు వానినమ్మవ

ల్లను వారిఁ గ్రుమ్మి చంపి॥ గీ॥ సతుల విడిపించి పరసతీసౌఖ్యమునకుఁ। గడఁగు వారలయంగముల్ గాల్చి నగర। జనముఁ జీకాకుపడఁ జేసి యనుపుమీరి। రాజధానిఁ గలంచిరి రౌద్రమెసఁగ॥ ౫౯॥ గీ॥ ఆపురాధినాథుఁడగు జినుండ దక్షౌహిణులను రెంటిఁ గూర్చి కలసికొంత। సిద్ధమై కడంగి యుద్ధార్థియై యున్న। కల్కిఁ దాఁకెనధికగర్వమొప్ప॥ ౬౦॥ వ॥ అప్పు డయ్యుభయసైన్యంబులొండొంటిం దాఁకిన॥ ౬౧॥ సీ॥ గజబృంహితంబులు ఘనవాజిహేషలు దృఢధనుష్టంకృతుల్ దిశలఁ బర్వెఁ। జిత్రకేతనరాజి సితతరాతపవారణావళి యాకాశమావరించె। మహితరథావళి మాతంగఘనఘటలారట్టజంబులు నవనినిండె। రథికభూషణదీప్తి రాజదాయుధకాంతి యంతరాళతమంబు నడఁగఁ జేసె॥ గీ॥ వీరభటసింహనాదముల్ వెలసె మఱియు। భూతభేతాళ ఢాకినీపుంజములు బ్రేతఖుఱప్రటాహతిఁ బెనుఘూర్ణిలోలుకొనియెఁ। బిలులు మొండెంబులై యుద్ధధరణి వెలసె॥ ౬౨॥ వ॥ అంతనక్కల్కిసైన్యంబులుక్కుమిగిలి శత్రుచమూనివహంబులపైవిక్రమించి సింహనాదంబులొనరించియు నాహ్వానంబులు చేసియు బాహునాదంబుల విజృంభించియు హుంకరించియు నహంకరించియు పరిఘంబుల నేయుచుఁ బరశువుల నఱకుచు శక్తుల మొత్తుచుఁ గుంతంబుల నెత్తుచు గదల నడఁచుచుఁ గరంబులం బొడుచుచుఁ గార్ముకంబుల సారించుచుఁ గరవాలంబుల ఖండించుచు శరజాలంబులఁ బఱపుచు నతిఘోరంబగు పోరు సేయ నయ్యుగపడికిం దాళఁ జాలక బుద్ధసేనాపరికరంబులు యుద్ధవిముఖంబులై పఱవులిడ నవ్వరూథినిప్రకటితనఖదంతక్షతయు పరిగతరక్తవిషక్తవస్త్రయు విస్మృతోరుమధ్యయుఁ బ్రవికీర్ణకేశపాశయునై మదనసంగరంబున కోర్వంజాలని యంగనయంగంబున హాహాకారంబులు సేయుచుం బఱవులిడిన నదిగాంచి కల్కి యిట్లనియె॥ ౬౩॥ చం॥ అనుపమశౌర్యసంపదల నాజివిరోధుల నోర్చి పోరనోపనినరజన్మమేల మిముఁ బట్టి వధింపక పోవనిత్తునే। సునిశితబాణజాలములసొంపఱ ద్రుంచెద బౌద్ధులార మీ। రనికిఁ గడంగుఁ డింక నన నా

జినుఁడాగ్రహము మెచ్చి యుద్ధతిన్ ॥ ౨౬౪ ॥ చం॥ పలుకయు వాలుఁ గేలఁ గొని
బల్విప భేంద్రము నెక్కి వీఁకతో। సలిలజ నేత్రుపైఁ గడఁగి చాపము నెక్కి
డి బాణజాలకముల్। బలువడితో నిగుడ్చు చొక భల్లమునం దురగంబు మొత్తి
యొంటి। దలుగునఁ గల్కి నేయ నపుడమ్మహితాత్ముఁడు ద్రెళ్లె భూమిపై ॥
౨౬౫ ॥ వ॥ ఇట్లు భూమిపయింబడి గాఢమూర్ఛాక్రాంతుండై యున్న కల్కిం
దన తేరిపై నిడుకొని ధ్యాత్మీయపురంబునకుం గొనిపోవం దలంచి సమీ
పించి జినుండు నాయఖండ తేజోమండను నిటునటుం బొరలించి యించుకేని
యుంజలింపకుండిన నితఁడు విశ్వంభరుండగు నారాయణుండుగా నుండనో
పుఁగాదేని యీయఖండ భూమండలంబునైన సంగదలింపనోపు నాబాహుబ
లంబీతనియందుఁ గుంఠీభూతంబై కనుపట్టు నేయని తలంచి యంతటం బోక
తన చేతి మహాకరవాలంబున నాహరి తనుత్రాణంబు వసులనడఁచి చాపంబు
ఖండంబులు చేసిన నదిగని విశాఖయూపవిభుం డతిత్వరితగతిని తెంచి ॥
౨౬౬ ॥ క॥ బలుగదఁ గొని జినుకాయము। నలియఁ బొడిచి తనరథంబునకు వేగ
మెయా। జలజాక్షునిఁ గొని చనహరి। సులలితగతి మూర్ఛ దెలిసి సుఖమై లే
చెన్ ॥ ౨౬౭ ॥ వ॥ ఇట్లు దేహంబు దెలిసి యామహాత్ముండు నాహిష్మతీనాథునర
దంబుననుండి జినునివలని కింజూచుచుండె నప్పుడు ॥ చ॥ హయకులపర్యమంత
వికటార్భటి నాజినసేనకంతకున్। భయమును మూర్ఛయుం గదురఁ బా
దయుగంబునఁ దాచుచున్ శిరో। చ్చయములు కంఠముల్గొఱికి సారెకుఁ ద్రొ
క్కుచుఁ బొఱుచు న్మహా। భయదవిధిం జరించునెడ భౌద్ధుల నేకులు చచ్చి
రయ్యెడన్ ॥ ౨౬౯ ॥ చ॥ గజములు చచ్చె గుఱ్ఱములు కాలుని వీటికిఁ జేరెఁ
దేరులున్। రజము ఘుభూమిలోఁ గలసె రాహుతులందఱు మందభీతితో। గజి
బిజియై రిపైనికులు గ్రందసము ల్వెలగంగఁ బొఱుచున్। గుజముల యట్లు కూల
గను గుంభినిఁ బీనుఁగు పెంటలైతగెన్ ॥ మఱియు ॥ ౨౭౦ ॥ సీ॥ కల్కి నిగొట్టి
నకారణంబునఁ జేసి కడుకోపమునఁ దాఁకి కడిఁది మెఱయు। గర్భ్యండ నేకుల
ఘునసత్త్వులనుజఁ పె భర్గువ్యాడుపది వేలబంటుము గలఁ। గూర్బ్రపి శాలుండు

ల్లను వారిఁ గ్రుమ్మి చంపి॥ గీ॥ సతులవిడిపించి పరసతీసౌఖ్యమునకుఁ। గడఁగువా
రలయంగమ్ముఁ గాల్చి నగర। జనముఁ జీకాకుపడఁ జేసి యనువుమీఱ। రాజ
ధానిఁ గలంచిరి రౌద్రమెసఁగ॥ ౨౪౯॥ గీ॥ ఆపురాధినాథుఁ డగు జినుండ
క్షౌహిణులను రెంటిఁ గూర్చి కలసి కంత। సిద్ధమై కడంగి యుద్ధార్థియై యు
న్న। కల్కిఁ దాఁకె నధికగర్వ మొప్ప॥ ౨౫౦॥ వ॥ అప్పు డయ్యుభయసైన్యం
బులొండొంటిం దాఁకిన॥ ౨౫౧॥ సీ॥ గజబృంహితంబులు ఘనవాజిహేషలు
దృఢధనుష్టంకృతుల్ దిశలఁ బర్వెఁ। జిత్రకేతనరాజి సితతరాతపవారణావ
ళి యాకాశమావరించె। మహితరథావళి మాతంగఘనఘటలారట్టజంబు
లు నవని నిండె। రథికభూషణదీప్తి రాజద్వాయుధకాంతి యంతరాళత
మంబు నడఁగఁ జేసె॥ గీ॥ వీరభటసింహనాదముల్ వెలసె మఱియు। భూత
భేతాళఢాకినీపుంజ ముబ్బె। ఖురపుటాహతిఁ బెనుధూళి గ్రోలుకొని యొం।డల
లు మొండెంబులై యుద్ధధరణి వెలసె॥ ౨౫౨॥ వ॥ అంతనకల్కిసైన్యంబు
లుక్కుమిగిలి శత్రుచమూనివహంబులపై విక్రమించి సింహనాదంబులొ
నరించియు నాహ్వానంబులు చేసియు బాహునాదంబుల విజృంభించియు
హుంకరించియు నహంకరించియు పరిఘంబుల నేయుచుఁ బరశువుల నఱ
కుచు శక్తుల మొత్తుచుఁ గుంతంబుల నెత్తుచు గదల నడఁచుచుఁ గరంబులం బొ
డుచుచుఁ గార్ముకంబుల సారించుచుఁ గరవాలంబుల ఖండించుచు శరజాలం
బులఁ బఱపుచు నతిఘోరంబగు పోరు సేయ నయ్యురువడికిం దాళఁజాలక
బుద్ధసేనాకరికరంబులు యుద్ధవిముఖంబులై పరువులిడ నవ్వరూథినిప్రక
టితనఖదంతక్షతయు పరిగతరక్తవిషక్తవస్త్రయు విస్రుతోరుమధ్యయుఁ
ప్రవికీర్ణకేశపాశయునై మదనసంగరంబునకోర్వంజాలని యంగనయం
గంబున హాహాకారంబులు సేయుచుం బరువులిడిన నది గాంచి కల్కి యి
ట్లనియె॥ ౨౫౩॥ చం॥ అనుపమశౌర్యసంపదల నాజివిరోధుల నోర్చి పోర
నో। పనినరజన్మమేల మిముఁ బట్టి వధింపక పోవనిత్తునే। సునిశితబాణజాల
ముల సొంపఱ ద్రుంచెద బౌద్ధులార మీ। రనికిఁ గడంగుఁ డింకనన ౯

జినుఁడాగ్రహ మెచ్చి యుద్ధతిన్ ॥౨౬౪॥ చం॥ పలుకయువాలుఁ గేలఁగొని
బల్వృషభేంద్రము నెక్కి వీఁకతో। నలిలజనేత్రుపైఁ గడఁగి చాపము నెక్కి-
డి బాణజాలకముల్। బలువడితో నిగుడ్చి చౌకభల్లమునం దురగంబు మొత్తి
యొం। డలుగునఁ గల్కి నేయనపు డమ్మహితాత్ముఁ డుద్రేల్లి భూమిపై ॥
౨౬౫॥ వ॥ ఇట్లు భూమిపయిం బడి గాఢమూర్ఛాక్రాంతుండై యున్న కల్కిం
దన తేరిపై నిడుకొని ధ్యాత్రేయపురంబునకుం గొనిపోవం దలంచి సమీ
పించి జినుండు నాయఖండ తేజోమండనుని టునటుం బొరలించి యెుంచుకొని
యుంజలింపకుండిన నితఁడు విశ్వంభరుండగు నారాయణుండుగా నుండనో
పుఁగాదేని యీయఖండభూమండలంబునై సంగడలింపనోపునా బాహుబ
లంబీతని యందుఁ గుంఠీభూతంబై కనుపట్టు నేయని తలంచి యంతటం బోక
తన చేతిమహాకరవాలంబున నాహరితనుత్రాణంబు ప్రసుల నడఁచి చాపంబు
ఖండంబులు చేసిన నదిగ్గనివిశాఖయూపవిభుం డతిత్వరితగతిని తెంచి ॥
౨౬౬॥ క॥ బలుగదఁ గొని జినుకాయము। నలియఁ బొడిచి తన రథంబునకు వేగ
మెయా। జలజాక్షునిఁ గొనిచన హరి। సులలితగతి మూర్ఛదెలిసి సుఖుఁడై లే
చెన్ ॥౨౬౭॥ వ॥ ఇట్లు దేహంబు దెలిసి యామహాత్ముండు మాహిష్మతీనాథు నర
దంబు నుండి జిను నివలనికిం జూచుచుం డె నప్పుడు॥ చ॥ హయకులపర్యమంత
వికటార్భటి నాజిన సేన కంతకున్ । భయమును మూర్ఛయుం గదురఁ బా
దయుగంబునఁ దాచుచున్ శిరో।చ్చయములు కంఠముల్గాలికి సారెనుఁ ద్రొ
క్కుచుఁ బాఱుచు న్మహా। భయదవిధిం జరించు నెడ భౌద్ధుల నేకులు చచ్చి
రయ్యెడన్ ॥౨౬౮॥ చ॥ గజములు చచ్చె గుఱ్ఱములు కాలునివీటికిఁ జేరెఁ
దేరులున్। రజముఖభూమిలోఁ గలసె రాహుతులందఱు మందభీతితో। గజి
బిజియై రిపై నిపలు ప్రంద సముల్సెల గంగఁ బాఱుచున్। గజముల యట్లు కూల
గను గుంభినిఁ బీనుఁగుపెంటలై తగెన్॥ మఱియు ॥౨౬౯॥ సీ॥ కల్కి నిగొట్టి
నకారణంబునఁ జేసె కడుకోపమునఁ గాఁకికడిఁది మెఱయ। గర్గ్యుండనేకుల
ఘనసత్త్వ లీలుజం పె భర్గ్యుడు పదివేలఁ బట్టుమగల। గూల్చె విశాలుండు

గోట్టానకోటులబలులఁ దాహుతులనుబలముమెఱయ। విశసించెనిరువదివే
లయోధులనుక్కుచెఱచివిశాఖుఁడక్షీణబలుఁడు॥గీ॥ నయుతభటులనుమా
యించెనావిశాలుఁ। డాత్మపుత్రులతోఁగూడియదటుమీఱి। గవియుబ్రా
జ్ఞుండుజినసైన్యగణము నెల్ల। యుద్ధభూమికిబలివెట్టెరిద్ధగతిని ॥౨౭౧॥ చం॥
వెడనగవంకురింప జినుఁ విష్ణుఁడుగాంచి మహోగ్రవృత్తితోఁ।నడరుచు
నోరిమూఁకనిలు మిగ్గిలిక న్భవదీయకాయమిం। వడిగలబాణజాలములఁ బ్ర
చ్ఛిన్నగాఁ బ్రేమాహముల్ దినఁ। గడువడిఁ జేయుదిప్పుడని కార్ముకముద్ధతి
నెక్కుపెట్టఁగన్॥౨౭౨॥చం॥జినుఁడుగడంగియంపజడిశీఘ్రగతింగురియిం
పవిష్ణుఁడా। ననుఁ సఁగెంపుదోఁప బలునారసముల్విగుడించి పైపయిం।
డినమణియుల్లసత్కిరణదీప్తిహిమంబడఁగించుకైవడిన్। ఘనతరశస్త్రబా
ణతతిఁ గొవ్వడఁజేసెచెలంగియుల్లసన్॥౨౭౩॥చం॥ అశుభశుభాత్మకంబు
లగునట్టిఫలంబులనిచ్చుకర్తయో। బ్రశమితునిన్నుఁ జేయుదునుబంధువుల
న్సుతులన్సుహృత్తులన్। గ్రుశతనువారముంగనుటకుగ్రమునీకిఁకనోరిదుర్గ
తీ। యశనికఁ దొరంమచ్ఛరపరాగ్నికినాహుతియౌనుసీయొడల్ ॥౨౭౪॥వ॥ అ
నిసఁగల్కినిఁజూచి బౌద్ధకులజుండత్యుద్ధతిన్నవ్వుచున్। పినుమీఁదైవమదృ
శ్యమంద్రుభవదుర్వేలాగమజ్ఞుల్ వృథా। కనుఁగొంటిన్నినుమీఁమతంబులు
మనఃకాలుష్యసంపాదనం। బున సాహ్యంబులుగావె బౌద్ధులము మీఁ
బూమెల్విచారింపమే॥౨౭౫॥వ॥ మఱియుబౌద్ధులుప్రత్యక్షవాదులుగాని
యప్రత్యక్షవాదులుగారు నీవుప్రత్యక్షంబుగఁగనంబడియెదవు అదియు
నుంగాక శుభాశుభకర్మఫలప్రదంబగుదైవంబునేన యంటివి ఇదెనీ
యెదురనున్నారిము బాణపరంపరలంబ అపిప్రాణంబులుగొనియెదనంటివి
బౌద్ధదేవుండునిన్నూరకపిడుచునే ఏలయీవట్టిప్రల్లదంబులు చాలుచాలు
నిలుపుము॥౨౭౬॥సీ॥ మాత్రేయుకంబుతోమహితశరంబులుడాకినీదేహ
విదారణంబు। సేయునందాఁక నీవాయుమాటలు సెల్లునని జినుండాగ్నేయ
మస్త్రమెత్తి। గ్రమునగా [illegible] వల్లాన్చినఁ గల్కి పైఁ గోపంబు

గమరజినుఁడు । వాయవ్యపార్జన్యవహ్నితబ్రహ్మాస్త్రగణముఁ బ్రయోగింపఁగ
ల్గి_యొకటి॥గీ॥ కేగుదెంచియుపియు నేపుదక్కుచురూపు। చెడియె నూషర
మునవిడినబీజ। వితతియట్లు సాధువిద్వేషమూహారి। భక్తి నణఁగఁ జేయుభం
గినపుడు॥ ౨౭౭॥గీ॥ అంతఁగుప్పించి యురికియయ్యంబుజాక్షుఁ। డతనితలవ
ట్టిత్రిగిచిన్న నవనిమీఁదఁ। ద్రెళ్లికోపంబుతోడనాదేవుకొప్పు। పట్టియిలకీడ్చెజి
నుఁడునుబలము మెఱయ॥ ౨౭౮॥వ॥ ఇట్లిరువురును॥గీ॥ భూమిపైఁబోరలుచుఁ
గొంతప్రొద్దు పెనఁగి। లేచి వేగఁగచాక చిపిఁకఁబోరి। బాహుయుద్ధంబుచేసిరి
బలము మెఱయ । గజములొండొంటితోఁబోరుకరణిదోఁప ॥ ౨౭౯॥గీ॥
వీకఁజాణూరుఁడునుయదువిభుఁడుబోరు। రిత్రిఁబోరిరి గొంత సేపాతతగతి।
సంమగలిగ పదాహతి నడఁచెజినునిఁ। బృథుకటీతటివిఘుగంగి బిట్టుగనలి॥
౨౮౦॥క॥ మదసామజపటుతరకర। విదళితమాతుంగ తాళవిటపివడుక్రియన్।
గదనోర్వీఁబడియెజినుఁడు। న్మదహరిపదనిహతుఁడగుచు మహియెద్రువం
గన్॥ ౨౮౧॥ వ॥ ఇట్లుజినుండు కదనంబునంగూలుటయుఁగడీయ్యపైనికులు
హాహాకారంబులు సేయుచుంబరువులిడిరిమఱియుంగల్కి_పైనికులగువిప్రు
లుసంతసంబుననుప్పొంగుచు సింహనాదంబులుగావించిరి. అంతనాజినుని
యన్నయగుశుద్ధోదనుండు సహోదరునిచావునకుంగినలుచు నార్పులు
పెడబొబ్బలునుం జెలంగఁగ దాపాణి యొకల్కిం జంపనలిశ్వరితగలింబరతే
రఁగవియునాతనినడుమనిరోధించిబాణవర్షంబులనొప్పించి లానునుగడఁ
గొనిపాదచారియైనిలిచె. నప్పుడు వారిరువురునుంగడంగి॥ ౨౮౨॥క॥ విదితో
రుదంతిముల్మక్రియ। నెమరెదురై చూచువారికేర్పడుమహా। గరలుగొని
పోరఁదొడఁగిరి। మదగజరాజములు రెండుమార్కొనురీతిన్॥ ౨౮౩॥క॥ గు
రుగదచేశుద్ధోదన। కరకలితంబై నగటనుఖండించి వెసన్। పరునురముసుగవి
పొడిచిన। సరగున బొద్ధుండువడియెచచ్చినరీతిన్॥ ౨౮౪॥ గీ॥ దేహమె
త్తిఁగి వాఁడుదీప్తరోషాగ్నియై వేఱుగుదియఁబొడ చెవిద్ఘనన్న। నతఁడువి
హ్వలేంద్రియతమీఱుస్థాణువు। రీతినుండెఁపడవురిమ్మవట్టి ॥ ౨౮౫॥ కం॥ అ

పృథురదంబులాయరి నప్పుట్టునఁ జుట్టుముట్టినంతటఁ బౌద్ధుం। డుప్పరవీథికెగ
సిచనె। నప్పగతుర చేతఁ జిక్కక తిరయ మొప్పన్ ॥ ౮౯౬ ॥ వ ॥ ఇట్లు చనిశుద్ధో
దనుం డుమఱియు బౌద్ధబలంబుల కగ్రగణ్యులగు వారలు గొలువ మ్లేచ్ఛసేనా
సమూహసహితుండై మొక్కమాయను ముందిడుకొని వచ్చిన నప్పుడు ॥ ౮౯౭ ॥
సీ ॥ సకలశస్త్రాస్త్రాదిసాధనంబులు సృష్టి సేయుచుండెడి మహామాయమ
మరి। నాతతమృగరాజకేతనాశ్రయమైన రథమాకషంబంటి రాయు మిండఁ।
గాకగృధ్రగణంబు కదియ షడ్వర్గము ల్సేవింప గుణమయ భావ మొప్పఁ। బ
లుదెఱంగుల మాలు ఖామినీరూపముల్ ప్రకటింపఁ జేసెడి బౌద్ధమాయ ॥
గీ ॥ యెదురఁ గానిపింప హృదయసారము డక్కి। కల్కి సేన లెల్లఁ గరధృ
తాస్త్ర। సమితి జారిపోవ సకలంబు నేమఱి। నిలిచె బొమ్మలట్లు నిశ్చలముగ ॥
౮౯౮ ॥ మ ॥ ప్రతిమాకారముఁ బొందినిల్వఁబడఁగా భ్రాత్రాదులున్గల్కి
యా। శ్రీకలంగా నదదంతరంబునకురా శ్రీరూపమౌమాయ తాత్పతియై
యొప్పు మురారి సేసురమునం దన్నీస్వరూపంబుతోఁ। గ్రుతసన్మందిరయవ్యో
నిజ్జరవహిల్ కేౖంపఁగాఁ బేర్మితోన్ ॥ ౮౯౯ ॥ శా ॥ అంతన్ బౌద్ధులు మాయఁ
గానక వడిన్ హాహావిరావంబులున్। సంతప్తాత్ములునశ్రులోచనములున్
సంవేగము ల్గ్రోపఁగాఁ। జింతం బొందుచు నేడ్చిరందఱు నవిచ్ఛిన్నంబుగా
నయ్యయో। నంతం బందెను మాయ హాయనుచు నస్త్రాస్త్రసందోహము
లై ॥ ౯౦౦ ॥ గీ ॥ కల్కి బంధులపైఁ గృపాకలితదృష్టిఁ। బఱపి వారల బ్రతికించి
భద్రయశుఁడు। శాంతరమగు ఖడ్గంబుఁ జేతఁ బూని। గుఱ్ఱమెక్కి తురుష్కులఁ
గూల్చఁగడఁగె ॥ ౯౦౧ ॥ చం ॥ తురగము నెక్కి ఖడ్గమును దోరపుచాపము పట్టి
కేడెమున్। శరములు బూని హస్తకవచంబులు దాల్చి యభేద్యమైనయా।
హరివరలబ్ధసత్కవచమంచితరీతి ధరించి శౌర్యవి। స్ఫురణము మీఱు కల్కిఁ
గని స్రుక్కిరి బౌద్ధులు భీతినొందుచున్ ॥ ౯౦౨ ॥ మ ॥ అతులోత్సాహము
తోఁ దురుష్కకులసంహారంబు సేయన్మహో। ద్ధతమౌ వీరరసంబె మూ
ర్తిఁ గొని యీధాత్రీసురేంద్రోత్తమా। కృతినేతెంచెన నంగఁ దోఁచుచు

వడిఁ గీర్వాణగంధర్వసం । తతులు పొంగ మురారి ద్రుంచెనుమదోదగ్రారి
సైన్యంబులన్ ॥ ౧౯౩॥ చం॥ బలములఁ జేర్చికొంచు దృఢబాహుపరాక్రమ
విక్రమంబునన్ । గలన ననేకభంగుల నుగ్రాలుచు సాధుజనావనాదరం । బె
లయఁగఁ దోఁచు కల్కిఁ గమలేశుని హృత్కమలంబులోన నిస్తులమగు భ
క్తితోఁ దలఁతుఁ దోయదదేహుఁ బ్రలంబబాహునిన్ ॥ ౧౯౪॥ వ॥ ఇవ్విధం
బున శుకయోగీంద్రుండు మార్కండేయాదులకుఁ దెలిపెనని రోమహర్షణి
మహర్షుల కెఱింగించిన వారు ననంతరవృత్తాంతశ్రవణకౌతుకతరంగితాం
తఃకరణులై యుండ ॥ ౧౯౫॥

శా॥ సాహిత్యాసరభోజరాజ సురభూజత్యాగలక్ష్మీధరా।
బాహుస్ఫారబలాలిరేక విజితప్రత్యర్థిరాజ్యాదరా।
వాహిన్యావృతసాగరాంతరధరా వరిష్ణుశౌర్యోత్తరా।
స్వాహాకాముకతేజష్క్రమవిభాసంవ్యాప్తరోదోంతరా॥ ౧౯౬॥

కం॥ కరిరాజవరదపదయుగ। సరసీరుహాసక్తహృదయషట్చరణ మహా।
దరరక్షితశరణాగత। నిరుపమవిద్యావిశేషనిర్జితశేషా॥ ౧౯౭॥

మాలిని॥ ధనధనదసమానా దానవిద్యాసమానా।
వినమితరిపుమానా విశ్వపైత్రాభిమానా।
ఘనసుగుణవితానా కాంతిలక్ష్మీనిధానా।
వనధిసదృశసేనా వాంఛితార్థప్రదానా॥ ౧౯౮॥

ఇది శ్రీమదనగోపాలకృపాకటాక్షవీక్షాసమాసాదిత
కవితావైభవభారద్వాజసగోత్రపవిత్ర తిరుమలా
చార్యపుత్ర పెరుందేవీగర్భజన్మ చిలకపాటి
వేంకటరామానుజశర్మ ప్రణీతంబైన యుప
భాగవతంబును నాంధ్రకల్కిపురా
ణంబున ద్వితీయాశ్వాసము.
సంపూర్ణము.

శ్రీరస్తు.

ఆంధ్రకల్కిపురాణము.

తృతీయాశ్వాసము.

కం॥ శ్రీసుందరీమనోహర। వాసవవైశ్రవణతుల్య వర్ధితతేజా। నాసత్యరూపసారా। భాసురసాహిత్యభోజ పండితరాజా॥ ౧॥ వ॥ అవధరింపు మఖిలపురాణవ్యాఖ్యానప్రఖ్యాతసామర్థ్యుండగుసూతుండు శౌనకాది మహామునులంగని యిట్లుసెప్పందొడంగె॥ ౨॥ క॥ వనజాక్షుండాతుర కల। మునుకొని యేరీతిఁ గూల్చె మునివర సెప్పుమా। యన మార్కండేయా మల। కనియెను శుకమౌని హర్షమధికము గాఁగన్॥ ౩॥ చం॥ తురకలఁగూల్పఁగాఁగడఁగుతో యరుహాక్షునికి న్సహాయులై। పరుషశరాసము త్తపటు బాణపరంపరల న్మహోద్ధతిన్। శిరములనేలఁగూల్చుచరి సేనలనుక్కడఁగించి రప్పుడా। నరవరుఁడు న్సుమంత్ర, కవినందన, గార్గ్య, పిశాలు రేపునన్॥ ౪॥ శా॥ కాకాక్షుండు కపోతరోముఁడు మదాక్రాంతాత్ములై కృష్ణుఁడున్। కాకుండున్వేను వెంటరాఁగ బలము న్సర్వంబు శౌర్యంబు నుద్రేకం బందఁగఁ గల్కిసైనికులతో దీప్తాస్త్రసంక్షోభితా। నేకారాతివరూధినీభయసము న్మోషంబుగాఁ బోరినన్॥ ౫॥ కం॥ విరచితసురవిస్మయమై। హరిబాధానీకములకు నతిభీకరసెం। గరమెసఁగెఁ జాపమౌర్వీ। ఖరటంకృతిభీతభూతగణచండముగన్॥ ౬॥ వ॥ మఱియు నమ్మహారణంబున రథికులనురథికులును పదాతులనుపదాతులును గజారోహకులనుగజారోహకులును తుర

గాహూఢులనుమరగారూఢులునుం దాఁకి నిర్వక్రవిక్రమంబునం బోరం దొడంగిన ద్వంద్వయుద్ధంబయ్యె నిట్లితరేతరసేనాసముదయవీరభటనిశాతహేతితతిసంఘట్టనజనితజాజ్వల్యమానవిస్ఫులింగాభంగురతేజశ్ఛటానిరస్తనీరంధ్రరజఃపటలతమఃపుంజంబును వీరభటవిముక్తవిశిఖవినిపాతవినిర్భిన్నవికీర్ణనరపతికోటీరఘటితవజ్రమణిప్రభాభాసురాయమానంబును పదాతిగణప్రయుక్తకఠోరకుఠారధారాఖండితకరివరశిరోవిదళనజాతపటపటాత్కారభీతభూతభేతాళపలాయనప్రక్రమవిభీషణంబును సైనికశిరఃఖండనసరభసవిజృంభదాశ్వికచండతరదోర్దండమండలాగ్రభ్రమణపరిస్ఫురితఘళఘళత్కాంతిసంతానవిభ్రాంతవైమానికకామినీసందోహంబును భూతభేతాళశాకినీఢాకినీముఖపిశాచగణప్రవర్తితనర్తనకోలాహలారావభైరవంబును విఖండితనరాంగవికర్షణపరస్పరకలహాకుపితఘేరవవిరుతవిత్రాసకరంబును ధానుష్కకరకృతదారుణమౌర్వీటంకారప్రతిధ్వనితసమీపభూమిధరకందరంబును నై సంగరంబు ప్రవర్తిల్లిన నందు నరవరవ్రాతతనువిశీర్ణమేదఃకర్దమంబును వికీర్ణకేశశైవాలరాజివిరాజితంబును విలుఠత్తుంగతురంగసంఘాతమహాగ్రాహంబును పరిభ్రష్టకోదండతరంగపరంపరాపరీతంబును వినిహతమదగజఘటాకళేబరవ్రాత రోధోనిరోధంబును కరవాలధారావిదారితగజహయనరశిరఃకపాలకమఠకులవిలసితంబును విశీర్ణరథసంతాననిరంతరనౌకాశతోపేతంబును శూరజనబాహుదండమత్స్యకాండంబునగుచు రుధిరవాహినీసహస్రంబు మనస్విజనహర్షదాయకంబై ప్రవహింప నప్పుడు కల్కిసైనికులేపుమిగిలి యవనసైన్యంబుల పయిం గవిసి పేర్చి యార్చుచు నపరిమితశరపరంపరలం గప్పియు కుంతంబులం బొడిచియు గుదియల నడఁచియు గునుపంబుల పడియించియు కుఠారంబులం జీల్చియు ప్రాసంబుల మొత్తియు శూలంబుల నొత్తియు తురంగమాతంగశతాంగంబులు చూర్ణంబులు చేసియు భిండివాలంబుల నేసియు వజ్రముష్టులం బొడిచియు తర్జనభర్జనంబుల నొడిచియు సారథులం దెగ

టార్చియు మోరలుదెంచియు కంఠరంబులనొగిలించియు బాహువులం
దునియించియు దేహంబులముఱియించియు పాదంబులవిఱియించియు
నఖములనెడలించియు నురంగుల నగులనడంచియు విచిత్ర సంప్రహార
ప్రౌఢిమంజూప నేపుచెడి హతశేషులగుయవనవీరవరులు రజఃపటల
భస్మావకుంఠితంబులగు మొగంబులును విదీర్ణంబులగుకేశనిచయంబులును
గలిగి సన్యాసిసంఘంబుచందంబున ననివారితగతిం దిక్కులు పట్టిపాఱిరి
తక్కినవారు గొందఱు ప్రాణములిచ్చి మరలి మరలిచూచుచు నిలపయిఁద్రెళ్లు
చు లేచుచు హాహాకారంబులు సేయుచు సంగరరంగంబువదలి యవ్వలిడిరి

యవనకాంతలు కల్కిసైనికులనోడించుట

మఱియును॥ ౭॥ గీ॥ ఇట్లుయవనచమూనాథు లెల్ల వీర। బాణనిర్భిన్నస
ర్వాంగపటలులగుచు। లాఘ జాలకి పఱువిడి లమ్ము హతులు నొచ్చి ర
ప్పుడు మదిఁగని వెచ్చపెటుగ॥౮॥ క॥ వీరుతె నట్టికల్కియు సైనిక్యం ద్రు।
భటులు వారలడించుచు బలము మెఱయ। గ యు యవనమహాని గా
యగేహాముల నిరోధించి సాంగ మూహముం ను గా। క ౦॥ పరుపు వెస
ముద్గరముల। మహామాడు మఁగిం తలతిలనొప్పించుచుం వెల్లువపు యవ
నులం జంపిరి। కలకలిపెట్టుచు మహాగ్ర... భ యక్॥ ౧౦॥ శా॥
అంత న్మ్లేచ్ఛచమూపతి ప్రవరభార్యల్ ప్రస్ఫురల్లోకపమ। గ్రాంతప్రక్రియఁ
గల్కిసైనికుల వేపట్టంచి ఖడ్గంబులుఁ। గుంతంబులు ముసలంబులుఁ। పరిఘ
ము ల్గొంచాత్మభర్తృవ్యథా। సంతాపంబులు మంగ ఘోరసమర స్థైర్యం
బుదీపింపఁగన్॥౧౧॥ మ। మహాకుంభీంద్రము లుత్తమాశ్వములు భీమంబైన
పక్షివ్రజం। బు దనం ప్రతిమానహాటకరథంబుల్ గార్దభంబుల్ స్ఫుర।
త్కదనప్రౌఢమహోష్ట్రముల్ వృషభముల్ కాయసాకారంభీ। తిద
మామాహిషవర్గమెక్కికొని యుద్ధప్రోద్ధురదోర్వ్యల్ల॥౧౨॥ చం॥ కలనపు
సొమ్ములంగములరాజిల బొండళముల్ ధరించియు। న్నతిధనురాదిసాధనస
నాథకరాంబుజలై రయంబున। తలకటంతటనికట వ్యస్తదీర్ఘవినీల వే-

కల్ । మతికిముదంబుఁ గూర్పనలమానినులందఱు గుంపులై రొగిన్ ॥౧౩॥
వ॥ అందు॥ కం॥ అందఱు విద్యుల్లతికా। సుందరతర దేహ లుదితశుక కలవాణు
ల్ । మందరపీవరతరకుచ, లిందిందిరచికురనికరలిభవరయానల్ ॥౧౪॥ చం॥
పరమపతివ్రతల్ మగలఁ బాసిన ప్రోషితభర్తృకాబలల్ । తరుణులు రూప
సంపదల దైవతకాంతల మీఱు భామలున్। వరసువిలాసలాలసలు వైభవ
భోగకళాధురంధరల్ । సరసవచశ్చమత్కృతులు స్వైరిణులుం జలమార
నెక్కుడై ॥౧౫॥ కం॥ అతికామంబునఁ దమతమ। పతుల న్వెనువెంటఁ గొను
చుఁ బటుతరగుణటం। కృతులం దిక్చక్రములు। నృతములుగాఁ జేయుచధిక వీ
ర్యము మెరయన్ ॥౧౬॥ క॥ బాలురవృద్ధులరోగుల। వాలాయముతోడ నిండ్ల
వాకిళులఁ దా। మోలిగఁ గావలియిడి యా। లోలాక్షులు కల్కిసుభటలో
కముతోడన్ ॥౧౭॥ క॥ తలపడి బాణచయంబులఁ। దలలందఱు గుచునుగుం
తతతులఁ బొడుచుచున్। జలజాక్షభటుల యవనీ। జలజాక్షులు గలఁచి రపు
డు చలమున బలిమిన్ ॥ ౧౮॥ గీ॥ తొలుత వాలారుచూపుల న్దూపుగముల ।
ధైర్యకవచంబు సించి నతెలిరుఁ బోండ్లు । పిదపఁ గ్రొవ్వాఁడి నారాచబృంద
ములను। భటులతనువులు భేదించి ప్రబలుటరుదె॥ ౧౯॥ మ॥ యవనీదీర్ఘక
టాక్షశాతవిశిఖాభ్యాసాదితాత్మోరుధై। ర్యవినాశుల్ జలజాక్షసైనికభటు
ల్ రాజత్తదీయాశుగో। ద్భవపీడావిషహస్వదేహులయి విత్రాసంబుతో
వేగత। ద్భవనత్మాతల రోధముల్ వదలి యాపన్మోక్షులంగాం చుచున్ ॥౨౦॥
చం॥ అరుదయి తోఁచు నా జలరుహాస్యల ముద్దులుగుల్కు మోములన్। సర
సవచోవిలాసములఁ జక్కనిచిక్కనిగబ్బిగుబ్బలన్। వరతనుకాంతి పై ఖరుల
వన్నెలు గుల్కుడు లేఁతనవ్వులన్। గరము మనంబు సొచ్చుటయుఁ గాముని
లం ప్రహరింప లేకొగిన్ ॥౨౧॥ సీ॥ కులుకుగుత్తంపుచన్నుబ్బులఁ గం చెలల్బిగి
యించి కట్టిన సొగసుఁ జూచి। యూర్ధోరుకముల పైనపఘుళించు మెఱుంగుతుల
కించు రుట పుఁ బెందొడలు సూచి । కాసె లు బిగియించి కట్టినను లేఁతనడు
ములబల్ నకనకలు సూచి । మదనమోహనవిద్య లెదలకుఁ గఱపెడితళుకు

వాల్చూపులకులుకుఁజూచి॥గీ॥యవనకాంతామణులరూపయౌవనములు।
వాఁగడిరేకానిధనువులఁబూన్చిబాణ। గణముబఱపంగలేరైరిఘనతదక్కి।
మురహరుని సైనికులు చంద్రముఖులమీఁద॥౨౨॥ మ॥ అపుడాయబ్జపలో
చనామణులుక్రోధాయత్తలై ప్రేల్చిడిన్। స్వపతిప్రాణహరాచ్యుతోద్ధత
మహాసైన్యంబునందుం గృపా। కృపణత్వంబు సెలంగ దేహములపైఁగీలా
లధారాసరి। తీ(క్ష్ణ) పజాగ్రత్సునిశాతబాణములవిక్షేపించిరక్షీణతన్ ॥౨౩॥
చం॥ హరిభటులాయహార్యకుచలందఱు నొక్కటై పయింబయిం। బరపు
నిశాతబాణములపజ్జులచేనరప్రేతలైన యం। తరమును లేక దేహములదం
దడిమీఱుప్రణంబులొప్పఁగా। నరిగిరిపీఠిఁ గెల్వనసుపంచుఁదలంచుచునల్ల
నల్లనన్॥ ౨౪॥గీ॥ అట్లుకల్కిభటావళియరుగయవనస। కాంతలందఱుతము।
మించికౌతుకమున। ముద్దులీడుకొనిసగపులు మోములందుఁ। గ్రాలఁగాంతు
లఁగౌఁగిళ్లఁగదియఁజేర్చి॥౨౫॥ చ॥ పచములనొత్తియకుటిలకుంతలలం
దఱునాదరంబునన్। విచికిలపుష్పకోమలతవిభ్రమితెక్కున దేహయష్టుల।
న్సచకితరీతిఁగాంతులనుసస్మితితోఁగదియించిచిత్తను। ప్రచురితబాణపాత
కృతబాధఁదొలంగఁగజేసిరాదటన్॥౨౬॥ గీ॥ మొగ్గరంబులుదీర్చియామ
గుదలపుడు। బతులఁదమ వెన్కనిల్వఁగాఁబంపి సర్వ। సాధనంబులు గైకొని
సంగరమున। సుస్ముఖతమీఱనిలిచిరియుద్ధభూమి॥౨౭॥కం॥ కల్కిభటులంత

కల్కిమూర్తి యవనకాంతలంగానవచ్చుట.

యవనుల। ముల్కలచేఁజేవదక్కి మొగ్గరములలోఁ। ఝల్కఁదనంబొం
దుటయును। కల్కికిఁజెప్పిరితురుష్కకాంతలచేసల్॥౨౮॥ చం॥ అదివిని
యామురారిమదినచ్చెరుపందుచుమ్లేచ్ఛకామినుల్। కదనజయంబుఁగాం
చుటకుఁగాలభటప్రతిమానయోధులీ। యదనుననోడిపాఱుటకునాత్మనొ
కించుకసిగ్గుకోపముం। బొదలఁగఁదత్కథల్దలఁచి బుష్పసుగంధులఁజూచు
వేడుకన్॥౨౯॥ చ॥ సకలచమూసమూహములుసాగిపిఱుందనవచ్చుచుం
డఁగా। ప్రకటితరీతినగ్రజులుబందుగులుందనుజుట్టిరాఁగఁ దా। నొకరథ

మెక్కి వేగచేనియోధవరేణ్యుఁడుగాంచె యావనీ। ప్రకరములంధృతోరు కరభాస్వరఖడ్గధనుర్వరంబులన్॥ ౩౦॥ చం॥ సకలమహాగ్రచాపశరసాధనముల్ ధరియించివ్యూహముల్। సుకరముగానమర్చుచునుసొంపుగసంగర కాంక్షలాత్మలోఁ। బకటితరీతిఁబర్వఁబరరాజనిభాస్యలుకల్కినైనిక । ప్రకరముఁదాఁకఁగాహరియుభామలతోనిటుపల్కనవ్వుచున్॥౩౧॥ ఉ॥బాలికలార నేఁబలుకుపల్కులు ప్రీతివినుండుసంగరో। ద్వేలమనోరథంబులనువేగమెవాయుఁడుసేమమబ్బుమీ। లీలలఁగాంచనెప్పుడునులిప్సల నుందెడిఘోరకోటికిం।బోలునెయుద్ధముల్సలుపఁబూనిమిమున్వధియింపఁజూచుటల్॥౩౨॥మ॥అనుఁగుందోయ్యలులాడుకొంచుఁబరిహాసార్థంబుగా

కల్కిమూర్తియువనకాంతలతోసంభాషించుట.

గీ॥ గార్గ్యభర్గ్యవిశాలాదిఘనులు గడఁగి। బర్బరనిషాదపుల్కసపటలమైన।
తతులశిరముల నెడలేక ధరణి నెల్లఁ। గప్పిరుక్కునఁ జెలరేఁగి కడిమి మెర
య॥ ౮౬॥ గీ॥ ఇట్లు విజయంబు చేకొని యిందిరేశుఁ। డచటు వాసి
సహాయులతో నఖిలరాజ। వరులు గొలువంగ భల్లాటపురముఁ గెలువఁ।
బోయె నమరేంద్రవైభవస్ఫూర్తితోడ॥ ౮౭॥ కం॥ అని మార్కండే
యాదులు। తను దెల్పెను సుకథనంగఁ గుతుకముతోడన్। మునివర్యు
లు వినియలరుచు। ఘనవిస్మితిఁ బొంగుచుండఁగాఁ గడుభక్తిన్॥ ౮౮॥

శా॥ శ్రీనారాయణమంత్రరత్నజపసంసిద్ధాత్మసంతోషదా।
జ్ఞానానందమయస్వరూపకమలాజానిస్థితిప్రత్యయా।
నానాదేశనృపాలమౌళివిలసన్మాణిక్యేంద్రనీలప్రభా।
నూనశ్రీవృతపాదపంకజయుగా నుప్రాణితారిప్రియా॥ ౮౯॥

కం॥ శ్రీరామానుజపదయుగ। సారసభృంగాయమానసరసహృదయల।
క్ష్మీరమణప్రియసేవా। దారజగన్నాథనాయధన్యకుమారా॥ ౯౦॥

మాలిని॥ విమలచరితలక్ష్మీవేంకమాంబాసుపుత్రా।
శమదమగుణసత్యాచారసంపత్పవిత్రా।
సుమహితభుజసాలాశోభితశ్రీవిశాలా।
శమితహితజనార్తిసాధుమార్గానువర్తీ॥ ౯౧॥

ఇది శ్రీమదనగోపాలకృపాకటాక్షవిశేషసమాసాదిత
కవితావైభవభారద్వాజసగోత్రపవిత్రతిరుమలా
చార్యపుత్ర పెద్దదేశికేంద్రజన్మ చిలకపాటి
వేంకటరామానుజశర్మప్రణీతంబైన యుప
భాగవతంబను నాంధ్రకల్కిపురా
ణంబునఁ దృతీయాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

ఆంధ్రకల్కిపురాణము.

చతుర్థాశ్వాసము.

కం॥ శ్రీరామజగన్నాథ। త్స్మారమణకుమారతిలకసర్వారిధరా। దారశ్రీకాంతాకర। సారససంగ్రహణధీరశౌర్యోదారా॥ ౧॥ వ॥ అవధరింపుము ట్లుమానివరులగు శౌనకాదులం గనిసూతసుతుండిట్లనియె నవ్విధంబునం గరుడగమన కథాసంశ్రవణోత్సుకితాంతరంగులగు మార్కండేయాది తాపసవర్యులం గాంచి యాపరమహంసుండగు శుకమునివతంసుండు చెప్పందొడంగె॥ ౨॥ శా॥ పాకారిప్రతిమప్రభావుఁడగు నాపద్మాక్షుఁడత్యుగ్రసేనాకాంతుల్దనుఁగొల్వఁ దూర్యములు నానందంబుగా మ్రోయశ। య్యాకర్ణాఖ్యులఁగూడి వేగచనెనత్యంతప్రభావాఢ్యుఁడై। శ్రీకాంతుండమృతాశనప్రతతితో సేనానిచందంబునన్॥ ౩॥ ఉ॥ పాటితశాత్రవుండయినపంక

కల్కిమూర్తి శశిధ్వజులకు యుద్ధంబు జరుగుట.

జనాభుఁడు కల్కిమూర్తి భ। ల్లాటపురంబు సేరెజయలాలితఖడ్గముఁ గేలఁ బూనుచున్। ఘోటకమెక్కి యాత్మభటకోటులు గొల్వఁగ దిగ్జయత్వరా। స్ఫోటితమానసుండగుచు శూరసమూహము సంస్తుతింపఁగన్॥ శా॥ ఆభల్లాటపురీశ్వరుండు సమరాయత్తుండు చానైజగ। క్షోభంబొప్పఁగ నాత్మసైనికులనత్యుగ్రోరువీర్యత్వరా। శ్రీభద్రాత్ములఁ జేర్చికొంచు వడినా శ్రీకాంతుతోఁ బోరఁగా। సాభిప్రాయతఁ జెందె శ్రీహరిమదిన్ ధ్యానించె సద్భక్తితోన్॥

౫ । చం ॥ అతఁడు శశిధ్వజాఖ్యుఁడు గజాయుత దేహబలుండు యోగి
శ్రీపతిచరణాంబుజాతయుగభక్తివిశేషవశీకృతాత్ముఁడా । తతనిగమాంత
వేది బలచారణగర్వహతారికల్కితో । నతులితరీతిసంగరమునబ్బెనటం
చుముదంబునం దనర్చుఁ॥ ౬॥చం॥ పులకలెసంగ దేహమునఁ బుణ్యమువండె
నటంచు నెంచుచుఁ । కలుషములెల్లనీదినముకంజదళాక్షునిఁజూడఁబా
యుడు। గ్గలితభవంబుదీరుసుకరంబుగనంచుఁ దలంచినృత్తముం। లలనకుఁ
దెల్పఁగోరియవిలంబముగాఁ జనెదేవియింటికిఁ ॥ ౭ ॥చం॥ చనితనకాం
తతోడఁగలసంగతులన్నియుఁ దెల్పినప్పుడా। జనపతివల్లభామణిసుశాం
తయనారతభక్తిభావనా । సునియతశ్రీహరివ్రతవిశోభితయాత్మమనో
నుకూలుఁడై । యనఘతమీఁబునాత్మపతికల్లననిట్లనియెన్వినమ్రయై॥ ౮॥
చం॥దయితజగన్నివాసుఁడువిధాత్రుముఖాఖిలదేవపూజ్యుఁడాతఁడే । శయనిల
యుండు భక్తజనసంతతిసంతతరక్షణాదర । ప్రయతనతత్పరుండతఁడు
భక్తుఁడవీవుమహాత్మయిప్పుడిమ్మెయినతనిన్వరంబులనమేయమునొంచఁగఁ
బూనుమొప్పనే॥ ౯॥ చం॥ అతులితభక్తిభావమునసంబుజపత్రములన్సు
మంబులఁ।సతతముబూజసల్పితిపసారసనేత్రునిపాదపద్మముల్। గలియ
తఁడేకపాయనివికల్పములేకయునన్నియుండియు । గలినిపుడాతనింబగ
తుఁగాఁదలపోయుచుఁబోరఁబాడియే॥౧౦॥ వ॥అనిపలికివినయవినమితము
ఖపంకజయైనిలుచున్నయయ్యెలనాగఁగాంచి శశిధ్వజుండిట్లనియె ॥
౧౧॥ చం॥జలజదళాక్షి యీవిధిప్రజాపతినిర్మితమైనధర్మమీ। యిలనఖిల
క్షమాపతులకింతకుమేలగుధర్మమొండులే। దలఘుతశిష్యుఁడున్సురుఁడు
నై ననుబోరుటధర్మమాజిలోఁ । బలుమరునట్లుగాననికఁ బంకజనేత్రుని
తోడఁబోరెదఁ॥ ౧౨॥ఉ॥ రాజుజయంబుఁగొన్నసుధరాతలమేలెడుసౌ
ఖ్యమొందుఁదా । నోజయడంగుచున్మరణమొందినస్వర్గసుఖంబుఁగాంచు
నట్లాజిజయంబదైనమృతియైననుశ్రేయమెరాజకోటికిఁ । రాజితపూర్ణ
చంద్రసుమరాళయశఃపరిపాటిపేటికిఁ ॥౧౩॥ కం॥అనిపల్కి నజనపతికా।

వనజేక్షణయిట్టులని యెవసుధాధిపనే। మనమున సంశయపడియెద। ననురా
గముతోడఁ బాపుమయ్యా దివేద్యక్॥ ౧౪॥ ఉ॥ భూపతిభావమున్స్మరవిభూ
తియు దుర్విషయానురాగసం। ప్రాపితనీచభావులకుఁ బ్రార్థితమైతగుఁగా
కయెల్లచో। శ్రీపతిపాదపద్మయుగచింతనసాధుతరామృతోజ్జ్వలా। లాప
నిరస్తసంసృతివిలాసులకేలధరాతలేశ్వరా॥ ౧౫॥ ఉ॥ ఈవృతదీయసేవకుఁ
డవీశుఁడతండు నునీవు కానునా। భావములేనివాఁడవు విభావితమోక్షఫల
ప్రదాతయా। శ్రీవనితావిభుండు బుధసేవధియాతని తోడియుష్టచ। ర్యావి
ధిగాఢమోహమని రాజకులోత్తమ సెప్పనొప్పదే॥ ౧౬॥ వ॥ అనిన శశిధ్వ
జుండిట్లనియె॥ ౧౭॥ సీ॥ అతివరో వినుముద్వంద్వాళితుఁడగు పరమాత్మకు
ద్వంద్వంబులయ్యోనేని। సేవ్యసేవకభావసిద్ధించుచుండును హరికి దేహావేశ
మయినయపుడు। లీలార్థమేకదా హేలావతీమణి సేవ సేయుటయట్లు సెల్లు
నాకు। నతనికిఁ జెల్లు దేహావేశమైనపోఁ గామాదిమాయాంగగణము లెల్ల॥
గీ॥ నట్లు విషయాములనుగల్గుటబ్బురంబె। బ్రహ్మమగునప్పు బ్రహ్మతఁబడసి దే
హ। ధారియగునప్పు దేహిత్వధర్మమొందు। భేదమతి లేసి సేవకబృందమెపు
డు॥ ౧౮॥ గీ॥ సేవ్యునికి జన్మలయములు సెల్లునట్లు। సేవకునికిని జెల్లును సేవకత
యు। సేవ్యతయు విష్ణుమాయఁగాఁ జెలఁగునిదియు। కలుగఁ జేయును దాఁద్రి
వర్గమును బేర్మి॥ ౧౯॥ కం॥ ఇది యేద్వైతాద్వైత। ప్రదమగు చేష్టావిశేషఫ
క్కియయితగుక్। హృదయమునఁ బొగడుచును హరిఁ। గదనంబుననతనికృ
పనుగాంచెద నెలఁతా॥ ౨౦॥ గీ॥ నీకునిది సెల్లనచ్చితి నెమ్మి నిచట। కిప్పుడు నే
నాత్మజులతోడ సేగి కల్కి। తోడఁ బోరెద నీప్రనాశో యజాత్మునుఁ। బూజ సే
యుచునుండుము ప్పొప్పుఁబోఁడి॥ ౨౧॥ గీ॥ అనుచు శాంతయని యెనా నరనాథు
తో। నేఁగృతార్థనైతిని ప్పుడు నీదు। పరమపావనతత్వబంధురవాక్యముల్। విం
టినింక నేను గంటిఁ దెరువు॥ ౨౨॥ క॥ ఇహపరములరెండింటను। విహితంబ
యియుండునదియు విష్ణునియందుక్। నిహితమగుభక్తియోగమె। యహి
తదమనబాయుచుండు మదిమదిలోనక్॥ ౨౩॥ కం॥ అని వేడుచునతి చేసిన।

వని తామణిఁ గ్రుచ్చి యెత్తి వాంఛ దలిర్పఁగ | వనజాక్షు పాదయుగళము | మన మునఁ దలపోసి పులకమగ్న తనుండై ॥ ౨౪ ॥ గీ॥ మోము మోమునఁ జేరిచి ముద్దుగొంచుఁ | బోయి వచ్చెద నూరటఁ బొందు మనుచు | నతివ పీఠ్గాని సేనాసమన్వితుఁడయి | కల్కి సేనలఁదాఁకె వేగంబు మెఱయ ॥ ౨౫ ॥ శా॥ క్రూరా

కల్కిశశిధ్వజస్సైనికులకు జరిగిన ద్వంద్వయుద్ధము.

స్త్రీంధు శశిధ్వజుం డసురసఙ్ఘ్యవిస్మృష్టా హామ్నా దాము దో | స్సారుండై హరి సేనలం దఱిమి విస్ఫారోగ్ర నారాచదు | ర్వారాసారము లన్నదాతిభురంగ వ్రాతంబులం గూల్చి తా | నారూఢిస్స్ఫురి సంహరించె ముసునుశయ్యా శిష్ఠలం దాఁకినన్ ॥ ౨౬ ॥ గీ॥ సూర్యకేతుండు నాతనిసుతుఁడు కడఁక | మెఱవు నెదిరించి మెప్పించె మార్గణముల | విష్ణుధర్మాగ్రగణ్యుండు జిష్ణుసముఁడు | బాహుబలజితశత్రుభూపాలవరుఁడు ॥ ౨౭ ॥ ఉ॥ ఆతత బాహుసారగురుఁడాతని తమ్ముఁడు ధీరుఁడౌ బృహ | త్కేతుఁడు కోకిలస్వనుఁడు ధిక్కృతమన్మథరూపసంపదుం | డాతఁడు వైరి సేనపయి నంపజడిం గురిపించు మన్మహో | ద్ధతిదశౌర్యవిస్ఫురణఁ బెంపున మార్కొనె జంద్రవంశజుల్ ॥ ౨౮ ॥ ఉ॥ అంత శశిధ్వజుండు నుమురాంతకసైన్యముఁ జంపఁ బూనిదు | ర్దాంతపరాక్రమస్ఫురితదర్పముఁ జూపవిశాఖయూపుఁడు | త్యంతము కోపమెచ్చి మదహస్తిసమూహముఁ జోపుకొంచువి | క్రాంతతనద్గతిం జెఱచె భటరాజిను లింపఁగ నాతనిస్వనల్ ॥ ౨౯ ॥ గీ॥ మఱియు రథిరాశ్వభూపుఁడు మహితధనువుఁ | బూనిలఘుహస్తతాశక్తిఁ గానిపించు | చపుడె మర్కొనియె నురజస్యాంశుకునిమ | హాస్త్రశస్త్రాదిసాధనాభ్యాసగుణుఁడు ॥ ౩౦ ॥ వ॥ అదియునుం గాక భర్గ్యుండు శాస్త్రునితో నెదిరించి యుద్ధంబు సలిపె నప్పుడు సంకటసంరంభ చటులరథగజతురగపదాతిచరణ తలసంఘట్టనస్ఫుటితపుళింకటధరాతలసముద్ధూతంబగుచు గంధూళి చండకరమండలంబుఁ గప్పుటయు మహాంధకారంబు భూగగనాంతరాళంబు నావరించియుత్థిప్తకేతనాతపత్రచామరచ్ఛాయా సంచయంబులం గలసి నీరంధ్రంబై సైనికులకుం గన్నుమిన్ను దెలియనీయక భయావహంబుగా

నైసంగనయ్యిఱువాగులంగలవీరభటులితరేతరప్రహారంబులకుం గడంగి మోహరించిన భేరీపణవశంఖదుందుభివాద్యారావంబులును గజఘటా బృంహితంబులును రథచక్రనేమినిస్వనంబులును, పటుతరఘోటకపటల హేషావిశేషనిస్వనంబులును, వీరభటహుంకారవిరావంబులును, చండ తరచాపదండశింజినీటంకారశబ్దంబులును, చెదరినమూఁకలంబురికొల్పు కొనుచుండనుగనువాహనంబులనాయత్తపఱచుకొని కోత్తలసేయుమహా రథికులయాహ్వానరవంబులును బెఱసి దిశాగజంబులచెవులకుంజీదరపు ట్టింపుచు గోదనకుమారభీషణంబుగాఁగ నుద్దండరభసంబునందలపడి సైనికులుప్రచండంబులగు గదాదండంబులంబూని యొండొరులమోది యు, ఘోరతరంబులగుతోమరంబులంగొని తలలువగులనడిచియు, చ క్రంబులచేఁదనువులుచెక్కియు, శరంబులనురంబులుకంతలుచేసియు, కర వాలంబులంగొని యొడళ్లనఱపఱలుగావించియు, శస్త్రంబులంబ్రయో గించియు, రథకేతనంబులంద్రుంచియు, గ్రొద్దండ్లనటికియు, గొనపంబు లంబఱపియు, కుంతంబులంజఱపియు, కృపాణంబులనెఱపియు, ఘోట కఖురపుటంబులనుటిమియు, సురియలనురుమాడియు, నిట్లువివిధశౌర్య విజృంభణంబునూప నాథూపభూదేవసైన్యంబులయందు రోకటిపోటుల కుంబగిలినకుంభతటంబులంజెనటి చపలనిండుమొండెము ముత్తియంపుతం డంబులనంపడిమీఱుచు విభిన్నకాయంబులై కూలుశుండాలంబులును, క్రూరకరవాలధారాఖండితకంధరంబులును నారాచనికరసంకృత్తదేహం బులునై పొలియువాహంబులును, రథికులునిలయంబునొంద, నిహతసారథి కంబులై తొరలిపోవు తేరులును, కుంతసంతతినితాంతన్యూత శరీరులయి హుంకారంబులుసేయుచు స్ఫురితంబులగుహృదయంబులతోనిలాతలం బునంబడిబుడిబుడి నెత్తురులుగ్రక్కుచు నుకుఱచెడి ప్రమగ్గుపదాతులును నిరంతరంబుగఁగలయ నప్పుడుద్వేలకీలాలపూరంబులుజలంబులుగ, నికృ త్తశిరంబులగుసామజకళేబరంబులు తీరంబులుగ, ఖండితవీరభటకరచర

నాదములుజలచరంబులుగఁ, బాండురాతపత్త్రోత్క్షిప్తసమూహంబులు హం
సంబులుగ, వికీర్ణకేశపాశంబులుశైవాలంబులుగ,బలలహూటంబులుదీవు
లుగఁ,గీకసగణంబులుశంఖంబులుగ,మహానదులుప్రవర్తిల్లెనభూతభేతా
ళశాకినీఢాకినీ పిశాచాదివిహారంబులను, గోమాయువిరుతంబులను,
కంకగృధ్రోత్కలికలరవంబులను, సంగ్రామరంగంబు భయంకరంబయ్యె న
య్యెడ॥ ౩౦॥ మ॥ అవనీనాథునిపూన్కి దానుగధరాధ్యక్షేంద్రుడుర్వీధార్య
ేతువువిస్ఫూర్జితరోషవేగమున నుద్యూతాంశౌర్యాలు జే । భువనంబు
ల్వెగడొందమూర్ఛితములన్ ... నవ ... ప
ణధనుర్జ్యానాదచండంబుగ॥ ౩౧॥ ... శా
త।పిశిఖదశకంబుచేవ్యథావివశుఁజేయ।సూర్య ... ండులయకాలసూర్య
రీల।మండెపడిలేచిగడఁగొనిమహికిడిగ్గి। ౩౨॥ కం॥ ... నాతని।
తురగంబులఁజంపిరథమును ... దిండికడు ... కర
ముగనురముననుమోదెనునగిచేత॥ ౩౩॥ ... హారమున
కున్కురుభూపతిదాశలేకదు । ద్వారిపుమూర్ఛన ... ప్రవాలినప్పుడ
యొందులేరిపై ... బరిచియూతనిందొల ... త్సా
రథిశత్రుసైనికులుసంతసమందుచుఁబేర్చి ... హా
త్కేతుండునుదేవాప్పిన సేకవిధంబులు ...
శశాంకకులచంద్రుండునుచండభానుండుహిమ ... చా
పనిర్ముక్తఖరతరశరజాలంబులరూపుమాపి చేవగిలనా ... బులశత్రుగ
యురంబుఁబాడనేసిన నాజ్యాహుతి బజ్వలించు ... ను
ద్దీపితుండై యాశశిధ్వజకుమారుండు ॥ ౩౬॥ ... యే
యసోమకులుఁడు । మధ్యమాంగంబుననదానిమా ... ప్రమందినవ రిని
వేగనుప్పించిమించె।వాఁడికోలలదేహంబుగాడనేసె॥ ౩౭॥ చం॥ అగుణు
దివ్యచాపవరమాతఁడువేఱొకటందిహేమపుం। ఖపుచిలువాఁడికొల్లు
లునుగల్గినయమ్ములవేలసంఖ్యల॥ బరుషత ... బుఖ్యాఁ

సేననంతయుఁన్ । ధరఁబడఁగూల్చియావిభునిదారుణభల్లము చేతనొంచి
నన్॥ ౩౮॥గీ॥ కినిసి దేవాపియాతని ధనువు వ్రక్కచంద్రవిశిఖంబులను ద్రుం
చె సరవినతఁడు। పలుక వాలును గొని వైరివలని కేగిరి। రథ్యసారథులనుజంపి
ప్రబలియార్చె॥౩౯॥ గీ॥ చంపి తనపైకి నెగయు నా శత్రుఁ జూచి । వరలుకో
పంబుతోడ దేవాపియపుడు । కరతలాఘాతమున నొంచి కడఁగి వానిఁ। దిగి
చి బాహ్వంతరంబునఁ బిగియఁబట్టి॥ ౪౦॥ వ॥ బిట్టునలిపిన నారాకోపురుం
డు షోడశవత్సరుండును సుకుమారుండును నగుటం జేసి॥ ౪౧॥కం॥ కరిచేతినవ
మృణాళాం। కురముగతి నివ్వృదితుఁడగుచుఁ గూలెను మూర్ఛా। త్వరపైకొన
నలుగుడువడి । ధరనంతట నను జుపాటుఁ దాఁగాంచి వెసన్॥౪౨॥ కం॥సూ
ర్యధ్వజుఁ డేత్తెరనని। వార్యంబగు వజ్రముష్టి వట్టి ధరేశున్ । శౌర్యమునఁ బొడి
చెఁ దలపైఁ । గార్యము చెడి మూర్ఛ ధరణి కాంతుండొం దెన్॥౪౩॥ కం॥మ
నుజపతి మూర్ఛనందినఁ । గినిసి ధరాధీశు సేనఁ గీటడఁచి వెసన్। దనరథము
మీఁదనిడికొని । యనుజునిఁ గొనిచనియె విజయహర్షముతోడన్॥౪౪॥వ॥
మఱియునప్పుడు శశిధ్వజుండును॥౪౫॥ మ॥సర్వజగన్నివాసుఘను శ్యామల
సుందర దేహు లోకదృ । క్పర్వలసుప్రభున్ మణివిభాసుర చారుకిరీటును గ్వ
రా। ఖర్వధరాపనోదననకంజదళాక్షుఁ బ్రలంబబాహునిన్ । గుర్వతిపీనవ
క్షు రవికోటిసమప్రభుఁ బద్మనాభునిన్॥౪౬॥చం॥కృతయుగధర్మపూజితుని
గృష్ణుని సోదరయుక్తుఁ జూచి భూ । పతియతఁడాత్మహృత్కమలభావితవి
గ్రహాయుక్తుఁడౌట శ్రీ। పతియె యటంచు నెంచి యతిభక్తిమెయిన్హృదయం
బునందివే । నతులొనరించి వేడ్కనయనద్వయపూర్ణముదశ్రుపూరుఁడై॥

కల్కిశశిధ్వజులకు జరిగిన యుద్ధము.

౪౭॥ చం॥ అపుడు శశిధ్వజుండు పరమాత్ముని ధర్మకృతాదిపూజితున్। నృప
వరసోదరాదిబలనేతృసమూహసమావృతున్ధరా। ధ్యుపగత దివ్యఖడ్గముఁ బు
గుహాబాతసమానపరాక్రమోజ్జ్వలున్ । సఫరిజనుం హరిం గనివిసంభ్రముఁ
హై యని యెన్న సెబూన్నతిన్॥౪౮॥ చం॥ కమలదళాక్షురమ్ము వెసఁ గార్ముక

మెక్కడి యేయుమమ్మునా। యముఁగుఱిచేసినాపయిభయమ్మునినింపకునో
పవేనియీ।సమరముఖమ్ము వాసిబహుసంతమసాంధతఁగొన్న నామనః। క
మలగుహాంతరమ్మునసుఖమ్మునడాగుము భక్తవత్సలా॥౪౯॥ ఉ॥నిర్గుణనీగు
ణంబులను నెమ్మి నెఱింగెదనైత్యవిభావసం। సర్గము లేనినిన్ను బలుసంగర
మందువిభిన్నుఁ జేసెదన్। నిర్గతకామతన్వెలుఁగునీకుజయాపరమునర్థిం
తునో।యర్గళబాహ నిన్ను నసహాయుసహాయముఁగోరఁజేసెదన్॥౫౦॥ ఉ॥
నీవుపరాత్పరుండవని నెమ్మదినెంచుటకున్నదర్శనం। బీవరసంగరంబునన యే
ద్దేరమార్గణరాజి నేసినీ। భావమునందు మెప్పులువిభాసిలఁ జేయుటగాదె
తొల్లియా।భావజమర్దనుండునిను బాణచయంబులనువ్వఁజేయఁడే॥౫౧॥
చం॥అనినన్నృపతిపలుకులుల్లమునకత్యానందముం జేయఁగా। వనజా
క్షుండును లేఁతనవ్వొలయఁదాపత్రోపమానంబులౌ। సునిశాతాస్త్రత
తుల్యయుంబఱపనాశుంభత్ప్రతాపుండునా। నినిడాఁజేరకిసేయకాతనిప
యిన్నింపెన్నరనారాతముల్॥౫౨॥ గీ॥ ఆశశిధ్వజబాణవర్గాంతరమునఁ।
బర్వతమువోలె భాసిల్లెఁబద్మనాభుఁ। డప్పుడారాజునారాచహతినిజేసి। క
లిగె మెయినొంచెవేగనకాలమునను॥౫౩॥ ఉ॥కోపముహెచ్చికల్కినృ
పకుంజరుఁ డేయుమహాశుగంబులన్।రూపఱఁజేసె నావిభుఁడురుప్రతిభన్ప్ర
వనాస్త్రమేయఁగా।శ్రీపతి పర్వతాస్త్రమున శీఘ్రము దానినడంచిపావ
కం।బాపతిమీఁద నేసి జగమంతయుబిట్టుచలింపనార్చెఁగన్॥౫౪॥ ఉ॥వా
రుణమస్త్రముందొడిగి వల్లభుఁడాహుతభుఙ్మహాస్త్రమున్। వేరహితంబు
చేసియటువిష్ణునిపై భుజగాస్త్రమేయఁగా।సారసనేత్రుఁడాశుగశసంహృ
తినొందఁగఁజేసె దానినా। గారిశరంబు నేసిమదినందఁగమోదమునంది
చూడఁగన్॥౫౫॥ ఉ॥అంతయుగాంతకాలకుపితాంతకభీషణనాశశిధ్వజుం।
డెంతయుఁబ్రీకదేవతల కెల్లభయంకరమైతనర్పన।శ్రాంతతనీరజాతభవసా
యకమున్వడినేయఘోరవి।క్రాంతతసంహరించెహరి కంజభవాస్త్రము
చేతఁ బ్రేల్మిడిన్॥౫౬॥ సీ॥అంతవితథసముద్యములగుచువారు।సాధనంబులు

మానిదోస్సంగరంబు సలుపనొండొరుఁదాఁకిరిశక్తిమెఱయ నతిభయం
కరమదమత్తహస్తులట్లు॥ ౫౭॥ వ॥ ఇట్లిరువురునుం వలపడి యుద్దామకభ
సంబునం బెనంగుచు నేకామిషలోలుపంబులగు సింహంబుల పగిది విక్రమిం
చుచు బాహుయుద్ధంబు సలుపం దొడంగి పట్టియుం గిట్టియు పొడిచియు నడం
చియుఁ ద్రోచియుం దాఁచియు డాసియు వ్రేసియు జానుఘాతంబులను
గూర్పరప్రహారంబులను గరతలాభిఘాతంబులను జేయుచుఁ బరస్పరవిక్ర
మంబులకు మెచ్చుకొనుచు బాహూరుపీడనంబులొనరించుచుఁ గచాక
ర్షణ నఖదంతఘాతంబుల సరిగాఁ బెద్దయుం బ్రొద్దుపోర నప్పుడు తదీయభూ
పతనవేగంబునను చరణచంక్రమణసంరంభంబునను సర్వసర్వంసహయుం బి
ట్టదర సురలును మునులును లోకంబులకు భద్రంబుగావుతమని యాక్రోశిం
చిరి కొండొకసేపునకు మురాంతకుండు శశిధ్వజుం గదిసి యాతని యుర
స్థలంబతిగాఢతరంబగు కరతలప్రహారంబునం బగిలించినం బెలుచ నెత్తురు
గ్రక్కుచు నాతఁడు పుడమిపయిం బడిపడుట యొఱుంగం బడకయుండ నంత
నయోగసివజ్రకల్పంబులగు ముష్టినిహతుల నాహరిశిరంబు బెట్టిదంబుగన
డఁచిన ముకుందుండును సొమ్మసిలి యంతలోనన సంబళించుకొని యాతని ఫా
లంబఱచేతనడంచుటయు నంచకుంగినసి భల్లాటపురాధిపుండపటుతరం
బగు ముష్టిం బొడిచిన హరియు గాఢప్రహారప్రఘాతమహామూర్ఛాక్రాం
తుండై తూలియిలాతలంబునం గూలె నంతం గృతంబును ఘర్మించునతి
త్వరితంబుగ నాతని నెత్తుకొనిపోవ నుంకించుటయు శశిధ్వజుండు వారలందఱి
చితనకత్తుద్వయంబునని యీకించుకొని సొమ్మసిలియున్న వెన్ను నెత్తికొని తా
మ్ముమీఁద నిడుకొని తననగరు సేరం బ్రయత్నించి॥ ౫౮॥ చ॥ ఉరమునఁగ
ల్కినెత్తికొని యూర్జితశక్తిఁ గృతంబు ఘర్మనిర్ఝరితను కత్తుయుగ్మమున
సంకలి తొత్తులఁ జేసి పుత్రులా। ఘనకౌతలేలుల గెలువం ... నుత్పద
రంచునెంచియా। నరపతి వోయె మోదభరనవ్యవిలాసవశీకృతాత్ముఁడై॥
౫౯॥ చం॥ త్వరితగతిన్ శశిధ్వజుఁడు దాఁజని కాంచె సుశాంతసుందరిన్। సుగ

చిరవిష్ణుమందిరవిశోభితమధ్యధరాతలస్థితిన్ । విరచితవైష్ణవవ్రతనువిష్ణుప
దాంబుజసక్తమానసన్ । బరమపతివ్రతామణిని పావని వైష్ణవబృందసేవి
తన్ ॥ ౧౦ ॥ చ॥ తనుఁగని వైష్ణవీజనులు తామరసాక్షకథానులాపముల్ । గొ
నకొనినిల్చి వేగ తనకొమ్మ లిద్దఱొనసు నొస్తభక్తిచే । వినయవివేకధుర్యయయి
వేడుక మీఱ నెమస్కరింపఁగా । జనవిభుఁ డంతరంగమున నంత సమంచము
నాత్మఁ బత్నితోన్ ॥ ౧౧ ॥ వ॥ ఇట్లనియె ॥ క॥ తనుఁజేమంగెనవనజాక్షుని । సుమనఃప్రి
యుఁ దెచ్చి నీకుఁ జూపుదుననియో । సముచితముఁ జేయుఁగదఁగిరిఁ । కమలాక్షిరో
కొ... సందేగాహారి సృపచేన్ ॥ ౧౨ ॥ సు॥ వనజాతోద్భవముఖ్యసర్వసుమ
నోవర్గంబులే దేవునిన్ । గనలేరా సనకాదియోగిసుమనఃకంజంబులంబో
ల్చునా । వనజాక్షుం డుమదీయహస్తవశుఁడై వాంఛావిశేషంబునన్ । మన
లంబ్రోవఁగ వచ్చెనిచ్చటికి సద్భాగ్యంపుమాయీతనిన్ ॥ ౧౩ ॥ సీ॥ దివ్యరత్నప్ర
భాభవ్యమహాహయఘనకిరీటముఁ జలఁగెల్చువానిఁ । గటకాంగుళీయకగ్రై
వేయకాంచికాప్రముఖసుందరభూషణముల వానిఁ । గౌస్తుభోజ్వలితవక్షఃక
వాటంబునవైజయంతీమాలవరలువానిఁ । నాజానులంబివృత్తాయతపరిపీన
కమనీయబాహాయుగంబువానిఁ ॥ గీ॥ మోహనంబగు చిఱునవ్వుమోము వా
నిఁ । ధవళజలజాతపత్రనేత్రములవానిఁ । ధన్యకృతముల పైఁబడయుదనరువానిఁ ।
గల్గఁగనుఁగొంటి వేనవ్వు మలసయనా ॥ ౧౪ ॥ ఉ॥ సుందరమైన మోముబలు
సొంపులుగుల్కఁ జూడ మొలకనవ్వులొప్ప సంకేతంబును చేతనువునస్యాపయోజ
ద భేషణంబులన్ । బొందుగ నొంగాంచు మీపరమపూరుషు దివ్యశరీరలక్ష్మియుం
పొందఁగఁజేయు భ... జగామినీమణీ ॥ ౧౫ ॥ చ॥ తొలుతబ్ర
హ్మముఖార్థితుండగుచు నుండెడు పెద్దరాదేవుఁడై । లలనా భాగ్యపరాముతోఁ
జదివెనుల్లాసంబుగాపిన్యలన్ । బొలియించె... దినాదిబోధభృత నాపుంజం
బులన్ బద్మనా । లలితాంగిమఱి... లక్ష్మీధవుండే చెలీ ॥
౧౬ ॥ చం॥ అనినృపవర్యుఁ డిట్లుపరమాదరమారఁగఁ బల్కునంతలోఁ । దనువు
నఁ బుల్కలున్నయనతామరసంబుల మోదబాష్పముల్ । మనమునభక్తి

భావమును మానక పైపయిఁబర్వభక్తకుల్ । ఘనకృతధర్మయుక్తుఁడగు
కల్కికి మ్రొక్కిసుశాంతప్రీతితోన్ ॥ ౬౭ ॥ చం॥ హరిముఖచంద్రకాంతినయ
నాబ్జచకోరములాశఁగ్రోలఁద । త్స్ఫురుచిరమాగభీరతయుశోభనమైతగు
దేహలక్ష్మియున్ । గరముమనంబునన్ద్రవముగానెడబాయకయుండదేవి
యా।పరమదయాబ్ధియైనహరిపాదసరోజములందలంచుచున్॥౬౮॥కం॥
హరిగుణకథనము సేయుచుఁ । బరమానందంబునొందిపాడుచు ధరణీ।
ధరకాంతకల్కిమూర్తిన్। సురుచిరవచనములనిట్లుస్తుతియించెఁదగన్ ॥
౬౯॥చం॥ సురవరసేవితంబునతశోకభయాపహమార్యవర్ణితం। బరుణప

సుశాంతాగీతములు.

యోరుహాంతరసమాభము శ్రీవరవర్ణినీమణీ।కరయుగలాలితంబునయిగ్రా
లెడునీపదపల్లవద్వయం । బరుదుగఁగొల్తునాయెడరనాత్మనిమోహము
వాయ శ్రీహరీ॥ ౭౦॥ చం॥ మునులమనోంబుజాళితముల మోదముతోవసి
యించినసర్వభూ।జననయనోత్సవంబుగను సన్నుతిఁదాల్చిననీదురూపమిా ।
వనితలునూచిమోదభరవారిధిఁదేలఁగమూర్ఛమానియా।వనఘదయార
సార్ద్రనయనాంచలలీలలనాదరింపుమీ॥౭౧॥చం॥అరుదగునీయశంబుజగ।
దాపదలందొలఁగించునీకథా।సురుచిరసత్సుధారసముసొంపుజనింపఁగఁజే
యుచుండునీ । కరములులోకమంగళనికాయకరంబులుశోభనొందిరా ।
గురుకుచకుంభకుంకుమనిగూహితముల్భవదీయపాదముల్ ॥౭౨॥ఉ॥నాపతి
సర్వమర్త్యయుఁడునన్యముగాభవదప్రియంబును।ద్దీపితభంగిఁజేసెనుమదింద
లపోయకుమయ్యదాని నీ।భూపతిధర్మముల్సతతభూరితరాఘవిధాయ
కంబులౌ।శ్రీపతినీవెఱుంగనివెసేవకునిందయఁజూడుమీతనిన్ ॥౭౩॥ఉ॥నీ
వుకనుంగవందెఱదినెమ్మదిఁజూచినలోకముండుని। చ్ఛావిధిఁజూడకున్నను
గృశంబయివేలయమొందుచుండునీ।జీవులకోట్లకుండనుపిశేషములన్నృజి
యింతుపీవుసం। భావితమైనమాయఁగొనిభక్తులసద్గతిఁజేర్చునిచ్ఛతోన్॥
౭౪॥క॥తనువులనింద్రియములలోఁ।దనరెడుభూతములఁబంచతన్మాత్రలచే।

ననఘుస్వకీయమాయచే ఘనసత్త్వగుణాత్మకమునం గలిగింతువిలన్ ॥౭౫॥
చ॥ పరమదయానిధీ యఖిలపావనమైతగు నీదు నామముల్ వరగుణమండి
తంబు భవవారణముం గలి నాశనంబు నాదరమునఁ గాంచి క్రూరభవతా
పములెల్లను బాసి వేగ నీ పరమపదంబుఁ జేరుదురు పాయక భావము పూని స
జ్జనుల్ ॥౭౬॥ చం॥ కలికలుషనాశనంబు సురకామిత మంగళవర్ధనంబు నిర్మల
కృతధర్మపాలకము మానితనారదసన్నుతమౌ [illegible] సాధుబృందము
ల నేలఁగఁ జాలు భవధ్వంసంబు మా యిలఘను [illegible] సంతసంబులనన్నిఁట [illegible]
వఁగఁ ద్రోచి కాపుతన్ ॥౭౭॥ చం॥ పతియొసను [illegible] సురపాలకతుల్యులు
సత్కుమారకుల్ సుతగణయుక్తులంపెర [illegible] భూపాలురు ఘనధాన్యవస్తుసం
భృతముగు మందిరంబు విభవంబు ముల శ్రేయము పొన్నియున్న నీ వితతి సపర్యలే
నియెడ వేడ్కలొసంగఁగ జాలపీశ్వరా ॥౭౮॥ ఉ॥ నీనగుమోము నీ పృథుళ
నిర్మలవాక్యసుధారసంబులున్ నీనవమోహనాకృతియు నీ ఘనసత్త్వగుణా
పసంపదల్ నీనయనాబ్జపత్రములు [illegible] ప్రియము [illegible] నైజన
ధంబు గల్గి చెలువందని యో మురభంజనుండె దెపుడున్ ॥౭౯॥ చం॥ సురగరుడో
గాదినుత శోభనదా నిమనోజ్ఞపూజితా హరిహయసోదరా [illegible]
సనువాహనసంస్తుతాకృతీ నిరుపమ తేజ శ్రీశతరుణప్రియ [illegible]
వా వరకరుణానిధీ ప్రణతవత్సల తండ్రివొ [illegible] ॥౮౦॥ అనియు
టుభక్తిమెం బలుకు నాకలకంఠి సురోపమ స్తుతి స్వామిల [illegible] దేవహరి
చయ్యానయుద్ధసముద్యమంబుతోఁ గదియంబుఁ బ్రదేశమునం [illegible]
క్షి నిభక్తిభావనా ఘనకృతసత్సరణి [illegible] రాజని భాస్వ [illegible] ॥
౮౧॥ చం॥ కృతిపురుషుండు వామమునఁ గేలు చు [illegible]
యు శశిధ్వజుండు వెనుప్రక్కనయుండఁగఁ గాంచి లక్ష్మి [illegible] కృప [illegible]
తతోఁ బలికెం గృష్ణుండు నీవెవరో యొకింత [illegible]
లోన ర్చెద వేలసుందరీ ॥౮౨॥ చం॥ సుతను శశిధ్వజుండు [illegible]
వెనుప్రక్కనుండఁగా గతమది యేమి యుద్ధ [illegible]

తెల్పుమా। కృతయుగధర్ముఁ డాయిచటికిం జనుదెంచితి శేలయుద్ధసం। గతు
లను బాసి నైరియగు ద్రాపతియంతిపురంబులోనికిన్ ॥౧౩॥ చం॥ తరుణులు
నెంటినుండఁగల తాపులకున్ సుముబోంట్లువచ్చుటల్। వరమగుధర్మమేయ
హితవల్లభలున్న నుబూజ సేయుటల్। కరమువిచిత్రమయ్యెజనకాంతుఁడు
మూర్ఛితునన్నుఁ గ్రూరసం। గరతలమంచుఁ జంపమికిఁ గారణమేమియొ తోఁ
చదాత్మకుడన్ ॥౧౪॥ చం॥ అనినను శాస్త్రయిట్లని యెనాపరమాత్మునితోడ
మానవుల్। మునివరులున్ భుజంగసురముఖ్యులు భూమిరసాతలంబునన్। ఘన
మగు స్వర్గలోకమునఁ గాంతుఁ దలిర్పఁగఁ బూజసేయఁగా। ననఘచరిత్ర
మేమునినునర్చన సేయఁగ రాదె ప్రీతితోన్ ॥౧౫॥ ఉ॥ ఎవ్వనిపాదసేవకుల
నీభువిఁ గాంచిన శత్రుభావముల్। దవ్వయిపోవునట్టి గుణధాముననంబగ
తుండు గల్గునే। చివ్వకు నైరభావమునఁ జేరనవాఁడగు నేనినామగం। డెవ్వఁడిఁ
దేఁ గలండు నినునింటికి శ్రీతరుణీమనఃప్రియా ॥౧౬॥ ఉ॥ దాసుఁడు మాత్రి
యుండుభవదాహకయైనను నీకు దాసినీ। దాసులఁ బ్రోవఁగాఁదలఁచితా నె
కృపామతివచ్చితీవును। ల్లాసముమీఱ వేగకనులా ప్రియయంచిటు దేవి దెల్ప
గా। భాసురరీతిధర్ముఁడ నేఁ బద్మదళాక్షునితోడ వేడుకన్ ॥౧౭॥ చం॥ హరిభవ
దీయకీర్తనమునాదరమారఁగ వింటినిచ్చటన్। వరగతినామనంబునను వర్ధిలె
మోదభరంబు పెర్మియుం। గరముకృతార్థతావిభవగౌరవమబ్బెను నాకు
నిప్పుడే। యరుదుగఁ బూర్వజన్మసుకృతావళిపండెను భక్తవత్సలా ॥౧౮॥ వ॥
అనినం గృతయుగంబిట్లనియె ॥ కం॥ భవదీయదాసదర్శన। మున నింగనిధన్యభా
వమబ్బెను నాకున్। భువనములఁ గావఁ బుట్టితి। పవనీసురముఖ్య భక్తహర్షక
పుఁడనై ॥౧౯॥ చం॥ అనిన శశిధ్వజుండు పరమాత్మునికిన్నతుఁ జూచు నిట్ల
నెన్। వనజదళాక్షుఁడం డ్పుఁ డనువర్ధిత పాపవిశేషదూష్యుఁడన్। ఘనతరకామ
మోహమదగర్వభరంబు ననుద్యతాయుధుం। డను పరమాత్మ నీనికఁ బవిడం
బము లేక యశితు సేయుమా ॥౨౦॥ చ॥ తులసిదళంబులన్ వికచతోయజబృం
దములన్ మహోన్నతుల్। తలిసలఁ బూజసేయఁగ ముదంబును బొందెదిసీశనీ

రముల౯ బలుకుఁ బునారసంబులను భల్లములన్ వృషవజ్రముష్టులన్ గలఁచి
తినింతకంటె భువిఁ గ్రౌర్యములున్న వెయుందిరాపతీ॥ ౧౧॥ చం॥ సుమసుకు
మారహస్తములసొంపుగ నీచరణంబులొత్తుచో । రమణియ నుభూమినీళలు
కరంబు ఘటించుబలు జంతుముద్రలు నిస్సవ సుకుమారి తొవిభవసంగతియాత్మ
కరంబులందు దోఁచునిఁ బలు నొచ్చునోయనుచుఁ బల్కు రుసట్టినినుంగలంచి
రిగ॥ ౧౨॥ కం॥ ప్రాణసఖ్యము తకంటెను । సాసనపత్రాంకిలదె సాహాసవృ
త్తిగ । ఘోరతపసాధ్యంబుల । ప్రాణనిసనుప్రుందివేయుకుమతినివే
డ్కగ॥ ౧౩॥ కం॥ ఆనంగాఁగల్గియుహాసి । ననుఁ ద్రోయ్ల్లనియొరాజన
యమిదినృపనీ ఘనభక్తికి నుప్పిపీ । పనఘుఁడవుఁ జయింపఁబడితినరుదుగ
నీచే॥ ౧౪॥ గీ॥ మనముననెంకిఁ ముమహానుభాన వేంద్ర । యనుచుబలు
మాటలాకల్కి యనునయమునఁ । బల్కఁగానాశశిధ్వజపార్థివుండు । మో
దమందుచుఁ గానదేవిమాయఁగాంచి॥ ౧౫॥ సీ॥ ఆసుదతిభావము నెఱింగియ
నుచరిస । మోహములఁ బరిపిన నోఁచు మోహనాంగి । గను రాదించి శ్రీర
మారమణపతికి । నిచ్చె మోహనంబు మది నోఁచ బెచ్చు పెంపుగ॥ ౧౬॥ వ॥ అప్పు
డు॥ ఉ॥ పూర్ణశశాంకముఖ్యుఁడు భుజంబున లేసుకుమారగాత్రిసం । పూర్ణవ
యోవిలాసబహుసుందరనృత్తాతరోరురంభను । స్వర్ణఘటకుంభకుచవ
ర్తులనాఁ బయోధ వేయంగా । నిర్ణయనిధ్యానేత్ర మద్రుకొనిక ల్కికృతా
ర్ధుఁడైతగ॥ ౧౭॥ వ॥ అంత॥ గీ॥ సంగముబుజాలించిన కలరాజ । వరుల స్నా
న మొప్పఁగ వాంఛతోడ । వోడు కోన మృదు సుగులఁగనాఁడ । చేసి పంపిం
చె భటులశశిధ్వజుండు॥ ౧౮॥ కం॥ వసుసూర్యసంపుసరు । స్నానయంబునఁ
దెల్పి భటులు వేడుక్నాక । నిసరించిన రాజసుతులు । చను దెంచిరిదోడు
కొనుమజ్జానల్లభులై॥ ౧౯॥ గీ॥ ఆశశిధ్వజుండు నారమారంగ । వారికేదు
మనడించి పరలు వేడ్క । దోడి తెచ్చి ప్రహితులకుఁ బరాజులు । గారవించెమిగుల
ఘనతదోఁచ॥ ౧౨౦॥ వ॥ మఱియు మరువు దేవాపియు విశాఖయూపుండును
రుధిరాశ్వుండును సయ్యాకర్ణుండును దక్కంగల రాజవరులును కలికిసో

వరులును బంధుజనంబులును తమతమ సైన్యంబులతోడ నా భల్లాటనగరం బునం జేరిన॥ ౧౩౧॥ చం॥ సురుచిర కేతనంబులును శోభితపాండురవాతప త్రముల్। కరముదివిం బసుపూరథనికాయగజాశ్వపదాతివర్గముల్। ధరణిని చామరంబులు వితానములుం బరిమధ్యభాగముం। విరివిగ నిండియుండెఁ బృథివీపతిపట్టణసీమ నెల్లెడన్॥ ౧౩౨॥ ఉ॥ అంతశశిధ్వజుండు తనయామణిపా

శ్రీకల్కిమూర్తి రమాదేవినిఁ బెండ్లియాడుట.

ణిపరిగ్రహోత్సవం। బెంతయు వేడ్కఁ జేయమది నెంచి నృపాళికిఁ జెప్పి పంపియ। త్యంతముదంబునందనభటావళి కాజ్ఞ యొసంగెఁ బట్టణా। భ్యంతర మెల్ల చిత్రముగ నప్పుడ వేగ యలంకరింపఁగన్॥ ౧౩౩॥ ఉ॥ మంగళవాద్యసం ఘములు మాటికి మ్రోయఁగ వైణికావళుల్। సంగతిఁ బాడ వేశ్యలును చక్కఁగ నాట్యములాడ విప్రులు। సంగత వేదముల్గదువ దోయజనేత్రునికిన్ రమాసతిన్। రంగుగ ధారబోసె నుధరాపతి యాత్మముదంబునందుచున్॥ ౧౩౪॥ వ॥ మఱియు॥ ఉ॥ పౌరులు మోదమందఁగను బంధువులందఱు సంతసింపఁగన్। ధారుణిదేవులుల్ బ్రగబుధప్రతతుల్ముదమంద దేవతల్। సారెకుఁ బుష్పవర్షములు సమ్మతితోఁ గురియింపనా రమా। సారసనేత్రకున్ హరికిసల్పె వివాహము రాజు వేడుకన్॥ ౧౩౫॥ చ॥ అనుపమరత్నభూషణములంబరముల్ఘన ఫేనధౌతముల్। ధనములు నిచ్చి విప్రులను ధారుణికాంతుల వైశ్యశూద్రులన్। దనిపెను భక్ష్యభోజ్యముఖదానములన్ బరమాదరంబుతో। వననిధిమేఘులానలయవర్తిజనంబుల రాజు దారతన్॥ ౧౩౬॥ గీ॥ ఆ వివాహమహోత్సవానంతరమున। రాజవరులెల్ల సభయందుఁ దేజరిలఁగఁ। గల్కి యేతెంచి కూర్చుండి కాంతిఁ బసిఁడి తారకలలోన దారకాధవుని పగిది॥ ౧౩౭॥ చం॥ అపుడు శశిధ్వజుండు దనుజాంతకు సమ్యక్కోటిసుందరున్। రిపుమదహారినల్లుని హరిం గని భక్తిసమాదరంబుతో। నపగతమోహుఁడై పొగడి యచ్చటఁ దా వసియించె వత్సభా। విపులమహార్ఘ్యరత్నమయవిశ్వసమున్నత సింహపీఠకన్॥ ౧౩౮॥ గీ॥ ఆ సభాసమునై నట్టియఖిలరాజ। వరులు వైష్ణవుఁడై నయా

శశిధ్వజునిపూర్వజన్మవృత్తాంతము.

వసుమతీశుఁ జేరియిట్లనిరప్పుడు శ్రీశభక్తి పూర్తివిభ్రాజితామితపులకదే
హు॥౧౦౯॥ ఉ॥ రాజశశిధ్వజావినుని రాజితభక్తినుశాన్తనీవుని భ్రాజితవి
ష్ణుభక్తినీన్నృపాలకవిూరలువిష్ణుమూర్తికిన్ దేజముమీఱఁగా శ్వశురదివ్య
పదంబును జెందినారుమీ రాజముదారపూర్వభవరాజికృతామితపుణ్యసం
పదన్॥౧౧౦॥ ఉ॥ ఇచ్చటఁ జేరియున్న మునులీద్విజసన్మునిబృందముల్
నిచ్చలుయుష్మదీయబహునిర్మలపావనభక్తిఁగాంచితౌ మచ్చెరువంద
చుండెపరహాస్కర తేజనినగ్నసిద్ధ మహాధ్వనవిష్ణుభక్తిమది నెవ్విధినీకుల
భించెఁజెప్పుమా॥౧౧౧॥ క॥ తెలిసినవాఁడవు సర్వము సులలితహరిభక్తికథ
లుశోభనకరముల్ కలిసంసృతినాశకములు వలయునుజెప్పంగమాకు
వసుధాధ్యక్షా॥౧౧౨॥ వ॥ అని చెప్పినవిని శశిధ్వజుండిట్లనియె॥ మ॥ వినుఁడో
భూతలనాథులార తగమాన్వృత్తాంతముం దెల్పెదన్ మునునేగృధ్రము
గాఁజనించిమునిలిన్ నోమాంసంబుతో నెప్డుమున్ ఘనమాంసాశనరక్తపాన
ములచేఁగాయంబుబోషించుచుం బనిగాఁ నెక్కమహాకుజోత్తముముపై
పత్నీసమేతంబుగన్॥ ౧౧౩॥ గీ॥ గృధ్రియుపుడునుశాస్త్రయానృత్యముండు
నుండి ప్రియపత్నియయ్యేనాకొప్పునముగ నిటువునముగూడినరసవబృంద
ములను తించుననములలోసంచరించు చెలువు॥ ౧౧౪॥ వ॥ బహుయుగంబు
లుగడుపుచుండ॥ గీ॥ ఎలుకయొక్కఁడామనుదిననెంపిదీపు మైనప
క్షినిఁబంపఁగానథకమైత్రి జేసికొంకినాఁడుదానితోఁజేరిపోయి కంటి
మొకచోటకుఁజనుయుగంబు మేము॥౧౧౫॥ వ॥ అంత॥ గీ॥ మాంసలుబ్ధమన
స్కతమహికడిగ్రిశవముపైనాలనురిత్రాడ్లఁజరణయుగము సిక్కకొనె
లుబ్ధకుండునాచెంతనుండి నచ్చి పుడబట్టుకొనియెనన్నైతిమొప్పు॥ ౧౧౬॥
క॥ ముక్కులఁబొడుచుచు తెక్కలఁ గ్రక్కున మోదుచును పాదఘాతంబు
లచే స్రుక్కించుచలయుమముదా నక్కనుండుసులువాపియటుగొని
చనియెన్॥ ౧౧౭॥ చం॥ కొనిచనిగండకీనదినిఘోరశిలాఫలకంబుపై నమ

మ్మును వెసఁగంతముల్నులిమి మూర్ఛతనీఁ కెలుదీసి దేహముల్ । బనివడి
నూరితన్మహితపావననీరముఁబోసి సండితా । ననువునమాంసముంది నెమ
హోరుచి కాత్మఁబ్రమోదమందుచుౝ॥ ౧౧౮॥గీ॥ ఏమి సెప్పఘనయ్యయీా
సామిదయను।దచ్ఛిలాతటిచక్రాంకితంబుగాన । మరణసమయంబుననుహ
రిమహితచక్ర । దేహసంస్పర్శమునఁబాపదీప్తియడఁగె॥ ౧౧౯॥ఉ॥ దివ్య
శరీరముల్గలిగి దేవతలెల్లనుసంస్తుతింపఁగా । నవ్యవిమానరాజముపసంబల
రారఁగనెక్కియంతలో । భవ్యతరంబుగా వెలుఁగుపద్మజధాత్రుపురంబుఁ
జేరిమే । మవ్యయమోదమందుచుమహాయుగకోటులునుంటిమచ్చటౝ॥
౧౨౦॥గీ॥అంతసత్యలోకమందు నేనూఱుయు । గంబులధిక మోదఘనతఁ
గడపి।స్వర్గలోకమందు సరవినిసన్నూఱు।యుగములుంటిమచటసొగసుగా
ను॥౧౨౧॥కం॥ఆసాలగ్రామశిలో।ద్భాసితసంగతిఫలంబుపద్మాక్షుపురీ। వా
సముగండకిజలములతో।సంబంధపుఫలంబుతొలుతటి తెలువుల్॥౧౨౨॥
కం॥ చక్రాంకితశిలమీాఁదన । వక్రతమరణంబుగలుగవచ్చెనుమాకుౝ। జ
క్రాయుధలోకస్థితి । ప్రక్రమముశుభంబుగాఁగఁబార్థివముఖ్యా॥ ౧౨౩॥
కం॥ఏతన్మాత్రంబునకే।భూతలపతులార మాకుఁబొసఁగెనుశుభముల్। శ్రీత
రుణీపతిపూజా।వ్రాతంబులనెట్టిఫలమువరలునెచెపుఁడా॥౧౨౪॥గీ॥ కాన
హరినిపూజఁగావించుచునుమేము।హర్షవిహ్వలాంతరాత్మలొప్పఁ।దత్క
థాశతామృతంబులుగ్రోలుచు।నుందుమిప్పరమునుపొందుగలిగి॥౧౨౫॥
చం॥కలినిరసింపవిష్ణుఁడిఁకఁగల్గునుగల్కిగనంచు నేనుము । న్నళినభవుం
డు సెప్పఁగమనంబున మోదముమీాఱవింటినీ । యలఘుఁడువిష్ణుమూర్తి
యనియంచితభంగుఁడుమానసంబులౝ । సులలితపుణ్యపుంజఫలసూచి
తభక్తివిశుద్ధబుద్ధిఁగోౝ॥౧౨౬॥ వ॥అనియిట్లాశశిధ్వజుండుతనపూర్వజన్మ
వృత్తాంతంబువినిపించి యల్లునికరణంబివ్వందలంచి పదివేలభద్రగజంబు
లును, లక్షణవంతంబులైనగుఱ్ఱంబులులక్షయును, ఆఱువేలరథంబులు
ను, నిండుజవ్వనంబుననొప్పునాఱునూఱుదాసీజనంబులును, అపరిమితం

బులగు మహార్ఘ్యరత్నంబులును, అమూల్యంబులగు కనకాభరణంబులు
నొసంగి యాత్మీయబంధుజనపరివృతుండై తన్ను గృతార్థునిగ నెంచుచుఁ
దోయజాక్షునిం బొగడుచున్నం గాంచి యాసభాసదులును పురజనంబులు
ను గల్కిమూర్తిని మహాపురుషునిఁ గా నెఱింగి పరమార్థభక్తిని నుతియిం
చుచుం బ్రశంసించుచు ధ్యానించుచు నాశ్చర్యపూర్ణమగ్నమానసులై యా
శశిధ్వజునిం బరిపూర్ణభక్తియుక్తునిగ నిశ్చయించుకొనిరి మఱియును॥

శశిధ్వజుండు భక్తిభక్తలక్షణంబులు దెల్పుట.

౧౨౭॥ సీ॥ కల్కినిధ్యానించి యకడు భక్తిని నిశ్చయించి యామహాసభ
గుఁ గాంచి। నరనాథుతోడ నానరపతులెల్ల నిరాశ్రయభక్తికి నిభక్తార్తికెల్ల॥ల
క్షణంబేది తల్లక్షణవేదియానతఁడే సంభాషించుఁ జుగ్గతముఁ దెలిసి। యేమి
సేయుసుమతి యెచ్చోట వసియించు నెయ్యది భాషించు నేదివినుము॥౧౨౮॥
గీ॥ ఇది యెఱింగింపుమా యనినిట్లు నాని। నెంగుమపుగా దె(శ్రీకల్కి కిష్టుం
డవు మహీజనులఁ బావనులఁ జేయుతెంమహాత్మ। పనులు యుష్మద్విధాచ్యు
తభక్తులకును॥౧౨౯॥ వ॥ అనిన వారలపల్కులాలకించి యాశశిధ్వజుండు
సంతోషవికాసభాసురముఖారవిందుండై వారలసంప్రశ్నంబులకు మెచ్చి
యిట్లని చెప్పందొడంగె॥ ౧౩౦॥ కం॥ ధరణీశులార మీరలసంప్రశ్నంబు
సేయనై ధనకాకుం। బరమాత్మపు గెలును। కరమనురాగమున వినుఁ
డు ఘనభక్తి ప్రశ్నల్॥౧౩౧॥ చం॥ శిలుగన్న యంగస్థ్రమాలబూషిసందో
హంబువిన్నుండఁగా। నలదేవర్షి నిం గాంచియుష్మసనకాఖ్యాయుండు మీరి
ప్వర్థిఁ। లభినప్రశ్నము చేసినట్లుగాఁ గోర్కిగధక్తాగ్ర్యండుఁ। విలస
త్ప్రీతివచించెనచ్చటను సేవింపంగదాఖ్యానముల్॥ ౧౩౨॥ చం॥ ఘనుల
యనుగ్రహంబున వికల్పము లేక యయర్థజాతముల్। మనమున నిల్పికొంచు
మతిమంతుఁడనై వసియింతు నేనుము। ర్వినయము లేక మీకిపి వేకము చొ
ప్పడఁ జెప్పెదం గనుఁ। గనువినుఁ డంబుజాక్షపదకంజయుగామలభక్తియు
క్తిలోక॥౧౩౩॥ చం॥ సనకుఁడు నారదుం గనివిశారదసంస్తుతినాశకంబుపా।

వనమునులోకసమ్మతము వాంఛితదాయకమైనయట్టియా । వనజదళాక్షు భక్తినని వారితరీతిని దెల్పుమయ్యచ । య్యనఘని వేదనారదమహామునియి ట్లనెనాఋషీంద్రులోన్॥౧౩౪॥గీ॥ ఇంద్రియంబులాఱునెనఁగుసుబుద్ధితో। సంయమించిపురుషసత్తముండు । తన్ను గురునికొనఁగివిన్నను వునలోక తంత్రములనుజరుపఁదగుమహాత్మ॥ ౧౩౫॥చం॥ గురువుప్రసన్నుఁడైననల కుంజరరక్షకుఁడుండసంతటన్ । గరుముప్రసన్నుఁడౌనుమదిఁగామముఖాఖిలదుర్గుణంబులం। సురుచిరరీతిఁబోనడఁచుసొంపుగఁదద్గురుభక్తిఁజేయుచున్ । దిరమగునిష్ఠ చేఁదదుపదేశముగాఁబ్రణవంబుఁగాంచనె॥౧౩౬॥ గీ॥పొంది తానవన్యబుద్ధి చేతనుహరి। పాదములనుహృదయపద్మమందు।నిలిపికొనఁగవలయునిశ్చలంబౌధ్యాన।యోగనిష్ఠ చేతయోగివరుఁడు॥౧౩౭॥ కం॥సురుచిరశంపాలతికా । భరణంబగుజలధరంబుపగిది వెలయునా।సరసిజనిలయాసహచరు।హరినిండలపోయవలయునాంతరమందున్॥౧౩౮॥ కం॥సర్వాంగసుందరుండును । సర్వాంతర్యామియైనసారసనేత్రున్।శర్వముఖస్తవనీయున । ఖర్వమతిండలఁచితదనుకొరుండగుచున్॥ ౧౩౯॥ఉ॥ పూజలొనర్చి యాపురుషపుంగవుడంతటవాఙ్మనంబులన్ । రాజితబుద్ధి నింద్రియసురాజినినొక్కటిగాఁగఁజేసితా। నోజననన్యభావుఁడయియున్న తినాత్మసమర్పణంబువి। భ్రాజితభక్తిఁజేయనగు భ్రాంతివికల్పము లేదనె మ్మదిన్॥౧౪౦॥ చం॥హరికిని దేవతానికరమంగముతానుదదీయనామముల్। కరివరదుంజగత్ప్రభునిగాఁకమతెవ్వరినైనఁదెల్పవా । సరసిజనేత్రమూర్తులగుసర్వసుపర్వులయందునెవ్వఁడే। యఘనిగమాంత వేదుల్లుమహామతిమంతులుభేదబుద్ధులన్॥౧౪౧॥వ॥మఱియు సేవ్యుండుకృష్ణుండనియు సేవకుండుదాననియునతిరిక్తంబులెల్లఁదన్మూర్తిరూపంబులనియు నవిద్యోపాధులగువారలజ్ఞానంబునంజేసిభేదబుద్ధిఁజేయుదురనియు,ద్వైతబుద్ధిశ్రీహరియందు సేవ్యసేవకతాభావనిబంధనంబనియు శ్రీహరివిషయంబుగాని పదార్థంబొండులేదనియు విజ్ఞానఘనుం డెఱుంగవలయును॥ ౧౪౨॥ సీ॥నవ

న్నలక్ష్మీవనాథమా శ్రీపతివిగ్రహం బాత్మలో వేడ్కఁదలఁచు । నానందదా
యకంబైన తన్నామాళిఁబఠియించుచుండు నుభక్తితోడ । ముక్తికాంతా
భోగమునకుఁ గారణంబైన యచ్యుతు కైంకర్యమానఁ జేయు । మఱియుఁద
దానందమగ్నమానసుఁడయి యుడలెఱుంగక యాడు నొక్కచోట ॥ గీ ॥
నొక్కయెడఁ బామరునిభంగి నుర్విఁ దిరుగు । నొక్కయెడ నవ్వు నేడుచు నొ
క్కచోట । నొక్కయెడ దేహవిస్మృతి నొందియుండు । నొక్కచోట నుహారిఁ
గాంచియుబ్బుచుండు ॥౧౪౩॥ వ॥ ఇట్టి యవ్యభిచారిణియగు భగవద్భక్తిఁ జే
సిరేని దేవతలు మనుష్యులు రాక్షసులు యక్షులు నులక్కఁగలవారును
గతకల్మషులై పావనులగుదురు. అది ప్రకృతిరూపిణియు నిత్యంబును బ్రహ్మ
జ్ఞానప్రకాశకంబును సకలవేదాంతసారంబును నై వెలయు మఱియును ॥
౧౪౪॥ సీ॥ సత్వగుణాధ్యాసనంసర్గమునఁ జేసి నరుఁడు భక్తుండగు ధరణియం
దు । రాజసగుణమున నాజనింద్రియమార్గలాలసుండయి యుండు లీలతోడ ।
తామసంబున ఘోరతరమైన సంకల్పమొందుచు భేదంబు నోలిఁ గాంచు । మ
ఱియు సత్వంబున మహనీయ నిర్గుణభావంబు నొందును బ్రహ్మవేత్త ॥ గీ॥ యగు
ను రాజసమున విషయములు గోరుఁ । దామసంబున నరకంబుఁ దవిలి కాంచు ।
ద్వైతధర్మంబు చేనున్న తాపములకు । నాకరంబైన సంసారమందు మునుఁ
గు ॥౧౪౫॥ గీ॥ హరిని వేదితముగున దేయగును సాత్వి । కాన్నమదియవశిష్ట
మైయున్నఁ బూతమైనను ఛిష్టమైన దేహంబు నిల్పి । కొనుటకు భుజింత్రు సా
త్వికులు కోర్కితోడ ॥౧౪౬॥ గీ॥ ఆయురారోగ్యవర్ధకంబగుచు మఱియు ।
నింద్రియప్రీతిజనకమై యొసఁగ శుక్లశోణితంబులు గలిగించు శుద్ధమైన । భోజ
నము రాజసంబయి పొల్చు ననఘ ॥౧౪౭॥ గీ॥ పూతిపర్యుషితంబగు భోజనం
బు । కటువు నుష్ణంబు నామ్లసంకలితమగుచు । మోహజనకంబునై నది తామసం
బు । గాఁగ నెఱుఁగంగవలయు ముఖ్యంబుగాను ॥౧౪౮॥ కం॥ వనవాసము సా
త్వికమగు । మునివర రాజసము కటకమున నుండుటయా । జనులకుఁ దామస
ములుగా । ఘనగంజాద్యూతసదనకాంక్షలు గలుగుణ ॥౧౪౯॥ క॥ పరమాత్ముఁ

డేమియిచ్చెం దరయంగా భక్తుఁడేమియడుగఁడు వానిక౯ । బరమప్రీతి న్మొ
వారికిఁ జిరము ప్రవర్ధిల్లు నిది విచిత్రము సుమ్మీ ॥౧౫౦॥ చం॥ అనియిట్లు హరిస
ద్గుణంబులు ముదంబత్యంతమై యొప్పఁగా । వినియా నారదమౌనివర్యుని
మహావిశ్వాసవాక్యంబుల౯ । ఘనతన్సంస్తుతిఁ జేసి వీడ్కొని రమాకాంతుం
బ్రశంసించుచు౯ । సనకుండేగను జంభభేది నగరాశ్చర్యంబులం జూడఁగ౯ ॥
౧౫౧॥ చం॥ జనపతులారా మీకిది నిజంబుగఁ దెల్పితి విష్ణుభక్తి నా। వనజదళా
క్షుభక్తవిభవంబును గేమియు దెల్ప నౌను మీ। కనిన శశిధ్వజుం గనిజనాధిపు
లందఱు వల్కిరిట్లు పా। వనశుభకీర్తి వీవు నిలవైష్ణవసంతతిశేఖరోత్తమా ॥
౧౫౨॥ క॥ నగధీర వైష్ణవోత్తము। లగు సాధులు జీవహితములగు పనులే చే।
యఁగఁ బూనుదురట నీవిటు । తెగువన్ సంగరము సేయఁ దివురుట శుభమే ॥
౧౫౩॥ కం॥ భువి విషయాత్ములకును సా। ధువులాత్మప్రాణబుద్ధి తుంగధనము
ల౯ । స్తవనీయ వాక్యములఁ బ్రా। భవమున మేల్సేయఁ జనును భద్రకరము
గ౯ ॥౧౫౪॥ వ॥ అనియడిగిన భల్లాటనగరాధీశ్వరుండు రాజులం గాంచియి

విష్ణుభక్తుండగు శశిధ్వజుండు యుద్ధంబునకుం గడంగుటకుఁ గారణము.

ట్లనియె. ఓమహీపతులారా ద్వైతప్రకాశినియై కామరూపిణియగు ప్రకృతి
మూల్లోకంబులం దా నెస్సృజియించెను. మఱియుం ద్రిగుణాత్మకంబై వేదం
బుల నొనంగె. ఆవేదంబులును త్రిజగద్ధర్మానుశాసనంబులై విషయవ్యాపృ
తులగు కాముకులకు భక్తిమార్గంబుఁ దెల్పుచుండు. మనువులును బ్రజా
పతులును వ్యాసాది మహర్షులును వేదవాక్యానుశాసితులగుచు
వేదవేద్యుండైన పరమాత్మునియాజ్ఞాకైంకర్యంబు సేయుచున్నవారు. ఏము
ను వదనుసారులమగుటం జేసి ధర్మకర్మనిష్ఠితులమై వేదార్థంబుల నమ్మి రణం
బున జిఘాంసులగు వారిం జంపంగఁ జనుదుము. వధ్యుండు గాని వాని వధిం
చుటయు వధ్యు నిరక్షించుటయును మహాపాపంబని వేదవేదియగు వ్యాసభ
గవానుఁ డానతిచ్చియున్నవాఁడు. రణరంగంబున వధంబొనరించిన వానికిం
బ్రాయశ్చిత్తంబు లేదు. ధర్మనిరోధంబును గాదు ॥౧౫౫॥ గీ॥ కానన్నుఁ

జల్పపంబూనెడి గర్వితులను। జంపంబూనితి ధర్మనిరసిజాతుఁ। గృతయు
గేసునిఁగొని యేను గెల్పుతోడ। నింటికేతెంచితిని తప్పలిందు లేవు॥ ౧౫౬॥
గీ॥ వేదమునునమ్మి చేసినవిధికిదోష । నగ్నమను సేయఁగూడదు వసుమతీం
ద్రు। లార యిది నాకుభక్తివిహారమగును। మీరలంపులు తెల్పుఁడుమిత్రు
లార॥ ౧౫౭॥ కం॥ విష్ణుండు సర్వగతుఁడగు। విష్ణుం జేపొందియుగును వేదుక
తోడన్। విష్ణుం డెవధ్యుఁడగునా। విష్ణునికిడబలియగును విశ్వములోనన్ ॥
౧౫౮॥ కం॥ మనువును మునులును యుద్ధం। బునయజ్ఞంబునను పథముఁ బూని
కఁజేయు। జను నది పథమే కాదని। మును చెప్పిరి వేదపుజనులఁ బూచిత
గన్॥ ౧౫౯॥ వ॥ అట్లగుటనేము భగవన్నామునాశ్రయించి యుద్ధంబులను
యజ్ఞంబులను యథావిధి నొనరించుచు నీశ్వరుండైన విష్ణునారాధించి
సేవ్యసేవకభావంబునం జేసి సుఖించుచుండుటముగాని కొలుండు లేదని
చెప్పినవినియాశశిధ్వజునితో రాజులిట్లనిరి॥ ౧౬౦॥ చం॥ ఆలంతివసిష్ఠశాప
మున దుస్త్యజమైతగునాత్మ దేహమున్। సులలితభోగికారణముపొందుగ
నానిమివానె వేడ్కతో। సలిలజగర్భసూనుఁడు సుజయ్యననామిమిశాపకీర్తి
చేఁ। బొలిసియు వేలు దేహమును బొందెన దేలకొను కృద్ధ భూపా ॥ ౧౬౧॥
క॥ ముక్తులకును భువిజన్మా। సక్తత లెడఁబాయువస్తక సాత్వికులను। చ క్తి
యొలుంగరు మాయా। యుక్తిపి మోహమునుగాంచు మిందుడు బుధుల్ ॥
౧౬౨॥ వ॥ అనిన శశిధ్వజుండువారలంగాంచి విరక్తియు సట్లని యె॥ సీ॥ ఇలలో
నబహుజన్మములయంతమందున తేఁ। గొటిదర్శనసిద్ధి గలుగుఁ। దత్సిద్ధిఫల
ముచేత నుస్సాధుసంగంబు హరికృపావశమున సమరఁగలుగు। తత్కాలకంబు
గాఁదామరసాలయావసుతదర్శనము బ్బుదాసులన। శ్రీహరిసాలోక్యసిద్ధి
ప్రాప్తించు నయ్యాదిగాం చినట్టియా యనఘుఁడ చట॥ గీ॥ సనుపమానూనభో
గంబులందు చుండు। భవవిముక్తుండు సాత్వికభక్తుఁడతఁడు। రాజసుండైన భ
క్తుని నోజ మెఱయ। దెల్పెద నమీరు పినుఁడింకఁ దిరముగాఁగ॥ ౧౬౩॥ సీ॥ రాజ
సభక్తులు రహిఁ గత్తంత్రముల్ సలుపుచు హరిసపర్చనలు తమపజనులు

గాఁదన్నామపఙ్క్తిఁ బాడుచునుదగ్రూపంబుఁ గాంచుచురూఢి మెఱయ। ధ
రనవతారానుకరణంబు సేయుచు వ్రతమహోత్సవపర్వవితతియందు। హ
రినిబూజించుచునధికసంతోషంబుతోడఁ జెలంగుచుత్తుంగభావ॥౧౬౫॥గీ॥
మనురవర్తించెదరు వారలాత్మలందుఁ। గాంక్ష సేయరు మోక్షంబు కలితలలి
త। దృష్టముక్తిఫలోదయవృత్తులగుట । ముక్తులయ్యనుభవిజన్మములను
గాంత్రు॥౧౬౬॥కం॥ వారలుహరిరూపధరుల్। సార్జ్ఞులు వైష్ణవులును సద్ధ
ర్మపరుల్। ధారణిక్షేత్రంబులకును। సారములగుతీర్థములకు సరియగుమరో
గిఁ॥౧౬౭॥గీ॥భగవదవతారమెట్లొయాభక్తపరుల । జన్మములునట్లలో
కసంచయమునకును। మంగళావహములుగాఁగమహినిఁ జెలఁగు। ధరణిప
తులారవింటిరేకరముభక్తి॥౧౬౮॥కం॥నిమిసాత్త్వికభక్తాగ్రణి। క్రమముగ
మోక్షంబుఁ జెందెఁగడు వేడుకసం। యమిమరలదేహమందెను। గమలాపతి
సేవఁ జేయఁగాంక్ష సెలఁగుటఁ॥౧౬౯॥ఉ॥ భూపతులార చెప్పితినిపుణ్యా
ముభక్తివివర్ధకంబునుఁ। బాపసమూహభంజనముపాటితరాగమదాదిదో
షముఁ। శ్రీపతిభక్తిలక్షణముశ్రీదమునింద్రియదేవతామన। స్తాపహరంబు
నై చెలఁగు శాంతియు దాంతియుదీనఁగల్గెడిఁ॥౧౭౦॥శా॥నానా వేదపురాణ
సాగరములానందంబుమీఱంగి స। న్మానీంద్రముత్తమబుద్ధియుక్తులమహామం
థానముల్ జేసివి। జ్ఞానంబొప్పమథించికైకొనిరికృష్ణశ్రీపదాంభోరుహా। ధ్యా
నంబన్నవనీతమయ్యదియెతత్త్వాదాత్మ్యమిచ్చుందుదిఁ॥౧౭౧॥చ॥అనిసభ
నాత్మవృత్తముమహామతిఁ జెప్పిశశిధ్వజుండుస। ద్ఘనతరభక్తిభక్తజనధర్మ
ములన్నియుఁ దెల్పికల్కికిఁ। వినతులుచేసియిట్లనియెవిశ్వవిభుండవునీవుశ్రీ
హరీ। ననుమదినెంచుమీనృపగణంబులపోలికభక్తకోటిలోఁ॥౧౭౨॥ఉ॥
ఈనృపులందఱున్నినుసహీనతఁ గొల్చెడురీతి నేనునిఁ । మానుగఁ గొల్చు
చుండుదునుమాన్యతదోషననుగ్రహింపుమా। కాననసీమకేగియుటఁ గాయ
విశోషణమున్రచించిత్వ। ద్ధ్యానతపంబులన్స్వమ్ముధన్యముచేసికొనంగనెంచి
తిఁ॥౧౭౩॥ఉ॥సారవిచారచేరెడపిచారముమానుచునేను శ్రీహరి। ద్వార

ఘునచ్చటల్ మునులధన్యులఁగూడి చరింపనెంచెదన్। వీరలు నాకుమారకు లువీరలు పౌత్రులు వీరు బంధుగుల్ । వీరిని గాచు భారము రువిక్రమ నీయది యింక శ్రీహరీ॥౧౭౪॥ చం॥ మురహరపూర్వకాలమున మోదముతోనల

ద్వివిదోపాఖ్యానము.

జాంబవంతుఁడున్। హరివరుఁడైనయా ద్వివిదుఁడాదరమారఁగఁగోరినట్టి యా। వరములు నాకొసంగుము భవప్రముఖాఖిల దేవసన్నుతా । హరి యని చెప్పియాత్మకనకాంగిని దోడ్కొని పోవనెంచుచున్ ॥ ౧౭౫ ॥ వ॥ శ్రీహరిద్వారంబు సేరం బ్రయాణోన్ముఖత్వంబునొందు నాతేనింగాంచి రాజులు నాత్మశ్వశురవచనంబులకధోముఖుండై యున్న కలికి తోనిట్లనిరి॥ ౧౭౬ ॥ చం॥ కరివరరక్షకాయితఁడు కౌతుకితాంతరుఁడౌచు వేగని । న్వరములు వేడెనీవును వివర్ధితలజ్జనధోముఖుండవై । కరుణనొసంగ వేలయవికల్మషదూరతదీయవాంఛితం। బరయఁగ నెట్టిదో తెలుపుమయ్య మనంబులకాసయయ్యెడిన్॥ ౧౭౭॥ కం॥ అనియడిగిన రాజులఁగని । వనజాక్షుఁడు వల్కె మీరు వసుధావరునిన్। పనివడి యడుగుఁడు దెల్పును। మనములసంశయము లెల్లమాయఁగననినన్॥ ౧౭౮॥ వ॥ అనియిట్లు వనజాక్షుండు సెప్పిన రాజులును శశిధ్వజునింగాంచి యోమహాత్మా మాకుంగలసందియంబులు దీర్పుము. మీరడిగిన వరంబులకనుమతియొసంగక యీముకుందుండధోముఖుండవయి నిలుచుండుటకుంగతంబెద్ది భవన్మనోరథప్రకారంబు లెట్టివి యివియన్నియు మాకుం దెల్పుమనవుడు నాసుశాన్తాకాంతుండు భూకాంతులకిట్లనియె ॥ ౧౭౯॥ సీ॥ రాజేంద్రులార శ్రీరామావతారంబునందు రావణయుద్ధమందుఁదొల్లి। బ్రాహ్మణవీరుఁడై పరఁగు రావణిఁజంపె లక్ష్మణుండసమానలలితకీర్తి। వరుసనై కాహికజ్వరమందు చేఁబుట్టి సౌమిత్రి కాయంబు సొరవిఁజొచ్చె। నొడలెఱుంగక యాతఁడుర్విపైఁగూలి విహ్వలుఁడగుచుండఁగా వైశమొప్ప॥ గీ॥ ద్వివిదుఁడంతటనతని నిద్రింపఁజేసి । తాను నాసత్యపుత్రుఁడై తనరు కతన। జాగరూకతతో రామచంద్రనామ। పత్రికను వ్రాసి

తనియందనిల్పుచున్॥ ౧౯౫॥ వ॥ఇట్లువినయావనతుండై పల్కిశ్వశుర్యుం డగు శశిధ్వజునిందతాకాలోచితంబులగు చిత్రవచనంబులసమామంత్ర ణంబొనరించి తనతోడిరాజులుగొల్వదిగ్విజయాభిలాషియైయేగిననాభూ పతియుమహేశ్వరియగువిష్ణుమాయనుసంస్తుతించి తత్ప్రసాదలబ్ధదివ్యావ రుండై మాయావిముక్తుండగుచు భార్యందోడ్కొనిహరిద్వారంబునకే గియచ్చటమునివృత్తిం గాలంబుఁగడుపుచుండె నంతఁగల్కియునచ్చో టువదలికదలిచనుసమయంబుననొక్కయెడ॥౧౯౬॥ చం॥గిరిదుర్గావృత

శ్రీకల్కిమూర్తి కాంచనపురీప్రవేశంబుఁజేయుట.

మైమహాభయదభోగివ్రాతసంగుప్తమై। వరరూపోజ్వలసర్పకన్యకలకా వాసంబుగానొప్పుచున్। ధరరత్నోజ్వలకాంచనాలయకులోదారంబుగా దోఁచినుం। దరమైమించెడునట్టిహాటకపురోత్తంసంబుమార్గంబునన్॥ ౧౯౭॥ గీ॥ కాంచికల్కిబాణగణముచేనావిషా। యుధగణంబుఁజంపియు క్తితోడఁబగులఁగొట్టిమర్గపటలినప్పుడుసైన్య। సమితితోడఁదానిసరసఁ జేరి॥౧౯౮॥చం॥మణిమయమందిరంబులనుమానవిలగ్నలునాగకన్యకల్। ప్రణుతసుచందనాదకుజభాసురరమ్యమహావనంబులున్। గణముగఁజేరి దుర్విషముఁగ్రక్కెడి ఘోరభుజంగరాజియుం। గణుతికినెక్కనొప్పునల కాంచనపత్తనమాశఁగాంచుచున్॥౧౯౯॥ వ॥తనసమీపంబునన్నవిశా ఖయూపాదులంబిలిచియిట్లనియె॥౨౦౦॥ ఉ॥ఏమివిచిత్రమీపురము నెవ్వ రుపాలనసేయుచుందురో। కోమలసర్పకన్యకలగుంపులుమాత్రముగానవ చ్చెనీ।భూమినిమానవుల్దిరుగుపోడిమిదోపదుదీనిలోఁజొరం। గామదికిష్ట మానెయనఁగల్కికినేమియుఁజెప్పనొప్పమిన్॥౨౦౧॥ వ॥ఆరాజవరులునితి కర్తవ్యతాజ్ఞానవ్యపేతహృదయులైనయాహరింబోలియూరకుండనా కసంబుననశరీరవాణియిట్లనియె॥౨౦౨॥ చం॥హరిభవదీయమాబలమునం తబహిస్థలముందునిల్పినీ। వరయుచునెంటినేగునగరాంతరసీమకునీవుగా కయే।నరుఁడటువోయె నేనివిషనారికనుంగొనదగ్ధదేహుఁడౌఁ। గరము

కృతోర్వశీమానవిషకన్యక చూపుము రాసురాంతకా ॥ ౨౦౩ ॥ కం॥ అనవిని కల్కి-
యుతుకముం । గొనితనకు సహాయముగను కౌతుకముతోడన్ । ఘనతురగ
మెక్కి ఖడ్గంబును పూగధరియించి చొచ్చె నా పురిలోనన్ ॥ ౨౦౪ ॥ ఉ॥ ఆపురిఁ
గాంచె నొక్క మెడనందపుఁ దీవియనంగ నొప్పు నం । దీపిత సౌకుమార్యరుచి
దేహలతాలలితన్ విలాసినిన్ । దాపుననుండి యా సుదతి తా నని మొన్న సితా
ననాబ్జయై । రూపమునం జెలంగు తనురోచులు దిక్కులఁ బిక్కటిల్లఁగన్ ॥
౨౦౫ ॥ సీ॥ గురుతర సంసార ఘోర వారాశిలో మునిఁగి నాదివ్య విమోహానం
పు । రూపముఁ గాంచి మద్రూతుకటాక్షవీక్షణాతత్క్షణాక్షీణ కాయులగుచు । ను
రుబలులౌ వీరులుర్విలోఁ గలసిరి మనసు సురాసుర మానవులను । జూడఁగో
రఁగ వారిఁ జూచు నానందంబు లేక ఖిన్నాత్మనై శోకమునను ॥ గీ॥ గుందుచుం
డితి భవదీయ చందనేందు । హారనీహార శీత సౌఖ్యప్రదాయి । దర్శనామృత సం
ప్లావితనుగనైతి । నీకు మ్రొక్కెదనో యయ్య నీరజాక్ష ॥ ౨౦౬ ॥ గీ॥ పవి పేక్ష
ణానెక్కడనిట్టి నాకు । నమృతవీక్షుణుఁడవు నీవు నాదరమున । దర్శనంబిచ్చితే
వింత ధన్యచరిత । తొలుతఁ జేసిన సుకృతంబు దోలఁగ దెపుడు ॥ ౨౦౭ ॥ వ॥ అని
సంగల్కి యాకామినీ మణింగాంచి యిట్లనియె ॥ గీ॥ సైకతశ్రోణి యొవ తెవ్వ
సవిష నేత్ర । వేలయైతివి కన్యయు బాలగాఁగ । దోఁచెని నుఁ జూడ నిప్పుడు తో
యజాక్షి । నీచరిత్రంబు నుడువుమీ నెమ్మినాకు ॥ ౨౦౮ ॥ వ॥ అని కల్కి యడి
గిన నా విషకన్యకయు వినయభయభక్తులతో నిట్లనియె. పను చిత్రగ్రీవుండ
నంబర గడి గంధర్వ రాజునకుం బ్రియపత్నిని. నా విలోచనంబులు సకలలో
చనానందదాయకంబులగుటం జేసి నాకు సులోచన యను నామంబుగలిగె.
రూపరేఖావిలాసవంచిత పంచబాణసుందరినగు నాయందమంద ప్రేమా
నందంబుం జెంది యుండు మగనితో నుకరమణీయ విమానం బెక్కి యాతని
తో గూపయింగూరుచుండి మదీయ వామబాహులతా మతల్లిక నాదయితు
నిగళంబునకుం గుసుమమాలిక గానిడి యత్యానందంబుతో గంధమాదన ప
ర్వతంబునకుం జని యచ్చట రమణీయ కుసుమాకరో ద్యానంబుల విహరించు

చునొక్కచో వికృతాకారుండును అత్యాతురుండును నగు నొకమునిం గాంచి యాతని నిందొలంగి పొమ్మనిన నాద్విజుం డట్లు సేయక యుండ రూపయౌవన మదంబున గృత్యాకృత్యవివేకశూన్యనైన నేను ధిక్కరించుచు రూక్షేక్ష ణంబుల నాతని సయింబఱపి॥ ౨౦౯॥ క॥ యక్షముని జూచి యతనిని దిక్షేపించితిని నేను దీర్ఘతరకటా । క్షేక్షణములం జూచుచు నతం డాక్షణమున శాపమిచ్చె నతిరోషమునన్॥ ౨౧౦॥ గీ॥ దానవిషదృష్టినై నేను ధరణిం గూలి సర్ప పురమున నాగినీసమితిం జేరి । కనులవిషవృష్టిం గురియుచుం గాంతుం బాసి । సంచరించెద సంతాపసహితనగుచు॥ ౨౧౧॥ గీ॥ దైవబలము లేక ధవునభిమానంబు లేకయున్న దానలీలనీదు । దర్శనంబుం గాంచం దపమేమి చేసితి నో యెఱుంగ జలదకాయ తొల్లి॥ ౨౧౨॥ వ॥ ఓ మహాత్మా యే నుభవద్దర్శనంబున విముక్తశాపను సంప్రాప్తామృతకటాక్షనైతి నింక మత్పతిలోకంబునకుం జని యెదనని చెప్పి కల్కి నీడ్కొని తత్కాలసముపాగతంబయి రవికోటిసమప్రభంబగు విమానంబుమీఁద నెక్కి గంధర్వలోకంబునకుం జనియె. వింటిరే మార్కండేయాదిమహర్షులారా యని శుకమహర్షి మఱియుం జెప్పందొడంగె॥ ౨౧౩॥ కం॥ సత్పురుషుల కోపంబును సత్పథముం బడయం జేయం జాలును హరినా యుత్పలనేత్రయుగాంచెన సత్పురుషుల నెయ్యమేమి సలుపం జాలున్॥ ౨౧౪॥ వ॥ అంతం గల్కి యానగరంబునకు మహామతి

కల్కిమూర్తి క్షత్రియరాజ్యంబులను స్థాపించుట..

యను రాజకుమారు నభిషిక్తుం జేసె. నాతనికి మర్షుండు కుమారుం డయ్యె. నాతనికి సహస్రుం డుద్భవించి యఖిలలోకవిఖ్యాతకీర్తి యగునసియను రాజచంద్రుం గనియె. నాతని వంశజాతులు బృహన్నలులను భూపాలురైరి॥ ౨౧౫॥ ఉ॥ అంతని తాంత తేజుండగు నా హరి ప్రీతి చెలంగంగా మరున్ జెంత పుం జేరి వేగ నభిషిక్తునిం జేసెన యోధ్యయందుం దుర్దాంతపరాక్రమున్ సుజనరాజిసుఖావహు సుందరీయుతున్ సంతతకీర్తిపాండరితసర్వదిగంతరు సూర్యవంశజున్॥ ౨౧౬॥ వ॥ అచ్చోటు వాసి చని కల్కియు॥ చం॥ మధురకు

రాజ్యుఁడై సెనభిమానము పేరిమిసూర్యకేతువు౯। బుధజనరంజనుసుకృత పుంజవిశేషసుతుష్టసజ్జను౯।విధునమకీర్తిశాలినవివేకిజనావళిరండనన్నృపాల।విధురితశీలిరుద్రసమవిక్రమశాలిని ప్రేమమీఱఁగ౯॥౨౧౬॥సీ॥ అభిషిక్తుండఁగఁజేసెహస్తినపురంబందున్మహాప్రీతితో । స్వభటాటోపవిహస్తవైరియగుదేవాపి౯ న్పకప్రస్థము౯ । ప్రభుతా యోగ్యము వారణావతమునింద్రప్రస్థమన్యత్సురాం । బిభమానాస్పదమైనవంతియునుదానాశానికిచ్చె౯ లలి౯॥౨౧౭॥ కం॥ వారలకిన్నిధిఁబురిపములుఃధీరతరిత్కీంపనిచ్చె తేజముఃశోఢ౯ । సారసనేత్రుఁడు సేరెను । సారంబగునౌఁబశింబునంతోషముగ౯॥౨౧౮॥ఇట్లుచేరి॥ సీ॥సౌంభంబుఁబాంచాలంబు సౌరాష్ట్రముసుబులిందముమగధంబునుత్కృష్ణ మొసఁగఁ।గవిఘంబుపోఁవరగణమునకిచ్చెనుభ్రాతృవాత్సల్యంబుపరిఢవిల్ల । నాంధ్రమోల్లఘనుకళింగాహ్వాయుఁబనుమధ్యకర్ణాటమంగవంగములుకీక।టంబులునాత్మగోత్రంబులవారికినుసఁగిశంబళసీమనుండితాను॥గీ॥కంకమును కేనముకలాపకమునుగత్లు । పుడమినిచ్చెవిశాఖయూపునికిమహీయు।పుత్రులకోసంగదాన్వి కొభూమినుండు। పరమఘూర్జరచోళబర్బరములపుడు॥౨౨౦॥కం॥హరితోఁదెచ్చినధనములు। వరభక్తినిజనకపావనజంబులకు౯।సుసంచిరపుజలాన్పరిచ్చిన। నపుడుగిముదమందెవిష్ణుయశుఁడపుడాత్మ౯॥౨౨౧॥గీ॥ప్రజలనాదరించిపరమాత్మశంబళ।సీమతమయుఁబద్మసేవఁజేయు।మోసమంపుచుండెసాదరగార్గ్యాఖ్య । ధర్మమార్గనియతిఁజప్పకపుడు॥౨౨౨॥ సీ॥ అపుడుధర్మము నాలుగడుగులనడిచెను.గృతమునిల్చెనుజగత్క్రీతయుమందు । శాస్త్రోక్తఫలములసరవినిచ్చుచుదేవతలుసంచరించిరిధరయందు।సర్వసస్యావళిసంపత్సమృద్ధయై వసుమతియయ్యెనునాస్థిరిశన।హృష్టపుష్టజనాళిజుష్టంబులైసర్వదేశములుత్సవావేశమొందె॥గీ॥శాఠ్యచౌర్యాదిహీనులై సకలజనులు। నాధియునువ్యాధియన్నృతంబులడఁగిపుత్ర। పౌత్రసమృద్ధియుఁగల్గివిపత్తులేది।శుద్ధమతులై చెలంగిరిశోభనములు॥౨౨౩॥ఉ॥ వేదములుందదంగములుపిప్రులు

నేర్చి రితుత్రితయుల్మహా । మోదముతోడ యాగముల మోఘము గానెఱవే ర్పవైశ్యులుగా। భేదము లేకవస్తువులబృందములమ్మిరిధర్మబుద్ధితో। సాదరులైద్విజావళికిసల్పిరి సేవలుశూద్రులెల్లచోన్॥ ౨౨౪॥ ఉ॥ కాంతులుశ్రీహరిప్రియముగావ్రతముల్సలుపంగఁబూనిర। శాంతముభర్తృభక్తిసురసాధుసమర్చనమోలిఁజేయుచున్। వింతలుగాజనాళిపృథివీసురరూపఘుతోడనున్నశ్రీ । కాంతునిసత్కథాపథులు కౌతుకితన్వినుచుండె వేడ్కతోన్ ॥ ౨౨౫॥ వ॥ అనియిట్లు ద్వైపాయనకుమారుండానతిచ్చెననిసూతసుతుండు నైమిశారణ్యవాసులకుం జెప్పుటయు॥ ౨౨౬ ॥

శా॥ పాటీరామరవాహినీహిమపయఃపాథోధికల్పద్రుమ।
ద్వాటీశారదనీరదేందుసురరాడ్దంతీంద్రకీర్తిప్రభా।
సాటోపారిపురీవినాశనవిధాసామర్థ్యచంచన్మహా।
ధాటీఘోటకవాహినీఖురపుటోద్ధత్యాసహస్త్రాతలా॥ ౨౨౭॥

కం॥ వైరినృపగర్వహారీ।సూరిజనగణైకమాన్యశుభసంచారీ । క్షీరధికీర్తివిహారీ। కారుణ్యాద్యనఘసుగుణగణమణిధారీ॥ ౨౨౮॥

మాలినీ॥ సులితమృదుహాసాసుందరశ్రీవిలాసా।
సలిలనిధిగభీరాశంకరాహార్యధీరా।
జలజనయనభక్తాసాధుమార్గానుషక్తా।
యలఘుగుణకలాపాయాత్మవంశప్రదీపా ॥ ౨౨౯॥

ఇది శ్రీమదనగోపాలకృపాకటాక్షవీక్షాసమాసాదిత
కవితావైభవభారద్వాజసగోత్రపవిత్రతిరుమలా
చార్యపుత్ర పెరుందేవీగర్భజన్మ చిలకపాటి
వేంకటరామానుజశర్మ ప్రణీతంబైనయుప
భాగవతంబను నాంధ్రకల్కిపురా
ణంబునఁజతుర్థాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీరస్తు.

ఆంధ్రకల్కిపురాణము.

పంచమాశ్వాసము.

కం॥ శ్రీపురపాలక వేంకట । గోపాలధరాధినాథకులసిరిధైర్యా।
టోపవినాశితశాత్రవ। శ్రీపతిపదపద్మయుగళసేవాహృదయా॥ ౧॥ గీ॥ అ
వధరింపుము శౌనకాద్యఖిలసన్ము। నీంద్రులారా మహర్షణికిట్టులనిరి। వాం
ఛమీఱంగ భల్లాటవల్లభుండు । విష్ణుమాయను దానెట్లు వినుతిఁ జేసె॥ ౨॥
కం॥ అనఘా యామాయాస్తుతి। వినిపింపుము విన్న విధులు వివిధకలుషసం। ఘ
నివారకములుగా వే। యనసూతుఁ డిట్టులనియె నామానులతోన్॥ ౩॥ ఉ॥ పా
పము డంచుఁ దాపముల బాఱఁగఁ దోలును సర్వకామముల్ । శ్రీపతిపాదపద్మ
యుగచింతనముల్ భవబంధమోక్షముల్ । గాపథవర్తనాదరనికామవినా
శముఁ గల్గఁజేయు మా । యాపరిశుద్ధసంస్తవము నాదరమొప్ప వినుండు తె
ల్పెదన్॥ ౪॥ చం॥ మునివరయా శశిధ్వజుఁడు మోహము లేక స్వకీయపట్టణం।
బునుదగఁ బాసియాత్మభవభూతివిముక్తికినై విశుద్ధభ । క్తిని హరి నెంచు
చున్నదిని గీష్పతితుల్యుఁడు విష్ణుమాయనై। మ్మినివినుతించె నా స్తవము మీ
కు యథావిధి జెప్పెదు నాలలిన్॥ ౫॥ ఉ॥ శోభితసత్వసారయు విశుద్ధయు బ్రహ్మ

విష్ణుమాయాస్తవము.

ముఖాదిసంస్తుత। ప్రాభవయుక్తయున్ నిగమపఙ్క్తివిబోధ్యయు స్వాహ
హ్రీంకృతిన్ । వైభవయుక్తుఁ డౌ హరికి వల్లభయై తగు మాయఁ దన్విమ।

త్రైథకుచందలంతునుదినెప్పుడు నేఁబ్రణవాంతరస్థితః॥౬॥ శా॥ లీలాష్టాం
గనిరస్తసంసృతినధూళీలావిలాసాళివై । నాళీకోద్భవముఖ్యదేవనతవై
నారాయణప్రేయసీ। బాలారూపిణివై జగద్విదితవై బ్రహ్మాత్మవై దేవివై।
పోలన్వ్యాసముఖాదిసంస్తుతులచేఁబొల్పొందుమనిన్నెల్చెదః॥౭॥ చం॥ ప్రళ
యమునందునాచిలువపాన్పునక్షీరధిలోనవెల్గుచుః । జలజదళాక్షువక్షు
మునసారసమందిరవై యనంతరం। బలికులవేణిసర్వసురయక్షనరాసురరూ
పమైనయా। యలఘుతరప్రపంచముగనై నదినీవెకదమ్మయీశ్వరీ॥౮॥ ఉ॥
భూమినిగంధమైరసతఁబొల్చుచునప్పులయందుగాలిలో। వేమరుస్పర్శభా
వమునవిశ్రుతతేజమునందురూపమై । స్వామినియాకసంబునసుశబ్దమవై
పొలుపొందనీమహా। శ్రీమహితాకృతిందలఁతుఁజిత్తమునందుఁజిదాత్మ
రూపిణీ॥౯॥ ఉ॥ శారదవాచుఁబొల్చెదవుసారసగర్భునికిన్భవానివై । చేరె
దవాగిరీశుమతిశ్రీనయియుందువువిష్ణునందుఁబా। లోమియనంగశత్రునికి
లోలవిలోచనవై తిపీశ్వరీ। కామితవస్తుసంతతులఁగాంతునొసంగెదవెల్ల
వారికిః॥ ౧౦॥ ఉ॥ బాలవుబాలభావమునభామినిజవ్వనివౌదువామనో।
జాలసమైనజవ్వనమునంమజరాత్వమునందువృద్ధవై । కాలసమానవౌచుఁ
దుదిఁగన్పడునట్టినినుందలంచెదః । మూలమవై జగత్త్రితయమున్గలిగిం
తువుదేవివేడ్కతోః॥ ౧౧॥ చం॥ వరములనిచ్చుచున్హరికివల్లభవై సురలో
కమాన్యవై। సురుచిరకన్యవై సకలశోభనదాయినివై వరేణ్యవై । సరవిని
దుర్గవై మఱియుచండికవై శివవై భవానివై । సరసిజగర్భురాణివయిస
ర్వజగన్మయవౌదువీశ్వరీ॥ ౧౨॥ ఉ॥ అంబభవత్పదాబ్జములనౌదలసోకఁ
గమ్రొక్కియాత్మలో। నంబరమాదరంబునజనంబులునిన్నుఁదలంతురేని
ని। త్యంబునువేదశీర్షములయభ్యసనంబునఁగల్గుతెల్విమా। ర్గంబును సర్వ
కామితపరంపరలుంగలుగున్మహేశ్వరీ॥౧౩॥ కం॥ ఇదియేమాయాస్తవమి।
య్యదిమార్కండేయమౌనియాశుకునిధ్వనః । ముదమునవినిచెప్పెదు
రా। సదవిక్రముఁడాశశిధ్వజక్షితిపతికిః॥౧౪॥ కం॥ ఆపతికోకాముఖమున।

శ్రీపతినిఁగుతింపఁదితపము సేయుచుఁజక్రి । ప్రాపితమరణుండై చనె । శ్రీపతిలో
కంబునకును జెలువంబెసఁగన్ ॥ ౧౫॥ వ॥ ఇట్లు కల్కిమూర్తి క్రియారా

విష్ణుయశుండశ్వమేధంబొనరించుట.

జ్యంబులు సంస్థాపించి తాను శంబళంబున నపరిమితమై భవంబునం జెలంగు
చుండ నొక్కనాఁడు ॥౧౬॥ చం॥ రమయును బద్మయుం దనకు రాగముతోఁ
బరిచర్య సేయఁగా । క్రమమునఁ గశంబళంబునని కామధనాన్వితమందు సౌఖ్య
ముల్ । సుమహిత వేదశాస్త్రరతిశోభిలుచుండెడి యామురారితో । నమరిక
మీఁ అవిష్ణుయశుండు డంబు మచ్చఁగఁ బలెక్కెను నిర్విధన్ ॥ ౧౭॥ చం॥ సరసిజనే
త్ర సీపటులు సాహసమొప్పఁగఁ బోయి పేర్మితో । ధరణి ననేకరాజులను దర్ప
ము చేతఁ జయించితిక్షణం । బరమఁగఁ దెచ్చి నిండితివి మయ్యది లెక్కకు మీఁ
అయుండు భూ । సురులును భూవరోత్తములు చుట్టములై నినుఁ గొల్చుచుం
డరే ॥ ౧౮॥ చం॥ సకలజగంబులం గెలుపు జాలెడు నీవు తనూభవుండవై ।
ప్రకటిత రీతిఁ గావఁగ నవాయము లెవ్వియుఁ లేదు గావునా । యకుటిల వృత్తిఁ
జేయుపనులన్నియు నస్పలమొందఁ జాలుపా । యక యుఁక నశ్వమేధముఖ
యాగములాయ్యన జేయు నెంచెదన్ ॥ ౧౯॥ చం॥ సురవరులీజగంబులకు
శోభనముల్ కృపసేయుచుండఁగా । నరులకు యజ్ఞతంత్రములు నర్తితిమీఁ తెఱి
డిభక్తిభావముల్ । పరమతపోవ్రతంబుల నవాయితఁ జేయుట పాడి గాన నే ।
సురుచిర ఘోరమహామఖము సొంపుగ నీబలయుక్తిఁ జేసెదన్ ॥ ౨౦॥ క॥ అనఁ
గావిని యానరుఁడై । వనజాక్షుండు కామవాంఛిత సిద్ధిం । గనఁ జేయు యా
గములనె । ధ్యానసపంబు విష్ణుయశునిన్వేడ్కన్ ॥ ౨౧॥ చం॥ తనయుఁ
డు కల్కిమూర్తిబల సారుణగప్వఁ దురత్తు సెండు దా । వినయ వివేక ధుర్యుఁ
డయి వేడుక నెల్లసహాయసంపదల్ । ఘనగతిఁ జేయుచుండఁగ బ్రకాశితకీ
ర్తి గవించిమించెఁజ । యజ్ఞధర సుగుంపుపహి ధ్వరముల్ హరికిఁ బ్రి
యంబుగన్ ॥ ౨౨॥ ఉ॥ చేసె రాజసూయమున జేయ బలుండగు కల్కితో
డ్పడన్ । జేసెను వాజపేయమును శ్రీపతికిం బ్రియమై చెలంగఁగన్ । జేసెను

వాజిమేధము విశృంఖలదత్తవసూత్తరంబుగాఁ। జేసె మహాధ్వరంబులను
జేసెఁ గాఁబురుషార్థసంతతుల్ ॥౨౩॥ వ॥ ఇట్లనేక మఖంబులం జేసి సమా
ప్తినొందించి కృప, రామ, వసిష్ఠ, ధౌమ్య, వ్యాస, అకృతవ్రణ, మంద
పాల, మధుచ్ఛంద, అశ్వత్థామ, ప్రముఖమహర్షులం గూడి గంగాయము
నాసంగమంబున నవభృథం బొనరించి యావిష్ణుయశుండు సంపూర్ణమనో
రథుండై యుండె నప్పుడు॥౨౪॥ చం॥ ముదమునఁ గల్కిమూర్తి ద్విజముఖ్యు
లకిచ్చె నుద్రవ్యరాసులన్। విదితసమస్తవేదతతివిశ్రుతకీర్తులకర్చనావిధిన్।
గొదవయొకింత లేక జనకోటికిఁ దృప్తియొనర్చె సద్రుచి। ప్రదనవభక్ష్యభో
జ్యచయపాయసశాకఘృతాన్నరాసులన్॥౨౫॥ సీ॥ షడ్రసోపేతమై చవు
లుప్పతిల్లెడు శాకంబులమరిన శాలికాన్న। మాస్వాద్యమానంబులగుచున్నఁ
బరితృప్తి నందఁ జేరఁగ నీనిపిండివంట। లమృతప్రవాహంబులట్లు రుచుల్గొల్పు
పాలవండిన యట్టి పాయసంబు। ఘుమఘుమవాసనల్ గ్రమ్మ నద్దిక్కులఁ గ్రొ
త్తగాఁ గాచిన గోఘృతంబు॥ గీ॥ మధురపరిమళమిళితమామాక్షికంబు। మ
హితగోధావరాహాదిమాంసములును। చాలనాస్వాద్యతఁ జెలంగు మూల
ఫలములిష్టములనారయుచుఁ బ్రీతి నిడియెఁ బ్రజకు ॥౨౬॥ వ॥ అప్పుడచ్చో
టికి భూవలయంబునం గలజనంబులెల్ల సప్తతంతుసందర్శనకౌతుకితాంత
రంగులగుచు వచ్చి చేరిరి॥ ౨౭॥ చం॥ జ్వలనుఁడు పాచకుండగుచు సారము
లై తగ వండె వస్తువుల్। జలవిభుఁడై నపశ్చిమదిశాపతి మోచెవియన్నదీ
జలం। బలఘుఁడు వాయుదేవుఁడు జనాళికి వడ్డనఁ జేసె మానిస। తుక్కలముల
